# నవ్య వీక్లీ

ఆంధ్రజ్యోతి ప్రచురణ

www.navyaweekly.com

27-4-2016
₹:20

- సెలబ్రిటీ బొమ్మలు
- సినీనటి జయచిత్ర ఇంటర్వ్యూ


Mohan PUBLICATIONS
Mohanpublication.com

ఆధ్యాత్మిక, జ్యోతిష, వాస్తు, ఆయుర్వేద, మంత్రశాస్త్ర, స్మార్త గ్రంథములకు
మోహన్ పబ్లికేషన్స్
కోటగుమ్మం, అజంతా హోటల్ ఎదురుగా, రాజమహేంద్రవరం – 533101.

grantha nidhi
THE TREASURE OF PAGES
FIRSTEVER TELUGU FREE E-BOOKS DOWNLOADING WEB PORTAL
www.granthanidhi.com
Granthanidhi.blogspot.in




ఖజానా జ్యువెలరీ: హైదరాబాద్ - అబిడ్స్ రోడ్. ✆ 66829900 | సోమాజిగూడ. ✆ 66639900 | కూకట్‌పల్లి. ✆ 66314900 | A.S. రావు నగర్. ✆ 66619900 దిల్‌సుఖ్‌నగర్. ✆ 66461900 చందానగర్. ✆ 23038900 • కరీంనగర్. ✆ 2248900 • వైజాగ్ - ద్వారకా నగర్. ✆ 6672900/6668900 | గాజువాక. ✆ 6673900 • విజయవాడ. ✆ 6643900 • గుంటూరు. ✆ 6633900 • కాకినాడ. ✆ 6661900 • రాజమండ్రి ✆ 6656900 • భీమవరం. ✆ 239901 • తిరుపతి. ✆ 6644900 • నెల్లూరు. ✆ 2354900 • వరంగల్. ✆ 2444900 • శ్రీకాకుళం. ✆ 228901 • ఒంగోలు. ✆ 227001 • ఖమ్మం. ✆ 228900 • అనంతపురం. ✆ 220900 • విజయనగరం. ✆ 252900 • కడప. ✆ 244456 • చెన్నై - టీ. నగర్. ✆ 24364501 | కథెడ్రల్ రోడ్. ✆ 28117046 | అన్నానగర్. ✆ 42631900 పురసైవాక్కం. ✆ 43523900 | మైలాపూర్. ✆ 43535900 వేలచేరి. ✆ 42163900 • కోయంబత్తూరు. ✆ 4213900 • సేలం. ✆ 4265900 • వెల్లూర్. ✆ 4300900 • కాంచీపురం. ✆ 47201900 • పుదుచ్చేరి. ✆ 4209900 • తిరునెల్వేలి. ✆ 4210900 • కరూర్. ✆ 234900 • తిరుచి. ✆ 4340900 • మదురై. ✆ 4379900 • తూత్తుక్కుడి. ✆ 2336900 • నాగర్‌కోయిల్. ✆ 425900 • బెంగళూరు - డికెన్సన్ రోడ్. ✆ 41230114 | జయనగర్. ✆ 41539900 | మారతహళ్లి. ✆ 25400009 | కోరమంగళ. ✆ 41730900 • మంగళూరు. ✆ 4260900 • బళ్ళారి. ✆ 271600 • ఢిల్లీ - పితంపుర. ✆ 45087901 రజౌరి గార్డెన్. ✆ 45150901 | ప్రీత్ విహార్. ✆ 43675900 • గుర్గాన్. ✆ 4017900 • నోయిడా. ✆ 4732797 • దుబాయ్ - కరామా సెంటర్. ✆ 009714 3979222 | మీనా బజార్. ✆ 009714 3429992 గోల్డ్ సూక్. ✆ 009714 2262585 | షార్జా. ✆ 009716 5661611. (అన్ని రోజులు షాపు తెరచి ఉండును.) www.khazanajewellery.com

## సరదాగా

### ఉత్తమ సలహా!

ఏ రూపంలో చర్యలు తీసుకుంటే డబ్బు ఆదా అవుతుందో సలహాలు ఇవ్వాల్సిందిగా ఒక కంపెనీ ప్రకటించింది. ఉత్తమ సలహా ఇచ్చినవారికి 20 వేల రూపాయలు బహుమతిగా ఇస్తామని కూడా ప్రకటించింది.

సలహాలరావు సలహా రాసి పంపించాడు. ఉత్తమ సలహా ఇచ్చినందుకు థాంక్స్ చెబుతూ, బహుమతి తీసుకోడానికి ఫలానా చోటికి రమ్మని కబురందింది కంపెనీ నుంచి. ఎంచక్కా వెళ్ళి 10 వేల రూపాయల బహుమతి చెక్‌ను అందుకుని ఇంటికి తిరిగొచ్చాడు సలహాలరావు. పక్కింటి వెంకట్రావు కుతూహలం ఆపుకోలేక, "ఏమండీ రావుగారూ, 20 వేలు బహుమతి ఇవ్వాలి కదా! మరి పదివేలే ఇచ్చారేంటండీ? అన్నాడు క్వశ్చన్ మార్కు ఫేస్ పెట్టి. దానికి సలహాలరావు "అదా, నేనిచ్చిన సలహా అటువంటిదిలే" అన్నాడు. ఏం సలహా ఇచ్చారు? అనడిగిన వెంకట్రావుతో, "ఏంలేదు, బహుమతి మొత్తాన్ని 10 వేలకు తగ్గించి డబ్బు ఆదా చేయవచ్చునని సలహా ఇచ్చానంతే" అన్నాడు తన అతి తెలివికి మురిసిపోతూ సలహాలరావు.

### ఒక ప్రశ్న?

ధనీష్ ఆఫీసు పనిమీద ముంబై వెళ్ళాడు. అక్కడ కంపెనీ వాళ్ళు బుక్ చేసిన ఫైవ్‌స్టార్ హోటల్లో దిగాడు. రూం నెంబర్ 402. మొత్తం మూడు రోజుల ట్రిప్. తను తెచ్చుకున్న లగేజిని కప్‌బోర్డుల్లో సర్దుకున్నాడు. కాసేపు రిలాక్సయ్యాడు. ఆఫీసు నుంచి కాల్ రాగానే బయలుదేరి వెళ్ళాడు. పనులన్నీ పూర్తయ్యేసరికి రాత్రి పది దాటింది. హోటల్ గదికి చేరుకున్నాడు ధనీష్. పక్కమీద వాలాడో లేదో తలుపు కొట్టిన చప్పుడైంది. ఇప్పుడెవరబ్బా అనుకుంటూ నీరసంగా లేచి వెళ్ళి తలుపు తెరిచాడు. ఎదురుగా ఓ అపరిచిత వ్యక్తి. ఏం కావాలి? అడిగాడు ధనీష్. "క్షమించండి. నా రూం అనుకుని పొరపాటున మీ రూం డోర్ నాక్ చేశాను" అనేసి గబగబా కారిడార్ గుండా వెళ్ళి మెట్లు దిగి వెళ్ళిపోయాడు అపరిచితుడు. ధనీష్ వెంటనే రూంలోకొచ్చి హోటల్ సెక్యూరిటీకి ఫోన్ చేసి "ఒక దొంగ హోటల్లో ప్రవేశించాడు. అతడ్ని పట్టుకుని పోలీసులకప్పగించమని" చెప్పాడు. సీసీ కెమేరాల ద్వారా చెక్ చేసి, ఆ అపరిచితుడిని పట్టుకుని పోలీసులకు అప్పగించారు హోటల్ సెక్యూరిటీ సిబ్బంది. వచ్చినవాడు దొంగ అని ధనీష్‌కెలా తెలిసింది? ఇదీ ప్రశ్న. ఛేదించండిక!

[illegible]

[illegible]

Jayadev

# అడపా దడపా నవ్వబ్బా

## 8

### సెలబ్రిటీ బామ్మలు

**అమాయకత్వం, చాదస్తపు మాటలతో ఒకప్పటి బామ్మ పిల్లలకీ, పెద్దలకీ విసుగురప్పించేదేమో! కానీ కాలంతో పాటే బామ్మలూ మారుతున్నారు. అప్‌డేట్ ఫ్యాషన్లు, ఆచితూచి మాటలు, ఫిట్‌నెస్ పరుగులు..ఓహ్! అనిపిస్తూ దేనికైనా రెడీ అంటున్నారు సెలబ్రిటీ బామ్మలు!**

## 50

### చావు కూడా ఓ సెలబ్రేషనే!

చావు కూడా ఓ సెలబ్రేషనే. చనిపోయాక కూడా గుర్తుండిపోవాలనుకునే కొందరు తమ అంత్యక్రియల్ని, ముందుగానే ఎలా విభిన్నంగా ప్లాన్ చేసుకుంటున్నారో చదవండి!

## 72

### ఇంటర్వ్యూ

చక్కని నటనకు చిరునామా జయచిత్ర. నిర్మాత, దర్శకురాలు, పంపిణీదారు, బుల్లితెర నటి. అయిదు దశాబ్దాలుగా పలుబాషల్లో 200 చిత్రాల్లో నటించిన జయచిత్ర ఇంటర్వ్యూ...

## సీరియల్స్


మృత్యుంజయుడు 14
డేర్ డెవిల్ 32
కామరూప 44
నిండు నూరేళ్ల 60


## కథలు


ఒకానొక భ్రమ 10
పున్నమి దేవత 22
కొత్తకాపురం 37
విపక్షం 52


## ఫీచర్స్


సురభి-13, ఆరోగ్యమే మహాభాగ్యం-19
కంరుగాడి కాశీయాత్ర-20, ఈ శునకాలు యమా స్పెషల్-21,
సినీ నారాయణీయం-28, వంటలు-30, విజయ విలాసం-42
మనమీదేనట్రోయ్-47, పుస్తక సమీక్ష-49
క్రైమ్-56, శృంగారానికి చక్కని ఆహారం-58
సెలవుల్లో పిల్లల అల్లరి!-65, రామాయణం-66
సౌభాగ్యచక్రం-68 నవ్వసినిమా-69
నేను కొంచెం తింగరిదాన్ని-70
ఇవన్నీ నిజాలే!, పదగారడి-74


ముఖచిత్రం: తమన్నా


*రచనలు, కథలు పంపవలసిన చిరునామా*

*నవ్య వీక్లీ, ఆంధ్రజ్యోతి బిల్డింగ్స్, ప్లాట్ నెం.76, అశ్వనీ లేఅవుట్, హుడా హైట్స్, రోడ్ నెం.70, జూబ్లీహిల్స్, హైదరాబాద్-33. email: navyaweekly@andhrajyothy.com*

### అనుభవజ్ఞుడు

ఆఫీసుకు వెళ్ళాలంటే మూడు బస్సులు మారాల్సి వస్తోంది. అందుకని లోన్ కోసం అప్లయ్ చేశాడ తను. శాంక్షన్ అయింది. ఆ డబ్బుతో స్కూటర్ కొనుక్కున్నాడు. ముందు బాగానే ఇన్‌స్టాల్‌మెంట్స్ కట్టాడు. తర్వాత కట్టలేకపోయాడు. దాంతో బ్యాంకు వాళ్ళు అతని స్కూటర్ స్వాధీనం చేసుకున్నారు. ఇలా కాదనుకుని, ఆఫీసుకి దగ్గరగా అతను ఇల్లు కట్టుకున్నాడు. దానికీ లోన్ కోసం అప్లయ్ చేశాడు. శాంక్షన్ అయింది. తొలిరోజుల్లో ఇన్‌స్టాల్‌మెంట్లు బాగానే కట్టాడు. తర్వాత కట్టలేకపోయాడు. దాంతో బ్యాంకు వాళ్ళు అతని ఇంటిని స్వాధీనం చేసుకున్నారు. ఈ తలనొప్పులు పడుతూనే పెళ్ళి చేసుకోవాలనిపించిందతనికి. దానికీ లోన్ కోసం అప్లయ్ చేశాడు. శాంక్షన్ అయింది. పెళ్ళి చేసుకున్నాడు. ఇన్‌స్టాల్‌మెంట్లు క్రమం తప్పక కడుతున్నాడు. అయితే భార్య పెట్టే హింసలు భరించలేనంత స్థాయికి రావడంతో అతను గత మూడు నెలలుగా ఇన్‌స్టాల్‌మెంట్లు కట్టడం మానేశాడు.

•••

"మాస్టారూ! మా వాడేమైనా లెక్కల్లో మెరుగయ్యాడా"

"అయ్యాడు. ఇంతకు ముందు ఏడు ఐదులు ఎంత అంటే పదిహేను అనేవాడు. ఇప్పుడు ఇరవై అయిదు అంటున్నాడు."

•••

కాలనీ ఆడవాళ్ళు కొందరు కాఫీషాప్‌కి వెళ్ళారు.

"బ్లాక్‌కాఫీ తీసుకు రానా మేడం?" అడిగాడు వెయిటర్.

"ఇంకా కలర్స్ ఏమేమి ఉన్నాయి?" అడిగారు ఆడవాళ్ళు.

•••

"ఎవరైనా షాకై, స్పృహ కోల్పోతే ఫస్ట్ ఎయిడ్‌గా ఏం చెయ్యాలి డాక్టర్?"

"ఏంవయిందమ్మా? ఇంట్లో ఏం జరిగింది?"

"ఇంకా ఏం జరగలేదు. జరుగుతుందని అనుమానిస్తున్నాను డాక్టర్! మావారు ఇంటి ఖర్చులకని పాతిక వేలు ఇచ్చారు. అయితే ఆ డబ్బుతో నేను పట్టుచీర కొనుక్కున్నాను. ఆ ముక్క అతనికి చెప్పాలి. చెబితే..."

•••

డాక్టర్: మీరు మరో గంటలో చనిపోతున్నారు, మీ ఆఖరి కోరికేంటి?

పేషెంట్: వెంటనే వేరే డాక్టర్ని పిలిపించండి.

-వైనతేయ

www.navyaweekly.com

నవ్య

సంపుటి: 13 సంచిక: 8
27-4-2016

మేనేజింగ్ డైరెక్టర్
వేమూరి రాధాకృష్ణ

ఎడిటర్
ఎ.ఎస్.జగన్నాథశర్మ

మొదటి పేజి

# జానకిరావు మాస్టారు

ఏ రైలెక్కినా అంతే! రాత్రి రెండు-మూడుగంటల మధ్య ఆ ఊరిలో దిగాల్సిందే! దిగి, స్టేషన్‌కి అయిదు కిలోమీటర్ల దూరంలో ఉన్న ఊరికి చేరుకోవాల్సిందే! తెల్లారిందాకా స్టేషన్లో ఉండి వెళ్దామంటే... అక్కడ ఉండేందుకు ఎలాంటి సౌకర్యమూ లేదు. లేకపోగా దొంగలు, తాగుబోతుల భయం ఒకటి. అందుకని రాత్రికి రాత్రే ఊరికి చేరుకుందామంటే... రిక్షావాలాలంతా దొంగలే అంటారు కొందరు. దొంగలకీ, రిక్షావాలాలకీ లింకులుంటాయట! తక్కువ బేరానికి వచ్చాడని సంతోషపడి రిక్షా ఎక్కి కూర్చుంటే ఓ రెండు కిలోమీటర్ల దూరం వెళ్ళిన తర్వాత అసలు సంగతి బయటపడుతుందట! హఠాత్తుగా దొంగలు అడ్డగించి దోచుకుపోతారట! పోలీసులు కూడా ఏమీ చెయ్యలేని పరిస్థితి అంటారు. చెయ్యలేక కాదు, వాళ్ళూ తోడుదొంగలంటారు ఇంకొందరు. ఏదేమైనా ఆ ఊరికి రైల్లో వెళ్ళడం క్షేమం కాదు. అందుకని అంతా బస్సుల్లోనే ఆ ఊరికి చేరుకుంటారు. చక్కగా రైలు సౌకర్యం ఉన్నా, బస్సులకి డబ్బులు పొయ్యడం అంటే బాధే! కానీ తప్పడం లేదు.

మర్నాడు బస్సులో వెళ్దాం అనుకున్నదామె. కాని తప్పనిసరై ఆ ఊరికి రైల్లోనే బయల్దేరింది. ఎవరో ఒకరు తోడు దొరక్కపోరు అనుకుంది. అనుకున్నట్టుగానే రైల్లో తోడు దొరికారు. మేమూ ఆ ఊరికే అన్నారు. సరిగ్గా రెండున్నరకి ఆ ఊరు వస్తుందన్నారు. మీరు మేల్కొని ఉంటే మమ్మల్ని లేపండన్నారు. వాళ్ళు పడుకున్నారు. నిద్ర వస్తున్నా ఆపుకుని, కూర్చుందామె. వాళ్ళు చెప్పినట్టుగానే సరిగ్గా రెండున్నరకే ఆ ఊరొచ్చింది. లేపితే బిలబిలమని దిగి, కార్లలో వెళ్ళిపోయారంతా. ఆమె ఒంటరిగా మిగిలిపోయింది. రిక్షాలవాళ్ళు రండమ్మా రండంటూ మీద పడుతోంటే భయపడుతోందామె. చేతిలో బ్యాగును గుంజుకుంటుంటే అరుస్తోంది. అంతలో ఆయన వచ్చారు. పంచె, లాల్చీ మీద ఉన్నారాయన. ఓ చేతిలో కర్ర, మరో చేతిలో టార్చీ ఉన్నాయి. అరవై ఏళ్ళు పైబడే ఉంటాయి. అయినా దృఢంగానే ఉన్నారాయన. వస్తూనే 'ఏంట్రా? ఏం చేస్తున్నారు?' అడిగారు. అది సింహగర్జనలా

వినవచ్చింది. ఆ గర్జన వింటూనే పరుగుదీశారు రిక్షావాలాలు. వెళ్ళిపోయారక్కణ్ణుంచి. ఎక్కడకి వెళ్ళాలమ్మా? అడిగారాయన. చెప్పిందామె. పదమ్మా! నేను తీసుకెళ్తాను. అన్నారాయన. మాటల్లో తన పేరు జానకిరావు అని, స్కూలు టీచర్‌గా రిటైరయ్యాననీ చెప్పారు. ఈ మూలన రైల్వేస్టేషన్, ఆ మూలనేమో ఊరు, ఇదో చిత్రమైన ఊరమ్మా! ఊరు అటు పెరుగుతోంది కాని, ఇటు పెరగడం లేదు. ఎందుకు పెరగడం లేదో ఎవరికీ అర్థం కాదు. ఈ అయిదు కిలోమీటర్లలోనూ దీపాలు కూడా వెలగవని నవ్వారు.

తనకి ఓ కూతురన్నారాయన. పట్నంలో చదువుకుంటున్నదన్నారు. పేరు చెప్పి, పాటలు కూడా బాగా పాడుతుందన్నారు. అరవై ఏళ్ళు పైబడ్డవాడికి ఇంజనీరింగ్ చదివే కూతురేంటని ఆశ్చర్యంగా ఉందా? అమ్మాయి చాలా ఆలస్యంగా పుట్టిందమ్మా అన్నారు. పడగెత్తి పాము దారికి అడ్డంగా ఉంటే... కర్రతో బెదిరించి దాన్ని తరమజూశారాయన. వెళ్ళలేదది. అప్పుడు చేత్తో తీసి దూరంగా విసిరేశారు. పాములంటే మీకు భయం లేదా? అడిగిందామె. పాములూ పులులంటే భయం లేదు తల్లీ! మనిషంటే మాత్రం చాలా భయం అన్నారు. ఊరిలోకి చేరుకున్నారు. ఆసరికి నాలుగైంది. అదిగోనమ్మా! అదే నువ్వు చెప్పిన మీ డాక్టరంకుల్ ఇల్లు. వెళ్ళిరా అన్నారు. థాంక్స్ అందామె.

తెల్లగా తెల్లారిపోయింది. కాఫీ తాగుతూ నిజమా!? జానకిరావు మాస్టారు తోడుగా వచ్చారా? ఆశ్చర్యపోయి ఆమెను అడిగాడు డాక్టరంకుల్. అవును అన్నదామె. ఆయన ఆహార్యం, మాటతీరు చెప్పడంతో బాటు ఆయనికి ఓ కూతురు ఉన్నదనీ, పట్నంలో చదువుకుంటున్నదనీ చెప్పిందామె. ఆ పిల్ల పేరు కూడా చెప్పింది. అన్నీ నిజాలే అన్నాడు డాక్టర్ అంకుల్. కాకపోతే అసలు నిజం ఏమిటంటే... జానకిరావు మాస్టారునీ, వాళ్ళమ్మాయినీ ఎప్పుడో దొంగలు చంపేశారన్నాడు. దోచుకుంటుంటే తిరగబడ్డ మాస్టారునీ, వాళ్ళమ్మాయినీ నిర్దాక్షిణ్యంగా నరికేశారన్నాడు. ఇదంతా పదేళ్ళ కిందటి సంగతన్నాడు. ఆ మాటలకి మాస్టారుని తలచుకుని భయపడలేదామె. తెలిసింది కాబట్టి దెయ్యం. తెలియకపోతే.. దేవుడే కదా! అనుకుంది. కళ్ళు మూసుకుని హృదయపూర్వకంగా ఆయనికి నమస్కరించింది.

నవ్య

## సహనంతో వినండి

అందరికీ అన్నీ ఇచ్చేస్తే ఇక తన గురించి ఎవరు పట్టించుకుంటారని అనుకుంటాడు కాబోలు దేవుడు. ఒకరికి ఒకటి ఉంటే, ఇంకొటి ఉండదు. ఇంకొకరికి ఆ ఇంకోటి ఉంటే, ఆ ఒకటి ఉండదు. అన్నీ ఉన్నా ఏదో ఒక లోటు, ఏదో ఒక సమస్య కచ్చితంగా ఉండి తీరుతుంది అంటాడు ఆకాష్ తలిసేరా.

ఉదయ్‌పూర్‌లోని ఒక ఉమ్మడి కుటుంబంలో జన్మించాడు ఆకాష్. ముద్దుముద్దుగా మాటలు నేర్వాల్సిన రెండేళ్ళ వయసులోనే అతనికి స్పీచ్ సమస్య ఉన్నట్టు అర్థమైంది అతని తల్లిదండ్రులకు. ఎదిగేకొద్ది తగ్గిపోతుందిలే అన్నారు డాక్టర్లు. కానీ అది తగ్గక పోగా స్పీచ్ సమస్య కాస్తా నత్తిగా మారింది. మాట్లాడాలంటే భయం. నలుగురిలో కలవాలంటే భయం.



'నేను మాట్లాడలేను' అనే భయంతో స్కూల్లో జరిగే ఓరల్ ప్రెజెంటేషన్స్‌కి, కాంపిటీషన్స్‌కి దూరంగా ఉండేవాడు. మాట్లాడితే నలుగురూ ఎక్కడ నవ్వుతారోనని భయం. దాన్నుంచి ఎలాగైనా బయటపడాలనుకున్నాడు. ఎన్నో స్పీచ్‌థెరపీ సెంటర్లకు వెళ్ళాడు. థెరపీ తీసుకున్నాడు. మెల్లమెల్లగా ప్రత్యామ్నాయాల వైపు దృష్టి పెట్టాడు. స్కూలు తెరిచిన మొదటిరోజునే టీచర్లందరినీ కలిసి తన సమస్య గురించి చెప్పేవాడు. అలా క్లాసుల్లో టీచర్ల సహాయంతో కొంతవరకు బయటపడ్డాడు. అంతేకాదు ప్రతి పుట్టినరోజుకి తన తండ్రి బహుమతిగా ఇచ్చిన మ్యూజికల్ ఇన్‌స్ట్రుమెంట్స్‌ని ప్రాక్టీస్ చేస్తూ తనకున్న సమస్యనుంచి బయటపడడానికి ప్రయత్నించేవాడు. 15 రకాల వాయిద్య పరికరాలను చక్కగా ప్రెజెంట్ చేయగలడు. పెయింటింగ్, పాటలు పాడటం హాబీగా చేసుకున్నాడు. ఆశ్చర్యం ఏమిటంటే అతడు పాటలు పాడేటప్పుడు ఏమాత్రం నత్తిరాదు. సహజంగా పాడగలడు. అదే విషయం అతడికి కొండంత ధైర్యాన్నిచ్చింది. తన సమస్య చాలా చిన్నదని, దాన్నుంచి బయటపడగలనని అతనికి అనిపించింది. ఆ ధైర్యం ఆత్మవిశ్వాసాన్నిచ్చింది. ఆత్మవిశ్వాసం నత్తిని దూరం చేసింది. నిఫ్ట్‌లో డిజైనింగ్‌లో కోర్సు చేసి, ఇప్పుడు ముంబైలోని ప్రముఖ డైమండ్ జ్యూయలరీ ఇండస్ట్రీలో పనిచేస్తున్నాడు ఆకాష్. చక్కగా ఒక డాక్టర్‌ను పెళ్ళి చేసుకున్నాడు. ఇప్పుడతడికి నత్తి ఉన్న సంగతి దగ్గరవాళ్ళ తప్ప ఎవరూ గుర్తించలేరు.

“నత్తి ఉన్నవాళ్ళని చూసి నవ్వకండి. అవసరమైతే వాళ్ళలో ధైర్యాన్ని, ఆత్మస్థైర్యాన్ని నింపండి. వాళ్ళు చెప్పే మాటల్ని సహనంతో వినండి. వాళ్ళు మాట్లాడేటప్పుడు మీరు అడ్డుపడకుండా అలా మాట్లాడుతూనే ఉండనివ్వండి” అంటూ సలహా ఇస్తున్నాడు ఆకాష్. తన లాంటి సమస్య ఉన్నవాళ్ళకి ట్రైనింగ్ ఇస్తున్నాడు కూడా! నవ్య

# మెయిల్ బాక్స్

### రామాయణ రచయిత జన్మధన్యం

ప్రపంచంలోని ఏ దేశంలోనూ లేనిది రామాయణం. అటువంటి రామకథను రాస్తూ రచయిత అరణిగారు తన జన్మ ధన్యం చేసుకుంటున్నారు. సీతారామ కల్యాణం సందర్భంగా ఆ పురాణ దంపతులు మిమ్మల్ని మనసారా దీవిస్తారు. ధర్మబద్ధమైన ఆలోచనలూ, ఆరోగ్యంతో చతుర్విధ పురుషార్థాలనూ మీరు సంభావించుదురు గాక!

*-యిర్రిభక్తవత్సలరావు, చిలకలూరిపేట*

### ఉగాది ధైర్యం

మార్నింగ్ కాఫీ స్కిట్లు బాగా నవ్వించాయి. జంతువులకున్న జ్ఞానం మనుష్యులకుండాలన్న ఉగాది ధైర్యం భయాన్ని పోగొట్టింది. 'వావ్' లో వికలాంగుడి మానవతా దృక్పథం ప్రశంసనీయం, ఆదర్శం. ఉగాది లక్ష్మికి వసంత పుష్పాంజలి వ్యాసంలో ఉగాది పూర్వాపరాలు, వేపపచ్చడి ఆరోగ్య ప్రయోజనాలు అర్థమయ్యాయి. రాశిఫలాలు దాచుకోదగ్గవి. విజయవిలాసం ఎన్నదగినది. లెక్చరర్ పోస్టు కోసం ఎమ్మెస్ చేసిన ప్రయత్నాల్లో నవరసాలూ ఉన్నాయి. కథనం విశేషంగా ఉంది.

సురభిలో వాస్తవాలు ఆశ్చర్యపరుస్తున్నాయి. ఆరోగ్యమే మహాభాగ్యం పరిశోధనాంశాలు ఉపయోగపడుతున్నాయి. రామాయణం నల్లేరుమీద బండినడకలా సాగిపోతోంది. సీత జాడ వివరాలు హనుమద్వారా విని రాముడు వ్యధ, ఓదార్పు కళ్ళకు కట్టినట్టుంది. నవ్య సినీ విశేషాలు అలరించాయి. ఇవన్నీ నిజాలే బాగుంటున్నాయి. సుడి కథనం ఆద్యంతం బాగుంది. కథాంశం కొత్తగా ఉంది.

*-మాధవరపు కృష్ణ, కాకినాడ*

### వసంతం విశిష్టత తెలిసింది

మార్నింగ్ కాఫీ చక్కని జోకులతో కమ్మగా ఉంది. ఉగాది పండుగ వ్యాసంలో వసంత ఋతువు విశిష్టత, ఉగాది పేరు వచ్చిన విధానం, పుట్టుపూర్వోత్తరాలు తెలుసుకున్నాం. తైలాభ్యంగనం ప్రయోజనాలు, ఉగాది పచ్చడి ఔషధ గుణాలు, ఉగాది వంటకాలు గురించి తెలుసుకున్నాం. పంచాంగం ప్రచురించారు. కృతజ్ఞతలు. విజయవిలాసంలో మనిషి అంతరంగిక శక్తుల గురించి బాగా చెప్పారు.

*-సరికొండ శ్రీనివాసరాజు, హైదరాబాద్*

### కనువిప్పు కలిగించే కథ

శ్రీచరణ్‌మిత్ర గారి కథ 'వాడని వసంతం' చాలా చాలా బాగుంది. నవ్య కథలన్నింటిలో ఈ కథ సాటిలేనిది ఎందుకంటే, తన కథలో పాత్రల ద్వారా వివాహిత స్త్రీ ఏ విధంగా నడుచుకోవాలో వర్ణించారు. సౌందర్యంపై ఉన్న మోజుతో తన ఉనికి ఎక్కడ దిగజారుతుందోనని భ్రమించేవారు నేడు అధికం. ఈ కథ ద్వారా కొంతమందికైనా కనువిప్పు కలుగుతుంది. సినీ నారాయణీయం, రామాయణం ఇవన్నీ నిజాలే బాగున్నాయి.

*-వి.ఆర్.కె.అల్లమరాజు, కాట్రేనికోన*

### ఉగాది వ్యాసం బాగుంది

రాశిఖన్నా ముఖచిత్రంతో వెలువడిన నవ్య వార పత్రికలో ఉగాది ప్రత్యేక వ్యాసం చాలా బాగుంది. ఈ వారం శృంగార కథ కూడా సూపర్. వారం వారం సరికొత్తదనంతో వెలువడుతున్న నవ్యకు అభినందనలు.

*-ఎల్.ప్రఫుల్లచంద్ర, ధర్మవరం.*

### ఆకట్టుకున్నారు

నవ్య వీక్లీ కవర్‌పేజీ, అట్ట వెనుక తారలు ఆకట్టుకున్నారు. కథలు, సీరియల్స్ బాగున్నాయి. చదివించేట్టుగా ఉంటున్నాయి.

*-కె.స్రవంతి, ఉయ్యూరు, కృష్ణాజిల్లా*

### మనుషుల్లో దేవుడు

ఎప్పుడు పిలిచినా టాక్సీతో ప్రత్యక్షమై 500 మంది ప్రాణాలు కాపాడిన విజయ్ ఠాకూర్ నిజంగా మనుషుల్లో దేవుడే! పిల్లల్ని పుస్తకాల వైపు మళ్ళించడం అత్యవసరం. ఈ దిశగా నవ్య వీక్లీ కంట్రిబ్యూషన్ మెచ్చదగినది.

*-ఆర్.శాంతి చంద్రిక, సామర్లకోట*

### సురభి ముచ్చట్లు బాగున్నాయ్

ఈ వారం సురభి ముచ్చట్లు అందులోనూ మార్జాల దేవాలయం, వందమందిని కనాలి అంటున్న జాన్‌మహ్మద్ కోరిక, ఏ ఫోర్ మేనియా మురిపించాయి. అందుకే వెర్రి వేయి విధాలు అంటారు పెద్దలు. ఆంధ్రుల ప్రజ్ఞాపాటవాల్ని విశ్వవ్యాప్తం చేసిన రాజమౌళి పూర్తిపేరు తొలిసారి నవ్యవీక్లీ ద్వారా తెలుసుకున్నాం. క్రైమ్ కథలు బాగుంటున్నాయి. ఎలాంటి ఆధారాలు లేకపోయినా, ఒక చిన్న అంశాన్ని దొరకబుచ్చుకుని పరిశోధనలో దూసుకుపోతున్న డిటెక్టివ్ శరత్ తెలివి, చొరవ మాకు నచ్చుతాయి. చార్లీ చాప్లిన్ గొప్పతనం తెలిసింది.

*-కె.ప్రవీణ్, కాకినాడ*

### సంప్రదాయ ఉగాది

దుర్ముఖినామ రాశిఫలితాలు ఎంతో ఉపయోగకరమైనవి. ఉగాది విశిష్టతను తెలియజేశారు. మన సంప్రదాయానికి అద్దంపట్టిన ఉగాదికి పంచాగశ్రవణం చేయడం ఎంత ముఖ్యమో వివరించారు. సురభి, ఆరోగ్యమే మహాభాగ్యం, రామాయణం బాగుంటున్నాయి.

*-ప్రశాంతి, కూకట్‌పల్లి, హైదరాబాద్*

### నింబకుసుమ భక్షణం

ఉగాది సంచిక ఆకట్టుకుంది. పంచాంగం దాచుకున్నాం. ఉగాది వ్యాసంలో నింబకుసుమ భక్షణం గురించి బాగా చెప్పారు. బాప్‌రే బిగ్ బి ఎయిర్ బస్ ఖరీదు 260 కోట్లా!

*-భాను, హైదరాబాద్*

## హెచ్ఐవి, హెర్పిస్‌ల ఆటకట్టు

**హెచ్ఐవి :** ఈ వ్యాధి పేరు చెబితేనే ప్రతీ ఒక్కరూ భయపడిపోతారు. చికిత్స లేని వ్యాధిగా హెచ్ఐవికి పేరుంది. నిజానికి హోమియోలో హెచ్ఐవి వైరస్‌ను కట్టడి చేసే మందులు ఉన్నాయి. హెచ్ఐవి వైరస్ సోకిన 3 నెలల తరువాతే పరీక్షల్లో బయటపడుతుంది. ఈ మూడునెలల కాలాన్ని విండో పీరియడ్‌గా పరిగణిస్తారు. అయితే ఈ మూడు నెలల సమయంలోనే ఇతరులతో శృంగారంలో పాల్గొన్నప్పుడు వైరస్ సంక్రమిస్తుంది. రోగనిరోధక శక్తి తగ్గినపుడు వ్యాధి లక్షణాలు బయటపడతాయి. విరేచనాలు కావడం, బరువు తగ్గడం, అవకాశవాద వ్యాధులు విజృంభించడం, చిన్న చిన్న వాతావరణ మార్పులను తట్టుకోలేకపోవడం, త్వరగా వ్యాధులు వస్తుండటం జరుగుతుంది.

**హెర్పిస్ సింప్లెక్స్ :** పురుషాంగంపైన చెమట పొక్కుల మాదిరిగా నీటి పొక్కులు కనిపిస్తాయి. నీటిపొక్కులు ఎర్రగా ఉండి దురద ఉంటుంది. నీటిపొక్కులు పగిలి ఎర్రగా పుండు పడుతుంది. ఇటువంటి సమయంలో తగు చికిత్స తీసుకోకపోతే ఇతరులకు సోకే ప్రమాదం ఉంది. లైంగిక కలయిక ద్వారా సంక్రమించే ఈ వ్యాధిని హెర్పిస్ అని అంటారు. స్త్రీలలో కూడా యోని మీద చిన్న చిన్న పొక్కులలాగా వచ్చి ఎర్రగా మారి విపరీతమైన నొప్పి రావడానికి ఆస్కారం ఉంటుంది.

**హోమియో చికిత్స :** రోగనిరోధక శక్తి బలపడటం ద్వారా హెచ్ఐవి రోగుల్లో అవకాశవాద వ్యాధులన్నీ దూరమవుతాయి. సీడీ4 కణాల సంఖ్య గణనీయంగా పెరగడం ద్వారా ఆరోగ్యవంతమైన జీవనం గడపడానికి ఆస్కారం లభిస్తుంది. హెర్పిస్ సింప్లెక్స్ వంటి లైంగిక వ్యాధుల నివారణకు హోమియో చికిత్స అద్భుతంగా పనిచేస్తుంది.

## పిల్లలు లేని దిగులు ఇక దూరం

**నా పేరు రవి.** నా పెళ్లయి నాలుగేళ్ళవుతోంది. కానీ సంతానం కలగలేదు. మంచి మంచి ఆసుపత్రులన్నీ తిరిగాం. కానీ ఫలితం లేదు. పరీక్షలన్నీ చేసి వీర్యకణాల సంఖ్య తక్కువగా ఉందని అన్నారు. మందులు వాడితే సరిపోతుందన్నారు. ఏడాది పాటు మందులు వాడాను. కానీ పిల్లలు మాత్రం కలగలేదు. వీర్యకణాల సంఖ్య పెరగలేదు. ఆ సమయంలోనే హోమియో చికిత్స గురించి తెలిసింది. వెంటనే డాక్టర్ దగ్గరకు వెళ్లాను. ముందుగా సెమన్ అనాలసిస్ పరీక్ష చేయించమని చెప్పారు. రిపోర్టు వచ్చాక దానిపై అవగాహన కల్పించారు. 'వీర్యంలో ప్రతి ఎంఎల్‌లో 60 నుంచి 120 మిలియన్ల వీర్యకణాలుండాలి. అందులో 80 శాతం కణాలు బాగుండాలి. వాటి కదలికలు బాగుండాలి. కానీ నా వీర్యంలో కణాలు తక్కువ సంఖ్యలోని ఉన్నాయి. ఉన్న కొన్ని కణాలు బాగాలేవు. అందువల్లే సంతానం కలగడం లేదు' అని డాక్టర్ చెప్పారు. హోమియో మందులతో సమస్య పోతుందని భరోసా ఇచ్చారు.

### చికిత్స తరువాత

హోమియో మందులు వాడటంతో వీర్యపుష్టి కలుగుతుందని చెబితే నమ్మలేదు. కానీ నా విషయంలో మందులు వాడిన తరువాతే అర్థమయింది. హోమియో చికిత్స తరువాత వీర్యకణాల కదలికలు పెరిగాయి. డాక్టర్‌గారు నా శారీరక ధర్మాలను, మానసిక లక్షణాలను పరిగణలోకి తీసుకుని మందులు ఇచ్చారు. దీనివల్ల మంచి ఫలితం లభించింది. హోమియో చికిత్స నా జీవితంలో వెలుగులు నింపింది. ఇప్పుడు నాకు ఒక బాబు. వాడు పుట్టాక నా జీవితం మొత్తం మారిపోయింది.

**Dr. K Ravikirane**
M.D.,M.sc(psych), P.G(virology)LONDON
గోల్డ్‌మెడల్ ఫర్ ఎక్సలెన్సీ ఇన్ మెడిసిన్
మాస్టర్స్ హోమియోపతి
అమీర్‌పేట్, కూకట్‌పల్లి, దిల్‌సుఖ్‌నగర్, హైదరాబాద్
విజయవాడ, కరీంనగర్, విశాఖపట్నం, తిరుపతి
ఫోన్ : 7842 106 106, 9032 106 106

## హెపటైటిస్ బి,సి వైరస్ కట్టడి

**నా పేరు రవితేజ.** నా వయస్సు 34 సంవత్సరాలు. ఆరోగ్యంగా, దృఢంగా ఉండేవాన్ని. కానీ కొన్ని నెలల క్రితం నీరసంగా ఉండటం, ఆకలి లేకపోవడం, ఆకలిగా అనిపించినా తినాలని అనిపించకపోయేది. తింటే వాంతులు అయ్యేవి. కొన్ని రోజులకు కడుపు నొప్పి కూడా మొదలయింది. ఊర్లో తెలిసిన డాక్టర్‌కు చూపిస్తే ఏవో మందులు రాసిచ్చాడు. వారం రోజులు వాడినా కొద్దిగా కూడా ఫలితం లభించలేదు. ఈలోగా కళ్లు పసుపు రంగులోకి మారుతున్నాయన్న విషయాన్ని స్నేహితులు, కుటుంబసభ్యులు గమనించి చెప్పారు. ఇక ఆలస్యం చేయడం మంచిది కాదని దగ్గరలో ఉన్న టౌన్‌కి వెళ్లి డాక్టర్‌కు చూపించాను. అక్కడ పరీక్షలన్నీ చేసి హెపటైటిస్ వైరస్ సోకిందని, కామెర్లు వచ్చాయని చెప్పారు. దాంతో నాకు ఒక్కసారిగా పాతాళంలో కూరుకుపోయినట్టిగా అనిపించింది. హెపటైటిస్ వైరస్ ప్రాణాంతకం అని, కాలేయం పాడయిపోతుందని చెప్పేసరికి నాలో ఆందోళన మరింత రెట్టింపు అయింది. ఆ సమయంలోనే తెలిసిన మిత్రుడు ఒకడు హోమియో చికిత్స గురించి చెప్పాడు. ముఖ్యంగా హెపటైటిస్ వైరస్‌ను కట్టడి చేసే మందులు హోమియోలో ఉన్నాయని చెప్పాడు. దాంతో ఆగమేఘాల పరిగెత్తుకుంటూ డాక్టర్ రవికిరణ్ గారి దగ్గరకు వెళ్లాను.

**చికిత్స తరువాత :** హోమియో మందులతో త్వరగా కోలుకుంటావని, ఏమాత్రం భయపడాల్సిన అవసరం లేదని డాక్టర్ గారు ధైర్యం చెప్పారు. చికిత్స మొదలు పెట్టాక వారం రోజుల్లోనే మంచి ఫలితం కనిపించింది. వికారం తగ్గింది. ఆకలి పెరిగింది. మామూలుగా ఆహారం తీసుకోవడం మొదలుపెట్టాను. నెల రోజుల తరువాత చాలా మార్పు కనిపించింది. జీవితం ముగిసిపోతుందన్న దశలో హోమియో చికిత్స ప్రాణాలు నిలిపింది.

## మెడనొప్పిని భరించనక్కర్లేదు

ఇటీవలి కాలంలో ఎక్కువ మంది మెడ నొప్పి సమస్యతో ఆసుపత్రుల చుట్టూ తిరగడం కనిపిస్తోంది. మెడ భాగంలో వచ్చే ఈ నొప్పిని సర్వైకల్ స్పాండిలోసిస్ అంటారు. మెడ, వెన్నుపూసలో మార్పులు రావటం వల్ల నరాల మీద ఒత్తిడి పడి ఈ సమస్య తలెత్తుతుంది.

### కారణాలు ఇవీ...

ద్విచక్ర వాహనం ఎక్కువగా నడిపే వారిలో, సాఫ్ట్‌వేర్ ఉద్యోగుల్లో సర్వైకల్ స్పాండిలోసిస్ సమస్య ఎక్కువగా ఉంటుంది. ఆహారపు అలవాట్లు, శారీరక శ్రమ తగ్గిపోవడం కారణమవుతుంటాయి. ఎముకల్లో అరుగుదల, ఎముకల లోపల జిగురుపదార్థం(కార్టిలేజ్) తగ్గడం వలన, ఎముకల బలం, సాంద్రత తగ్గుతుంది. ఫలితంగా కండరాలనొప్పి, మెడ తిప్పలేకపోవడం, చేతులు లాగడం జరుగుతుంది.

### లక్షణాలు ఇలా ఉంటాయి

తల, మెడ నొప్పితో కండరాలు బిగుసుకొనిపోతాయి. మెడ నుంచి భుజాలు, చేతులకు నొప్పి, తిమ్మిర్లు వ్యాపిస్తాయి. చేతి కండరాలు బలహీనపడటం, కళ్లు తిరగడం, నిద్రలేమి, మానసిక ఒత్తిడి ఉంటుంది. మెడ బిగుసుకుపోయినట్లుగా కావడంతో నొప్పి ప్రారంభమవుతుంది. నొప్పి క్రమంగా భుజాలకు పాకుతుంది. తలను కదల్చలేకపోతారు.

### హోమియో చికిత్స

హోమియో వైద్యం మూలకారణాన్ని తొలగించే విధంగా ఉంటుంది. నొప్పి నివారణ మాత్రలు తాత్కాలిక ఉపశమనాన్ని అందిస్తాయే తప్ప శాశ్వత పరిష్కారాన్ని చూపించవు. హోమియో చికిత్స అలాకాకుండా కండరాలు బలపడే విధంగా చేసి శాశ్వత పరిష్కారాన్ని చూపుతుంది. మెడనొప్పితో బాధపడే వారు ఇతర చికిత్సలకు వెళ్లకుండా హోమియో వైద్యం తీసుకోవడం ద్వారా శాశ్వత ఉపశమనం పొందవచ్చు.

ADVT

# సెలబ్రిటీ బామ్మలు

**బోడిగుండు, నేతచీర, చేతిలోకర్రా, చాదస్తపు మాటలు...బామ్మ పేరు తలుచుకోగానే ఒకప్పుడు  మనకళ్ళకు కనిపించే రూపం అదే. ముక్కుతూ మూలుగుతూ, కృష్ణా రామా అనుకుంటూ ఓ మూల కూర్చుని ఊరికే సతాయిస్తూ విసిగించేది ఆనాటి బామ్మ. కానీ కాలక్రమంలో మనకు కొత్త తరం బామ్మలు కనిపిస్తున్నారిప్పుడు. కొందరు బామ్మలు మరీ ఫాస్ట్. ఫిట్‌నెస్, అందమైన డ్రస్సులు, ఆచితూచిన మాటలు, అప్‌డేట్ ఫ్యాషన్లతో ఏదైనా సాధించగల చలాకీ బామ్మలు కనిపిస్తున్నారిప్పుడు!**

వేషభాషల్లోనే కాదు, ఏ పని చేయడానికైనా వయసు తమకు అడ్డం కాదని పలుదేశాల్లో బామ్మలు నిరూపిస్తున్నారు! ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ 'సరిలేరు మాకెవ్వరూ' అంటున్నారు. వయసులో ఉన్న ఆడపిల్లలకంటే చలాకీగా ఉండటం ఒక్కటేకాదు, ముసలివాళ్ళు అనే పదాన్ని కూడా అంగీకరించని బామ్మలు సోషల్‌మీడియాలో, సర్వీస్ యాక్టివిటీలో హల్‌చల్ చేస్తున్నారు. 'బామ్మ లేకపోతే అసలు మా ఇంట్లో సందడే లేదు' అనిపించుకుంటున్నారు.

నిజం చెప్పాలంటే కొన్ని కుటుంబాలకు బామ్మలే సిసలైన బ్రాండ్ అంబాసిడర్లు! ఇప్పుడీ బామ్మలు వ్యక్తిగత విజయాలు సాధిస్తూ అందర్నీ అబ్బురపరుస్తున్నారు!

ఓ బామ్మ పరుగుల రాణి! మరోబామ్మ అందంలో తనకెవ్వరూ సాటికాదని దబాయించి చెబుతుంది. ఇంకో బామ్మయితే చేపపిల్లలా ఈతలు కొడుతూ ప్రపంచ రికార్డులు సృష్టిస్తుంది! నేనెప్పటికీ ఫిట్‌గానే ఉంటా.. అంటుంది మరోబామ్మ. ఇప్పటి వారికి ఆదర్శంగా నిలిచే బామ్మ ఒకరైతే, మహా మహా నాయకుల్ని సైతం ఎన్నికలలో ఓడించి గ్రామాభివృద్ధికి రెడీ అవుతుంది మరో బామ్మ. మరి ఆ బామ్మల వైనమేంటో మీరే చదవండి!

## పరుగుల బామ్మ

నలభై ఏళ్ళు వచ్చాయంటే కొందరు నడవడానికే ఎంతో కష్టపడతారు. కూర్చున్నచోటు నుంచి కదలకుండా కాలం గడిపేస్తారు. అలాంటిది 92 ఏళ్ల వయసులో ఓ బామ్మ పరుగుల పోటీలో పాల్గొంది. పాల్గొనడమే కాదు  విజయపతాకం ఎగరేసింది. అలా అని అవేమీ ముసలివాళ్లకు పెట్టే పోటీలు కావండోయ్ మారథాన్ పోటీలు. అమెరికాలోని శాండియాగోలో నిర్వహించిన 26 మైళ్ల మారథాన్ పోటీల్లో హరిట్టే థాంప్సన్ అనే 92 యేళ్ళ బామ్మ విజేతగా నిలిచింది. సొసైటీ నిధుల సేకరణ కోసం తన స్నేహితురాలు లుకేమియా లింఫోమియా చేపట్టిన ఈ పోటీల్లో బామ్మ హరిట్టే థాంప్సన్ విజేతగా నిలిచింది. బహుమతి మొత్తాన్ని కేన్సర్ రోగుల సంక్షేమానికి ఉపయోగిస్తానని ప్రకటించింది ఆ బామ్మ. ఈ బామ్మగారి లో ఉన్న అసలు విశేషం మరోటి కూడా ఉంది. కేన్సర్ బారిన పడిన ఈ బామ్మగారు ఎంతో ధైర్యంగా కేన్సర్‌ను జయించిన విజేతగా నిలిచిందంటే ఎవరికీ నమ్మశక్యం కాదు!

## ఫ్యాషన్ ఐకాన్ బామ్మ!

"ఎప్పుడూ ఒకేరకంగా కనిపిస్తే ఏం బాగుంటుంది నాకలా నచ్చదు. అలా ఉండాలంటే నాకు చాలా బోర్ కొడుతుంది. రోజుకో రకం కొత్త లుక్‌లో కనపడాలి. అదే సమయంలో మనకు మనం కంఫర్ట్‌గా ఉంటూ, చూసేవాళ్లకి స్టయిల్‌గా కనిపించాలి అప్పుడే బాగుంటుంది" ఈ మాటలు ఏ టీనేజ్ అమ్మాయో, లేదంటే ఇరవైయేళ్ళ యువతో చెప్పిందనుకుంటే మీరు పొరపడినట్టే. ఇది చెప్పింది సాక్షాత్తూ అరవై సంవత్సరాల బామ్మగారన్నమాట. బామ్మంటే అలాంటిలాంటి బామ్మగారు కాదండోయ్ ఎస్‌బి ఎస్ టీవీ నెట్‌వర్క్‌కి స్టయిలిస్ట్‌గా పనిచేస్తున్న లేస్లీక్రాఫోర్డ్. తను చేస్తున్న పనికి తగ్గట్టుగా ఉండాలి కదా అందుకే అరవై ఏళ్ల వయసులో కూడా ప్రముఖ ఫ్యాషన్ ఐకాన్‌లను తలదన్నేలా రోజుకో రకం స్టయిల్‌తో చూపరులను ఆకట్టుకుంటోంది. మొదట్లో సిని మాలకు డెకరేషన్, ప్రొజెక్షన్ డిజైనింగ్‌లో పని చేసి ఇప్పుడు ఎస్‌బీఎస్ టీవీ నెట్‌వర్క్‌లో చేరింది. సంవత్సరం నుంచి తొడిగిన దుస్తులు తొడగకుండా వింత వింత డ్రెస్‌లతో గెటప్‌లతో జనాల్ని అలరిస్తోందీ బామ్మ! ఈ బామ్మగారికి అభిమానులు కూడా ఎక్కువేనండోయ్

ఇన్‌స్టాగ్రామ్‌లో ఇప్పటికే అయిదువేల మంది ఈ బామ్మగారిని ఫాలో అవుతున్నారట.

## వరల్డ్ రికార్డ్స్ బామ్మ

నూరేళ్ళు వయసు నిండిన నిఖార్సయిన జపాన్ బామ్మ మెయికో నగోకా. ఈత కొట్టడంలో ప్రపంచ రికార్డు సృష్టించింది. జపాన్‌లోని మత్సుయామాలో జరిగిన ఈతపోటీలో ఈ బామ్మ 1500 మీటర్ల దూరాన్ని 75 నిమిషాల వ్యవధిలో ఈది ప్రపంచ రికార్డు నెలకొల్పింది. చెప్పుకోదగ్గ విశేషమేంటంటే ఈ బామ్మ ఈత నేర్చుకున్నదే 82 యేళ్ళ వయసులో! ఆ వయసులో ఈత ఊసెత్తడమే ఒక విచిత్రమంటే, పోటీల్లో కూడా పాల్గొని రికార్డు సాధించడం మరింత విశేషం. ఈ బామ్మగారు ఇప్పటి వరకు 24 ప్రపంచ రికార్డులు సృష్టించారట.

## ఎన్నికల్లో గెలిచిన 102 యేళ్ళ బామ్మ!

నడుము కొంచెం వంగినా ఆత్మస్థయిర్యానికి లోటులేదంటోంది 102 సంవత్సరాల బామ్మ గైతమమ్మ. ఆ వయసులో ఎన్నికల్లో పోటీ చేసి విజయం సాధించింది. గడచిన జూన్‌లో కర్నాటక రాష్ట్రంలో జరిగిన పంచాయితీ ఎన్నికలలో చామారాజనగర్ జిల్లా కొళ్లేగాల తాలూకా దొడలతూరు గ్రామ పంచాయితీ వార్డులో పోటీచేసింది బామ్మ. తన భర్త మరణం తర్వాత గ్రామం అభివృద్ధిలో బాగా వెనుకబడి పోయిందని, అందుకే తాను ఎన్నికల్లో గెలిచి గ్రామానికి పూర్వ వైభవం తెస్తానని వాగ్దానం చేసింది. ఆమె ఆశయాలకు మెచ్చి 136 ఓట్ల మెజారిటీతో గెలిపించారు ఓటర్లు. దొడలతూరును ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానంటోంది బామ్మ!

## 93 యేళ్ళ బామ్మ విజయోత్సవ ర్యాలీ

మహారాష్ట్ర పూనే జిల్లాలోని థోర్ భాంబుర్‌వాడి గ్రామ పంచాయితీ ఎన్నికల్లో బంపర్ మెజారిటీతో గెలుపు సాధించింది గంగూభాయి. 93 యేళ్ళ వయసులో సాధించిన ఈ గెలుపుతో విక్టరీ సింబల్ చూపిస్తూ విజయోత్సవర్యాలీలో పాల్గొని ఇలా ఎంజాయ్ చేస్తోంది బామ్మ గంగూభాయి. అదీ ఆ హడావిడీ. తన మీద నమ్మకముంచి ఇంత మెజారిటీతో తనను గెలిపించిన ప్రజలకు అన్నివిధాల సాయపడతాననీ, గ్రామంలో త్రాగునీరు రోడ్డు నిర్మాణం వంటి ఎన్నో సౌకర్యాలను కల్పిస్తానని హామీలు గుప్పించేసిందట ఈ గంగూభాయి బామ్మగారు.

## తొంభైఒక్కేళ్ళకు డాక్టరేట్

ఈ బామ్మ పేరు కొలెట్టె బోర్లియర్. 91 ఏళ్ల వయసులో ఈ బామ్మగారు డాక్టరేట్ పట్టా సాధించారు. అది కూడా హైడిస్టింక్షన్‌లో. నిజానికి 30 యేళ్ళ క్రితమే ఈ బామ్మ పిహెచ్‌డికి శ్రీకారం చుట్టినా మధ్యమధ్య తీసుకున్న విరామం వల్ల ఇంతకాలం పట్టిందట. ఇంతకీ ఈమె పరిశోధనాంశం ఏంటో తెలుసా? ఇరవయ్యో శతాబ్దిలో ఫ్రాన్స్‌లోని బేసన్‌కన్ వలసదారులమీద పరిశోధన చేసారీబామ్మగారు.

## 93 యేళ్ళ వయసులో యోగా చాంప్

ఎంతో స్టయిల్‌గా అంతకంటే స్లిమ్‌గా కనిపిస్తున్న ఈ బామ్మగారు ఎంత సునాయాసంగా యోగాసనాలు వేస్తున్నారో చూశారా! ఆవిడ వయసు 93 ఏళ్లు. కాని చూడండి ఇరవై ఏళ్ల అమ్మాయిలా ఎంత ఈజీగా ఆసనాలు వేస్తోందో! ఇంతకీ ఈవిడెవరో తెలుసా? ఒకప్పటి మోడల్, హాలీవుడ్ నటి తావో పోర్చాన్‌లించ్. అరవై ఏళ్ల క్రితం మనదేశానికి వచ్చిన ఈ బామ్మ గారు అప్పట్లో యోగాసనాలు నేర్చుకున్నారు. హాలీవుడ్‌లో సినిమా చాన్సులు తగ్గిన తరువాత యోగాను వృత్తిగా చేసుకుని సొమ్ము చేసుకోవడం ప్రారంభించారు. అమెరికా, ఫ్రాన్స్ , ఇండియాలలో ఈమెకు చాలా మంది అభిమానులున్నారు. విశేషమేంటంటే లించ్ కొన్ని సంవత్సరాల క్రితం కిందపడటంతో తుంటి ఎముక విరిగింది. ఆసనాలు వేయకూడదని డాక్టర్లు సూచించినా మొక్కవోని పట్టుదలతో ఆసనాలను ఇంకా ప్రాక్టీస్ చేస్తూనే ఉంది. సెంచరీకి దగ్గర పడుతున్న ఈ వయసులో కూడా ఉదయం ఐదు గంటలకే నిద్రలేచి యోగా క్లాసులతో బిజీ బిజీగా కాలం గడిపేస్తోంది లించ్ బామ్మ. మళ్లీ రాత్రి పన్నెండుకి గానీ పక్కచేరదట. అన్నట్లు ఈ బామ్మ గారు 'ది యోగిక్ జర్నీ ఆఫ్ లైఫ్' అనే ఒక పుస్తకం కూడా రాశారట.

## సంఘసేవలో బామ్మ

మధ్యప్రదేశ్ ఇండోర్‌కు చెందిన భక్తి యాదవ్ ఆ నగరంలోనే తొలి మహిళా డాక్టర్. 68 సంవత్సరాలుగా ఆమె గైనకాలజిస్ట్‌గా సేవలందిస్తున్నారు. ఇప్పుడీమె వయసు 91. ఇప్పటికీ ఆమెలో రిటైర్మెంట్ ఆలోచన లేదు. ఎంతో మందికి ఉచిత వైద్యసేవ లందిస్తున్నారు. ఇప్పటికే కొన్ని వేల డెలివరీలు చేశారు భక్తి యాదవ్. ఎంతో హుషారుగా చలాకీగా రోగులకు సేవలందిస్తూ వైద్యం చేస్తున్నారు. ముఖ్యంగా మధ్యప్రదేశ్ గిరిజన ప్రాంత మహిళలకు పైసా కూడా తీసుకోకుండా ఉచిత సేవలందిస్తున్నారామె. అందుకే అక్కడి ప్రజలు భక్తియాదవ్ పట్ల భక్తి ప్రపత్తులు ప్రదర్శిస్తారు.

## సిగరెట్ల బామ్మ

ధూమపానం ఆరోగ్యానికి మంచిది కాదు. ఊపిరితిత్తులు పాడయిపోయి పరలోకానికి పయనం కట్టేస్తారని డాక్టర్లు అదేపనిగా హెచ్చరిస్తారు. కానీ నిరంతరం గుప్పుగుప్పున పొగవదులుతూ 113 సంవత్సరాలుగా ఆరోగ్యంగా ఆనందంగా జీవించేస్తోందీ బామ్మ! ఆశ్చర్యంగా లేదూ! కానీ అందరికీ ఈ బామ్మగారు ఇప్పుడు ఒక ప్రశ్నార్థంగా మారిపోయింది. ఈ బామ్మ పేరు బాతుకీ. తన పదిహేడవ యేట నుండే సిగరెట్లు ఊదిపారేస్తోందట. అంటే ఈ బామ్మగారు ధూమపానంలో 96 యేళ్ళు అనుభవం సంపాదించిందన్నమాట! రోజుకు అక్షరాలా 30 సిగరెట్లు మసిచేసేస్తోందట. ధూమపానమే తన ఆరోగ్య రహస్యం అంటోందీ బామ్మ. అయితే బయట అమ్మే కంపెనీ సిగరెట్ల జోలికి పోకుండా పల్లెల్లో తయారు చేసే బీడీల్లాంటివే తాను కాలుస్తానని అదే తన ఆరోగ్య రహస్యమని సెలవిస్తోందీ బామ్మగారు.

నిజంగా ఈబామ్మలను చూస్తుంటే స్ఫూర్తితో పాటు, ఒకింత ఆశ్చర్యం మరొకింత వింతగా కూడా ఉంది కదూ!

-మావూరు విజయలక్ష్మి

# ఒకానొక భ్రమ

-నాయుని కృష్ణమూర్తి



**రాత్రి ఒంటిగంట దాటి ఉంటుంది. నిద్ర పట్టకుండా నా గది కిటికీ ముందు కూర్చుని దూరంగా ఆకాశం వంక చూస్తున్నాను. మినుకు మినుకుమంటున్న చుక్కలు క్రమంగా అదృశ్యం అవుతున్నాయి. నల్లటి మబ్బులు వాటిని కమ్మేస్తున్నాయి. చూస్తూచూస్తూ ఉండగానే అన్ని చుక్కలూ అదృశ్యమయ్యాయి. దట్టంగా మేఘాలు. ఏమీ కనిపించడం లేదు.**

**నా మనసుకూడా స్పష్టంగా లేదు. దిగులుగా ఉంది. ఎప్పుడూ అంతే! అస్తవ్యస్తమైన సమాజం అసహ్యంగా కనబడుతుంది. రొచ్చు రాజకీయాలు, కుళ్ళిపోయిన అవినీతి, ఎప్పటికప్పుడు ఒకర్నొకరు దోచుకోవాలనుకునే మనస్తత్వం... ఛీఛీ అనిపిస్తుంది.**

కూర్చున్న కుర్చీలో తల వెనక్కువాల్చి ఆలోచించడం మొదలు పెట్టాను. నాకే అమానుషమైన శక్తులు వస్తే ఏం చేస్తాను? - అని ఆలో చించడం మొదలుపెట్టాను.

మొత్తం దేశంలో ఉన్న రాజకీయనాయకులు అందరినీ రాజస్థాన్ ఎడారిలో నిలబెట్టి అక్కడో బ్రహ్మాండమైన కోట, మరుగు దొడ్లు కట్టిస్తే బాగుంటుంది అనిపించింది. ముందు తాగునీటి సౌకర్యం కూడా వాళ్ళచేతనే ఏర్పాటు చేయించాలి. పెద్దపెద్ద నాయ కులు ఇటుకలు, మట్టిమోస్తున్న దృశ్యాలు కనిపించాయి. ఆనందం వేసింది. కాసేపటి తర్వాత విసుగుపుట్టింది. అందర్నీ బాంబులు పెట్టి కాల్చి పడేస్తే పీడా వదులుతుంది అనిపించింది. వాళ్ళకు భార్యలుంటారు. పిల్లలుంటారు. వాళ్ళు రాజకీయాల్లోకి రారా? ఇంకో ప్రశ్న పుట్టుకొచ్చింది. మొత్తం మీద నా ఆలోచనలవల్ల ప్రయోజనం ఉండదు అనిపించింది.

రాజకీయనాయకుల్తో బాటు అన్ని విభాగాల్లోని అధికారులను కూడా అంతం చేయాలి. పనిలో పని బాధ్యతా రహితంగా ఉండే ఉపాధ్యాయులను, డాక్టర్లను కూడా చేరిస్తే...? నా ఆలోచన నాకే నవ్వు తెప్పించింది. ఇక మిగిలేది ఎవరు?

కాస్సేపు కళ్ళు మూసుకున్నాను. బయట వర్షం ఉధృతి ఎక్కువయింది. చల్లటి గాలి కిటికీలోనుండి దూసుకొచ్చి నా ముఖాన్ని విసురుగా తాకుతోంది.

వానచినుకులు పడితే నాకు గుర్తొచ్చేది పార్వతి ముఖం. పెద్ద పెద్ద కళ్ళు, చింపిరిజుట్టు, మాసిన జాకెట్టు, అతుకులు వేసి కుట్టిన పావడా.. అమాయకంగా నవ్వేది. ఎప్పటి సంగతి? యాభై ఏళ్ళకు ముందు పార్వతిని చూశాను. నా చిన్నప్పుడు ఉన్న మేకల చిన్నపల్లె నుండి నాన్నకు ట్రాన్స్‌ఫరై వెళ్ళిపోతుంటే పార్వతి వెక్కివెక్కి ఏడ్చింది. ఆమె ఏడ్చినప్పుడు భోరుమని వర్షం కురుస్తోంది. నాకు బాగా గుర్తు. మా కళ్ళ నుండి కారినవి కన్నీళ్ళో వర్షపునీళ్ళో తెలీదు. నా కోసం అంతగా ఏడ్చినవాళ్ళు ఎవరున్నారు? గతంలోకి తొంగి చూశాను. ఏ సందర్భంలోనూ, ఎవరూ నా కోసం ఏడవలేదు.



నేను కూడా ఎవరి కోసమూ ఏడవలేదు. ఒంటరి బతుకు బతుకుతున్నాను. నా కోసం కూడా నేను ఏడ్చుకోలేదు.

అప్రయత్నంగా కళ్ళు చెమ్మగిల్లాయి. రెండు చేతుల్తో కళ్ళు తుడుచుకొని కిటికీలో నుండి వర్షం వంక చూడసాగాను.

సెల్‌ఫోన్ మోగినట్లయింది. రాత్రి తొమ్మిదింటికి ఫోన్ ఆఫ్ చేశాను. అయినా ఎలా మోగుతోంది? ఆశ్చర్యంగా తలతిప్పి చూశాను. నాలుగడుగుల దూరంలో టేబుల్ మీదున్న సెల్‌ఫోన్ నుండి సరికొత్త రింగ్‌టోన్ వినిపిస్తోంది. నేను సెట్ చేసింది కాదు. ఆశ్చర్యంగా ఫోన్ దగ్గరికెళ్ళి డిస్‌ప్లేలో నంబరు కోసం చూశాను. ఫ్రమ్ అన్‌నోన్ సోర్స్ అని కనిపిస్తోంది. సాధారణంగా విదేశాల నుండి వచ్చే ఫోన్ కాల్స్‌లో ఒక్కోసారి అలా జరుగుతుంది.

ఫోన్ చేతిలోకి తీసుకుని ఆన్‌చేసి, 'హలో... ఎవరండీ?' అన్నాను.

'నేను' అవతలివేపు నుండి వినిపిస్తున్న కంఠస్వరాన్ని గుర్తించలేకపోయాను. 'క్షమించండి. మీరు ఎవరో గుర్తుపట్టలేక పోతున్నాను' నా మాటలకు బదులుగా అవతల వేపు నుండి, 'నేనయ్యా... దేవుణ్ణి' అనే సమాధానం వినిపించింది.

రాత్రి ఒంటిగంటప్పుడు ఫోన్ చెయ్యడమే కాకుండా, 'నేను దేవుణ్ణి, దయ్యాన్ని" అని విసిగిస్తున్న వ్యక్తి పట్ల కొంత నిర్లక్ష్యం ఏర్పడింది. నాకు కలిగే విసుగు, నిర్లక్ష్యాన్ని మాటల్లో ప్రదర్శించే తత్వం కాదు నాది. అందుకే వీలయినంత సౌమ్యంగా, 'మీరు దయచేసి రేపు ఉదయం పదకొండు గంటలకు ఫోన్ చేస్తారా? అప్పుడయితే కొంత తీరిగ్గా మాట్లాడుకోవచ్చు' అన్నాను. వెంటనే అవతలి వేపు నుండి ఫోన్ కట్టయింది. బహుశా ఆ వ్యక్తికి కోపం వచ్చిందేమో! వస్తే రానీలే అనుకున్నాను.

ఆ తర్వాత దేవుడి ఫోన్‌కాల్ సంగతి నా బుర్రలో లేదు. ఒకటి రెండు మార్లు దేవుడిపేరు గుర్తుకొచ్చి నవ్వు వచ్చింది.

మరుసటిరోజు ఉదయం మేడమీది గదిలో కూర్చుని ఉన్నాను. చేతిలో ఉన్న పుస్తకాన్ని తదేకంగా చదువుతున్నాను. హఠాత్తుగా సెల్‌ఫోన్ రింగ్ కావడంతో నా ఏకాగ్రత భంగమయింది. టైం చూస్తే సరిగ్గా పదకొండు, రింగ్‌టోన్ రాత్రి వినబడిందే! ఎందుకో అది వినబడుతుంటే కొంత భయం వేసింది. ముఖంమీద చెమటలు కూడా పట్టాయి. వణుకుతున్న కాళ్ళతో సెల్‌ఫోన్ ఉన్న టేబుల్ దగ్గరకు వెళ్ళాను. ఫోన్ ఆన్‌చేసే సాహసం చెయ్యలేకపోయాను.

**రొచ్చు రాజకీయాలు, దోపిడీ మనస్తత్వం...ఛీ.. సమాజంపై ఏవగింపు పుట్టిందతడికి. అవినీతిపరులందర్నీ అంతం చేయాలనిపించింది. తనకి అమానుషమైన శక్తులుంటే బాగుణ్ణనిపించింది. ఇంతలో ఫోన్ మోగింది. అవతల లైన్‌లో దేవుడు! అవును నిజంగా దేవుడే. నీతో మాట్లాడాలి ఫలానా చోటుకు రమ్మని పిలిచాడు. అతడు మొదట నివ్వెరపోయాడు. అతడు దేవుడు పిలిచినచోటకు వెళ్ళాడా? దేవుణ్ణి ఏం కోరికలు కోరాడు?**

ఆ అవసరం కూడా లేకపోయింది. ఫోన్ తనంతకు తానే అన్ అయింది. 'హలో' అనే మాటలు వినిపించాయి.

నేను కొంత చైతన్యం తెచ్చుకున్నాను. మాటలు కూడ గట్టుకుని, 'క్షమించండి. రాత్రి ఏదో చిరాగ్గా ఉండి మీతో సరిగ్గా మాట్లాడలేదు. దయచేసి మీరు ఎవరో స్పష్టంగా చెబుతారా?' అన్నాను.

'చెప్పాను కదా! నేను దేవుణ్ణి' అతడి కంఠధ్వనిలో కొంత హాస్యం కలిసినట్లు అనిపించింది.

'మీ తల్లిదండ్రులు మీకు దేవుడు అని పేరు పెట్టారా?' నాకు ప్రశ్నించే ధైర్యం వచ్చింది.

'లేదు లేదు. నాకు తల్లిదండ్రులు లేరనే అనుకుంటున్నాను. నువ్వడిగిన ప్రశ్నకు సమాధానం - నాకు దేవుడని పేరు పెట్టింది మీ మానవులే.."

అవతలి వ్యక్తి సరదాగా మాట్లాడుతున్నాడని అనిపించ లేదు. 'అయితే మీరు మానవులు కారు. మొదట్లో పరిచయం చేసుకున్నట్లు దేవుడూ కారు. మరెవరు?'

'శక్తిని, చైతన్యాన్ని'.

'అర్థం కావడం లేదు'

'ఈ మధ్య హిగ్స్ అనే శాస్త్రజ్ఞుడు అణువుల్లో భారం కలిగించే పార్టికల్ ఒకటుందని, అది గాడ్ పార్టికల్ అని అన్నాడు. ఆ విషయం తెలీదా? నేనే ఆ గాడ్ పార్టికల్. దైవకణాన్ని'.

నా బుర్ర చురుగ్గా పని చెయ్యడం మొదలు పెట్టింది. 'మా శాస్త్రజ్ఞులు అణువులో బరువు కలిగించేది ఏదో ప్రస్తుతానికి స్పష్టంగా తెలియక

పోవడం వల్ల గాడ్ పార్టికల్ అంటున్నారు. తెలిస్తే ఆ పేరు మార్చేస్తారు, తెలుసా?'

'పోనీవయ్యా గొడవెందుకు? మీ జ్ఞానం పూర్తిగా వికసించేంతవరకూ అయినా నేను ఉన్న ట్టేనా? కాదా?'

తర్కం మొదలుపెట్టాను. 'అప్పుడు లేని వాడివి ఇప్పుడెలా ఉంటావు? ఇప్పుడు ఉంటే అప్పుడు లేకుండా ఎలా పోతావు?'

'నేను నేర్పిన చదువు నాకే నేర్పిస్తున్నావు. సూటిగా ఒక ప్రశ్న అడుగుతాను. సమాధానం చెప్పు. నువ్వు దేవుడు లేడనుకుంటున్నావా? వద్దనుకుంటు న్నావా? బాగా ఆలోచించి సమాధానం చెప్పు'.

వెంటనే సమాధానం చెప్పే ప్రశ్నకాదు దేవుడు వేసింది. ఆలోచించడం మొదలుపెట్టి ఒక పట్టాన తెగక, 'నాక్కొంచెం వ్యవధి కావాలి' అన్నాను.

'సరే... సాయంకాలం వరకూ సమయం తీసుకో. సరిగ్గా అయిదు గంటలకు బయలుదేరి బోయకొండ రూట్లో పదమూడు కిలోమీటర్లు రా. అక్కడ నీ కోసం ఎదురు చూస్తుంటాను. ఇంకెవర్నీ వెంటబెట్టు కుని రావద్దు..' ఫోన్ కట్టయింది.

బుద్ధిగా దేవుడు చెప్పినట్లు సాయంకాలం అయిదు గంటలకు బయలుదేరాను. అర్ధగంట ప్రయాణం. దేవుడు చెప్పిన చోటికి చేరుకున్నాను. ట్రాఫిక్‌కు ఇబ్బందిలేకుండా రోడ్డు పక్కన కారు పార్క్‌చేసి దేవుడికోసం ఎదురు చూడడం మొదలు పెట్టాను. రోడ్డు పక్కనే ఒక విశాలమైన బండ ఉంది. చదునుగా ఉన్న దానిమీద సౌకర్యంగా కూర్చోవచ్చు. చుట్టూ చూస్తున్న నాకు ఆ బండమీద నలభై యాభై అడుగుల దూరంలో ఒక వ్యక్తి కూర్చొని ఉండడం కనిపించింది. నేను తల అటువైపు తిప్పినప్పుడు ఆ వ్యక్తి గాలిలోకి చెయ్యిఊపుతూ నన్ను రమ్మని పిలిచాడు. యాంత్రికంగా నేను అటువైపు నడిచాను. అతి సాధారణమైన వ్యక్తి. తెల్లటిబట్టలు వేసుకొని ఉన్నాడు. 'ఇతడేనా దేవుడు?' అనే ప్రశ్న పుట్టు కొచ్చింది గాని, 'దేవుడు ఎలాగైనా ఉండొచ్చుకదా' అని పించింది. అప్రయత్నంగా చేతులు జోడించి, 'నమస్తే' అన్నాను.

'కూర్చో...' అన్నాడు దేవుడు. కూర్చున్నాను. 'ఇప్పుడు చెప్పు. దేవుడు లేడనుకుంటున్నావా?' వద్దనుకుంటు న్నావా?'

'ఉన్నా లేకపోయినా దేవుడు అనే భావన మనిషిలో ఉండాలి స్వామీ! లేకపోతే ప్రపంచం ఇంకా భ్రష్టుపట్టి పోతుంది'.

'నిన్న ఏదేదో అనుకున్నావు కదా! అవినీతి పరులు అందర్నీ రాజస్థాన్ ఎడారిలో అంతం చేసెయ్యా లని.... ఇంకా ఏదేదో అనుకున్నావు. నువ్వు కోరు కున్నట్లు నీకా శక్తులు ఇచ్చేదా?'

'వద్దు స్వామీ! నేను ఆలోచించింది తప్పు. వైవిధ్యంగా ఉండడం ప్రపంచలక్షణం. మంచీచెడూ రెండూ ఉండాలి..'

"సరే.. ఇప్పుడు నీకు ఏం కావాలి? ఏం కోరు కున్నా నీ కోరిక నెరవేరుస్తాను"

"నిజమా.. ఏం కోరినా నెరవేరుస్తారా?' కొంత సంశయం నా గొంతులో ధ్వనించినట్లు అని పించింది.

'నీకు అనుమానం దేనికి? ఈ కనిపించే లోయ నంతా క్షణంలో పసుపుపచ్చని పూలతో నింపెయ్యనా?' దేవుడు అడిగాడు. నేను దేవుణ్ణి పరీక్షిస్తున్నట్లు అని పించలేదు. అయోమయంగా తల ఆడించాను. అంతే. క్షణకాలం కూడా గడవలేదు. లోయ మొత్తం పసుపుపచ్చని పూలతో నిండిపోయింది. నా మనస్సు స్వాధీనం తప్పింది,. సాగిలపడి దేవుడికి నమస్క రించాను. చల్లటి చెయ్యి తలను తాకింది. స్పృహ వచ్చినట్లు లేచి కూర్చున్నాను.

'ఇప్పుడు అడుగు. నిజంగా నీకు ఏం కావాలో"

ఒక్కక్షణం కళ్ళు మూసుకున్నాను. ఏమడిగినా దేవుడు నిశ్చయంగా నా కోరికను నెరవేరుస్తాడు. ఏమడగాలి? వందలాది కోరికలు మెదడులో పరిభ్ర మించాయి. మనసులో ఏదీ నిలవలేదు. చివరికి ఒకటి కాస్సేపు అటూ యిటూ ఆడింది. 'స్వామీ! నా కొడుకూ కోడలూ మనవళ్ళూ అంతా అమెరికాలో సెటిలయిపోయారు. వాళ్ళను ఒక్కమారు చూస్తే బాగుం టుంది. పిలిపించగలరా?' అని అడుగుదామని ఆగి పోయాను. నోటివరకూ వచ్చిన మాటల్ని దిగ మింగేశాను. వందకోట్లు కావాలి. వెయ్యికోట్లు కావాలి లాంటి కోరికలు కూడా వెనకబడ్డాయి.

చివరికి అన్ని కోరికలనూ పక్కకు తోసుకొని ఒక కోరిక ముందుకొచ్చి నిలబడింది. 'స్వామీ! నేను అయిదో తరగతి చదివేటప్పుడు పార్వతి అనే ఒక అమ్మాయి ఉండేది. నేనంటే ఆ అమ్మాయి ఇష్టపడేది. నేను కూడా ఎక్కువసేపు పార్వతితో మాట్లాడేవాణ్ణి. మా క్లాసులో ఇంకొకడు ఉండేవాడు. వాడి పేరు రాజగోపాల్. వాడికి నేను పార్వతితో మాట్లాడడం ఇష్టం లేదేమో. ఒకరోజు నేను ఒంటరిగా ఉన్నప్పుడు వాడు అకారణంగా నా చెంపమీద ఛెళ్ళుమని కొట్టాడు. నేను తిరిగి కొట్టలేదు. వాడంటే భయం. చాలా బలంగా ఉండేవాడు. లక్షా ధికారి కొడుకు. పార్వతితో నేను చనువుగా ఉండడం వాడికిష్టం లేక కొట్టాడు అనుకుంటున్నాను కాని, నిజం తెలీదు. అప్పట్నుంచీ వాడంటే నాకు మంట. మేమూ ఊరు వదిలిపెట్టి వచ్చేశాం కాబట్టి వాడు ఏమయ్యాడో, ఎక్కడున్నాడో తెలీదు. మీకు వీలయితే ఆ రాజగోపాల్ గాణ్ణి ఇక్కడికి పిలిపించండి. వాడి రెండు చెంపలూ వాయించి ఆ తర్వాత యాభై ఏళ్ళకు ముందు ఎందుకు కొట్టాడో తెలుసుకుంటాను' అన్నాడు.

దేవుడు చిరునవ్వు నవ్వి తల ఆడించాడు. మరుక్షణం నా ఎదురుగా ఇంకో కొత్తవ్యక్తి. పరీక్షగా చూశాను. రాజగోపాల్ పోలికలు కనిపిస్తున్నాయి. సూటు, బూటు వేసుకొని ఉన్నాడు. కోటీశ్వరుడు కాదు కోట్లీశ్వరుడు అనిపించింది. వాడు నా వంక అయో మయంగా చూస్తున్నాడు. పక్కనే దేవుడు ఉన్నా, దేవుడు వాడికి కనిపించడం లేదేమో అనిపించింది.

'నువ్వు... నువ్వు రాజగోపాల్ కదూ..' అన్నాను. వాడు కూడా నన్ను గుర్తుపట్టాడు. మరుక్షణం ఆనం దంగా చేతులు చాపి నన్ను కౌగిలించుకున్నాడు. నేను వాడి కౌగిలిలో ఒదిగిపోయాను. ఇద్దరి కళ్ళ లోనూ నీళ్ళు. కాసేపటికి తెప్పరిల్లాం.

'ఒరేయ్... మనం అయిదో తరగతి చదివే టప్పుడు ఒకరోజు నువ్వు చెంపదెబ్బ కొట్టావుకదరా... ఎందుకు కొట్టావురా?' అన్నాను. ఇప్పుడే దెబ్బ తగిలినట్లు నా చెంపను నిమురుకున్నాను.

రాజగోపాల్ నవ్వాడు. 'చిన్నతనంరా.. నీకు అన్ని సబ్జెక్టుల్లోనూ ఫస్టుమార్కులు వచ్చేవి. నాకు నలభై యాభైకి మించేవి కావు. ఏదో ఉక్రోషం. నిన్ను అన వసరంగా కొట్టాను. నిన్నుకొట్టి తప్పుచేశానని నాకు ఇప్పటికీ అనిపిస్తోంది. సారీరా..' అన్నాడు.

'అయితే పార్వతితో నేను చనువుగా ఉన్నానని కాదు నువ్వు కొట్టింది".

'ఏ పార్వతి... ఆc... గుర్తుకొస్తోంది. పాపం ఆ అమ్మాయి శ్రీ పెరంబదూరులో ఒక వృద్ధాశ్రమంలో ఉంటోందటరా. చూసుకునేవాళ్ళెవరూ లేరు..' అంటూనే రాజగోపాల్ అదృశ్యమయ్యాడు.

దేవుడు చిరునవ్వు నవ్వుతూ, 'ఎవర్నో కొట్టాలని పిలిపించావు. కొట్టలేదు. ఇప్పుడు ఇంకెవరు కావాలో చెప్పు. పిలిపిస్తాను' అన్నాడు.

'పిలిపించేదీ వద్దు స్వామీ.. శ్రీ పెరంబదూరులో పార్వతి ఉందట. అక్కడికి నన్ను చేర్పించు. ఆమెకు ఎవరూ లేని లోటును నేను తీరుస్తాను' అన్నాను.

దేవుడు అదృశ్యమయ్యాడు. నేను నా కారు, ఏటీఎం కార్డులతో బాటు శ్రీపెరంబదూరు వృద్ధా శ్రమం ముందుకు చేరాను.

ఎక్కడి నుండి పుట్టుకొచ్చాయో నల్లటి మేఘాలు ఆకాశం నిండా అలుముకున్నాయి. చిటపట చినుకులు మొదలయ్యాయి.

సెల్:94408 04040



# అమ్మాయి అదరగొట్టింది!

త్వరలోనే రోబో రాజ్యం ఏర్పడబోతోందా అనే సందేహం వస్తోంది ఈ మధ్య అందరికీ! రోబోల ప్రాబల్యం అంతలా పెరిగిపోతోంది మరి! తాజాగా బెర్లిన్‌లో జరిగిన ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫెయిర్‌లో కూడా ఒక రోబో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.

జపాన్‌కు చెందిన తోషిబా కంపెనీ అచ్చం అమ్మాయిలా కనబడే రోబో తయారుచేసింది. దాని పేరు చిహిరా కానే. సడన్‌గా చూస్తే నిజమైన అమ్మాయిలా కనిపిస్తుంది. చక్కగా చేతులు కదిలిస్తూ మాట్లాడుతుంది. తన హావభావాలతో ఎదుటివాళ్ళను కట్టిపడేస్తుంది. బెర్లిన్‌లో జరిగిన ఇంటర్నేషనల్ ట్రేడ్ ఫెయిర్ ఇన్ఫర్మేషన్ కౌంటర్‌లో కూర్చుని అందరినీ ఆకర్షించింది చిహిరా. ఫెయిర్‌కి వచ్చినవాళ్లు అడిగే ప్రశ్నలకు చక్కగా సమాధానాలు ఇస్తోంది. ఇంగ్లీషు, జర్మనీ, జపనీస్, చైనీస్... ఏ భాషలో అడిగినా టక్కున బదులిస్తోందట మరి! ఫెయిర్‌లో జరిగే కార్యక్రమాల వివరాలను చక్కగా వివరిస్తోందట! రోబోనా మజాకా!

# సురభి

## బ్రాండ్ అంబాసిడర్

సోషల్‌మీడియాలో లక్షల మంది ఫాలోయర్లు...ఫ్యాషన్‌కే చిరునామా... అంతేకాదు ఒక కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్ కూడా! ఇంతకీ ఎవరా సూపర్ మోడల్ అనుకుంటున్నారు కదూ! ఈ ఫాలోయింగ్ అంతా ఓ బుజ్జి బుల్లి శునకానికండీ!

అమెరికాలోని న్యూయార్క్‌కి చెందిన కటీ స్టురినో ఓ బుజ్జి కుక్కని పెంచు కుంటోంది. దానిపేరు టోస్ట్. పదేళ్ళుంటాయి. కానీ దంతాలు లేవు. ఎప్పుడూ నాలుక బయటకు పెడుతుంది. అయితేనేం అదే దాని ఫ్యాషన్ సింబల్. అంతేకాదండోయ్, కరేన్ వాకర్స్ అనే ప్రముఖ గాగుల్స్ కంపెనీకి బ్రాండ్ అంబాసిడర్‌గా వ్యవహరిస్తోంది. గాగుల్స్ పెట్టుకుని రకరకాల స్టైల్స్‌లో ఫోటోలకు ఫోజులిచ్చింది టోస్ట్! ఆ ఫోటోలను అప్‌లోడ్ చేసినప్పుడు వాటికి వచ్చిన లైక్స్ చూసి టోస్ట్ పేరు మీద ఇన్‌స్టాగ్రామ్ ఖాతా ఓపెన్ చేసింది స్టురినో! ఇంకేం ఫాలోయర్లు వెల్లువెత్తారు. ఆ సంఖ్య ఇప్పుడు దగ్గర దగ్గర నాలుగు లక్షలకు చేరువలో ఉంది. ఆ బుజ్జి శునకం ఫోజులు నచ్చాయో, దాని రూపు నచ్చిందో కానీ అభిమానులు దాని ఫోటోలు చూసేందుకు తెగ ఇదైపోతున్నారట!

## సరీసృపాల కాఫీషాప్

జంతువులను చూడాలంటే అడవులకు వెళ్ళాలి లేదంటే ఏ జూపార్క్‌కో వెళ్ళాలి. అంతేకాదండోయ్, జపాన్‌లోని ఓ కాఫీ షాప్‌కి వెళ్ళినా కూడా చూడవచ్చు. కాకపోతే ఆ కాఫీషాప్‌లో కనిపించేవన్నీ పాకే జంతువులు! కాఫీషాప్‌లో పాకే జంతువులా? అని ఆశ్చర్యపోకండి. వ్యాపారాభివృద్ధికి చేసే పబ్లిసిటీలో ఇదొక టెక్నిక్!

యకోహామా నగర పొలిమేరల్లో ఉన్న ఈ కాఫీ షాపు అనేక రకాల పాకే జంతువులతో నిండి ఉంటుంది. ఇందులోకి అడుగుపెట్టినవారు అక్కడ పాకే జంతువులను ముట్టుకోవచ్చు. వాటితో ఆడుకోవచ్చు. అనేకమంది దీనికోసమే ఈ కాఫీ షాపుకు వెళ్తూ ఉంటారట. కస్టమర్లు షాపులోకి ఎంటరయ్యేముందే చేతుల్ని డిస్ ఇన్‌ఫెక్ట్‌తో కడుక్కోవాలి. వెళ్ళేటప్పుడు కూడా అలాగే డిస్ ఇన్‌ఫెక్ట్‌తో చేతులు కడుక్కుని వెళ్ళాలి. ఒకవేళ షాపులో ఈ పాకే జంతువుల వల్ల ఏదయినా ప్రమాదం జరిగితే కాఫీ షాపు ఎటువంటి బాధ్యతా వహించదు. కస్టమర్లు సెల్ఫీలకోసమైనా తమ కాఫీషాపులోకి అడుగుపెడతారని యాజమాన్యం ఈ టెక్నిక్ ఫాలో అయిపోతోంది!

## అమ్మకానికి ఆ ఊరు సిద్ధం!

ఫ్లాట్ ఫర్ సేల్, హౌస్ ఫర్ సేల్, ల్యాండ్ ఫర్ సేల్...ఇవన్నీ తెలిసినవే, చూస్తున్నవే. కానీ విలేజ్ ఫర్ సేల్ అనే బోర్డు ఎక్కడైనా చూశారా! ఇంగ్లాండ్‌లోని నార్త్ యార్క్‌షైర్ ప్రాంతానికి వెళితే అక్కడ ఈ బోర్డు కనబడుతుంది. ఒకవేళ కొనాలనుకుంటే అక్కడకు వెళ్ళవచ్చు!

ఇంగ్లాండ్‌లోని వెస్ట్ హెస్లెర్టన్ అనే ఊరు అమ్మకానికి పెట్టేశారు. దాంతోపాటు రెండు వేల ఎకరాల వ్యవసాయ భూమిని కూడా అమ్ముతున్నారు. 50 సంవత్సరాల నుంచి ఇప్పటివరకు ఈ గ్రామమంతా ఒకే కుటుంబం ఆధీనంలో ఉందట. ఇక్కడ 43 ఇళ్ళతోపాటు ఓ పెద్ద రాజభవనం, పబ్ వగైరా ఉన్నాయి. 200 కోట్లు ధర పలుకుతోందట ఈ ఊరు! విడ్డూరంగా ఉంది కదూ!

-నర్మద వాసిరెడ్డి

27

# మృత్యుంజయుడు

-వక్కంతం సూర్యనారాయణరావ్, సెల్:98662 67287

**చుట్టూ మూగిన జనసందోహాన్ని ప్రక్కలకు తోసుకుంటూ ఒక భటుడు మహామంత్రి దగ్గరగా వెళ్ళాడు. ఆయన చెవి దగ్గరగా తల వాల్చి, తగ్గు స్వరంలో ఏదో చెప్పాడు. మహామంత్రి సరే అన్నట్టు తల పంకించాడు. వీరధర్మ వైపు చూశాడు.**

**"నాయనా వీరధర్మా, అంతఃపురం నుండీ వర్తమానం వచ్చింది. మహారాణిగారు నిన్ను తమ వద్దకు ఆహ్వానిస్తున్నారు"**

**వీరధర్మ తల అడ్డంగా ఊగింది. "నాకు ప్రథమ, ద్వితీయ కర్తవ్యాలు రెండున్నాయి. ముందు అవి నెరవేరాలి..?"**

**"తప్పక నిర్వర్తిస్తాం. ఏమిటవి నాయనా?" మహామంత్రి అడిగాడు. "మహారాణిగారు దయ్యాన్ని భర్తగా పొందిన దేవత! విషవృక్షం పక్కన కల్పవృక్షం!"**

"పూర్ణమ్మ ఆనందుల కవల పిల్లలను నేను చూడాలి. ఇది మొదటి ప్రధానాంశం. రెండవ ప్రధానాంశం సుదేహ రాజ్యంలో, నదికి దగ్గరగా ఉన్న గ్రామంలో తలదాచుకున్న ఆ వృద్ధ దంపతులను క్షేమంగా ఇక్కడికి తీసుకు రావాలి.." వీరధర్మ అన్నాడు.

"రెండూ సత్కార్యాలే. సత్వరం జరిగే కార్యాలే!" మహామంత్రి చిరునవ్వుతో అన్నాడు. దగ్గరగా, వినయంగా నిలుచున్న ఉపసేనాని వైపు చూశాడాయన. "ఖడ్గపాలా, ఆనందుడినీ, అతని ధర్మపత్నినీ తీసుకురావడానికి రథాన్ని పంపించు!"

"చిత్తం, మహామంత్రిగారూ!"

"అలాగే గజకళేబరాల నుండీ రాజవీధిని శుభ్రం చేయించు. జలధారతో శుభ్రపరిచి, ముగ్గులతో అలంకరించే ఏర్పాట్లు చేయి! రాజుగారి కళేబరాన్ని జాగ్రత్తగా ఉంచు!"

"నాయనా వీరధర్మా...ఆనందుడి కుమార్తెలు రాజమందిరంలో నిర్బంధంలో ఉన్నారు. మహారాణిగారు ఇప్పటికే ఆ కన్నెపిల్లలకు విముక్తి కలిగించి ఉంటారు" మహామంత్రి అన్నాడు.

"ఈ వీరుడు సకాలంలో వచ్చాడు, మహామంత్రీ. జీవంతకుడు కన్యామణులను తన కామ దాహాన్ని ఆర్చుకోడానికి ఈ రాత్రికే ముహూర్తం పెట్టించుకున్నాడు; నా చేతే. నిజం చెప్తున్నాను. నా పితృపితామహుల మీద ప్రమాణం చేసి చెప్తున్నాను. అతి నీచమైన భయంకరమైన దుర్ముహూర్తం నిర్ణయించాను!" రాజగురువు సుధాముడు సగర్వంగా అన్నాడు. "నిధనతారలో ముహూర్తం! మహారాజు మైథున ముహూర్తం కావాలన్నారు. నేను నైధున ముహూర్తం ఇచ్చాను! మైథునం అంటే అందరికీ తెలుసు. నైధునం అంటే నిధన సంబంధం. నిధనమంటే మరణం!" నవ్వులు! ఆ నవ్వులను మించిన శబ్దంతో డెక్కల చప్పుడు వినవస్తోంది. వీరధర్మ ముఖం విప్పారింది. విచిత్రం...తను తన సువేగాశ్వం గురించి పూర్తిగా

## జరిగిన కథ

వైశాలిక రాజ్య యోధుడు వీరధర్మ. రాజపరివారం కుట్రవల్ల కన్నతల్లిని పోగొట్టుకుంటాడతడు. తిరిగి వారికి తగినశాస్తి చేస్తాడు. సంపూర్ణాయుస్సు సాధించే లక్ష్యంతో బయలుదేరతాడు. మార్గాంతరంలో ఎన్నో కష్టాలు, అనుభవాలు చవిచూస్తూ చివరకు శ్వేత మరాళ మార్గదర్శనంతో పర్వతశిఖరంపై వున్న తాపసి చిరంతనయోగిని ప్రసన్నం చేసుకుంటాడు. యోగి ద్వారా మరణ రహస్యం గ్రహించి పునరాలోచనలో పడతాడు. మదగజనగరంలో వృద్ధ దంపతుల కుమార్తెల్ని రాజు చెర నుండి విడిపించే యత్నంలో మరణ శిక్షకు గురవుతాడు. సింహగాయత్రీమంత్ర ప్రభావం వల్ల రాజుహతమై మదగజాలన్నీ అడవుల్లోకి వెళ్ళిపోయి ప్రజలు దుష్పరిపాలన నుండి విముక్తులవుతారు. ఆ రాజ్యమంత్రి సహా ప్రజలంతా వీరధర్మను ప్రశంసల్లో ముంచెత్తుతారు.

ఆ తర్వాత....

## నవ్యవీక్లి-లక్ష్మీనారాయణ జైని మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్త నిర్వహణలో

# ప్రథమ బహుమతి పొందిన నవల

మరిచిపోయాడు. అశ్వం గర్తవాటికకు కొంచెం దూరంలో ఆగింది. తనకు అంతే తెలుసు! తరువాత జరిగిన దారుణ సంఘటనలు అశ్వాన్ని మరిచిపోయేలా చేశాయి.

సువేగాశ్వం జనంలోంచి టకటక శబ్దంతో వచ్చింది. వీరధర్మను చూడగానే ఉత్సాహంగా సకిలిస్తూ, వెనక కాళ్ళ మీద పైకి లేచింది, ఉత్సాహంగా. వీరధర్మ అశ్వం దగ్గరగా వెళ్ళి, దాని మెడను ఆప్యాయంగా కౌగిలించుకున్నాడు.

"సువేగా...ఇంత సేపూ ఎక్కడున్నావమ్మా!" వీరధర్మ కలవరిస్తున్నట్టు అన్నాడు.

ఒక యువతి దగ్గరగా వచ్చి, సువేగాశ్వం మీద ఆప్యాయంగా చేతిని వేసింది. వీరధర్మ ఆమె వైపు ఆశ్చర్యంగా చూశాడు.

"రాజభటులు మిమ్మల్ని తీసుకు వెళ్ళిన కొద్ది సేపటికి గుర్రం మా ఇంటి ప్రక్కనే ఉన్న మా పెదనాన్నగారి ఇంటి ఆవరణలోనికి వచ్చింది."

"మీ పెదనాన్న..?"

"ఆనందుడుగారు. మీరు కాపాడింది ఆయననే అన్నా!" ఆ యువతి చిరునవ్వుతో అంది. "మీదే అయి ఉండవచ్చు అనుకుని, ఎవరి కంటా పడకుండా పెరడు పాకలో కట్టివేశాను."

"అలాగా!" వీరధర్మ ఆశ్చర్యంగా అన్నాడు. "సువేగా, ఆనంద దంపతుల ఇంటిని ఎలా పసిగట్టావమ్మా?" వీరధర్మ ప్రేమతో అన్నాడు. "మీ పెదనాన్నగారినీ, పెద్దమ్మగారినీ నది దాటించి, సుదేహ రాజ్య గ్రామం చేర్చింది ఈ అశ్వమే అమ్మా!" ఆ యువతితో అన్నాడు.

"ఓహో! దివ్యాశ్వం నాయనా ఇది! ఆనంద దంపతులను మోసిందిగా, వాళ్ళ శరీరాల వాసనను గుర్తుంచుకుని ఉంటుంది. ఆ శక్తే వాళ్ళ గృహ ప్రాంగణానికి చేర్చినట్టుంది!" రాజగురువు అన్నాడు.

"చాలా సేపటి నుండీ వీధిలోకి రావడానికి గుంజుతోంది. సద్దు మణిగాక, ధైర్యంగా తీసుకు వచ్చాను!" యువతి అంది.

"మంచి పని చేశావు తల్లీ! నీ పేరు?" వీరధర్మ అడిగాడు.

"అశ్విని"

"కాబట్టే నా అశ్వాన్ని జాగ్రత్తగా చూసుకున్నావు!" వీరధర్మ నవ్వాడు.

"నాయనా...మహారాణిగారు ఎదురు చూస్తూ ఉంటారు.." మహామంత్రి హెచ్చరించాడు.

"మహామంత్రిగారూ, మీ భటులు గర్తవాటిక వద్ద నా ఖడ్గాన్నీ, పిడిబాకునీ స్వాధీనం చేసుకున్నారు.."

"మందిరంలో నీకు అందజేయబడతాయి, నాయనా! పద!" అంటూ మహామంత్రి, రాజగురువు వైపు చూశాడు. "ఆర్యా, మహారాణి గారు మిమ్మల్ని వెంటబెట్టుకు రమ్మని ఆజ్ఞాపించారు."

వీరధర్మ అశ్విని వైపు తిరిగాడు. "చెల్లీ, అశ్వాన్ని నీతో తీసుకువెళ్ళు, తరువాత స్వాధీనం చేసుకుంటాను!"

"అంతకంటేనా అన్నా!" అంటూ అశ్విని సువేగాశ్వం మీద చేతిని వేసింది.

"పదండి, మహామంత్రీ!" వీరధర్మ అన్నాడు.

•••

మహారాణి మందిరాదేవి అంతఃపురానికి ముందున్న సమావేశ మందిరంలో బంగారు ఆసనం మీద



కూర్చుని ఉంది. చాలా మంది పరిచారికలు విచార వదనంతో ఆమెకు ఇరువైపులా నిలుచున్నారు.

"మహారాణిగారికి జయం...వీర యువకుడు వీరధర్మ" మహామంత్రి పరిచయం చేశాడు.

వీరధర్మ అప్రయత్నంగా చేతులు జోడించాడు. మందిరాదేవి తల ఊపుతూ, నమస్కారాన్ని స్వీకరించింది. వీరధర్మ ఆమెనే చూస్తున్నాడు. మహారాణి శిరస్సు మీద కిరీటం లేదు. ఒంటి మీద ఆడంబరాన్ని సూచించే ఆభరణాలు అంతగా లేవు. పొడుగాటి శిరోజాలు ఆమె భుజాల మీదుగా క్రిందికి జారాయి. ఆమె శరీరం సన్నగా ఉంది...

"మహారాణీ....మహారాజుగారిని..." మహామంత్రి ఏదో చెప్పబోయాడు.

మందిరాదేవి చెయ్యెత్తి, అతన్ని వారించింది. "మహామంత్రిగారూ, నేను అంధురాలిని కాను! మేడ మీద నుండి జరిగిన అద్భుతాన్ని కళ్ళారా చూశాను. మహారాజుగారిని సంహరించిన దివ్య సింహాన్ని దర్శించాను. ఈ వీరుడు నిరపరాధి! గజగర్త శిక్షలతో నా భర్త పాపాల పర్వతాన్ని తల మీదికి ఎత్తుకున్నాడు. ఆ పాపం ఆయనను బలి తీసుకుంది. జరిగిన దానిలో వీరధర్ముడి అపరాధం ఏమీ లేదు. ఈ యువ వీరుడు చేసింది ప్రాణరక్ష! దేశరక్ష! కవల కన్యల మాన ప్రాణరక్ష!"

"మహారాణివారు అద్భుతంగా సెలవిచ్చారు!" మహామంత్రి అన్నాడు.

"ఇంత కాలమూ అమ్మగారిది మహామౌనం, మహామంత్రీ! ఆ తల్లి హృదయం ఎంతగా తల్లడిల్లేదో నాకు తెలుసు!" రాజగురువు అన్నాడు.

"ప్రాణాలకు తెగించి, సాహసం చేసిన వీరధర్ముడిని సన్మానించాలనుకుంటున్నాను. సూచనలు ఇవ్వండి!" మందిరాదేవి అంది.

"ఆహా! సముచితమైన నిర్ణయం!" మహామంత్రి అన్నాడు.

"మహారాణిగారు మన్నిస్తే, నా సన్మానం గురించి నేను మనవి చేస్తాను..." వీరధర్మ వినయంగా అన్నాడు.

"అంతకంటేనా, చెప్పు నాయనా! దశాబ్దాలుగా మాకూ, మా ప్రజలకూ దాపురించిన దారుణమైన అరిష్టాన్ని తొలగించావు!" మహారాణి మందిరాదేవి అంది.

"పూర్ణానంద దంపతుల కవల కన్యలను వాళ్ళకి అప్పగించండి" అదే నాకు సన్మానం! వృద్ధ దంపతులకు వాగ్దానం చేశాను.

మందిరాదేవి మందహాసం చేసింది. "సంతోషం నాయనా! నీ కోరిక తీర్చడం మేము తలపెట్టిన సన్మానానికి నాంది!"

మందిరాదేవి తన సమీపంలో నిలుచున్న పరిచారికవైపు చూసింది. "జలజా..." అంది సాభిప్రాయంగా.

పరిచారిక జలజ వినయంగా లోపలి మందిరంలోకి వెళ్ళింది.

"వీరధర్మా, కొంత కాలం పాటు మా అతిథిగా రాజప్రాసాదంలో విడిది చేయాలి నువ్వు!" మహారాణి అంది.

**వీరధర్మ ఇచ్చిన మాట ప్రకారం ఆనందుడి కుమార్తెలకు విముక్తి లభించింది. ఆనందుడు, అతని భార్యను రథంపై ఊళ్ళోకి తీసుకువచ్చారు. జీవంతకుడి మరణంతో మహారాణి అభిమానాన్నీ, అభినందనలనూ అందుకున్నాడు వీరధర్మ. జీవంతకుడి అంత్య క్రియలు ఎవరు చేశారు? అతడి తదనంతరం రాజ్యానికి ఎవరు మహారాజయ్యారు? వీరధర్మ ఆ రాజ్యంలోనే శాశ్వతంగా ఉండిపోయాడా? అక్కడ ఏం జరిగింది?**

"ధన్యుణ్ణి! మహారాణిగారు మన్నించాలి. శాస్త్రోక్తంగా మహారాజుగారి కర్మక్రియలు నిర్వర్తించబడాలి. నేను ఇక్కడ ఉండటం ఆయన ఆత్మను క్షోభింపచేస్తుంది..." వీరధర్మ అన్నాడు.

"అది యదార్థమే!" రాజగురువు అన్నాడు. "మహామంత్రీ, రాజుగారి పార్థివ శరీరానికి అంత్యక్రియలు జరగాలి...ఆ వ్యవస్థ.."

"గర్తవాటికలో దహన కార్యం నిర్వర్తించండి!" మహారాణి అంది. "నిర్దాక్షిణ్యంగా బలహీనులను చంపిన చోటనే, వాళ్ళ అస్థికల మధ్యనే ఆ శరీరం దహించుకుపోవాలి!"

"అమ్మా...తమకు సంతానం లేదు. ఉత్తర క్రియ..." రాజగురువు ఆగాడు.

"వింధ్యాబలేశ్వరి క్షేత్రం దగ్గర పర్ణశాలలో ధీరేంద్రుడు అనే యువకుడు నివాసం చేస్తున్నాడు. అతను నా సోదరి కుమారుడు. ఏకాకి. తల్లిదండ్రులూ, తోడబుట్టిన వాళ్ళూ లేరు. అతన్ని తీసుకురండి. ఉత్తరక్రియలు చేయించండి. తదనంతరం అతడికి నేను పట్టాభిషేకం చేస్తాను!" మందిరాదేవి అంది.

"మహారాణీ, నిజమా?" మహామంత్రి ఆశ్చర్యంగా అడిగాడు.

"రహస్యంగా ఉంచాను మంత్రిగారూ. ధీరేం

## హీరో హీరోయిన్ కాళ్ళు పట్టాడు

ఇదేంటి సీన్ రివర్స్ అయిందనుకుంటున్నారా? ఈ సీన్ సినిమాలో కాదు, నిజజీవితంలోనే జరిగింది. బాలీవుడ్ సీరియల్ కిస్సర్ ఇమ్రాన్ హష్మి, అందాల భామ నర్గీస్ ఫక్రీ కలిసి ఓ సినిమా చేస్తున్నారు. షూటింగ్ సందర్భంగా కొన్ని మైళ్ళ దూరం నడవాల్సి వచ్చింది. దాంతో నర్గీస్ ఫక్రీ కాళ్ళ నొప్పులతో నడవలేనంటూ ఓ కుర్చీలో కూలబడిపోయింది. ఆమె బాధ చూడలేక ఇమ్రాన్ ఆమె కాళ్ళను సున్నితంగా నొక్కుతూ మసాజ్ చేశాడట! ఈ ఫోటో ఇప్పుడు సోషల్ నెట్‌వర్క్‌లో బాగా హల్‌చల్ చేస్తోంది.

ద్రుడి గురించి తెలిస్తే, జీవంతక మహారాజు వాడిని సజీవంగా ఉంచడు 'గజగర్త వాటికకే చేర్చి ఉండేవాడు...'

మహామంత్రీ, రాజగురువు ముఖాలు చూసుకున్నారు.

మహారాణి మందిరాదేవి వాళ్ళ చూపులు అర్థమైనట్టు చిరునవ్వు నవ్వింది. "ధీరేంద్రుడు సామాన్య బాలుడిలా, బ్రహ్మచారిలా, యువకుడిలా, ఆశ్రమంలో మార్తాండుల వారి శిక్షణలో ఆయన శుశ్రూషలో, ఆయన అడుపాజ్ఞలలో పెరిగాడు. విద్యాభ్యాసం చేశాడు. శాస్త్రాలు చదువుకున్నాడు. అర్థశాస్త్రమూ, రాజనీతిశాస్త్రమూ ఔపోసన పట్టాడు. యుద్ధవిద్యలలో నైపుణ్యం సాధించాడు..."

"మహారాణీ...అన్ని విద్యలా?" మహామంత్రి ఆశ్చర్యంగా అన్నాడు.

మహారాణి అతన్ని తదేకంగా చూసింది. "మాకు సంతాన ప్రాప్తి లేదని రాజవైద్య గురుదేవులు చెప్పిన నాడే, మార్తాండుల సంరక్షణలో రహస్యంగా ఉంచిన మా సోదరి కుమారుడినే మా కుమారుడిగా స్వీకరించి, తగిన శిక్షణకు ఏర్పాట్లు చేశాం. మీ దివంగత చక్రవర్తి శాశ్వతంగా ఉండిపోరు కదా! ఈ రాజ్యానికి, మా ప్రజలకు ధర్మకర్తలాంటి ప్రభువును ఇవ్వాలనుకున్నాను. ధీరేంద్రుడు ఆధ్యాత్మికవేత్తగా కూడా ఎదిగాడు. రాజులో వేదాంత స్పర్శ ఉండటం ప్రజలకు మంచిది. వాళ్ళకు సుఖసంతోషాలు అందించే ఆదర్శ పాలన లభిస్తుంది!"

"మహారాణి వారిది దూరదృష్టి! హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను!" మహామంత్రి వినయంగా అన్నాడు.

"ఆ తల్లిది-అమ్మ మనసు, అమాత్యా! ఈ కుల బ్రాహ్మణునికి ఎప్పుడో తెలుసు!" రాజగురువు ఉత్సాహంగా అన్నాడు.

పరిచారిక జలజ ఇద్దరు యువతులను వెంటబెట్టుకుని వచ్చింది.

"నాయనా, వీరధర్మా! ఇదిగో ఆనంద దంపతుల కుమార్తెలు" మహారాణి అంది. "నీకు అప్పగిస్తున్నాను!"

వీరధర్మ యువతుల వైపు చూశాడు. సన్నగా, పొడవుగా బంగారు తీగల్లా ఉన్నారు ఇద్దరూ. కోల ముఖాలు. సువిశాలమైన నేత్రాలు. అర్థచంద్రాకారంలో ఉన్న నుదుర్లు. నల్ల త్రాచుల్లా క్రిందికి జారిన వాలుజడలు. శరీరం మీద మెరుస్తున్న ఆభరణాలు.

"అంతఃపుర కాంతలు ఈ కన్నెపిల్లలను అలంకరించారు." మహారాణి అంది. 'గిరిజా, గిరికా! యువకుడు వీరధర్మ మీ ప్రాణ రక్షకుడు; మాన రక్షకుడు కూడా! అతని వెంట వెళ్ళండి. మీ తల్లిదండ్రులకు అప్పగిస్తాడు."

గిరిజా, గిరికా క్రిందికి వంగి మహారాణి పాదాలకు నమస్కరించారు.

"సుఖ సంతోషాలతో కలకాలం జీవించండి!" మహారాణి వాళ్ళ శిరస్సులు స్పృశిస్తూ దీవించింది.

వీర ధర్మ కొంచెం ముందుకు జరిగి, చేతులెత్తి మహారాణికి వందనం చేశాడు. "మహారాణి గారికి శతాధిక వందనాలు. నా కృతజ్ఞతను తగిన విధంగా వ్యక్తం చేసే భాషా, తమ మంచితనాన్ని వర్ణించి, అభినందించే భాషా ఈ వీరధర్మ దగ్గర లేవు! సెలవు! దీవించి, అనుమతించండి!"

"దేవుడే నిన్నిక్కడికి పంపించాడు నాయనా! నీకు శుభం కలుగుతుంది. వెళ్ళిరా ధర్మా!" మహారాణి మందిరాదేవి చిరునవ్వుతో అంది. గిరిజనూ, గిరికనూ సాభిప్రాయంగా చూసింది.

గిరిజా, గిరికా మౌనంగా వీరధర్మ వైపు అడుగులు వేస్తున్నారు. వీరధర్మ చిరునవ్వుతో చూస్తున్నాడు. చక్కని చుక్కలైన కవలలు. ఒకరు బింబం, మరొకరు ప్రతిబింబం!

"గురుదేవా, మహామంత్రీ, మీరూ వెళ్ళండి. అమ్మాయిలను సాదరంగా, సగౌరవంగా ఇంటి వద్ద దిగబెట్టి రండి! ఆ వృద్ధ దంపతులకు మా రక్షణ ఉంటుందని, ధైర్యం చెప్పండి!" మహారాణి ఆజ్ఞా పూర్వకంగా అంది...

•••

ఆనందుడు, వీరధర్మ, గిరిజ, గిరిక భోజనాలు చేస్తున్నారు. పూర్ణమ్మ వడ్డిస్తోంది. వీరధర్మకు చెరో వైపునా కూర్చున్నారు గిరిజ, గిరిక. ఆరు రుచులతో కూడిన అద్భుతమైన వంట! సనాతన మహర్షి ఆశ్రమం వదిలిన అనంతరం, అరణ్య మార్గంలో లభించే పళ్ళతో, కాయలతో, కంద మూలాలతో ఆకలి తీర్చుకున్న వీరధర్మకు చాన్నాళ్ళ తరువాత మృష్టాన్న భోజనం!

పూర్ణమ్మా, ఆనందులు తమ ప్రియ పుత్రికలను కలుసుకున్న పునఃస్సమాగమ దృశ్యం వీరధర్మ కళ్ళ ముందు కనిపిస్తోంది. గిరిజాగిరికలను వెంటపెట్టుకుని తనూ, మహామంత్రీ, రాజగురువు ఆనందుడి ఇంటికి చేరుకున్న కొద్దిసేపటికి ఇంటిముందు రథం ఆగింది. అందులోంచి దిగిన ఆనందుడినీ, పూర్ణమ్మనూ గిరిజ, గిరికలు తమ కౌగిళ్ళతో బంధించి వేశారు! నలుగురి ముఖాలు ఆనందబాష్పాలతో తడిసిపోతున్నాయి. ఆనంద పారవశ్యంతో, ఉద్రేకంతో వృద్ధ దంప

# ఇదే మొదటిసారట!

మామూలుగా అయితే ఈ మాటకు విపరీతార్థాలే వస్తాయి. కానీ సమంత చెప్పింది సినిమా గురించి కాబట్టి వేరే ఆలోచనలు రానక్కర్లేదు. తన సినిమా రిలీజ్ డేటు దగ్గరపడుతోంది అంటే సమంత తెగ టెన్షన్ పడుతుందట! ఫస్ట్ టాక్ బయటికి వచ్చేవరకూ ఆ టెన్షన్ అలాగే ఉంటుందట! ఆసమయంలో ఎంత ప్రయత్నించినా మామూలు స్థితికి రాలేదట! అయితే హీరో విజయ్‌తో నటించిన 'పోలీసోడు' సినిమా విషయంలో మాత్రం ఎలాంటి టెన్షన్ పడడం లేదట! ఇదే మొదటి సారి నేను టెన్షన్ పడకుండా ఇంత కూల్‌గా ఉండడం అంటూ చెప్పుకొచ్చింది.

తుల శరీరాలు వణుకుతున్నాయి. పొంగి వస్తున్న దుఃఖం, ఆ దుఃఖాన్ని మ్రింగి వేస్తున్న సంతోషం వాళ్ళను మాట్లాడనివ్వడం లేదు!

ఇరుగు పొరుగులు చెమ్మగిల్లిన కళ్ళతో ఆ దృశ్యాన్ని చూస్తున్నారు. మహామంత్రి ఆనందుడి భుజం మీద చేతిని వేశాడు. "ఆనందా, మీరూ, మీ పుత్రికలూ మహా అదృష్టవంతులు. యువ కుడూ, వీరుడూ అయిన వీరధర్మను విధి మీ కోసం పంపించాడు. వీరధర్మ ధైర్యసాహసాలూ, తెగింపు మీ నలుగురికీ ప్రాణభిక్ష పెట్టాయి. మీ చిట్టి తల్లులకు మాన రక్షణ చేశాయి.."

"ఆనందుడి కుటుంబానికే కాదు, మహామంత్రీ. విధి వీరధర్మను మనందరి కోసం, మన రాజ్యం కోసం, మన ప్రజల కోసం పంపించాడు. పైశాచిక పాలన అంతమైంది. జీవంతకుడి కర్మక్రియలు ముగిశాక రాజ్యంలో అందరూ పండుగ చేసు కోవాలి!" రాజగురువు సుధాముడు అన్నాడు.

"చక్కగా చెప్పారు, ఆచార్యా!" మహామంత్రి అన్నాడు. "మహారాణిగారి అనుమతితో ఆ దిశగా ప్రకటన చేయిస్తాను!"

"రాచనగరు రక్షణ నీ కుటుంబానికి ఎల్లప్పుడూ ఉంటుందని మహారాణిగారు చెప్ప మన్నారు ఆనందుడూ." రాజగురువు అన్నాడు.

ఆనందుడు చెమ్మగిల్లిన కళ్ళతో చూస్తూ, నమస్కరించాడు. "అమ్మాయిలకు అలంకరించిన ఆభరణాలు ఆ విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి గురుదేవా!"

"ఆనందా, వీరధర్మకు విశ్రాంతి అవసరం. అతడు మీ అతిథి సుమా!" మహామంత్రి అన్నాడు.

"అది మా అదృష్టం ఆర్యా! అబ్బాయి; అతని అశ్వమూ మా అతిథులే! వీరధర్మ ఎవరో వీరశూర యువకుడు కాదు; ఆపదలో అందివచ్చిన సుపుత్రుడు మాకు!"

"చక్కగా చెప్పావు!" రాజగురువు అన్నాడు. "మేం వెళ్ళి వస్తాం. జీవంతకుడి అంత్యక్రియల కార్యక్రమం ఉంది..."

రాజగురువూ, మహామంత్రి వెళ్ళిపోయాక నలుగురూ తనను ఇంట్లోకి తీసుకు వచ్చారు. జీవితంలో మరిచిపోలేని ఆదరణ చూపించారు. ఆప్యాయతతో బరువెక్కిన ఆదరణ అది!

"అమ్మా, అన్నయ్యకు పరమాన్నం వడ్డించవే!" గిరిజ తల్లిని హెచ్చరించింది.

"నెయ్యి కూడా!" గిరిక అందుకుంటూ అంది.

పూర్ణమ్మ వీరధర్మ కంచంలో పరమాన్నం వడ్డించింది. ఘుమఘుమలాడుతున్న నేతిని ధారాళంగా పోసింది. తనకి పరమాన్నం వడ్డించిన అమ్మ గుర్తొస్తోంది వీరధర్మకు.

"నాయనా, గత జన్మలో మేము చేసుకున్న పుణ్యం నీ రూపంలో కొడుకుగా మా గడప తొక్కింది. మాకు పునర్జన్మ ఇచ్చింది. అమ్మాయిల వివాహం అయ్యేదాకా నువ్వు ఇక్కడే ఉండిపోవాలి!" పూర్ణమ్మ అంది.

"అంత వరకే ఎందుకు పూర్ణా! శాశ్వతంగా ఇక్కడే ఉండిపోతాడు. ఆ జగజ్జనకుడు ప్రసాదించిన యీ పుత్రుడిని జారవిడుచుకోను!" ఆనందుడు ఉద్రేకంగా అన్నాడు.

"ఔను! అన్నయ్య ఇక్కడే ఉండిపోవాలి!" గిరిజ అంది.

"అన్నయ్యా, ఉండిపోతావుగా?" గిరిక కంఠంలో ఆశ పలికింది.

వీరధర్మ మౌనంగా, చిరునవ్వుతో చూశాడు. తను ఇక్కడే ఉండిపోవచ్చు. తను సనాతన మహర్షి ఆశ్రమంలో ఉండిపోయి ఉండవచ్చు. వజ్రగిరి మహారాజు నియోగాన్ని మన్నించి అక్కడే ఉండిపోయి ఉండవచ్చు. యువరాణి సాగరిక మాటను గౌరవించి తన జన్మస్థలమైన వైశాలికలోనే ఉండిపోయి ఉండవచ్చు. కానీ తను ఉండలేదు; ఎక్కడా ఉండలేదు!

తనకి ఒక లక్ష్యం ఉంది. దానిని చేరుకోవాలి. తనకి ఒక ధ్యేయం ఉంది. దానిని సాధించాలి. తనకి ఒక బాధ్యత ఉంది, దానిని నిర్వర్తించాలి! తనకు ఒక లక్ష్యమూ, ధ్యేయమూ, బాధ్యతా తెలుసు. అయితే గమ్యం తెలీదు! తను నిత్య ప్రయాణికుడు! నిరంతర అన్వేషి!

"ఏమిటి నాయనా, ఆలోచిస్తున్నావు?" పూర్ణమ్మ అడిగింది.

"పరమాన్నం అమ్మను గుర్తుకు తెస్తోంది పిన్నీ..." వీరధర్మ అన్నాడు అందులో కొంత నిజం ఉంది.




●●●

రెండు వారాలు గడిచిపోయాయి. ధీరేంద్రుడి పట్టాభిషేకం అయ్యేదాకా నగరంలో అతిథిగా ఉండమని మహారాణి మందిరాదేవి వీరధర్మకు వర్తమానం పంపించారు. ఆమె ఆహ్వానం లేకపోయినా గిరిజా, గిరికా తనను కదలనిచ్చి ఉండేవాళ్ళు కాదని అతనికి అర్థమైపోయింది. అక్కా చెల్లెళ్ళు లేని వీరధర్మ జీవితంలో మొట్ట మొదటి సారిగా సోదరీమణుల ఆప్యాయత రుచి చూశాడు. అన్నా చెల్లెళ్ళ అనుబంధంలో అంత మాధుర్యం ఉంటుందని తనకు తెలీదు. తను సాగిస్తున్న సాహస యాత్రలో విధి తనకు ఇద్దరు చిన్నారి చెల్లెళ్ళను బహూకరించింది; గిరిజ, గిరిక.

వీరధర్మలో ఏదో తళుక్కున మెరిసింది. తనకు చెల్లెళ్ళు ఇద్దరు కాదు; ముగ్గురు కాదు, నలుగురు! ఔను నలుగురు...మొదటి చెల్లెలు ప్రచండిక. రెండవ చెల్లెలు ఆటవిక యువతి మొగ్గ. మూడవ చెల్లెలు గిరిజ, నాలుగవ చెల్లెలు గిరిక. ఈ నలుగురిలో ముగ్గురిని తను రక్షించాడు. ఒకరు తనను రక్షించారు. మొగ్గ తనను రక్షించింది! అయిదునాళ్ళ నిత్య బలి అయిపోవడానికి సిద్ధంగా ఉన్న తన ప్రాణం కాపాడింది! తన రక్తంతో రక్తం కలిపి, 'అన్నా!' అంది! వీరధర్మ తనలో నవ్వుకున్నాడు. విధి విచిత్రమైంది. అయిన వాళ్ళను మనిషికి దూరం చేస్తుంది. కాని వాళ్ళను దగ్గర చేస్తుంది! పాత అనుబంధాలను ఖండిస్తుంది. సరికొత్త సంబంధాలను పెనవేస్తుంది.

●●●

ధీరేంద్రుడి పట్టాభిషేకం వైభవంగా నిర్వహించబడింది. జీవంతకుడి కర్మలు ముగిసిన తరువాత ఆనందోత్సాహాలతో పండుగ జరుపుకున్న నగర వాసులు ఇనుమడించిన ఉత్సాహంతో నూతన ప్రభువు రాకను ఆహ్వానిస్తూ ఉత్సవాలు జరుపుకున్నారు.

పట్టాభిషేక మహోత్సవంలో రాణిగారి ఆహ్వానం మేరకు వీరధర్మ పాల్గొన్నాడు. ప్రజాకంటకుడైన రాజు పైశాచిక పాలన నుండి విముక్తి కలిగించిన వీరధర్మను తారసిల్లిన ప్రతి ఒక్కరూ మనసారా అభినందించారు. మహారాణి మందిరాదేవీ, నూతన చక్రవర్తి ధీరేంద్రుడూ, వీరధర్మను అభ్యంతర మందిరానికి పిలిపించుకున్నారు.

"వీరధర్మా, మహారాణిగారు మీ గురించి చెప్పారు. మీరు ప్రదర్శించిన సాహసం అసమాన్యం; అనితర సాధ్యం. మీ సాహసం, రాజవీధిలో గజగర్వ శిక్ష నుంచీ తప్పించుకున్న సందర్భంలో మీరు చేసిన అద్భుతం ఇవాళ నన్ను ఇంత వాణ్ణి చేశాయి..." ధీరేంద్ర మహారాజు అన్నాడు.

"మహారాజుగారికి ధన్యవాదాలు. సాహసం నాది కావచ్చు; కానీ ఆ అద్భుతం నాది కాదు! అది ఆ సింహగాయత్రీదేవిది! మదపుటేనుగులు నన్ను పాదాలతో మర్దించడానికి వస్తున్న భయంకర సమయంలో ఏనుగులకు శత్రువు, ఏనుగులు భయపడే మృగమూ అయిన సింహం గుర్తొచ్చింది. సింహంతో పాటు సింహ గాయత్రి గుర్తొచ్చింది.

**(ఇంకా వుంది)**

# మృత్యువును తరిమే తాజా పళ్ళు

పళ్ళు ఆరోగ్యానికి మంచివనీ, అనారోగ్యాన్ని తరిమేస్తాయన్న సంగతి అందరికీ తెలిసిందే! పళ్ళను వారంలో మూడు లేదా నాలుగు రోజులని కాకుండా ప్రతిరోజూ ఏదో ఒక తాజా పండు తింటే గుండె సంబంధ వ్యాధుల నుంచీ, తద్వారా వచ్చే మృత్యువు నుంచీ తప్పించుకోవచ్చు అంటున్నారు బ్రిటన్ పరిశోధకులు. సుమారు ఐదు లక్షల మంది మీద సుదీర్ఘ కాలం పాటు అధ్యయనం నిర్వహించారు. ప్రతిరోజూ ఒకే రకమైన పండు కాకుండా వెరైటీ పళ్ళను ప్రతిరోజూ వందగ్రాముల చొప్పున తీసుకుంటే గుండె సంబంధ వ్యాధులు దరిచేరవని వీరు స్పష్టం చేస్తున్నారు. ప్రతిరోజూ ఆపిల్ తీసుకుంటే వ్యాధులు దరిచేరవన్న భావన చాలా మందిలో ఉందనీ, అయితే శరీర, గుండె ఆరోగ్యానికి ఆపిల్ ఒక్కటే సరిపోదనీ, రకరకాల పళ్ళను తీసుకున్నప్పుడే శరీరమూ, గుండె ఆరోగ్యంగా ఉంటాయని వారు చెబుతున్నారు. ప్రతి సంవత్సరం గుండె సంబంధిత సమస్యలతో చనిపోతున్న వారి సంఖ్య లక్షల్లో ఉంటోందనీ, వీటిల్లో చాలా మరణాలు తాజా పళ్ళు తినకపోవడం వలనే సంభవిస్తున్నాయని వారు అంటున్నారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం

# అతి నిద్ర అనర్థదాయకం

మధ్యాహ్నపూట నిద్రపోయే అలవాటు చాలా మందికి ఉంటుంది. ఓ విధంగా ఇది మంచి అలవాటే అయినా నలభై నిమిషాలకు మించి మధ్యాహ్న సమయంలో నిద్రపోవడం అనర్థ దాయకం అంటున్నారు బ్రిటన్ పరిశోధకులు. మధ్యాహ్న సమయంలో నలభై నిమిషాల కన్నా ఎక్కువ సేపు నిద్ర పోయే వారిలో అధికరక్తపోటు, ఊబకాయం, గుండె సంబంధిత సమస్యలతో పాటు జీవక్రియలలో అసమానతలు తలెత్తే అవకాశాలు చాలా ఎక్కువ అన్న విషయం వీరి పరిశోధనలో వెల్లడైంది. మధ్యాహ్న సమయంలో తొంభై నిమిషాలపాటు నిద్రపోయే అలవాటు ఉన్న వారి జీవక్రియల్లో తేడాలొచ్చి మెటాబాలిక్ సిండ్రోమ్‌కు దారితీసే అవకాశాలు చాలా ఎక్కువ అన్న విషయం వీరి పరిశోధనల్లో స్పష్టమైంది.

# కొవ్వు తీయని పాలు మంచివే!

కొవ్వు తీయని పాలు ఆరోగ్యానికి మంచిది కాదనీ, వీటిని తాగితే బరువు పెరిగే ప్రమాదం ఉందన్న అభిప్రాయం చాలా మందిలో ఉంది. ఇది నిజం కాదనీ కేవలం అపోహ అంటున్నారు అమెరికా యూనివర్సిటీ పరిశోధకులు. పాల ద్వారా లభించే కొవ్వు ఆరోగ్యానికి మంచే చేస్తుందని వీరు చెబుతున్నారు. సుమారు మూడు వేల మంది మీద వీరు సుదీర్ఘకాలం పరిశోధనలు నిర్వహించారు. కొవ్వు కలిగిన పాలు తీసుకున్న వారిలో బరువు పెరగడం లేదా మధుమేహం రావడం లాంటివి తాము గుర్తించలేదని పరిశోధకులు చెబుతున్నారు. కొవ్వు ఉన్న పాలు తాగిన వారిలో మధుమేహం వచ్చే అవకాశాలు 46 శాతం తగ్గిన విషయం వీరి దృష్టికి వచ్చింది. కొవ్వు లేని పాలు తీసుకున్న వారు కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉన్న ఆహారం ఇష్టపడతారని వీరు అంటున్నారు. కార్బోహైడ్రేట్లు ఎక్కువగా ఉన్న ఆహారం తీసుకోవడం వలన మధుమేహం, ఊబకాయం వచ్చే అవకాశం ఉందని వీరు స్పష్టం చేస్తున్నారు.

కొవ్వు ఉన్న పాలు తీసుకుంటే అధిక బరువు నుంచి కొంత వరకూ తప్పించుకోవచ్చంటున్నారు.

# కళ్ళకు గంతలు కట్టుకుని తింటే...

కళ్ళకు గంతలు కట్టుకుని తింటే కచ్చితంగా తక్కువ తింటారు అని జర్మనీ యూనివర్సిటీ పరిశోధకులు చెబుతున్నారు. మామూలుగా రుచికరమైన పదార్థాలు ఎదురుగా ఉన్న సమయంలో కడుపు నిండినట్టు అనిపించినా పట్టించుకోకుండా ఎక్కువ తినేస్తుంటారు. దీని కారణంగా అదనపు క్యాలరీలు శరీరంలోకి ప్రవేశించి ఊబకాయం వచ్చే ప్రమాదం ఉంది. ఈ ప్రమాదం రాకుండా ఉండాలంటే కళ్ళకు గంతలు కట్టుకుని తినడమే మంచి మార్గమని వీరు అంటున్నారు. వీరు సుమారు 50 మంది ఊబకాయుల మీద పరిశోధనలు నిర్వహించారు. వీరిలో సగం మందికి తినే సమయంలో కళ్ళకు గంతలు కట్టారు. మిగిలిన వారికి ఎలాంటి గంతలు కట్టకుండా ఆహారం ఇచ్చారు. రెండు గ్రూపుల వారికీ రుచికరమైన ఆహారాన్ని అందించారు. కళ్ళకు గంతలు కట్టిన వారు తక్కువ తినగా, రెండో గ్రూపు వారు కొద్దిగా ఎక్కువ ఆహారం తీసుకున్నారు. మొదటి గ్రూపు వారు తాము తినే పదార్థాలు కంటితో చూడకపోయినా, రుచిని, వాసనను ఆస్వాదించామనీ, కడుపు నిండా తిన్నామని చెప్పారు. ఈ విధంగా కొన్ని వారాల పాటు పరిశోధన నిర్వహించిన అనంతరం వారి బరువును పరిశీలించారు. మొదటి గ్రూపు వారి బరువు తగ్గినట్టు పరిశోధకులు గమనించారు. రెండో గ్రూపువారు కొద్దిగా బరువు పెరిగారు. అధికబరువు తగ్గే క్రమంలో ఉన్నవారు ఇలా కళ్ళకు గంతలు కట్టుకుని తింటే మంచి ఫలితాన్నే పొందవచ్చని వీరు స్పష్టం చేస్తున్నారు. దీని మీద ఇంకా విస్తృతంగా పరిశోధనలు నిర్వహించాల్సి ఉందని వారు అంటున్నారు.

-అవినాష్

# కంఠుగాడి కాశీయాత్ర

**- శివసతీపురం శర్మ**

8

**వెళ్ళిపోతున్న కంఠుకి తెలియదు, అతను అటు తిరగ్గానే ఇటు గంగలో స్నానం చేస్తున్న యువతి, అతనికి భయం భయంగా నమస్కరించిన సంగతి. దగ్గరగా వచ్చిన కంఠుని అడిగింది వాణి.**

**"అదేం పని? స్నానం చేస్తున్న అమ్మాయిని పట్టి పట్టి చూస్తున్నావు?"**

**"అదీ..." అని చెప్పబోయాడేదో. అంతలోనే "ఏం లేదు" అన్నాడు కంఠు. ఆ యువతి గురించి ఎవరికీ ఏదీ చెప్పకూడదని నిర్ణయించుకున్నాడతను.**

రమ్మని మోహన్ కేకేయడంతో వాణిసహా కంఠు చేరుకున్నాడతన్ని.

"రెండు వందలకి ఒప్పుకున్నాడు, పదండి పడవలోకి." అన్నాడు మోహన్. ఆరుగురూ పడవ లోనికి ఎక్కారు. ఎక్కారు అనేకంటే పడవ నడిపే కుర్రాడు, వారందరినీ పడవ ఎక్కించాడనడం సబబు. అనేక పడవల మధ్యలో ఉన్న మిత్ర బృందం పడవని నేర్పుగా తప్పించి, గంగలో నడప సాగాడు కుర్రాడు. చెప్పసాగాడు. వాడు హిందీలో చెబుతోంటే దాని తెలుగు అను వాదాన్ని మోహన్ వినిపించసాగాడు.

గంగాతీరంలో యాభైరెండు ఘాట్లు ఉన్నాయట! అందులో అయిదుమాత్రమే ప్రసిద్ధమైనవి. అవి: 1.అస్సీఘాట్ 2.దశాశ్వమేథ్‌ఘాట్ 3.మణికర్ణికాఘాట్ 4.పంచగంగాఘాట్ 5.కేదార్ ఘాట్. ఈ అయిదుఘాట్లూ విష్ణుమూర్తి శరీర భాగాలైన తల, హృదయం, చేతులు, తొడలు, పాదాలని చెబుతారు.

క్రీ.పూ. రెండో శతాబ్దంలో కుషాణులతో యుద్ధంలో ఓడిపోయిన అనంతరం భరశివ నాగ రాజు పది అశ్వాలను త్యాగం చేయడంతో ఇక్కడి ఘాట్‌కి 'దశాశ్వమేథ్' అని పేరు వచ్చిందట! అలాగే పంచగంగాఘాట్ అంటే గంగ, దానపార, కిరణం, జ్ఞానం, సరస్వతుల సమ్మేళనమట!

విన్నవాళ్ళు వింటున్నారు. వినని వాళ్ళు కని పించే దృశ్యాలను వీడియో తీస్తున్నారు.

ఒక్కసారిగా కమురుకంపు మిత్రబృందాన్ని చుట్టు ముట్టింది. వెంట్రుకలు కాలుతున్న వాసన ఊపిరి ఆడనీయలేదు. కాలుతున్న చితులూ, శవాలూ కనిపించాయి. ఉక్కిరిబిక్కిరి అయ్యారంతా.

"ఏంటిది?" అడిగారు.

"దీనినే మణికర్ణికాఘాట్ అంటారు." చెప్పాడు మోహన్.

"ఈ ఘాట్ చాలా పాతది. దీనికి సంబంధించి అనేక కథలు ప్రచారంలో ఉన్నాయి. అందులో ఓ కథ వినండి." అన్నాడు మోహన్.

"తనకీ, తన భర్త శివునికీ తండ్రి దక్షుడు చేసిన అవమానాన్ని తట్టుకోలేకపోయింది సతి. తండ్రి నిర్వహిస్తున్న యజ్ఞకుండంలోకి దూకింది. ఆత్మాహుతి చేసుకుంది. మండుతున్న సతి శరీరాన్ని మండుతున్నట్టుగానే యజ్ఞకుండం నుంచి త్రిశూలంతో వెలికి తీసి హిమాలయాలకు బయల్దేరాడు శివుడు. దారిలో అనేక చోట్ల ఆ తల్లి శరీరభాగాలు ముద్దలు ముద్దలు పడ్డాయి. కాశీ మీదుగా ప్రయాణిస్తున్నప్పుడు ఇదిగో ఇక్కడ ఆమె చెవి రింగు పడిందట! అందుకే ఈ ప్రాంతాన్ని 'మణికర్ణిక' అని అంటున్నారు." అన్నాడు మోహన్.

"ఇంకో కథ కూడా ప్రచారంలో ఉందయ్యా." అన్నాడు పడవ నడిపే కుర్రాడు.

"అనేక సంవత్సరాలపాటు విష్ణువు తపస్సు చేస్తే పార్వతీపరమేశ్వరులిద్దరూ ప్రత్యక్షమయ్యారట! ఏం కావాలో కోరుకోమన్నారట! ప్రళయానంతరం కూడ కాశీ క్షేమంగా ఉండాలని కోరుకున్నాట్ట విష్ణువు. సరేనన్నాట్ట పరమేశ్వరుడు. అప్పుడు ఓ కూపాన్ని తవ్వి, అందులో పరమేశ్వరుణ్ణి హాయిగా జలకాలాడమన్నాట్ట విష్ణువు.

> **గంగా హారతి చూసేందుకు పడవ మీద బయలుదేరింది మిత్రబృందం. మణికర్ణికా ఘాట్‌లో శవదహన దృశ్యాలు వారి హృదయాల్ని కలచివేశాయి. నెర్వస్ అయిపోయారు. గంగాహారతి అన్నారు అదెక్కడ? అని డాక్టరుబాబుని అడుగుతూ సుబ్బారావు అతని చేయి పట్టుకున్నాడు. కానీ డాక్టరుబాబు ఓ పక్క ఫోటోలు తీస్తున్నాడు. మరి ఈ మూడో చేయి ఎవరిది? అని పరిశీలనగా చూసి ఒక్కసారిగా కెవ్వుమన్నాడు సుబ్బారావు!**

పరమేశ్వరుడు జలకాలాడుతోంటే అతని చెవి ఆభరణం అందులో పడిపోయిందట! ఆ పరంగా 'మణికర్ణిక' అని పేరు వచ్చింది." చెప్పాడు కుర్రాడు. ఘాట్‌కి దగ్గరగా పడవ ఆపాడు.

చూడలేక చూడలేక చూడసాగాడు సుబ్బారావు.

రెండు మూడు అంతస్తులలో శవదహనాలు జరుగుతున్నాయి. ఎక్కడ పడితే అక్కడ చితులు రగులుతున్నాయి.

వరుసలో శవాలను తీసుకొస్తున్నారు. గంగలో ముంచుతున్నారు. చితికి చేర్చి నిప్పు పెడుతున్నారు. శవసంబంధీకులు ఉన్నంత వరకే శవ మర్యాదలు. వాళ్ళటు తిరిగారో శవాలకు గతి లేకుండా పోతోంది. సంబంధీకులు చెదిరిన మరుక్షణం చితి మీది నుంచి శవాలను తొలగిస్తున్నారు. గంగలో పడేస్తున్నారు. కొత్త శవం కోసం

కొత్త చితిని ఏర్పాటు చేస్తున్నారు.

"చాల్లే పద" పడవ నడిపే కుర్రాడికి చెప్పాడు సుబ్బారావు.

"చూస్తున్నారు కదా, చూడనీయండి, కంగారెందుకు?" అడిగాడు మోహన్.

"శ్మశానాలనీ, శవాలనీ ఏం చూస్తాం సార్, బలేవారే"

"కాశీ అందం ఇదే సార్! శవదర్శనం, శివ దర్శనం అంత గొప్పది. ఈ కాటిపొగే విశ్వేశ్వరుడికి ధూపదీపనైవేద్యాలు." అన్నాడు మోహన్. నవ్వాడు.

భయంతోనో, అసహ్యంతోనో అక్కణ్ణుంచి వెళ్ళిపోయేందుకు సుబ్బారావు కనీసం నోరైనా చేసుకుంటున్నాడు. అదీ లేదు, మిగిలిన మిత్రబృందానికి. అంతా నిశ్చేష్టులై ఉన్నారు. గమనించాడు అందర్నీ మోహన్.

"పద! అటు పద" కుర్రాడికి చెప్పాడు మోహన్. పడవ వెను తిరిగింది.

కనుచీకటిగా ఉంది. పడవ నడుస్తోంది.

మోహన్, పడవ నడిపే కుర్రాడు మినహా మిగిలిన అయిదుగురూ నెర్వస్‌గా ఉన్నారు.

గంగలో చేయి ఉంచి నీటిని కోస్తున్నాడు సుబ్బారావు. చల్లగా ఉందతనికి. అలా చేయడంలో అతనికి కొంచెం ధైర్యంగా ఉంది. సుబ్బారావుని చూసి, డాక్టర్‌బాబు కూడా అదే పని చేయసాగాడు. తనని డాక్టర్‌బాబు అనుకరించడం మరింత ధైర్యాన్నిచ్చింది సుబ్బారావుకి.

"గంగాహారతి అంటూ ఈ మోహన్ శ్మశానాన్ని చూపిస్తాడేంట్రా?" గుసగుసగా అడిగాడు.

సమాధానం లేదు డాక్టర్‌బాబు దగ్గర నుంచి.

"మాట్లాడవేంటి?" అంటూ డాక్టర్‌బాబు ముఖంలోకి చూస్తూ అంది వచ్చిన అతని చేయి పట్టుకున్నాడు సుబ్బారావు.

"కడుపులో దేవేస్తోందిరా బాబూ" అని, రెండు చేతుల్లోనూ సెల్‌ఫోన్ పట్టుకుని నీరసంగా, నిరుత్సాహంగా ఉన్న కంఠూవాళ్ళని ఫోటో తీస్తున్న డాక్టర్‌బాబుని పరిశీలనగా చూసి షాకయ్యాడు సుబ్బారావు.

మరి తన చేతిలో ఉన్నది ఎవరి చేయి? పైగా నీటిలోకి బలంగా లాగుతున్నదేమిటి?

తేరిపారజూశాడు సుబ్బారావు. ఎవరిదో శవం. నీటిలో కొట్టుకుపోతున్నది. దాని చేయి పట్టుకుని ఉన్నాడతను. కెవ్వుమన్నాడు.

**(సశేషం)**

# ఈ శునకాలు యమా స్పెషల్

**మండుతున్న రింగ్‌లోంచి దూకుతున్న పులి, సైకిల్ తొక్కే ఏనుగు, టోపీ పెట్టుకుని విన్యాసాలు చేసే వానరాలు, సన్నాయి ఊదే చిలుక.. ఇలాంటి ఫీట్‌లు సర్కస్‌లోనే చూస్తుంటాం. రూబీ, మ్యాక్స్ ఇద్దరూ కూడా అలాంటి విన్యాసాలు చాలానే చేస్తున్నారు. ఇంతకీ ఈ రూబీ, మ్యాక్స్ ఇద్దరూ ఎవరనుకుంటున్నారా? పూడుల్ జాతికి చెందిన రెండు కుక్కలు.**

అయినా సర్కస్ ఫీట్‌లు చేసినంత మాత్రాన వింతేముంది అనేకదా మీ ఆలోచన. ఫేస్‌బుక్ హీరో మార్క్ జుకర్‌బర్గ్ పెంచుకునే కుక్కకు ఫేస్‌బుక్ పేజీ ఉంది కదా! అదెంత పాపులర్ అయిందో మనందరికీ తెలుసు. ఆ తర్వాత అంతటి గుర్తింపు సంపాదించుకున్నాయి ఈ రూబీ, మ్యాక్స్. వీటి యజమాని ప్రత్యేకంగా వాటికోసం వెబ్‌సైట్, సోషల్ మీడియా అకౌంట్లు ఓపెన్ చేశాడు. ప్రతీరోజు కొన్ని లక్షల మంది ఈ వెబ్‌సైట్ చూసి ఆశ్చర్యపోతున్నారు. ఇంతకీ ఏం టాలెంట్ ఉంది ఈ కుక్కల్లో అనుకుంటున్నారా? అయితే చదివేసేయండి.

## యజమానినే ఆశ్చర్యపరిచాయి

అమెరికా ఫ్లోరిడా రాష్ట్రంలో తంపా ప్రాంతానికి చెందిన ఒక రిటైర్డ్ పెద్దమనిషి మ్యాక్స్, రూబీ అనే పూడుల్ జాతికి చెందిన కుక్కలను ప్రేమతో పెంచుకుంటున్నాడు. దాదాపు ఇరవై ఏళ్ళుగా కుక్కల్ని పెంచడంలో అనుభవం ఉన్న ఆయన మాక్స్, రూబీల తెలివితేటలు చూసి అబ్బురపడిపోయాడు. వాటి తెలివికి నైపుణ్యం జోడించి ఏదైనా కొత్తగా చేయాలనుకున్నాడు. అంతే వాటికి టీవీ చూడడం, కేక్స్ తయారు చేసుకోవడం, కుర్చీలో కూర్చుని తినడం, ఉయ్యాల ఊగడం వంటి పనులన్నీ నేర్పించాడు. ఇలా వాటి మీద ఉండే ప్రేమతో అన్ని రకాలుగా, అన్ని విషయాల్లోనూ శిక్షణ ఇచ్చాడు.

## ఔరా! అనాల్సిందే

ఇలాంటి శిక్షణ అందించినప్పుడు జంతువులను హింసించి నేర్పిస్తున్నాడని ఆ యజమానితో గొడవలు పడిన వాళ్లూ లేకపోలేదు. అయితే వాటి పనితనం చూసిన తర్వాత నిందించిన వాళ్లే ఔరా! అని ఆశ్చర్యపోయి మిన్నకుండిపోయారు. వాటిని ఇబ్బంది పెట్టకుండానే పనులు నేర్పించిన శిక్షకుడి నైపుణ్యానికి ఆశ్చర్యపోయారు. వాటికి మరింత అందచందాలు చేకూర్చేందుకు మాక్స్, రూబీలకు జుట్టు బాగా పెంచి అక్కడక్కడ రెడ్ కలర్ డై వేశాడు. ఇక వాటి అందం చెప్పనక్కరలేదు. చూసి తీరాల్సిందే! దారిన పోయేవాళ్ళు కనీసం వాటిని ఒక్క ఫోటో తీసుకోకుండా వెళ్ళరంటే అతిశయోక్తి కాదు.

అయితే ఇన్ని పనులు చేసే మాక్స్ అండ్ రూబీలు కొన్ని పనుల్ని అనుకరిస్తాయి కానీ నిజంగా చేయవు. ఇలాంటి కొన్ని అబ్బురపరిచే చర్యలను ఇన్‌స్టాగ్రామ్ ద్వారా సోషల్‌మీడియాలో పెట్టడంతో ప్రపంచవ్యాప్తంగా చాలా మంది వీటిని చూడడానికి ఇష్టపడుతున్నారు. అంతేకాదండోయ్ ఇవి కొన్ని పనులను అనుక

రించే విధానం వల్ల చాలా మంది ప్రజలలో ఆ పనిని తాము కూడా చేయాలన్న పట్టుదల, ఆత్మవిశ్వాసం పెరుగుతాయని దాన్ని పెంచిన యజమాని చెబుతున్నాడు.

## మేము సైతం...

మాక్స్, రూబీలకు సమాజం మీద కూడా మక్కువ ఎక్కువే. ఏమంటే వారంలో 40 గంటలు అవి సమాజ సేవలోనే గడుపుతాయి. కుక్కలేంటి అవేం సమాజ సేవ చేస్తాయి? కాపలా కాయడం తప్ప అనుకుంటున్నారా? అయితే మీరు పొరపాటు పడినట్లే. ఎందుకంటే ఇవి వాటికి మూడొచ్చినప్పుడు హాస్పిటల్‌కి వెళ్ళిపోయి రకరకాల బాధలతో ఇబ్బంది పడుతున్న పెద్దవాళ్ళకు సహాయం చేస్తాయట! వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపుతాయట. ఒకసారి వీటిని చిల్డ్రన్ హాస్పిటల్‌కి తీసుకెళ్తే అక్కడ పిల్లల ముందు పియానో వాయించి వారికి ఆనందం కలిగించాయట. ఈ డాగ్స్‌కి పిల్లలంటే భలే ఇష్టం. పిల్లలతో ఆడుకుంటూ వారితో స్నేహం చేస్తాయట! అంతే కాదు ఇవి స్కూలుకి కూడా వెళుతున్నాయి. స్కూల్లో పిల్లలు కూడా వీటితో బాగానే జతకట్టారు. ఇప్పుడిప్పుడే రీడింగ్ చేస్తున్నాయట మరి ఈ శునకాలు. ఔరా! అనుకోకుండా ఉండలేకపోతున్నారు కదూ!

- ప్రణవ్.కె




**“కరుణించవా వరుణదేవా... ఉరుములు ఫెళఫెళ గర్జించగా...”**

**హఠాత్తుగా లౌడ్‌స్పీకర్ మోగటంతో పక్కలో బాంబు పేలినట్లు అదిరిపడి మేల్కొన్నాను. కళ్ళు నులుముకుంటూ బెడ్‌రూంలో గోడ గడియారం వంక చూశాను. నాలుగున్నర అయింది సమయం. ఇంకా తెల్లవారనే లేదు. అప్పుడే మా ఇంటి పక్కన ఆశ్రమంలో లౌడ్ స్పీకర్ మోగటం మొదలైంది. నిన్న కూడా సరిగ్గా ఇదే సమయంలో అది మోగింది. పొద్దెక్కే దాకా మోగుతూనే ఉంది. ఇంట్లో అందరి నిద్రా పాడైంది. మా ఇల్లు మేడపైన ఉండడంతో ఆ శబ్దం చెవులు చిల్లులు పడేలా విన్పిస్తోంది.**

“ఇదేమిటండీ, వాళ్ళు మళ్ళీ ఇదే టైంలో పాటలు పెట్టి చంపుతున్నారు?” నాతో పాటు మేల్కొన్న శ్రీమతి విసుక్కుంటూ అంది. “వాళ్ళు కావాలని నిద్ర చెడగొడుతున్నారన్పిస్తోంది. ఇదంతా ఆ బాబా పనే. వెంటనే కిందికెళ్ళి ఆ లౌడ్ స్పీకర్ ఆపుచెయ్యమని చెప్పి రండి”.

నేనేదో చెప్పబోతుండగా పక్కగదిలో పడుకున్న మా ఇద్దరు పిల్లలు కూడా లేచి మా గదిలో కొచ్చారు. “ఈ గోలలో ఎలా పడుకోవాలి మమ్మీ?” నిద్రమత్తులో జోగుతూ అడిగారు. శ్రీమతి నా వైపు ప్రశ్నార్థకంగా చూసింది. నేను జవాబు చెప్పలేక గదిలోంచి బయటికొచ్చి కుడిపక్కన గల బాల్కనీలో కెళ్ళి నిల్చున్నాను. ఆశ్రమంలో ఎవరైనా కన్పిస్తారేమోనని చూశాను. ఎవరూ కనపడలేదు.

మా ఇంటికి కుడిపక్కన గల ఆ ఆశ్రమాన్ని ఓ బాబా నడుపుతున్నాడు. ఆశ్రమం చుట్టూ ఎత్తయిన ప్రహరీ గోడలున్నా లోపలి దృశ్యం లైట్ల వెలుగులో స్పష్టంగా కన్పిస్తోంది. ఆశ్రమంలో ఓ పక్క ‘పున్నమి దేవత’ మందిరం. మరోపక్క బాబా నివాస భవనం ఉంటే వెనకవైపు శిష్యులుండే గదులున్నాయి. మధ్య ఖాళీ స్థలంలో బాబా కూర్చునే వేదిక, దాని ముందు భక్తులకు కేటాయించిన స్థలముంది. మా ఇంటి వైపు చెట్టుకొమ్మకి కట్టిన లౌడ్ స్పీకర్‌లోంచి పాటలు వస్తున్నాయి. దాని మూతి నేరుగా మా ఇంటివైపు ఉండటం, దానికి తోడు గాలి కూడా మా ఇంటి వైపు వీస్తుండడంతో ఆ శబ్దం నేరుగా మా ఇంట్లోకి దూసుకొస్తోంది. బాబా నివాసానికి ఏసీ సౌకర్యం ఉంది. తాను సౌండ్‌ప్రూఫ్, ఏసీ గదిలో హాయిగా నిద్రపోతూ మా ఇంటిల్లిపాదికీ నిద్ర లేకుండా చేస్తున్న ఆ బాబాని తిట్టుకుంటూ మెట్లు దిగి కిందికెళ్ళాను.

ఆశ్రమం బయట ఉన్న కాలింగ్ బెల్ నొక్కాను. ఎంతసేపు బెల్ మోగినా ఎవరూ తలుపు తెరవలేదు. విసుగ్గా ఇంటికి తిరిగొచ్చాను. నా భార్య లౌడ్‌స్పీకర్ శబ్దం భరించలేక చెవుల్లో దూది పెట్టుకొని పడుకుంది. పిల్లలు నిద్రపట్టక హాల్‌లో కూర్చొని సెల్ ఫోన్‌లో గేమ్స్ ఆడుకుంటున్నారు.

లౌడ్‌స్పీకర్ మోగుతూనే ఉంది. రకరకాల భక్తి గీతాలు, అన్ని మతాలు, అన్ని భాషల పాటలు వరుసగా వస్తున్నాయి. ఉద్దేశ పూర్వకంగానే మేం నిద్రపోయే సమయంలో లౌడ్‌స్పీకర్‌లో పాటలు పెట్టారని నాకు అర్థమైంది. ఈ గోల కాస్తయినా తగ్గించాలనే ఉద్దేశంతో నేను ఇంటి తలుపులు, కిటికీలు అన్నీ మూసేశాను. అయితే కిటికీలు మూయటం వల్ల బయటినుంచి లోపలికొస్తున్న చల్లటిగాలి ఆగిపోయింది. మెల్లగా ఇల్లు వేడెక్కసాగింది. ఫ్యాన్ల గాలి కూడా వెచ్చగా మారింది.

నిజానికి చల్లగాలి, ప్రశాంతమైన వాతావరణం కోసమే నేనీ నగర పొలిమేరల్లో ప్లాటు తీసుకున్నాను. కింది భాగంలో షాపులేసి గాలి, వెలుతురు కోసమే పైభాగంలో ఇల్లు కట్టుకున్నాను. ఇల్లంతా చల్లగా ఉండాలనే పైకప్పు మొత్తం కలపతో కట్టించాను. బయట ఎంత ఎండ ఉన్నా కిటికీల్లోంచి చల్లటి గాలి వస్తుంది. అందుకే ఇంతవరకూ మా ఇంటికి ఏసీ అవసరం కలగలేదు. అయితే ఈ లౌడ్

స్పీకర్ ఇలాగే మోగితే మాత్రం ఇంటిని సౌండ్ ప్రూఫ్ చేసి ఎయిర్ కండిషన్ సౌకర్యం కల్పించక తప్పదనిపించింది.

మంచంపై వాలినా నాకు నిద్ర పట్టలేదు. ఆలోచనలు కందిరీగల్లా నన్ను చుట్టుముట్టాయి. ఈ లౌడ్‌స్పీకర్ ఇలా సమయం, సందర్భం లేకుండా ఎందుకు మోగుతోందో నాకు తెలుసు. ఆ బాబా నా మీద కక్ష గట్టాడు. దానికి కారణం నేనా ఆశ్రమం గురించి నా పత్రికలో రాసిన సంపాదకీయమే. నగరం నుంచి వెలువడే 'సంచలనం' అనే ఓ స్థానిక వార్తాపత్రికకి నేను ఎడిటర్‌గా పని చేస్తున్నాను. అందులో నగరానికి సంబంధించిన స్ఫూర్తిదాయకమైన వార్తలతో పాటు అవినీతి, అక్రమాలు, అంధ విశ్వాసాలపై పాఠకుల్ని చైతన్య పరిచే వార్తాకథనాలు ప్రచురిస్తుంటాం. ఈ పత్రిక ఉద్దేశం లాభాపేక్ష కాదు, ప్రజల్లో చైతన్యం తీసుకు రావటమే! ఈ ఆశ్రమంలో పున్నమి దేవత పేరుతో చోటు చేసుకుంటున్న మూఢాచారాల్ని విమర్శిస్తూ కొద్దిరోజుల క్రితం పత్రికలో నేను సంపాదకీయం రాశాను. మరుసటి రోజే బాబా తన అనుచరులతో నా ఆఫీసుకొచ్చి నానా హంగామా చేశాడు.

"నువ్వు నాస్తికుడివా? ఎందరో భక్తులు నమ్ముతున్న మా పున్నమి దేవతనే శంకిస్తావా? నువ్వు రాసినదంతా అబద్ధమని ఒప్పుకో. ఆ మాట చెప్పి క్షమాపణ కోరుతూ రేపే నీ పత్రికలో ఓ సవరణ వెయ్. లేకపోతే మా పున్నమి దేవత నిన్ను ప్రశాంతంగా బతకనివ్వదు" అని హెచ్చరించి వెళ్ళిపోయాడు.

పున్నమి దేవత అంటే ఈ బాబా కనిపెట్టిన ఓ కొత్తరకం దేవత పేరు. అస్తిత్వమే లేని ఆ దేవత నన్నేం చేస్తుందిలే అనుకున్నాను. పైగా పాత్రికేయ వృత్తిలో ఇలాంటి బెదిరింపులు మామూలే. అయినా ఆ దేవత పేరుతో బాబా మనుషులు నాపై దాడి చెయ్యచ్చని నా జాగ్రత్తలో నేనున్నాను. అయితే ఈ బాబా తెలివైన వాడు. నా పైన భౌతికదాడికి పాల్పడకుండా నన్ను మానసికంగా దెబ్బతీయాలని చూస్తున్నాడు. నాపై లౌడ్‌స్పీకర్‌తో దాడి చేస్తూ హింసకు పాల్పడకుండానే హింసిస్తున్నాడు.

రెండ్రోజులుగా తెల్లవారకముందే లౌడ్‌స్పీకర్ మోగుతున్నా ఇక్కడి జనాలెవరూ పట్టించుకోవటం లేదు. దీనికి కారణం జనాలకు బాబా పట్ల గల భయభక్తులే. పైగా ఇక్కడ ఎక్కువగా ఆఫీసులు, దుకాణాలే ఉన్నాయి. నివాస స్థలాలన్నీ ఆశ్రమానికి ఆవలివైపు ఉన్నాయి. గాలి కూడా మా ఇంటి వైపు వీస్తున్నందువల్ల మాకున్నంత శబ్ద కాలుష్యం వారికి లేకపోవచ్చు.

పదేళ్ళక్రితం నేనిక్కడ ఇల్లు కట్టుకున్నప్పుడు ఇక్కడ పెద్దగా జన సంచారం లేదు. బాబా ఆశ్రమం కూడా లేదు. ఆ బాబా పుట్టుక కూడా నా కళ్ళ ముందే జరిగింది. ఈ ఆశ్రమం కట్టడానికి ఏడాది ముందు ఇక్కడికి దగ్గర్లో ఓ పేద కార్మికుల కాలనీ వెలిసింది. ఆ కాలనీ వాసులు పగలంతా నగరంలో రకరకాల పనులు చేసి సాయంత్రం నా ఇంటి మీదుగానే తమ నివాసాలకు చేరుకునేవారు. కొందరు సైకిళ్ళపై, మరికొందరు కాలినడకన వెళ్ళేవారు. ఇప్పుడు ఆశ్రమం ఉన్నచోట అప్పుడొక చిన్న జమ్మిచెట్టు ఉండేది. ఓ అమావాస్య రోజు జరిగిన ఘటన నాకింకా గుర్తుంది.

**తెలతెలవారక ముందే ప్రతిరోజూ ఆ కుటుంబానికి మనశ్శాంతి కరువైపోతోంది. ఇదంతా నువ్వు సృష్టించిన సమస్యే అని భార్యా పిల్లలూ అతన్ని నిందిస్తున్నారు. అతడికేం చేయాలో పాలుపోవడం లేదు. మనశ్శాంతి సాధించేందుకు ఎన్నో ఎత్తులు పై ఎత్తులు వేశాడు. కానీ ఆ ఎత్తులన్నీ చిత్తైపోతున్నాయి. చివరకు భార్య విడాకులు ఇచ్చేందుకు సిద్ధపడింది. అప్పుడు అతడేం చేశాడు? అతడి సమస్య పరిష్కారమైందా లేదా?**

ఆరోజు సాయంత్రం చీకట్లు ముసురుకుంటున్న వేళ నేను మా ఇంటి బాల్కనీలో నిల్చొని ఉండగా ముష్టివాడిలా కన్పిస్తున్న ఓ వ్యక్తి ఆ జమ్మి చెట్టు వద్ద తచ్చాడుతుండటం కన్పించింది. నేను ఆసక్తిగా గమనించసాగాను. అతను తన జోలె లోంచి తెల్లగా, గుండ్రంగా ఉన్న ఓ అందమైన రాతిని బయటికి తీసి చెట్టుకింద ఉంచాడు. ఆ రాతికి కుంకుమతో బొట్టు పెట్టి, దానిపైన ఓ ప్రమిద ఉంచి వెలిగించాడు. దాని ముందు ఓ బట్టపరిచాడు. తర్వాత ఓ మూల కూర్చొని చోద్యం చూడసాగాడు.

ఆ దారిన వెళ్ళే అలగా జనం ఆ వింత రాతినీ, దానిపై వెలుగుతున్న దీపాన్నీ చూసి భయభక్తులతో మొక్కటం మొదలెట్టారు. కొందరు సాష్టాంగ నమస్కారాలు చేస్తే మరికొందరు చిల్లర నాణేల్ని వేశారు. అలా జమ అయిన చిల్లరని ఏరుకుని ముష్టివాడు వెళ్ళిపోయాడు. మర్నాడు మళ్ళీ ఇదే తంతు!

మన దేశమంతా విశ్వాసాలమయం. కొన్ని విశ్వాసాలు సహేతుకమైనవి. మరికొన్ని పిచ్చినమ్మకాలు. మనిషి నిస్సహాయత లోంచే మూఢనమ్మకాలు పుట్టు కొస్తాయని నా అభిప్రాయం. యాదృచ్ఛికంగా ఆ తెల్ల రాతిని మొక్కిన వారిలో ఒకరిద్దరి కష్టాలు తీరాయి. ఆ విషయం బాగా ప్రచారమైంది. దాంతో ఆ దైవాన్ని నమ్మేవారి సంఖ్య బాగా పెరిగింది. దాంతోపాటు ముష్టివాడి చిల్లర ఆదాయం కూడా పెరిగింది.

భక్తుల సంఖ్య పెరగటంతో అతను చందాలు వసూలు చేసి ఆ తెల్లరాతి దేవత కోసం ఓ చిరుమందిరం కట్టించాడు. పక్కనే తన కోసం ఓ గుడిసె వేసుకున్నాడు. అంతవరకు అనామిక దైవంగా ఉన్న ఆ తెల్లరాతికి 'పున్నమి దేవత' అని పేరు పెట్టాడు. గుండ్రంగా, తెల్లగా వున్న ఆ దేవత నిండుపౌర్ణమి చందమామలా తన వరాల వెలుగులతో భక్తుల కష్టాల చీకట్లను తొలగిస్తుందని ప్రచారం చెయ్యసాగాడు. ఈ ప్రచారం జనాల్ని బాగా ఆకట్టుకోవటంతో భక్తుల సంఖ్య రోజురోజుకీ పెరగసాగింది.

ఆ తర్వాత ఆ ముష్టివాడు అంచెలంచెలుగా ఎదగటం నా కళ్ళారా చూశాను. మొదట ముష్టివాడి నుంచి పూజారిగా, తర్వాత పూజారి నుంచి బాబాగా అవతారమెత్తాడు. కొన్నాళ్ళ తర్వాత అతను భక్తుల వద్ద పెద్దఎత్తున విరాళాలు సేకరించి అక్కడి స్థలాన్ని చవగ్గా కొనుక్కొని ఓ పెద్ద ఆశ్రమాన్ని కట్టించాడు. అందులో పున్నమి దేవత మందిరంతో పాటు తనకోసం ఓ చక్కటి నివాసం కట్టుకున్నాడు. అలా అతను పున్నమి బాబాగా పేరు గడించాడు.

ఆశ్రమం కట్టిన తర్వాత అలగా జనంతో పాటు కాస్త చదువుకున్న వారు కూడా బాబా ఆశీస్సుల కోసం రాసాగారు. వారు పున్నమి దేవతని పూజించాక బాబా వద్ద తమ సమసలు చెప్పుకునేవారు. చిన్న సమస్యలకి

## శృతి కనిపించడం లేదు

**టా**లీవుడ్‌లో ఇప్పుడు ఈ మాట తరచూ వినపడుతోంది. 'శ్రీమంతుడు' తరువాత శృతి తెలుగులో చేస్తున్న సినిమా 'ప్రేమమ్' మాత్రమే! ఈ సినిమా షూటింగ్ కూడా ఎప్పుడో అయిపోయింది. ఆ తరువాత శృతి పేరు తెలుగులో వినపడడమే లేదు. కోలీవుడ్‌లోనూ ఇదే పరిస్థితి. శృతి లాంటి స్టార్ హీరోయిన్‌కి అవకాశాలు రావడం లేదా? లేక వస్తున్నా వద్దనుకుంటోందా? అన్న అనుమానం అందరిలోనూ వ్యక్తం అవుతోంది. కారణాలు ఏమైనా కానీ దక్షిణాదిన మాత్రం శృతి పేరు వినపడడం లేదు. మరి బాలీవుడ్‌లోనూ బిజీగా ఉందా? అంటే అదీ లేదు. ఉత్తరాదినా కనపడక, దక్షిణాదినా కనపడక శృతి ఏం చేస్తోంది? అన్న ప్రశ్నకు జవాబు అంతుచిక్కకుండా ఉంది.

బాబా అప్పటికప్పుడే పరిష్కారాల్ని సూచించే వాడు. జటిలమైన సమస్యల్ని మాత్రం తెల్లకాగి తంపై రాసి పున్నమి దేవత ముందు ఉంచేవాడు. ప్రతి పౌర్ణమినాడు ఆ దేవత అదృశ్య రూపంలో వచ్చి ఆ కాగితాలపై రాసింది చదివి, భక్తుల్లో ఒకరిని ఆవహించి వారి నోటి ద్వారా, ఆ సమస్యలకు పరిష్కారాల్ని చెబుతుందట. ప్రతి పౌర్ణమిరోజు జరిగే ఈ అద్భుతం చూడ్డానికి చాలామంది భక్తులు ఆశ్రమానికి వస్తారు. తమ కళ్ళముందే ఆ దేవత తమలోనే ఉన్న ఒక భక్తుడిని ఆవ హించటం, మాట్లాడటం చూసి వాళ్ళలో ఆ దేవత పట్ల భక్తిభావం మరింత పెరిగిపోయేది.

అయితే ఈ తతంగమంతా బాబా ఆడిస్తున్న నాటకమని ఈ మధ్యనే నాకు అర్థమైంది. దేవత ఆవహించే వాళ్ళంతా ఆయన నియమించిన మను షులే. ఎందుకంటే ఇంతవరకు పూనకం వచ్చిన భక్తులంతా ఈ ప్రాంతానికి కొత్తవారు. ఇక్కడి స్థానికుల్లో ఒక్కర్ని కూడా దేవత ఆవహించ లేదు. అంటే ప్రతిసారి ఎవరికీ అనుమానం కలగకుండా కొత్తవ్యక్తిని బాబా ఈ పనికి నియమిస్తున్నాడు. దేవత ఆవహించినట్టు నటించేటప్పుడు ఏ భక్తుడి సమస్యకి ఏ పరిష్కారం సూచించాలో కూడా ఆ వ్యక్తికి ముందే ట్రైనింగ్ ఇస్తున్నాడు. అలా సూచించే పరిష్కారాలన్నీ బాబాకి పరోక్షంగా లబ్ధి చేకూర్చేవే! ఉదాహరణకి నయం కాని జబ్బుతో బాధ పడే భక్తుడి సమస్యకి పరిష్కారంగా రోగ నివారణ కోసం ఆశ్రమంలో ఓ యాగం నిర్వహించాలని దేవత సూచిస్తుంది. అప్పుడా భక్తుడు యాగానికి అయ్యే ఖర్చు ఆశ్రమానికి చెల్లిస్తాడు. అలా పరో క్షంగా బాబాకి లాభం చేకూరుతుంది.

బాబా గుట్టు నాకు తెలిసినా గట్టి సాక్ష్యాధా రాలు లేనందు వల్ల నా సంపాదకీయంలో ఈ రహ స్యాన్ని బయటపెట్టలేదు. 'దేవత పూనకం వెనక గల నిజానిజాల్ని విజ్ఞులైన భక్తులే తెలుసుకోవాలి' అని మాత్రమే పేర్కొన్నాను. నా రాతలు జనంలో చైతన్యం తీసుకొస్తే తన గుట్టు రట్టవుతుందని కల వరపడ్డ బాబా నన్ను దారికి తెచ్చుకోవాలని బెది రించాడు. తన బెదిరింపు పనిచెయ్యక పోవటంతో నాపై కక్షగట్టి ఈ లౌడ్‌స్పీకర్‌తో నా కుటుంబంపై దాడి చేస్తున్నాడు.

•••

తెల్లవారినా లౌడ్‌స్పీకర్ మోగుతూనే ఉంది. మా ఆవిడకి వంట పని, పిల్లలకి హోం వర్క్ చేసు కోవటం కష్టంగా మారింది. నేను ఎన్నిసార్లు కింది కెళ్ళి ఆశ్రమం కాలింగ్ బెల్ నొక్కినా తలుపులు తెరుచుకోలేదు. చివరికి ఎనిమిది గంటలు దాటాక వెళ్ళిచూస్తే తలుపులు తెరిచి ఉండటం కన్పించింది.

ఆవేశంగా లోపలికెళ్ళాను. ఆశ్రమం నిర్మించాక నేను లోపలికి అడుగుపెట్టడం ఇదే తొలిసారి. లోపలి కెళ్ళాక నా ఆవేశం కాస్త తగ్గింది. లోపల ఎక్కడ చూసినా తెల్లటి రంగే కన్పించింది. భవనాలు, వేదిక, గోడలే కాదు నేలమీది టైల్స్ కూడా తెల్లగా ఉన్నాయి. చివరికి అక్కడి ఫర్నీచర్ మొత్తం తెల్లటి రంగుతో మెరిసిపోతోంది. పున్నమి అనగానే తెల్ల దనం గుర్తొస్తుంది గనుక బాబా ఆశ్రమాన్ని తెల్ల రంగుతో ముంచేశాడన్పించింది. పైగా ఆశ్రమ మంతా అగరువత్తుల సువాసన గుబాళిస్తోంది. రంగు, సుగంధం, సంగీతం మనిషిలో ఆధ్యాత్మిక భావనని పెంచటంలో ముఖ్యపాత్ర పోషిస్తాయి. ఈ కళ గురించి బాగా తెలిసిన బాబా అచిరకాలం లోనే పెద్ద సంఖ్యలో భక్తుల్ని ఆకర్షించ గలిగాడు.

తెల్లవస్త్రాలు ధరించిన ఓ యువతి నన్ను పల కరించింది. నా సమస్య చెప్పబోతే వినకుండా నన్ను ఓ చోట కూర్చోబెట్టి బాబాని పిలవటానికి లోపలికెళ్ళింది. అరగంట నా సహనాన్ని పరీక్షించాక బాబా తాపీగా బయటికొచ్చాడు. "అరె... రాంబాబా? ఏమిటిలా వచ్చావ్? అంతా కుశలమే కదా?" ఏమీ ఎరగనట్టు అడుగుతూ సింహాసనం వంటి కుర్చీలో ఠీవిగా కూర్చున్నాడు. నాకు ఒళ్ళు మండింది.

"ఆ లౌడ్ స్పీకర్‌ని వెంటనే ఆపండి. ఆ గోల విన లేక ఛస్తున్నాం" నేరుగా విషయానికొచ్చాను.

"భక్తిగీతాల్ని గోల అంటావేమిటి? ఆ పాటల్ని వింటే మనశ్శాంతి కలుగుతుంది" అన్నాడు బాబా.

"ఆ మనశ్శాంతి కోసమే ఆపమంటున్నాను. లేక పోతే మాకు పిచ్చెక్కేలా ఉంది".

"భక్తిగీతాలంటే నీకిష్టం లేదా? నీకు దైవభక్తి లేదా?"

"నాకూ దైవభక్తి ఉంది. భక్తిగీతాలు వింటేనే దైవ భక్తి ఉన్నట్టు కాదు. అయినా భక్తిగీతాలు వినటాని క్కూడా ఓ సమయం, సందర్భం ఉంటుంది. ఇలా వేళాపాళా లేకుండా పాటలుపెట్టి మా నిద్ర ఎందుకు చెడగొడుతున్నారు?" ఉక్రోషంగా అడిగాను.

"మీ నిద్రని మీరే చెడగొట్టుకుంటున్నారు. పున్నమి దేవతని ప్రసన్నం చేసుకుంటే మీ ఇంటిల్లి పాదికీ మేలు జరుగుతుంది" నర్మగర్భంగా అన్నాడు బాబా.

"మీ మాటలకు అర్థమేమిటో నాకు బాగా తెలుసు. నేను రాసినదంతా అబద్ధమని మీరు రుజువుచేస్తే నేను బేషరతుగా మీకు క్షమాపణ చెప్పుకుంటాను. అంతేగాని నా మీద కక్షతో మా ఇంటిల్లిపాదినీ ఇబ్బంది పెట్టకండి. పైగా ఇలా లౌడ్ స్పీకర్ పెట్టడం చట్టవిరుద్ధం" కరాఖండీగా చెప్పే శాను.

"మా ఆశ్రమంలో మా దేవత చట్టమే నడు స్తుంది. మేం లౌడ్‌స్పీకర్ మీ ఇంట్లో పెట్టలేదు. మా ఆశ్రమంలోనే పెట్టుకున్నాం. దానివల్ల మీకు ఇబ్బంది కలుగుతుంటే దానికి మేమేం చెయ్యలేం" నిష్ఠూరంగా అనేసి లేచి లోపలికి వెళ్ళిపోయాడు బాబా.

నేను ఉస్సూరుమంటూ లేచి బయటికొచ్చాను. లౌడ్ స్పీకర్ మోగుతూనే ఉంది. దాన్ని రాళ్ళతో కొట్టి పగుల గొట్టాలన్నంత కోపం వచ్చింది. కాని ఈ సమస్యను శాంతియుతంగానే పరిష్కరించుకోవా లని ఆ ప్రాంతంలో ఉన్న కొందరు పెద్ద మనుషుల దగ్గరికెళ్ళాను. నా సమస్య విని వారు నా పట్ల సానుభూతి చూపినా ఈ విషయంలో జోక్యం చేసు కోవటానికి నిరాకరించారు. పైగా బాబాతో ఘర్షణ పడకుండా సర్దుబాటు చేసుకోమని ఉచిత సలహా ఇచ్చారు. చివరగా నేను పని చేస్తున్న పత్రిక పబ్లి షర్‌ని కలిశాను. ఆయన బాబా లౌడ్‌స్పీకర్‌తో బ్లాక్ మెయిలింగ్‌కి పాల్పడుతున్న తీరుపై పత్రికలో ఓ వార్తా కథనం వేద్దామన్నాడు. దానికి నేను ఇష్టపడ లేదు. కనీసం పోలీస్ కంప్లయింటు అయినా ఇవ్వ మన్నాడు. ఏం చెయ్యాలో నాకు పాలు పోలేదు.

బాబా మనసు మార్చుకుంటాడని ఆశ. ఇంకో రోజు ఓపిక పట్టాను. కాని మర్నాడు కూడా అదే టైంలో లౌడ్ స్పీకర్ మళ్ళీ మోగసాగింది. నాకు చిర్రెత్తు కొచ్చింది. ఉదయం నేరుగా పోలీస్‌స్టేషన్ కెళ్ళి కంప్ల యింటు ఇచ్చాను. ఎస్సై బాధ్యత నెరిగినవాడు కావటంతో వెంటనే రంగంలోకి దిగాడు. బాబాని మందలించి లౌడ్‌స్పీకర్ తీయించాడు. మా ఇంట్లో అందరం హాయిగా ఊపిరి పీల్చుకున్నాం. మర్నాడు లౌడ్ స్పీకర్ మోగలేదు. చట్టం ముందు అందరూ సమానమే అని నాకు నమ్మకం కలిగింది.

కాని నా నమ్మకం తప్పని ఒక్కరోజులోనే రుజు వైంది. మరుసటి రోజు యథాప్రకారం లౌడ్‌స్పీకర్ మళ్ళీ మోగసాగింది. నాకేమీ అర్థం కాలేదు. మళ్ళీ పోలీస్ స్టేషన్‌కి వెళ్ళి ఎస్సైని కలిశాను.

"సారీ, రాంబాబుగారు! నా డ్యూటీ నేను చేశాను. కాని ఆ బాబా డీఎస్పీకి చెప్పి ఆ లౌడ్ స్పీకర్‌ని మళ్ళీ పెట్టుకున్నాడు. నేనేం చెయ్యలేను" తన నిస్స హాయత వెల్లడించాడు ఎస్సై.

నేను వెంటనే డీఎస్పీ దగ్గరికెళ్ళాను. కాని ఆయన నన్నే మందలించాడు. "పెద్దవాళ్ళతో ఎందుకు పెట్టుకుంటావయ్యా? ఆ బాబాకి ఎంతోమంది భక్తు లున్నారు. పైగా మన ఎమ్మెల్యే కూడా బాబాకి సిఫార్సు చేశాడు. ఎలాగోలా సర్దుకుపో" అన్నాడు.

నాకు చిర్రెత్తుకొచ్చింది. "ఎలా సర్దుకుపోవా

లండీ? ఇతరులకు ఇబ్బంది కలిగేలా లౌడ్‌స్పీకర్లు పెట్టడం చట్టరీత్యా నేరమని మీకు తెలియదా?" నిలదీస్తూ అడిగాను.

"చట్టం గురించి నాకు చెప్పకు. ఆ లౌడ్‌స్పీకర్ వల్ల ఇబ్బంది కల్గుతోందని చెప్పేది నువ్వొక్కడివే. దాని వల్ల ఇబ్బంది లేదని చెప్పేవారు వందమంది ఉన్నారు. చట్టం ప్రకారం వారి మాటకే విలువ ఉంటుంది" లాజిక్ మాట్లాడుతూ అన్నాడు డీఎస్పీ.

"హత్య జరుగుతుండగా చూసిన ఒక్క వ్యక్తి సాక్ష్యం చెప్పినా చాలు, హంతకుడికి శిక్ష పడుతుంది. చూడనివారు వందల మంది ఉండొచ్చు. చూడని వారిదే మెజారిటీ అని హంతకుణ్ని వదిలేస్తారా?

నా లాజిక్ విని డీఎస్పీ ఖంగుతిన్నాడు. జవాబు చెప్పలేక గుటకలు మింగాడు. చిత్తశుద్ధి లేని ఆ అధికారితో మాట్లాడి ప్రయోజనం లేదని అర్థమైంది. అందుకే లేచి బయటికొచ్చేశాను. బాబాలాగే నేను కూడా ఓ పేరున్న రాజకీయ నాయకుణ్ణి ఆశ్రయించాలన్పించింది. కాని అలా చేస్తే రేపు ఆ నాయకుడికి వ్యతిరేకంగా ఒక్కవార్త కూడా నేను రాయలేని పరిస్థితి ఏర్పడుతుంది. అందుకే ఆ ఆలోచనని విరమించుకున్నాను.

ఇప్పుడా లౌడ్‌స్పీకర్ మరింత గట్టిగా, మరింత ఎక్కువ సేపు మోగుతూ మమ్మల్ని మరింత ఇబ్బంది పెట్టసాగింది. ఇక దాన్ని ఆపటానికి నా వద్ద మిగిలి ఉన్న చివరి అస్త్రం న్యాయస్థానమే! ఇప్పుడు దాన్నే ప్రయోగించాలనుకొని నా మిత్రుడైన లాయర్ విశ్వనాథ్‌ని కలిశాను. నా సమస్య అతని ముందుంచాను. విశ్వనాథ్ మరుసటి రోజే కోర్టులో పిటీషన్ వేశాడు. దాన్ని విచారించిన న్యాయస్థానం శబ్ద కాలుష్యానికి కారణమవుతున్న లౌడ్ స్పీకర్‌ని వెంటనే తొలగించమని బాబాని ఆదేశించింది. గత్యంతరం లేక బాబా కోర్టు ఆదేశాన్ని పాటించాడు.

లౌడ్‌స్పీకర్ తీసెయ్యగానే మా ఇంట్లోని వారంతా నిశ్చింతగా ఊపిరి పీల్చుకున్నారు. తర్వాత కొద్ది రోజులు ప్రశాంతంగా గడిచిపోయాయి. నేనా లౌడ్‌స్పీకర్‌ని దాదాపు మర్చిపోయాను. కాని నేనున్నానంటూ ఓరోజు అది హఠాత్తుగా మోగటం మొదలెట్టింది. నా చెవుల్ని నేనే నమ్మలేక పోయాను. బాబా కోర్టు ధిక్కారానికి పాల్పడుతున్నాడా? అని అనుమానం కలిగింది. వెంటనే లాయర్ దగ్గరికి పరుగెత్తాను.

"బాబా హైకోర్టు కెళ్ళి కింది కోర్టు ఇచ్చిన ఉత్తర్వుల్ని రద్దు చేయించాడు" అన్నాడు విశ్వనాథ్.

"అదెలా సాధ్యం?" నేను ఆశ్చర్యంగా అడిగాను.

"జడ్జిని ప్రభావితం చెయ్యగలిగితే కొన్నిసార్లు ఇలాంటివి సాధ్యమే! తన క్లయింటు ఆధ్యాత్మిక భావనతో భక్తుల కోరిక మేరకు మంద్రస్థాయిలో భక్తిపాటలు విన్పిస్తున్నాడనీ, పిటీషనర్ వ్యక్తిగత కక్షతోనే అతనిపై కేసు వేశాడని బాబా తరపు లాయర్ వాదించాడు. తన వాదనకు మద్దతుగా సాక్షుల్ని కూడా ప్రవేశపెట్టాడు. దాంతో పిటీషనర్ అభిప్రాయం తెల్సుకోకుండానే జడ్జి పాత ఉత్తర్వుల్ని కొట్టేశాడు".

"మరి ఇప్పుడెలా?"

"మళ్ళీ పిటీషన్ వెయ్యాలి. అయితే ఈసారి కేసు బలంగా ఉండటానికి నీతోపాటు మరొక లౌడ్ స్పీకర్ బాధితుడు కోర్టుకొచ్చి సాక్ష్యం చెప్పాల్సి ఉంటుంది. అలాంటి వ్యక్తిని పిల్చుకురా" అన్నాడు విశ్వనాథ్.

నేను వెంటనే ఆశ్రమం చుట్టుపక్కల నివాసమున్న వారి ఇళ్ళకు వెళ్ళి మాట్లాడాను. వారు కూడా ఆ లౌడ్‌స్పీకర్ వల్ల ఇబ్బంది పడుతున్నారని తెలిసింది. కాని కోర్టుకొచ్చి ఆ విషయం చెప్పటానికి వారు ఇష్టపడలేదు. దానికి కారణం బాబాపట్ల వారికున్న భయమో, భక్తో నాకు అర్థం కాలేదు. నేను తీవ్రంగా నిరాశ చెందాను. పోలీసులు, కోర్టులు, రాజకీయ నేతలతో పాటు వీధి జనం కూడా నాపై కక్ష కట్టారన్పించింది.

మరోపక్క ఆ లౌడ్‌స్పీకర్ సమయం, సందర్భం లేకుండా మోగుతూనే ఉంది. చెవులు చిల్లులు పడేలా విన్పిస్తున్న రకరకాల భక్తిగీతాలు వినీ వినీ నాలో దైవభక్తి తగ్గసాగింది. నా భార్య సహనం కోల్పోయి చీటికీ మాటికీ నాతో పోట్లాడసాగింది. ఆ గోల వెంటనే ఆపకపోతే నాకు విడాకులిచ్చేస్తానని ఓసారి బెదిరించింది కూడా. నాకు రెండే పరిష్కారాలు కన్పించాయి. ఒకటి బాబా చెప్పినట్టు చెయ్యటం, రెండోది ఇల్లు ఖాళీ చేసి అద్దె ఇంట్లోకి మారటం. కాని ఏదిచేసినా నేను ఓటమిని ఒప్పు కున్నట్టే! నా ఈ దుస్థితికి కారణమైన ఆ బాబాని పొడిచి చంపాలన్నంత కోపం వచ్చింది.

మర్నాడు ఓ విచిత్రమైన ఘటన జరిగింది. పరమ భయంకరంగా కన్పిస్తున్న ఓ మొరటు మనిషి మా ఇంటికొచ్చాడు. "ఆ బాబాగాడు నిన్ను బాగా సతాయిస్తున్నాడంట. లౌడ్‌స్పీకర్ పెట్టి నిద్ర పాడుచేస్తున్నాడంట. నువ్వు ఊం అను భాయ్. ఈ రాత్రికే లేపేస్తా" అన్నాడు మీసం తిప్పుతూ.

"ఊం" - నా నోట్లోంచి అప్రయత్నంగా వచ్చింది.

"అలాగైతే ఓ రెండు నా మొహాన పడెయ్. నీ పని పూర్తయిపోతుంది" అన్నాడా రౌడీ.

"రెండు అంటే... రెండు వందలా, వేలా?"

"వందలు, వేలు కాదు భాయ్ రెండు లక్షలు! ఓ శాల్తీని లేపెయ్యాలంటే ఆ మాత్రం ఖర్చు కాదా మరి?" అన్నాడతను వెకిలిగా నవ్వుతూ.

నాకు ముచ్చెమటలు పోశాయి. "రౌడీగారు, నేను గాంధేయవాదిని. నాకు హింస ఇష్టం లేదు. ప్రాణం పోయినా ఇంకొకరి ప్రాణం తియ్యను. నువ్వు లేపేస్తానంటే ఆ లౌడ్ స్పీకర్‌ని లేపేస్తావనుకున్నాను గాని మనిషినే లేపేస్తానంటున్నావనుకోలేదు సుమా. అయినా ఇప్పుడా లౌడ్‌స్పీకర్‌తో నాకు సమస్యలేదు. అందులో వచ్చే భక్తిగీతాల్ని వినటం అలవాటైపోయింది. వాటిని ఇష్టపడి వింటున్నాను" అంటూ తెచ్చి పెట్టుకున్న నవ్వుతో ఆ రౌడీకి నచ్చచెప్పి, ఖర్చులకు ఓ వంద నోటు చేతిలోపెట్టి పంపేసరికి నా తలప్రాణం తోకకొచ్చినట్టయింది.

ఇప్పుడా లౌడ్‌స్పీకర్ రాత్రంతా ఆగకుండా మోగుతూనే ఉంది. ఇంట్లో అందరికీ పిచ్చెక్కే పరిస్థితి ఏర్పడింది. తమ దుస్థితికి నేనే కారణమన్నట్టు నా భార్యాపిల్లలు నన్ను తినేసేలా చూడసాగారు. చివరికి నేను ఓటమి నంగీకరిస్తూ ఇల్లు ఖాళీ చెయ్యాలనుకున్నాను. సామాన్లు సర్దుకో

# సంజనావన్నీ గొప్పలేనా?

'సర్దార్ గబ్బర్ సింగ్'లో నటించే అవకాశం వచ్చిందని సంజనా చెప్పగానే ఏదో మంచి పాత్రే చేస్తోందని అందరూ భావించారు. కానీ సినిమా విడుదలయిన తరువాత కానీ అసలు విషయం తెలియలేదు. సంజన చేసింది విలన్ భార్యగా! అది కూడా తక్కువ సన్నివేశాలు, తక్కువ డైలాగులు. పైగా గ్లామర్‌కి అస్సలు అవకాశం లేని పాత్ర. నిండుగా చీర కట్టుకుని విలన్ పక్కన నిలబడడమే ఆ పాత్ర పని. 'చాలా రోజుల తరువాత ఓ మంచి, పెద్ద సినిమాలో మంచి అవకాశం వచ్చిందనీ, ఈ సినిమాతో తన దశ తిరిగిపోతుందనీ...' గతంలో సంజనా బోలెడన్ని గొప్పలు చెప్పింది. అవన్నీ ఉత్త గొప్పలేనని ఇప్పుడు తేలిపోయిందని సినీ జనాలు అంటున్నారు.

బోతుండగా చెన్నై నుంచి నా మేనమామ సతీసమేతంగా మా ఇంటికొచ్చాడు. ఏదో పనిమీద నగరానికొచ్చి నన్ను చూడ్డానికి ఇంటికొచ్చాడు.

అత్తామామయ్యలు వచ్చినపుడు లౌడ్‌స్పీకర్ మోగుతూనే ఉంది. దాని గోలకి కాస్సేపటికే వాళ్ళకి పిచ్చెక్కినట్టుంది. సంగతేమిటని నన్నడిగారు. నేను జరిగినదంతా పూస గుచ్చినట్టు చెప్పాను. పున్నమి దేవత పేరుతో బాబా జనాల్ని ఎలా మోసగిస్తున్నాడో, ఎలా దోచుకుంటున్నాడో అంతా వివరంగా చెప్పాను.

అంతా విన్న మామయ్య 'యదార్థవాది లోక విరోధి' అన్నారు పెద్దలు. మూఢ నమ్మకాలు లేని మనిషిని అలగా జనం అంటరాని వాడిగా చూస్తారు. అందుకే ఇక్కడున్న అలగా జనం నీకు సాయపడలేదు. అది చూసి ఆ బాబా మరింత రెచ్చిపోతున్నాడు. వజ్రాన్ని వజ్రంతోనే కోసినట్టు మూఢనమ్మకాన్ని మూఢనమ్మకంతోనే ఓడించాలి. మోసానికి మోసంతోనే సమాధానం చెప్పాలి. ఆ పని మేం చేస్తాం. ఇంతకీ పున్నమి ఎప్పుడు?" అనడిగాడు.

"మరో రెండ్రోజుల్లో" నేను కేలండర్ చూసి చెప్పాను.

"సరే, మేం రెండ్రోజులు ఇక్కడే ఉండి నీ సమస్య పరిష్కరించి వెళతాం" అన్నాడాయన.




తర్వాత మేనత్తతో ఈ విషయం చర్చించటం మొదలెట్టాడు. వాళ్ళు ఈ సమస్యనెలా పరిష్కరిస్తారో నాకు అంతపట్టడం లేదు.

ఇక్కడ నా మేనత్త, మేనమామల గురించి కొంత చెప్పాలి. వాళ్ళిద్దరు తెలుగువారే అయినా చెన్నైలో స్థిరపడ్డారు. అక్కడి టీవీ సీరియల్స్, ప్రకటనల్లో అడపాదడపా నటిస్తూ ఉంటారు. నాటక రంగంలో కూడా మంచి అనుభవముంది. వాళ్ళిద్దరూ ఆదర్శ దంపతులు. కట్టుబొట్టులతో పదహారణాల సంప్రదాయ వాదులుగా కన్పించినా నిజానికి ఇద్దరూ గొప్ప అభ్యుదయభావాలు గలవారు. సంప్రదాయాలకూ, మూఢాచారాలకూ స్పష్టమైన తేడా తెలిసినవారు.

మరుసటిరోజు అత్తామామయ్యలు భక్తుల్లా మారి ఆశ్రమంలో దూరారు. మిగతా వారితో కలిసి బాబా ప్రవచనాలు వింటూ అక్కడి పరిస్థితి ఆకళింపు చేసుకున్నారు. కొత్త భక్తుల్ని చూసిన బాబా వారిని ఆప్యాయంగా పలకరించాడు. మేనమామ తనకున్న ఓ సమస్య గురించి బాబాకి చెప్పుకున్నాడు. బాబా ఆ సమస్యను కాగితంపై రాసి పున్నమిదేవత పరిష్కారం సూచిస్తుందని చెప్పాడు. మామయ్య బుద్ధిగా తలూపి బాబా చెప్పినట్టే చేశాడు.

పున్నమిరోజు సాయంత్రం ఆశ్రమం భక్తులతో నిండిపోయింది. వారిలో నా అత్తామామయ్యలు కూడా ఉన్నారు. లౌడ్‌స్పీకర్ మోగుతున్నా భక్తుల సౌకర్యం కోసం దాని వాల్యూమ్ తగ్గించారు. ఇపుడు నా అత్తా మామయ్యలు ఏం చేస్తారో చూద్దామని నేను బాల్కనీలో చాటుగా నిల్చొని ఆశ్రమంలోకి తొంగి చూడసాగాను.

పున్నమి తంతు మొదలయింది. ఎప్పటిలాగే బాబా పున్నమి దేవతని పూజించి అక్కడున్న చీటీల్ని తీసుకొని వేదిక ఎక్కి తన ఆసనంపై కూర్చున్నాడు. అతను భక్తులతో మాట్లాడుతూ రహస్యంగా తన అనుచరులకు సైగ చేస్తాడని నాకు తెలుసు. అతని సైగ అందుకోగానే భక్తుడి వేషంలో ఉన్న అతని మనిషి హఠాత్తుగా పూనకం వచ్చినట్లు ఊగటం మొదలెడతాడు. ఆ వ్యక్తికి పున్నమిదేవత ఆవహించిందని చెబుతూ బాబా హడావిడిగా వేదిక దిగొచ్చి ఆ వ్యక్తి కాళ్ళకు మొక్కుతాడు. మిగతా భక్తులు కూడా అలాగే చేస్తారు. బాబా చీటీల్లోని సమస్యల్ని చదివి విన్పిస్తే పూనకం వచ్చిన వ్యక్తి పరిష్కారాలు సూచిస్తాడు. ఇంతవరకు ప్రతి పున్నమికి జరుగుతున్న తంతు ఇదే!

కాని ఈసారి విచిత్రం జరిగింది. బాబా సైగ చెయ్యకముందే ఓ భక్తురాలిని దేవత ఆవహించింది. ఆమె ఎవరో కాదు, నా మేనత్త! హఠాత్తుగా ఆమె పూనకం వచ్చినట్టు గట్టిగా కేకలేస్తూ జుత్తు విరబోసుకొని విపరీతంగా ఊగ సాగింది. "ఎవర్రా నన్ను ఇబ్బంది పెడుతున్నదీ... ఎవర్రా నన్ను అవమానిస్తున్నదీ" అంటూ కోపంగా చిందులెయ్యసాగింది.

అప్పుడే మామయ్య కూడా రంగంలోకి దిగాడు. "అమ్మా... పున్నమి దేవతా... నా భార్యనే ఆవహించావా తల్లీ. నీకేం అపచారం జరిగిందమ్మా? ఎందుకు మాపై కోపంగా ఉన్నావ్ తల్లీ?" అంటూ ఆమె కాళ్ళపై పడ్డాడు. అది చూసి మిగతా భక్తులు కూడా మేనత్త కాళ్ళకు మొక్కసాగారు.

బాబా అవాక్కయ్యాడు. ఏం జరుగుతోందో అతనికి అంతుబట్ట లేదు. తను నియమించిన వ్యక్తికి బదులు కొత్త భక్తురాలికి పూనకం రావటం చూసి తికమకపడ్డాడు. కాసేపు అతని బుర్ర పనిచెయ్యలేదు. ఆలోగా మేనత్త బాగా హడావిడి చేసింది. "అపచారం జరిగింది.... ఘోరాపచారం జరిగింది. ఇక నేనిక్కడ ఉండను. ఉండలేను..... వెళ్ళిపోతాను.. శాశ్వతంగా వెళ్ళిపోతాను" అని అరుస్తూ అటూఇటూ తిరుగాడసాగింది. మేనత్తను శాంతింప చెయ్యటానికి మామయ్యతో పాటు మిగతా వారు కూడా ఆమె వెనుకే తిరగసాగారు.

మామయ్య మరోసారి ఆమెను వేడుకున్నాడు. "వెళ్ళకమ్మా... నువ్వు వెళ్ళిపోతే మా కష్టాల్ని ఎవరు తీరుస్తారు? నీకేం అపచారం జరిగిందో చెప్పు" అన్నాడు. మిగతా భక్తులు కూడా అలాగే వేడుకున్నారు.

"నాకిక్కడ శాంతిలేదు. నా నెత్తిమీద మోగుతున్న ఆ యంత్రాన్ని ఆపండిరా. ఇక్కడ నేనైనా ఉండాలి లేదా ఆ యంత్రమైనా ఉండాలి. ఏదో ఒకటి తేల్చుకోండిరా.." అంటూ మేనత్త రెండు చేతులతో నెత్తి బాదుకుంటూ ఆ లౌడ్‌స్పీకర్ ఉన్న చెట్టు చుట్టూ తిరగసాగింది. ఆమె నటన ఎంత సహజంగా ఉందంటే ఆ దేవత నిజంగానే ఆమెను ఆవహించిందేమోనని ఒక్కక్షణం నాక్కూడా అనుమానం కలిగింది.

మేనత్త దూకుడు చూసి బాబా దిమ్మతిరిగింది. మోసం జరిగిందని అతనికి అర్థమైంది. తన అస్త్రాన్ని తనపైనే ప్రయోగించారని గ్రహించాడు. దీనికంతటికీ కారణం నేనే అని గ్రహించి నా ఇంటివైపు కోపంగా చూశాడు. మరో పక్క మేనత్త రానురాను మరింత రెచ్చిపోసాగింది. బాబాకి ఏం చెయ్యాలో దిక్కుతోచలేదు. చివరికి భక్తుల ప్రోద్బలంతో అయిష్టంగానే లౌడ్‌స్పీకర్‌ని తీయించాడు. దాన్ని తీసెయ్యగానే మా ఇంట్లో తుఫాను వెలసినట్టు ప్రశాంతత చోటుచేసుకుంది.

●●●

తర్వాత విజయగర్వంతో ఇంటికి తిరిగొచ్చిన అత్తా మామయ్యలకు మేమంతా మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు చెప్పుకున్నాం. "సమయానికి మీరిద్దరు ఆపద్బాంధవుల్లా వచ్చి మా సమస్య తీర్చారు. లేకపోతే ఆ లౌడ్‌స్పీకర్ దెబ్బకి ఈ పాటికి మేం ఇల్లు ఖాళీ చేసి ఉండేవాళ్ళం" అన్నాను.

"అంతా మేం అనుకున్నట్టే జరిగింది. ఇంతకాలం మా అభినయ కళ ప్రేక్షకుల్ని అలరించటానికే ఉపయోగపడింది. తొలిసారి ఈ కళని నిజజీవితంలో ప్రయోగించి మేం విజయం సాధించాం. ఓ మంచి పని చేశామన్న తృప్తి కలిగింది" సంతోషంగా అన్నాడు మామయ్య.

"మావయ్యా, ఆ బాబా మళ్ళీ ఎప్పుడైనా లౌడ్ స్పీకర్ పెడితే ఎలా?" అనుమానంగా అడిగాను.

"అతనికి ఏ మాత్రం తెలివి ఉన్నా ఆ పని చెయ్యడు. ఎందుకంటే తన గుట్టు నీకు తెల్సిపోయిందనే సంగతి అతను గ్రహించాడు. దొంగకి తేలు కుట్టినట్టు అవమానం దిగమింగుకుంటాడు తప్ప నిన్ను మళ్ళీ బ్లాక్ మెయిల్ చెయ్యటానికి సాహసించడు. పైగా నువ్వే తనని బ్లాక్‌మెయిల్ చెయ్యొచ్చని భయపడతాడు. కాబట్టి ఆ లౌడ్‌స్పీకర్ ఇక మోగదు" నమ్మకంగా అన్నాడు మామయ్య.

మామయ్య చెప్పిందే నిజమైంది. ఆ లౌడ్ స్పీకర్ మళ్ళీ మోగలేదు. అది ఇక ఎన్నటికీ మోగదని నాకు రూఢి అయిపోయింది.

**సెల్: 94402 39828**

# హోమియోకేర్ ఇంటర్‌నేషనల్‌లో 'కిడ్నీ స్టోన్స్' సమస్యకు సరైన వైద్యం

డా. శ్రీకాంత్ మోర్లావర్
Founder Chairman
హోమియోకేర్ ఇంటర్‌నేషనల్

ప్ర: "నా వయస్సు 34 సం॥లు. నేను ఉపాధ్యాయినిగా పని చేస్తున్నాను. కిడ్నీలో రాళ్ళ సమస్యకు గాను 3 సం॥ల క్రితం నాకు ఆపరేషన్ జరిగింది. ఇప్పుడు కొంతకాలం నుండి మళ్ళీ విపరీతమైన నడుమునొప్పితో పాటు మూత్రంలో మంటగా ఉండటంతో డాక్టరుగారిని సంప్రదించాను. పరీక్ష చేసిన డాక్టరు తిరిగి మళ్ళీ నా కిడ్నీలో రాళ్ళు ఏర్పడ్డాయని చెప్పారు. అసలు ఇవి ఎందుకు ఏర్పడుతున్నాయి? నా ఈ సమస్యకు పూర్తి పరిష్కారం లభించే అవకాశం ఉందా? నాకు మంచి సలహా ఇవ్వగలరు."

జ: మీరు ఆందోళన చెందకండి. మీ ఈ సమస్యకు హోమియోపతి చికిత్స ద్వారా పూర్తి పరిష్కారం లభించే అవకాశం ఉంది. ప్రస్తుత ఆధునిక ప్రపంచంలో 'కిడ్నీలో రాళ్ళు' అతి సాధారణ సమస్యగా మారుతోంది. ఈ సమస్య ఎక్కువగా 20 నుండి 55 సం॥ల మధ్య వయస్సు వారిలో మరియు స్త్రీల కంటే పురుషులలో 3 రెట్లు అధికంగా గమనించవచ్చు. చిన్న పిల్లలలో ఈ సమస్య చాలా అరుదుగా కనిపిస్తుంది. మన శరీరంలో మూత్రపిండాలు అత్యంత కీలక పాత్ర పోషిస్తాయి. ఇవి రక్తాన్ని వడపోసి చెడు పదార్ధాలను, అదనపు నీటిని మూత్రం ద్వారా బయటకు పంపించి, శరీరంలోని లవణాల సమతుల్యతను కాపాడుతాయి. ఎప్పుడైతే మూత్రంలో అధికంగా ఉండే లవణాలు స్ఫటిక రూపాన్ని దాల్చి ఘనస్థితికి చేరుతాయో, అప్పుడు కిడ్నీలో రాళ్ళు ఏర్పడతాయి. మూత్రవ్యవస్థలో ఎక్కడైనా రాళ్ళు ఏర్పడే అవకాశం ఉంది. వీటన్నిటినీ వాడుక భాషలో 'కిడ్నీలో రాళ్ళు' అని పిలవటం జరుగుతుంది.

కారణాలు: చాలా మందిలో 'కిడ్నీలో రాళ్ళు' అనగానే పాలకూర, టమాటాలు తినడం ద్వారా ఏర్పడతాయనే అపోహ ఉంటుంది. కానీ ఇవి ప్రేరేపకాలు మాత్రమే. అధిక మోతాదులో ఆక్జలేట్స్, క్యాల్షియం, యూరిక్ యాసిడ్, సిస్టిన్ వంటి కరగని పదార్ధాలు మూత్రం ద్వారా విసర్జించటం వలన 'కిడ్నీలో రాళ్ళు' ఏర్పడతాయి. మూత్రకోశం ఇన్ఫెక్షన్లు, మూత్రమార్గంలో అడ్డంకులు ఏర్పడటం, హైపర్ పారాథైరాయిడిజమ్, హైపర్ కాల్సేమియా, చిన్న ప్రేగు ఆపరేషన్లు, రేనల్ ట్యూబులార్ అసిడోసిస్, ఆస్ప్రిన్, ఆంటాసిడ్స్, విటమిన్-సి వంటి కొన్ని మందుల వలన, క్యాల్షియం సప్లిమెంట్స్ వలన ఎక్కువసేపు ఒకేచోట కూర్చుని పని చేయడం, శరీరంలోని విటమిన్-ఎ శాతం తగ్గడం, అధిక మోతాదులో సోడియం (ఉప్పు) తీసుకోవడం మరియు మంచినీళ్ళు రోజుకు 1.5 లీ॥ కంటే తక్కువ మోతాదులో సేవించటం వంటివి 'కిడ్నీలో రాళ్ళు' ఏర్పడటానికి కారణమవుతాయి.

కిడ్నీలో రాళ్ళు - రకాలు:

**క్యాల్షియం స్టోన్స్:** ఇవి ఎక్కువగా 20 నుండి 30 సం॥ల మధ్య వయస్సువారిలో గమనించవచ్చు. క్యాల్షియంతో పాటు క్యాల్షియం ఫాస్ఫేట్, క్యాల్షియం కార్బొనేట్ వంటి రకాలు చూడవచ్చు.

**ఆక్జలేట్ స్టోన్స్:** వీటిని ఎక్కువశాతం మందిలో గమనించవచ్చు. పాలకూర, బీట్‌రూట్, బ్లాక్‌టీ, చాక్లెట్లు, గోధుమపొట్టు, నట్స్, స్ట్రాబెర్రీ మొ॥ పదార్ధాలలో ఆక్జలేట్ పుష్కలంగా లభిస్తుంది. వీటిని ఎక్కువ మోతాదులో తీసుకోవటం వలన ఆక్జలేట్ స్టోన్స్ ఏర్పడతాయి కాబట్టి ఇవి ఎక్కువగా తీసుకోకపోవటం మంచిది.

**సిస్టీన్ స్టోన్స్:** ఇవి ముఖ్యంగా వంశపారంపర్యంగా వచ్చే అవకాశం చాలా ఎక్కువ.

**స్ట్రువైట్ స్టోన్స్:** స్త్రీలలో ముఖ్యంగా మూత్రకోశం ఇన్ఫెక్షన్లు ఉన్న వారిలో ఇవి ఎక్కువగా కనిపిస్తాయి.

**యూరిక్ యాసిడ్ స్టోన్స్:** ఇవి ఎక్కువగా మగవారిలో గౌట్ లేదా కీమోథెరపీ చేయించుకున్న వారిలో వచ్చే అవకాశం ఉంది.

**లక్షణాలు:** విపరీతమైన కడుపునొప్పి, నడుము నొప్పి, వాంతులు, మూత్రంలో మంట వంటివి ప్రధాన లక్షణాలు. కొందరిలో మూత్రపిండాలలో రాళ్ళు ఏర్పడటం వలన ఏదో ఒకవైపు నడుంనొప్పి రావడం, జ్వరం, మూత్రంలో మంట మొ॥ లక్షణాలు చూడవచ్చు. దీనినే రీనల్ కొలిక్ అంటారు. మరికొందరిలో మూత్రనాళాలలో రాళ్ళు ఏర్పడతాయి. దీని వలన కలిగే నొప్పిని 'యూరిటరిక్ కొలిక్' అంటారు. నడుము మరియు ఉదరం మధ్య భాగంలో నొప్పిని 'ఫ్లాన్క్ పెయిన్' అంటారు. ఇక్కడ నొప్పి పొత్తి కడుపునకు, గజ్జలకు లేదా కాళ్ళలోకి పాకడం జరుగుతుంది. నొప్పితో పాటు వాంతులు, జ్వరం, మూత్రంలో మంట, రక్తం, చీము కూడా కనిపిస్తుంటాయి. మరికొందరిలో ఉదరం బిగువు, నడుము-ఉదరం మధ్యభాగంలో వాపు, కడుపుబ్బరం మొదలైన లక్షణాలు చూడవచ్చు. కొన్నిసార్లు ఎటువంటి లక్షణాలు లేకుండానే కిడ్నీలో రాళ్ళు ఉండవచ్చు. వీటినే 'సైలెంట్ స్టోన్స్' అంటారు.

**హోమియోకేర్ ఇంటర్‌నేషనల్ చికిత్స:** కేవలం హోమియోకేర్ ఇంటర్‌నేషనల్‌లో మాత్రమే లభించే జెనెటిక్ కాన్స్టిట్యూషనల్ వైద్యపద్ధతి ద్వారా 'కిడ్నీ స్టోన్స్' వ్యాధి లక్షణాలతోబాటు రోగి మానసిక పరిస్థితి, శారీరక లక్షణాలు మొ॥ వాటిని పరిగణనలోకి తీసుకుని ట్రీట్‌మెంట్ అందించటం జరుగుతుంది. కొందరిలో శస్త్రచికిత్స ద్వారా కిడ్నీలో రాళ్ళు తొలగించిన తర్వాత కూడా తిరిగి మళ్ళీ కిడ్నీలో రాళ్ళు ఏర్పడే అవకాశం ఉంది. కానీ హోమియోకేర్ ఇంటర్‌నేషనల్ వైద్యం ద్వారా కిడ్నీలలోని లవణాల సమతుల్యతను కాపాడి కిడ్నీల పనితీరు మెరుగు పరచటంతో మరోసారి కిడ్నీలలో రాళ్ళు ఏర్పడకుండా పూర్తిగా నయం చేయటం జరుగుతుంది.

ఉచిత కన్సల్టేషన్ **955 000 1188 / 99**

www.homeocare.in

# సినీ నారాయణీయం

## (ఎమ్మెస్ నారాయణ జీవితచిత్రం) 14

# ఒరేయ్ జాషువా! యేసెయ్!

**అతను తన నాలెడ్జ్ వల్ల గెలవలేదు అన్నాడు నన్ను. అప్పుడు నేను కలగజేసుకుని అవును ఆయన మూర్ఖత్వం వల్లే గెలిచా అన్నాను. వాళ్ళకు కోపం వచ్చింది. ఈ ఆటలో గెలుపు రెండు రకాలుగా వస్తుంది. మన నాలెడ్జ్ వల్లగానీ, ఎదుటివారి మూర్ఖత్వం వల్ల గానీ. మీరు ఏంటో చెప్పండి అన్నాను. వాళ్ళు ఇంకేం మాట్లాడతారు? నెమ్మదిగా జారుకున్నారు. 1985లో ఈ పోటీలో నాకు వెండికప్పు వచ్చింది. ఇప్పటికీ నా దగ్గర ఉంది.**

భీమవరం క్లబ్‌లో చదరంగం ఆడేవాణ్ణి. 90 శాతం విజయాలే. ఓ పెద్దాయనతో పందెంపై చదరంగం ఆడేవాణ్ణి. అనేకసార్లు నేనే నెగ్గేవాణ్ణి. ప్రతిసారీ వందా రెండొందలు పందెం నెగ్గాక నా మిత్రులు జల్సా చేసేవారు. ఓసారి నా మిత్రులు అన్నారూ, ఎప్పుడూ ఆయన ఓడిపోతున్నాడు. బాగా నీరసపడిపోతున్నాడు. ఒకసారి మీరు కావాలని ఓడిపోతే, మరల అతనికి హుషారు వచ్చి మనతో చాలా పందేలు వేస్తాడు అన్నారు. సరే అని ఓ రోజు పందెంలో నేను కావాలని తప్పు స్టెప్ వేసి ఓడిపోయాను. అతను గెలిచాడు. చాలా ఆనందంగా ఉన్నాడాయన. ఆఖరికి డిక్లేర్ చేశాడు. ఒక్కసారైనా ఎంఎస్‌ను గెలవాలని నా జీవిత ధ్యేయం. నేను ఇప్పుడు సాధించాను. ఈ విజయం తరువాత ఆయనతో ఇంక ఆడదలుచుకోలేదు అన్నాడు. మేం నోరు వెళ్ళబెట్టాం. అప్పుడు నేను నా మిత్రులను ఎదవ తెలివీ మీరూనూ అని తిట్టాను.

### ఆంధ్రా యూనివర్సిటీలో నాటకం

ఎంఎస్‌గారి సాహిత్యం, చురుకుతనం, తెలివి... ఆయన టైమింగ్, పర్‌ఫెక్షన్ పనిచేయడం ప్రారంభించాయి. దీని పర్యవసానంగా ఓ నాటకాన్ని డైరెక్ట్ చేశారు. అదే ఆయన జీవితాన్ని మలుపు తిప్పింది. ఈ సంగతులన్నీ ఆయన మాటల్లోనే విందాం.

“1985 అనేది నా జీవితంలో చలనచిత్రానికి రావడానికి పునాది. 1985లో యూత్ ఫెస్టివల్ వచ్చింది ఆంధ్రా యూనివర్సిటీలో. మూడు నెలలకు ముందే దానికి నేనొక నాటిక ప్రిపేర్ చేశాను. ప్లస్ అండ్ ఇంటూ ఆర్ ఈక్వల్. ప్లస్ ఇంటూ ఒకటే అని. అంటే ప్లస్ అనేది కలిసి ఉండటానికి సింబల్. ఇంటూ అనేది విడిగా ఉండటానికి సింబల్. టు ప్లస్ టు ఈక్వల్ టు ఫోర్, టు ఇంటూ టు ఈక్వల్ టు ఫోర్. ఇవి రెండూ ఇక్కడ కలుస్తాయి. వ్యతిరేక మనస్తత్వం కలిగినోడు, కలిసి ఉండాలనీ మంచి మనస్తత్వం కలిగినోడు ఒక ఈక్వేషన్‌లో కలుస్తారనేదే నాటిక. అది ఎలా రచించానో చెప్తా.

కాలేజీలో నేనొక నోటీసును పంపా. నాటికల్లో వేయటానికి ఇష్టమైన ఆర్టిస్టులు ఎవరైనా ఉంటే కాలేజీ అయిపోయిన తరువాత ఎమ్మెస్ నారాయణగారిని చెట్టుకింద కలవండి అని నోటీసు ఇచ్చాను. ఏడుగురు కుర్రాళ్ళు వచ్చారు. ఈ ఏడుగురి పర్సనాలిటీలూ చూసి, ఓకే... మీరిక్కడే కూర్చోండ్రా, అని కరెక్టుగా ఒక గంటలో 25 పేజీల్లో ప్లస్ అండ్ ఇంటూ ఆర్ ఈక్వల్ టైటిల్ పట్టుకొని నాటిక బరికేశాను. దాన్ని ప్రాక్టీస్ చేయించి యూత్ ఫెస్టివల్‌కి తీసుకెళ్ళా. థాట్ అయితే కాలేజీ హాస్టల్ పైన రాయాలనుకున్నా. రిహార్సల్స్ చెప్పేటప్పుడు ఈ ఏడుగురూ నా కుటుంబంలో బిడ్డల్లా అయిపోయారు. దీంట్లో ఒకడికి గంప అని పేరు పెట్టా. భార్యాబిడ్డలు కూడా వాడిని ఇప్పటికీ ఆ పేరుతోనే పిలుస్తున్నారు. ఇంకొకడికి జాషువా అనీ, పిపి అనీ, నిబూ ఆగానీ అనీ పేర్లు పెట్టాను. నిబూ ఆగానీ అంటే ఏంటంటే, నిప్పు, భూమి, ఆకాశం, గాలి, నీరు. అంటే పంచభూతాలు వాడిపేరు. ఇప్పటికీ వాళ్ళని వాళ్ళ వాళ్ళు అలాగే పిలుస్తారు. ఈ నాటిక ఇలా సెలక్ట్ చేశా. స్టేట్‌లో, ఆంధ్రాయూనివర్సిటీలో డీఎన్ఆర్ కాలేజీ అంటే పెద్ద గొప్ప. పక్కనే మాకు కాంపిటీషన్ ఎవరంటే మా భీమవరంలోనే.

1985లో విశాఖపట్నంలో కాంపిటీషన్స్. మాకు డబ్బులిచ్చారు. మా కాలేజీ డబ్బులివ్వడమే ఒక వండర్. అక్కడ టికెట్లు కన్సెషన్‌లో తీసు కున్నాం. ట్రైనెక్కాం. సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌లో వెళ్ళాం. దిగాం. నన్ను హోటల్లో రూం తీసుకోమని డబ్బులిచ్చారు. వీళ్ళందరికీ హాస్టల్లో ఒక రూం ఇచ్చారు. హోటల్లో వద్దులేరా. మీ దగ్గరే ఉంటాను అన్నా. వాళ్ళు భోజనాలు చేసిన తరువాత నేనూ వాళ్ళతో హాస్టల్లో ఉన్నా. ఈ నటులతో కలిసి ఉండేవాణ్ణి. భోం చేసేసి, లాస్ట్



రిహార్సల్, ఈ నైట్ వేద్దాం. రేపు డే అంతా రిలాక్స్ అవుదాం. టెన్షన్ పడవద్దు అని చాక్‌పీస్ తీసుకుని ఆ పక్కనే రోడ్డుమీద ప్రశాంతంగా బౌండరీలు గీసేసి ఒరే ఇది ఆడియన్స్. ఇది స్టేజి అని ఆ టైమ్‌కి ఆ ప్లేస్‌కి వాళ్ళొచ్చే లాగా కనెక్ట్ చేశా. తరువాత రోజు స్క్రూటినీ.

ఆంధ్రవిశ్వకళాపరిషత్ ఇండోర్ థియేటర్‌లో స్క్రూటినీ. తరువాత రోజు కట్టమంచి రామలింగా రెడ్డి ఓపెన్ ఎయిర్ థియేటర్‌లో షో.

## స్టేజీమీద ఆర్టిస్టు వెధవతనం భరించలేరు

మీకో జోక్ చెప్పాలి. అక్కడ నాటిక వేయడ మంటే బ్రహ్మాండం బద్దలైపోతుంది. అందరూ ఇంజ నీరింగ్ స్టూడెంట్స్, మెడికోస్. ఆరితేరిపోయిన ముదురు కేసులూ, వెటకారమూనూ. అయితే తప్పుడుతనం ఉండదు. ఇన్‌ఫీరియారిటీని మాత్రం భరించలేరు. ఇక ఇన్‌ఫీరియర్ ప్రాబ్లం ఉందనుకో. వేస్తున్న వాడు వెధవ అనుకోండి. ఆ వెధవతనాన్ని భరించ లేరు. స్టేజీ దింపేస్తారు. వీటిలో చిన్న చిన్న అల్లరి ఆ పాళ్ల అవన్నీ ఉంటాయి. వాటిల్లో ఒకటేంటంటే, ఒక అమ్మాయి వచ్చి పాట పాడుతోంది. లలిత సంగీతం హే కృష్ణా... అని జనంలోంచి ఒకడు రిబ్బను కట్టుకుని, నెమలీక పెట్టుకొని, పిల్లనగ్రోవి పట్టుకుని వచ్చేశాడు. ఈ అమ్మాయి పాట ఆపే సింది. అల్లరి ఎంతవరకు ఉంటుందంటే ఆ అమ్మా యికి ప్రైజ్ పోయింది. ఆ రేంజ్‌లో ఉంటుంది. ప్రాణాపాయం ఏమీ ఉండదు. దాన్ని కూడా ఎదుర్కొని పాడాలి.

రెండోది ఇంకో మగాడు వెళ్ళాడు. వాడు పాట పాడుతున్నాడు. చాలా మర్యాదగా వచ్చాడు. మైక్‌లో అన్నీ వినబడుతున్నాయి. రిజిస్ట్రార్ అందరూ కూర్చు న్నారు. ఒకడొచ్చాడు. ఆపెయ్ బ్రదర్ అన్నాడు. నేనాప నన్నాడు. వాడో అడమెంట్. మళ్ళీ పాడుతున్నాడు. కట్‌చేస్తే వీడు వెళ్ళిపోయాడు. వెళ్ళిపోయా ఏం జరుగుతుందో తెలియదు. ఆడియన్స్, లెక్చరర్‌లు అంతా చూస్తున్నారు. ఒకణ్ణి మోసుకొచ్చేశారు నలు గురు. వాడు శవంలాగా బిగపట్టుకుని పడు కున్నాడు. నీ పాటవిని వీడు చచ్చిపోయాడు. నీ గొంతు విని చచ్చిపోయాడు. ఆపుతావా అన్నాడు. వాడు ఆపేశాడు. అయితే ఇక్కడ గమనించవల సిందేంటంటే చాలా సెన్సిటివ్ పాయింట్. నిజం గానే వాళ్ళ కంఠాలు బాగాలేదు. బాగుంటే వింటారు. అది ఆంధ్రాయూనివర్సిటీ విద్యార్థుల స్పెషాలిటీ. హే కృష్ణా అనేటప్పటికీ వచ్చేశాడు వాడు. వాడు రెడీ ఎందుకో చెప్పనా వినీ వినీ సంవత్సరాలు తర బడి కృష్ణాకు అలవాటుపడిపోయాడు వాడు. ఒరేయ్ స్టేజీమీద చంపేస్తున్నార్రా బాబూ అని కిందనించి ఎవరో ఈ పాట పాడేస్తారు. ఇలాంటివి రాయడం వల్ల ఏంటంటే, ఓహో స్టూడెంట్స్ ఇలా ఉంటా రన్న మాట, కాబట్టి మనం ఇలా ఉండాలి అని మనల్ని మనం తీర్చిదిద్దుకోవడానికి. ఆ విధంగా మా నైట్ రిహార్సల్స్ అయిపోయాయి.

తరువాతరోజు సాయంత్రం షో. మా మేకప్ మాన్ శ్రీరామమూర్తి చాలా ఫేమస్. నాటకాలే తెలుసు ఆయనకి. సినిమాలు తెలియవు. ఆయన ఇక్కడ ఏమాత్రం తేడా వచ్చినా, కిందికి దింపే స్తారన్నా. కరెక్టేనయ్యా అంతకుముందు జరిగిన సంఘట నలు చూశానుకదా అన్నారాయన. పిల్లల్నందర్నీ హెచ్చరించా. హెచ్చరించి నాటిక స్టార్ట్ చేశాం.

## అశోకుడికి రెండు పుర్రెలు!

ఈ నాటికలో ఒక మూగవాడుంటాడు. అతను ఒక ఎస్సీ. అతను జాషువా. ఇద్దరు రౌడీలు ఉంటారు అతని రూంలో. ఒక హాలు లాంటి రూం ఇచ్చారు వీడికి. వాళ్ళకు అప్పటికే సిగరెట్టు, తాగుడు ఇవన్నీ అలవాట్లున్నాయి. ఈ అమాయకుడికి వచ్చిన ఎం.వో తీసుకుని వాళ్ళు తాగేస్తుంటారు, తినేస్తుం టారు. దీంట్లో ఒక ఆర్కియాలజీ స్టూడెంట్ ఉన్నాడు. వాడు కొంతకాలానికి గమనిస్తాడు. మన డబ్బులు దొబ్బేస్తు న్నారు వీళ్ళని ఏం చెయ్యాలీ? అని ఆలోచించి ఒక పుర్రె కొనుక్కొస్తాడు. ఒరే నీకు ఎం.వో వచ్చింది కదరా, ఏదిరా అని అంటాడు. పుర్రె కొనుక్కొచ్చా నంటాడు. ఎవడిదిరా ఆ పుర్రె అని అంటాడు. అశోకుడిది అంటాడు. సరే ఇంక వాడు కొనేశాడు కదా మనం ఏం చెయ్యలేం అని ఊరుకుంటారు. తర్వాత నెల ఇంకో ఎం.వో వస్తుంది. మళ్ళీ ఇంకో పుర్రె కొనుక్కొస్తాడు. ఈ నెల డబ్బులు ఏంచేశావురా నా కొడకా.. అని అడుగుతారు. ఇంకో పుర్రె కొనుక్కొచ్చాను, దాని మీద బ్రహ్మ లిపి రాసుంది అని చెప్పి అది చదువుతాడు. అంబారి అమ్మా జంబారి జమ్మా అని చదువుతాడు. నాకొడకా ఏంట్రా ఇది. లాస్ట్ మంత్ కూడా అశోకుడి పుర్రె కొనుక్కొచ్చానన్నావు. ఇప్పుడు మళ్ళీ అశోకుడిదా! నేను అబద్దాలు చెప్పే రకం కాదు. అది అశోకుడి పెద్దప్పుడిది. ఇది చిన్నప్పుడిదన్నాడు. ఆ రౌడీలిద్దరూ కన్విన్స్ అయిపోతారు. అంటే వీళ్ళు మూర్ఖులని చెప్పడం. ఈ వెధవలకి చదువేం రాదు తాగేయడం తప్పా. ఏంటీ అశోకుడికి రెండు పుర్రెలా అంటాడు వాళ్ళలో ఒకడు. అనేటప్పటికి రెండోవాడు చెబుతాడు. అహా చెప్పాడు కదరా, ఇది చిన్నప్పుడిదీ, ఇది పెద్దప్పుడిదీ! ఎందుకు నీక్కోపం అని వెళ్ళిపోతాడు. ఆ సీను బాగా పండింది. వీడు ఫూల్ చేయడానికే చెప్పాడు. వాడు ఫూల్ కాబట్టి ఫూలయ్యాడు. అది రియాలిటీ.

## సోషలిస్టిక్ డైలాగ్స్ చెప్పించా

నాటిక లాస్ట్‌లో మాస్టారు వస్తాడు. వచ్చి వీళ్ళిద్దర్నీ ఇలా పీడించెయ్యడం, ఇలా తిండం మంచిదికాదురా, వెధవల్లారా, తప్పుకదా, వాడేమో ఎస్సీ కదా అని చెప్పేసి ఒకే రూంలో కాస్ట్ ఫీలిం గులు పాటిస్తారా. మీ బిందెలో నీళ్ళు ముంచుకో నివ్వకుండా వాడికేమో కుండ కొనిపెట్టి అక్కడ పెట్టారు. వాడెప్పుడైనా మాట్లాడాడా? అనగానే వీడు ముందుకువచ్చి ఎందుకు మాట్లాడాలి మాస్టారు? వీళ్ళు మనుషులైతే మాట్లాడాలి. వీళ్ళు మనుషులు కారు... అని అక్కడ సోషలిస్టిక్ డైలాగ్స్ చెప్పించా. వీళ్ళం దరూ ఎలా ఉన్నారంటే, అంటూ, బూర్జువా వ్యవస్థ మీద అక్కడొక డైలాగ్ రాశా. వీళ్ళ నరాల్లో ప్రవ హిస్తున్నది రక్తం కాదు మాస్టారు. వీళ్ళు ఎలా తయారై పోయారంటే మా నరాల దారాలతో నేసిన బట్టలు కట్టుకుని, మా నెత్తురునే అత్తరుగా పులుముకొని మా నెత్తెక్కి విలయతాండవం చేస్తున్న రాబందులు. వీళ్ళతో నేనెందుకు మాట్లాడాలి మాస్టారు అంటాడు.

## అంతా స్టన్ అయిపోయారు

అప్పటివరకు మూగవాడు జాషువా. లాస్ట్‌లో మాట్లాడతాడు. అలా మాట్లాడేటప్పటికి థియేటర్ అంతా స్టన్ అయిపోయి, సైలెన్స్ అయిపోయారు. అందుకే నేను చెప్పాను. పర్‌ఫార్మెన్స్ బాగుంటే వాళ్ళు వెటకారం చెయ్యరని. కొంతమంది ఇంజనీరింగ్ విద్యా ర్థులు ఇన్‌స్పైర్ అయిపోయి, ఒరేయ్ జాషువా యేసెయ్ అని అరిచారు. స్టాండింగ్ పొజిషన్.

*(ఇంకావుంది)*

-కూనపరాజు కుమార్

సెల్: **99899 99599**

**ఆంధ్రాయూనివర్సిటీ యూత్ ఫెస్టివల్‌కి కాలేజీ తరపున ఒక నాటిక రాసి స్టూడెంట్స్‌తో ప్రాక్టీస్ చేయించి అక్కడికెళ్ళి ప్రదర్శించారు ఎమ్మెస్. కానీ యూనివర్సిటీలో స్టూడెంట్లంతా ముదురు కేసులు. స్టేజీమీద ఆర్టిస్టు వెధవతనాన్ని భరించలేరు. వెంటనే అరిచి కిందకి దింపేస్తారు. మరి ఎమ్మెస్ నాటిక ఆ స్టూడెంట్స్‌ని మెప్పించగలిగిందా? లేదా?**

# బ్రెడ్‌తో స్పెషల్‌గా...

# వంటలు

సమ్మర్ వెకేషన్స్ వచ్చేశాయి. పిల్లల ఆటపాటలకి ఇక విరామమే ఉండదు. మాటిమాటికీ అమ్మా ఏమైనా పెట్టవా? అని అడుగుతుంటారు. 'బిస్కెట్లు, చాక్లెట్లు రోజూ ఇవేనా? ఏమైనా స్నాక్స్ చెయ్యి' అని వెంటబడు తుంటారు. మరి వాళ్ళకోసం బ్రెడ్‌తో ఈజీగా తయారుచేసుకునే కొన్ని స్నాక్స్ ఐటమ్స్ మీకోసం....

## బ్రెడ్ 65

**కావలసిన పదార్థాలు:** బ్రెడ్ - 4 స్లైసులు, ఉల్లిపాయ - ఒకటి, మిర్చి - నాలుగు, క్యారెట్ తురుము - కొంచెం, క్యాప్సికం - ఒకటి చిన్నది, ఉప్పు, కారం - తగినంత, పెరుగు - 1 కప్పు, వెల్లుల్లి - నాలుగు రెబ్బలు, కరివేపాకు - రెండు రెమ్మలు, నూనె - తగినంత

**తయారీ విధానం:** ముందుగా బ్రెడ్ స్లైసెస్‌ని నీళ్ళల్లో వేసి వెంటనే పిండి ఒక గిన్నెలో వేసుకోవాలి. ఇందులో సన్నగా తరిగిన ఉల్లి, ఒక మిర్చి, క్యాప్సికం ముక్కలు, క్యారెట్ తురుము, కొంచెం ఉప్పు వేసి బాగా కలిపి చిన్న చిన్న ఉండలుగా చేసి ఉంచుకోవాలి. నూనె వేడిచేసి ఈ ఉండలు వేసి ఎర్రగా వేయించి తీసుకోవాలి. ఇప్పుడు వేరే పాన్‌లో ఒక స్పూన్ నూనె వేడిచేసి సన్నగా తరిగిన వెల్లుల్లి, మిర్చి, కరివేపాకు వేసి వేయించాలి. కొంచెం వేగిన తరువాత బ్రెడ్ ఉండలు వేసి చిటికెడు ఉప్పు, కారం వేయాలి. ఇప్పుడు పెరుగును కొంచెం బీట్ చేసి ఇందులో వేసి సన్నని సెగపై అంతా ఇగిరిపోయి పొడిపొడిగా అయ్యేవరకూ వేయించాలి. ఒక బౌల్‌లోకి తీసుకుని సన్నగా తరిగిన కొత్తిమీర వేసి వేడిగా సర్వ్ చేయాలి.

## బ్రెడ్ పుడ్డింగ్

**కావలసిన పదార్థాలు:** బ్రెడ్ - నాలుగు స్లైసులు, ఎగ్స్ - రెండు, పాలు - రెండు కప్పులు, పంచదార పొడి - ఒక కప్పు, వెనీలా ఎసెన్స్ - అర స్పూను, యాలకుల పొడి - కొంచెం, నెయ్యి - మూడు టేబుల్ స్పూన్లు, జీడిపప్పు, చెర్రీస్ - గార్నిష్ కోసం

**తయారీ విధానం:** ముందుగా బ్రెడ్ స్లైసెస్‌ని మిక్సీలో క్రంబ్స్‌లా చేసుకోవాలి. ఒక మైక్రోవేవ్ సేఫ్ బౌల్‌లో రెండు స్పూన్లు నెయ్యి, బ్రెడ్ క్రంబ్స్ వేసి ఒక నిమిషం హైలో పెట్టాలి. తరువాత ఒకసారి కలిపి టెంపరేచర్ తగ్గించి ఇంకో నిమిషం పెడితే క్రిస్ప్‌గా వేగుతాయి. ఒక బౌల్‌లో ఎగ్స్ వేసి బాగా బీట్ చేయాలి. ఇందులో పాలు, పంచదార పొడి వేసి బాగా కలిసేలా బీట్ చేయాలి.

ఈ బీట్ చేసిన మిశ్రమంలో వేయించిన బ్రెడ్ క్రంబ్స్, యాలకుల పొడి, వెనీలా ఎసెన్స్ వేసి బాగా కలపాలి. ఇప్పుడు అవెన్‌ను కన్వెక్షన్ మోడ్‌లో 220 డిగ్రీలలో ప్రీహీట్ చేసుకోవాలి. తయారు చేసుకున్న బ్రెడ్ మిశ్రమాన్ని కొంచెం నెయ్యి రాసుకున్న బేకింగ్ మౌల్డ్‌లో వేసుకుని పైన జీడిపప్పు, చెర్రీస్ వేసి ప్రీహీట్ చేసుకున్న అవెన్‌లో 15 నిమిషాలు బేక్ చేసుకోవాలి. వేడిగా తిన్నా, ఫ్రిజ్‌లో ఉంచి చల్లగా తిన్నా చాలా రుచిగా ఉంటుంది.



## బ్రెడ్ రోల్

**కావలసిన పదార్థాలు:** బ్రెడ్ - ఒక ప్యాకెట్, నూనె - అరకేజీ, బంగాళాదుంపలు - అరకేజీ, బఠానీ - ఒక కప్పు, క్యారెట్, కాలీఫ్లవర్, బీన్స్ - 3 కప్పులు (సన్నగా కోయాలి) ఉల్లిపాయ ముక్కలు - ఒక కప్పు, క్యాప్సికమ్ ముక్కలు - అర కప్పు, అల్లం, మిర్చి పేస్ట్ - 3 స్పూన్లు, కారం - 2 స్పూన్లు, గరం మసాలా - ఒక స్పూన్, ఉప్పు, పసుపు - సరిపడా, నిమ్మకాయలు - 2, కొత్తిమీర - కొద్దిగా

**తయారీ విధానం:** మూకుడులో నూనె పోసి వేడెక్కాక దానిలో అల్లం, మిర్చి పేస్ట్, ఉల్లి, క్యాప్సికం ముక్కలు వేసి బాగా వేగించాలి. ఉడికించిన కూరగాయలను వేసి నీరు ఇగిరేవరకు వేగించాలి. పసుపు, ఉప్పు, కారం, గరం మసాలా వేసి బాగా కలపాలి. ఆ తర్వాత నిమ్మరసం, కొత్తిమీర వేసి కలిపి పొయ్యి మీద నుంచి దించేయాలి. బ్రెడ్ ముక్కల అంచులను కట్ చేసి ఒక్కొక్క దానిని నీటిలో ముంచి తీసి అరచేతులతో ఒత్తి నీరు పిండి, అందులో ఒక స్పూన్ కూరను పెట్టి చుట్టూ మూసి ముద్దలా చుట్టాలి. ఈవిధంగా అన్ని రోల్స్ తయారుచేసి ప్లేటులో ఉంచి ఫ్రిజ్‌లో 2 గంటలు ఉంచి తీసి బాండీలో నూనె పోసి కాగిన తర్వాత కొన్ని రోల్స్ చొప్పున వేసి గోల్డ్ కలర్ వచ్చే వరకు వేగించాలి. బ్రెడ్ రోల్స్ రెడీ టూ ఈట్.

## ఈజీ బ్రెడ్ టోస్ట్

**కావలసిన పదార్థాలు:** బ్రెడ్ - నాలుగు స్లైసులు, గుడ్లు - 2, ఉల్లిపాయ - 1, మిర్చి - 2, కొత్తిమీర - పావుకప్పు, ఉప్పు, కారం - తగినంత, నెయ్యి - 2 స్పూన్లు, క్యారెట్ తురుము కానీ, తురిమిన చీజ్ కానీ, పనీర్ కానీ ఇష్టాన్ని బట్టి ఏదో ఒకటి కలుపుకోవచ్చు.

**తయారీ విధానం:** సన్నగా తరిగిన ఉల్లి, మిర్చి, కొత్తిమీర, తగినంత ఉప్పు, కారం అన్నీ ఒక గిన్నెలో వేసి కలపాలి. ఎగ్స్ పగలగొట్టి ఇందులో వేసి బీట్ చేయాలి. చివరగా క్యారెట్, పనీర్, చీజ్ ఏదో ఒకటి తురిమి వేసి కలపాలి. ఇప్పుడు ఒక్కో బ్రెడ్ స్లైస్‌నీ ఈ మిశ్రమంలో ముంచి రెండువైపులా పట్టించి జాగ్రత్తగా పెనంపై పెట్టాలి. కొంచెం నెయ్యి వేసి రెండువైపులా మంచి కలర్ వచ్చేవరకూ వేయించి టమోటా కెచప్‌తో సర్వ్ చేస్తే బావుంటుంది.

# సయాటికా నుంచి శాశ్వత విముక్తి పొందవచ్చు

**డా. మురళి అంకిరెడ్డి**
M. D (Homeo)
**స్టార్ హోమియోపతి**

నేటి జీవన విధానంలో ఆహారలోపాలు, అస్తవ్యస్థమైన దినచర్యలు, ఆందోళన, మానసిక ఒత్తిడి వంటి సమస్యలు అనేకఅనారోగ్యాలకు కారణం అవుతున్నాయి. వీటిలో అతి ముఖ్యమైనది నడుం నొప్పి (సయాటికా).అయితే శారీరకంగా, మానసికంగా ఎన్నో ఇబ్బందులకు గురిచేసే ఈ సయాటికానొప్పి నుంచి విముక్తి కలగాలంటే హోమియోవైద్యమే సరైనదని అంటున్నారు ప్రముఖహోమియోవైద్యులు డాక్టర్ మురళీ అంకిరెడ్డి.

నడుం వెనుకభాగం నుంచి, కాలు వెనుకభాగానికి, అక్కడి నుండి మడమ వరకు వచ్చే ఈనొప్పిని సయాటికా నొప్పి అంటారు. సాధారణంగా వెన్ను పూసలు,డిస్కులమధ్య నరంనలిగి పోవడం, నొక్కుకు పోవడంవల్ల ఈ నొప్పివస్తుంది. ఈ నొప్పినినిర్లక్ష్యం చేస్తే నొప్పితో పాటు నడకలో ఇబ్బంది, కాళ్లల్లో తిమ్మిర్లు రావచ్చు, ఎక్కువ శాతం ఈ నొప్పి ఏదో ఒక కాలుకే పరిమితమవుతుంది. కొన్నిసార్లు రెండు కాళ్ళలోనూ రావచ్చు. **కారణాలు:** 1.సయాటికానొప్పికి ముఖ్య కారణం నడుం భాగంలోని పూసలు, డిస్కుల మధ్య సయాటికా నరం ఒరుసుకుపోవడం, నలిగి పోవడం, చాలావరకు నడుంభాగంలో డిస్కుపక్కకు ఒరిగి పోవడం వల్ల ఈ సమస్య వస్తుంది. దీనిని డిస్క్ హెర్నియేషన్ అంటారు. సయాటికాకు 90 % ఈ డిస్క్ హెర్నియేషన్ కారణం. 2.వెన్నుపూసలు అరిగి పోవడం, పూసలు ఒకదానిపై ఒకటి ఎగబాకిన ప్పుడు, డిస్క్ పక్కకు ఒరిగినప్పుడు నడుంభాగంలో స్పైనల్‌కెనాల్ ద్వారం మూసుకుపోతుంది. దీనిని స్పైనల్‌కెనాల్ స్టీలోసిస్ అంటారు. ఈద్వారం మూసుకుపోవడం తోవెన్నుపాముపై ఒత్తిడిపెరిగి, వెన్నుపాము నుంచి వచ్చే నరాలపై తీవ్రమైనఒత్తిడి పెరుగుతుంది.తద్వారా ఈ సయాటికా నొప్పి వస్తుంది. 3. సయాటికా నరం 'పిరిఫారిమిస్' అనే కండరం (నడుం, పిరుదుల మధ్య ఉంటుంది) గుండా పోతుంది. కొన్నిసార్లు ఈ కండరం దెబ్బలవల్ల గానీ, ఇతర కారణాల వల్ల గానీ చిన్నదిగా అయినప్పుడు నరంపై ఒత్తిడి పెరిగి సయాటికా నొప్పి వస్తుంది. 4. సయాటికా నొప్పి గర్భవతుల్లో ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుంది. గర్భాశయం లోని శిశువు వల్ల వెన్నుపాముపై ఒత్తిడి పెరుగుతుంది. ఎక్కువగా కూర్చున్నప్పుడు కూడా వెన్నుపాము పై ఒత్తిడి పెరుగుతుంది. తద్వారా కాళ్లలో నొప్పిరావడం, తిమ్మిర్లు రావడం జరుగుతుంది. 5. కొన్నిసార్లు నడుంభాగం లోని పూసల మధ్య కణుతులు ఏర్పడటం వల్ల వెన్నుపాముపై, నరాలపై ఒత్తిడి పెరిగి సయాటికా నొప్పి వస్తుంది.**నిర్ధారణ:**1. సాధారణ రోగిచెప్పే నొప్పి లక్షణాలను బట్టి సయాటికా నొప్పిని నిర్ధారించవచ్చు. రోగిని వెల్లకిలా పడుకోబెట్టి కాలును లేపమన్నప్పుడు ఆ రోగి తనకాలును 45 డిగ్రీలకన్నా తక్కువ ఎత్తు లేపితే సయాటికా నరం ఒత్తిడికి లోనవుతుందని అర్థం చేసుకోవాలి. 2.ఎం.ఆర్.ఐ,లాంబార్ స్పైన్(ఎం.ఆర్.ఐ నడుంభాగంలోని వెన్నుపూస)చేసినట్లయితే డిస్కులు ఎలా ఉన్నాయి. నరాలపై ఒత్తిడి ఏ మేరకు ఉంది అనే విషయం తెలుస్తుంది. **నొప్పి లక్షణాలు:** 1. నొప్పి మొదట నడుం నుండి కాలు వెనుకభాగంలోకి వస్తుంది. తర్వాత కాలు వెనుక నుండి తొడల ద్వారా కాలు మడమల వరకు వస్తుంది. 2. కాళ్లల్లో మంటతో కూడిన నొప్పిరావచ్చు. 3. కూర్చున్నప్పుడు, ఎక్కువ సేపు నిల్చున్నప్పుడు నొప్పితీవ్రత పెరుగుతుంది. 4. కాళ్లలోనొప్పితో పాటు తిమ్మిర్లు వచ్చే అవకాశం ఉంటుంది. **జాగ్రత్తలు:**1. ఒకే భంగిమలో చాలాసేపు కూర్చోవద్దు. మంచి ఆధారం ఉన్న కుర్చీలోనే కూర్చోవాలి. 2. సామర్థ్యానికి మించి బరువులు మోయకూడదు. 3. ముందుకు వంగి ఎక్కువ సేపు పని చేయకూడదు. 4. ప్రయాణాలు తక్కువగా చేయాలి. గతుకుల రోడ్లపై ప్రయాణాలు చేయకూడదు. 5.వెనుక జేబులో బరువైన పర్సులు పెట్టుకోకూడదు. కింద కూర్చోవడం మానేయాలి. 6. ప్రతిరోజూ క్రమంతప్పకుండా వ్యాయామం చేయాలి.

**హోమియోవైద్యం:** ఈ వైద్యవిధానంలో రోగికి సంబంధించిన మానసికలక్షణాలననుసరించి జీనోమ్ థెరపీ ఇవ్వడం జరుగుతుంది. దీనిద్వారా రోగికి సయాటికా నుంచి శాశ్వత పరిష్కారం లభిస్తుంది. సయాటికానొప్పి నుంచి విముక్తి పొందటానికి ఈ మందులు ఎంతగానో ఉపకరిస్తాయి. కుడికాలు సయాటికా అయితే. మెగ్నీషియం ఫాస్, హైపరికమ్, లైకోపోడియం, వలెరియాన మందులు ఉపయోగించవచ్చు. ఎడమకాలు సయాటికా అయితే. హైపరికమ్, కాలికార్బ్, కాస్టికమ్, రస్టాక్స్, లెకసిస్, సిమిసిఫ్యూగ మందులు ఉపయోగించవచ్చు.

**www.starhomeo.com**

సికింద్రాబాద్ । కొత్తపేట । కూకట్‌పల్లి । వరంగల్ । గచ్చిబౌలి
విజయవాడ । తిరుపతి । వైజాగ్ । రాజమండ్రి । కర్నాటక

**90300 64224**

# ఆయుర్వేదంతో మైగ్రేన్ మటుమాయం

భరించరాని తలనొప్పి, మామూలు తలనొప్పిలా గంటో, కొద్దిసేపో వేధించి వెళ్ళిపోదు, రోజుల తరబడి తలలో ఒకవైపే తీవ్రమైన నొప్పి ఉందంటే అది మైగ్రేన్‌గా భావించాలి. పార్శ్వపు నొప్పిగా వ్యవహరించే మైగ్రేన్‌ను ఆయుర్వేద చికిత్సతో సమూలంగా, శాశ్వతంగా నయం చేయవచ్చని అంటున్నారు ప్రముఖ ఆయుర్వేద వైద్యనిపుణురాలు డాక్టర్ లక్ష్మీ.

నేటి ఆధునికజీవితంలో మానసికఒత్తిడి, నిద్రలేమి సర్వ సాధారణమైన సమస్యలు. వీటి కారణంగా తలనొప్పి రావడం మామూలే. అంతేగాక ఎండలో తిరగడం, భౌగోళిక ఉష్ణోగ్రతలు పెరగడంవంటి కారణాల వల్ల కూడ తలనొప్పి వస్తుంది. మెదడులో జరిగే రసాయనిక మార్పులు, నరాల పనితీరులో జరిగే మార్పులే తలనొప్పికి ప్రధాన కారణాలని చెప్పవచ్చు. మైగ్రేన్ అనే వ్యాధిని ఆయుర్వేదంలో శిరశ్శూల లేదా పార్శ్వపు తలనొప్పి అని అంటారు. **ప్రధాన కారణాలు:** తలనొప్పి లేదా మైగ్రేన్ సమస్యతో బాధపడేవారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతుంది. తలనొప్పి రావడానికి వివిధ కారణాలు ఉన్నాయి. ప్రస్తుత యాంత్రిక జీవితంలో పగలు నిద్రపోయి రాత్రిళ్ళు మేలుకుని చేసే ఉద్యోగాలు, దీనికారణంగా జీవనశైలిలో వచ్చే మార్పులు వంటివి కూడా మైగ్రేన్ రావడానికి ప్రధాన కారణాలు. మైగ్రేన్ తలనొప్పి తలలో ఒక వైపు మాత్రమే వస్తుంది. తీవ్రంగా వచ్చే ఈ నొప్పిని భరించడం చాలాకష్టంగా ఉంటుంది. కనుబొమలు, కనుగుడ్డు చుట్టూ నొప్పి అధికంగా ఉంటుంది. నొప్పి కారణంగా వాంతులు అవుతుంటాయి. నిద్రలేమి, మానసిక ఒత్తిడివల్ల నొప్పి పెరుగుతుంది. మద్యపానం, మత్తు పదార్థాల సేవనం, ధూమపానం, వేళకు ఆహారం తీసుకోకపోవడం వంటి కారణాలు కూడా మైగ్రేన్‌కు దారితీస్తాయి. అలాగే వేసవి ఎండలో సూర్యకిరణాల ప్రభావం, ఎక్కువ సేపు టీవీచూడటం, కంప్యూటర్ ముందు ఎక్కువ సేపు పని చేయడం వల్ల కూడా ఈ సమస్య ఏర్పడుతుంది. **మైగ్రేన్‌రకాలు:** అన్ని తల నొప్పులకు మైగ్రేన్‌గానే భావించకూడదు. టెన్షన్ లేదా మానసిక ఆందోళన కారణంగా వచ్చే తలనొప్పిని టెన్షన్ హెడ్‌ఏక్ అంటారు. మానసిక ఒత్తిళ్ళు, ఆఫీసుల్లో వచ్చే సమస్యలు, కుటుంబసమస్యలు ఉన్నవారికి టెన్షన్ హెడ్‌ఏక్ వస్తుంది. ఈ తలనొప్పి ఉదయం కంటే సాయంత్రం ఎక్కువగా ఉంటుంది. కొన్నిసార్లు తలతిరగడం జరుగుతుంది.తలనొప్పితో పాటు కడుపునొప్పి రావడాన్ని అబ్డామినల్ మైగ్రేన్ అంటారు. వెన్నుసమస్యల కారణంగా కూడా తలనొప్పి రావచ్చు. **ఎవరికి వస్తుంది?:** సాధరణంగా మైగ్రేన్ 20-30సం॥ల లోపు వారికి వస్తుంది. చిన్న వయస్సులో 6 నుండి 7 సం॥రాల మధ్య పిల్లల్లోనూ ఈ తలనొప్పి వస్తుంది. బాలుర కంటే బాలికలలో పార్శ్వపు నొప్పి ఎక్కువగా వస్తుంది. వంశపారంపర్యంగా కూడా ఈ తలనొప్పి వస్తుంది. **ముందుజాగ్రత్తలు:** ఆల్కహాలు, మత్తుపదార్థాలు సేవించకూడదు. ప్రతినిత్యం సరైనసమయానికి ఆహారం తీసుకోవాలి. రాత్రివేళ సమయానికి నిద్రపోవాలి.ఎండలో వెళుతున్నప్పుడు, టీవీ చూసేటప్పుడు, కంప్యూటర్‌పై పనిచేసేటప్పుడు యాంటీగ్లేర్‌కళ్లద్దాలు పెట్టుకోవాలి. చైనీస్ ఫుడ్‌లో వాడే అజీనోమోటోను వాడకూడదు. **ఆయుర్వేద వైద్యం:** ఆయుర్వేదశాస్త్రంలో మైగ్రేన్‌ని అర్థావ భేదికంగా వర్ణించారు.ముఖ్యంగా ఇది వాతనిదానం వల్ల వస్తుంది. అంటే ఎక్కువగా వేపుడు పదార్థాలు తినడం, ద్విచక్ర వాహనాలపై ఎక్కువగా ప్రయాణం చేయడం, మలమూత్రాదివేగాలను ఆపటం,అధికంగా శ్రమించడం, అధిక వ్యాయామం వంటివి వాత కారణాలుగా చెప్పవచ్చును. ఈ వాత ప్రకోపంచెంది. తలలో సగభాగాన చేరి మన్యశిరలు, కనుబొమలు,కణతలు, చెవులు, కళ్ళు, నుదురువంటి అవయవాల సగభాగాన్నిశస్త్రంతో చేదించినట్లు తీవ్రమైన బాధ కలుగుతుంది. అందుకే దీనిని అర్థావభేదికంగా ఆయుర్వేద ఆచార్యులు వర్ణించారు. దీనికి ప్రారంభ దశలోనే చికిత్స చేయాల్సి ఉంటుంది. లేనిపక్షంలో వ్యాధి తీవ్రమై కంటికి, చెవికి సంబంధించిన సమస్యలు వచ్చే అవకాశం ఎక్కువగా ఉంటుంది. ఈ తలనొప్పి మొదలైన తర్వాతమూడురోజుల వరకు బాధిస్తుంది. **ఆయుర్వేద చికిత్స:** ఆయుర్వేదంలో మైగ్రేన్ సమస్యకు రెండురకాల చికిత్సలు అందచేయాల్సి ఉంటుంది. మొదటిది ఔషధచికిత్స కాగా రెండవది పంచకర్మచికిత్స. పంచకర్మలలో ముఖ్యంగా అభ్యంగా, స్వేదన, నస్యకర్మ, తక్రధార, శిరోవస్తి లాంటి చికిత్సా పద్ధతులుఅవసరాన్నిబట్టి ఆయుర్వేదవైద్యుల పర్యవేక్షణలో తీసుకున్నట్లయితే మంచి ఫలితాలు ఉంటాయి.

**డా. మనోహర్.** M. D (Ayurveda)
**స్టార్ ఆయుర్వేద**

ADVT

**90300 85456**

సికింద్రాబాద్ । కొత్తపేట । కూకట్‌పల్లి । వరంగల్ । గచ్చిబౌలి
విజయవాడ । తిరుపతి । వైజాగ్ । రాజమండ్రి । కర్నాటక

**www.starayurveda.com**

# డేర్ డెవిల్



## -మధుబాబు

26

**తలకు చుట్టుకుని ఉన్న తల పాగా తీసి, రాగిచెంబు మాదిరి నిగనిగమెరిసిపోతున్న తన బాల్డ్‌హెడ్ మీద టపటపా చరుచుకున్నాడు ఘనీసుల్తాన్.**

**పది పదిహేను అడుగుల ఎత్తుతో మొదలై రెండు మూడు వందల వరకూ ఎదిగి ఉన్నది ఎయిర్ కండిషన్డ్ వ్యాన్‌కి మూడు వందల గజాల దూరంలోనే ఉన్న చిన్నగుట్ట. కనుచివరల నుంచి ఓరగా చూస్తే ఎడారి ఇసుకలో పడుకుని ఉన్న పొడల పాము తోక మాదిరిగానే అగుపిస్తోంది.**

'ఈ భూప్రపంచంలో నా వంటి బుద్ధిహీనుడు, నావంటి మందబుద్ధి మరొకడు ఉండడు. కళ్ళ ఎదుట కావాల్సిన గుర్తు కనిపిస్తున్నా కనిపెట్ట లేక పోవటం నా అసమర్థతకు చిహ్నం..' తనను తాను నిందించుకుంటూ, 'బయలు దేరండి.. అందరూ పలుగులు పారలు పట్టుకుని ఆ గుట్ట మీదికి కదలండి' అని ఆజ్ఞ ఇచ్చాడు అతను.

'ఎక్కడికి సాబ్ కదిలేది? ఇంకాసేపట్లో చీకటి పడిపోతుంది. ఎండదెబ్బకి ఇప్పటిదాకా భగభగ లాడిన ఆ గుట్ట చిటికెలో చల్లబడిపోతుంది. వేడిని తట్టుకోలేక దూరంగా పోయిన పాములు తేళ్ళు, అన్నీ తిరిగి వెనక్కి వచ్చేస్తాయి. తేడా కొడితే కళ్ళు తేలేస్తాం..' సన్నగా గొణిగాడు ఒక అనుచరుడు.

తన తొందరపాటుతనాన్ని కూడా తిట్టుకున్నాడు ఘనీసుల్తాన్. 'చూస్తూచూస్తూ ఉండగానే అత్యంత విలువైన సమయం వృధా అయిపోయింది. తిరిగి మనం తెల్లవారే వరకూ వేచిచూడాల్సి రావటం నిజంగా దురదృష్టకరం' నిరాశగా అంటూ వెహికల్ ముందు భాగంలో చతికిల పడ్డాడు.

'నేను ముందే చెపుతున్నాను. ఘనీసుల్తాన్ చెప్పలేదని దబాయిస్తే ఒప్పుకునేది లేదు. ఈ గుట్ట మనం అనుసరించాల్సిన మార్గానికి మొట్ట మొదటి గుర్తు మాత్రమే. ఆ నిధి నీకు ఇక్కడే దొరికిపోతుందని భ్రమపడబోకు. అది ఇక్కడ లేదు' నిర్మోహమాటంగా చెప్పి, తన కోసం సిద్ధంగా ఉన్న కుషన్ బెడ్‌మీద పడుకుని, పది క్షణాల్లో గాఢమైన నిద్రలోకి జారిపోయింది జాబిల్లి.

మరింత విషాదమయమై పోయింది ఘనీ సుల్తాన్ వదనం. పెదవులు బిగించి తనలోతనే ఏదేదో గొణుక్కుంటూ కూర్చున్నాడు.

•••

'మీరు ఎవరో తెలియకపోవటం వల్ల శత్రువుగా భావించి మీ మీద కత్తిదూశాను. నన్ను క్షమించండి' అంటూ మోకాళ్ళ మీద కూలబడి అభివాదం చేసిన మహాసుల్తాన్ బాడీగార్డు భుజం తట్టాడు శ్యామ్‌సుందర్.

'నీ తప్పు ఏమీలేదు. నీ పరిస్థితిలో ఉండి ఉంటే నేను కూడా నీ మాదిరిగానే ప్రవర్తించి ఉండేవాడిని' అంటూ తిరిగి సుల్తాన్ వైపు చూశాడు.

క్రిటికల్‌గా ఉన్నది జుబ్బా పాలకుడి పరిస్థితి. భుజాలకు తగిలిన బుల్లెట్లు భుజపు కండరాల్లోనే ఉండిపోవటం వల్ల, గాయాలు సెప్టిక్ అయినట్లు కనిపిస్తోంది.

'ఈయనకి మెడికల్ కేర్ అతి ముఖ్యం. ఆలస్యం చేస్తే పరిస్థితి మరింత క్షీణించిపోతుంది. జరగకూడనిది జరిగి పోతుంది' సుల్తాన్ చేతిని పట్టుకుని పల్స్ స్టడీ చేస్తూ చెప్పాడు.

ఆరుఅడుగుల ఎత్తున్నాడు బాడీగార్డు. బలమైన శరీరం. కండలు తిరిగిన బాహావులు - వట్టి చేతులతోనే ఎటువంటి బండలనైనా పిండి పిండి చేయగల స్టామినా.

> **జరిగిన కథ**
>
> జుబ్బా కొండల్లో నిక్షిప్తమైన నిధికోసం జుబ్బారాజ్య మహాసుల్తాన్ అన్వేషిస్తూ ఉంటాడు. ఫిలోలజి సబ్జెక్టు చదివే జాబిల్లికి పురాతన లిపిలో ఉన్న పత్రాలిచ్చి అధ్యయనం చేయమంటాడు మహాసుల్తాన్. అతడి సోదరుడు రహంతుల్లా ఆ నిధిని కాజేసేందుకు జాబిల్లిని కిడ్నాప్ చేస్తాడు. అతడి చెరనుంచి తప్పించుకున్న జాబిల్లి ఘనీసుల్తాన్ మనుషులకు దొరికిపోతుంది. గూఢచారి శ్యామ్‌సుందర్, నఫీజు ఇద్దరూ జాబిల్లిని వెతుక్కుంటూ షూడీ పట్టణం వస్తారు. రహంతుల్లా జుబ్బారాజ్య నేతగా బాధ్యతలు చేపడతాడు. ఎడారిలో రహస్యంగా ఇసుకలో తలదాచుకున్న జుబ్బారాజ్య మహాసుల్తాన్ జాడ కనుగొంటాడు శ్యామ్. అతన్ని వెతుక్కుంటూ నఫీజు కూడా ఎడారిలోకి ప్రవేశిస్తాడు. ఆ తర్వాత....

చిన్నపిల్లాడి మాదిరి కన్నీళ్ళు పెట్టేసు కున్నాడు ఆ మాటల్ని వినగానే. 'ఆకలితో ఎవరైనా కనిపిస్తే తన పళ్ళెరంలో ఉన్న ఆహారాన్నంతా ఇచ్చేసి తను పస్తులుండే పెద్దమారాజు. విధి నిర్వహణలో మాకు ఏ మాత్రం దెబ్బలు తగిలినా, అవి తనకే తగిలినట్టు విలవిలలాడి పోయే కరుణా సముద్రుడు. అంగరంగ వైభోగంగా అందరి మధ్యా తిరుగుతూ ఉండవలసిన మనిషి, దిక్కు మొక్కు లేనివాడి మాదిరి. తగిలిన గాయాలకు సైతం వైద్యం చేయించుకోవడానికి వీలులేని ప్రదేశంలో ఉండి పోవటం...' అంటూ ఆపైన మాట్లాడటం చేత కాక, బావురుమన్నాడు ఒక్కసారిగా.

కరిగి పోయింది శ్యామ్‌సుందర్ హృదయం. 'ఓకే మై ఫ్రెండ్. ఇటీజ్ ఓకే. ఏడ్పు రాగాలు తీసినందువల్ల ప్రాబ్లమ్స్ సాల్వ్‌కావు. ఉయ్‌హావ్ టు డూ సమ్‌థింగ్' అంటూ నడుము మీద చేతులు వేసుకుని చుట్టూ చూశాడు.

'ఇప్పుడు ఎగ్జాక్ట్‌గా ఎక్కడున్నాం మనం?' అని అడిగాడు.

'నాలుగు మైళ్ళు నడిస్తే జుబ్బా కొండలు వస్తాయి' ఒక వైపు చేయి చూపిస్తూ చెప్పాడు బాడీగార్డు.

ఆ మాటలు విన్నవెంటనే శ్యామ్‌సుందర్‌కి ఏదో గుర్తుకు వచ్చినట్టేవచ్చి అంతలోనే మాయమై పోయింది. అతను నుదురు రుద్దుకుంటూ ఆ విషయాన్ని గుర్తుచేసుకోవటానికి ట్రై చేయటం చూశాడు బాడీగార్డు.

'ఏమిటి సాబ్ విషయం?' అని సూటిగా అడిగాడు.

'ఈ ఎడారి ఎండ, ఈ దారుణమైన వేడి నా ఆలోచనల్ని అణగదొక్కేస్తున్నాయి. జుబ్బా కొండల దగ్గరికిపోతే, ముందుగా మనకి నీరు ఏమైనా లభిస్తుందా?' తడుముకుంటూ తడుముకుంటూ అడిగాడు శ్యామ్‌సుందర్.

'నీటి గుంటలు ఉన్నాయి సాబ్. కొండల మధ్యలో చిన్న ఒయాసిస్ కూడా ఉంది. కాని అంతవరకే. సాయం చేసేందుకు జనం ఎవరూ

ఉండరు. రహంతుల్లా జనం మాత్రం కనిపించవచ్చు. ఎందుకంటే వాళ్ళకి కూడా ఎండదెబ్బ తగిలే ఉంటుంది' అన్నాడు బాడీగార్డు.

'రహంతుల్లా జనం కనిపించినప్పుడు వాళ్ళ గురించి ఆలోచిద్దాం. ముందు మీ సుల్తాన్‌ని నీళ్ళ దగ్గరికి తీసుకుపోవాలి' అన్నాడు శ్యామ్‌సుందర్.

బరువు చేసిన గాయాలమీద వత్తిడి పడకుండా జాగ్రత్తలు తీసుకుంటూ, భుజాల్ని పట్టుకున్నాడు శ్యాంసుందర్. పాదాల్ని బాడీగార్డు పట్టుకున్నాడు. వేగంగా నడిచేందుకు అవసరమైన ఓపిక తమకు కూడా లేకపోవడంవల్ల, అతి నెమ్మదిగా గుట్టమీది నుంచి ఆయన్ను దించి, దూరంలో ఉన్న జుబ్బా కొండలవైపు తీసుకుపోవటం స్టార్ట్ చేశారు.

●●●



'ఆకలి. ఆకలి చాలా ఎక్కువైపోతోంది. కళ్ళు తిరుగుతున్నాయ్' సన్నటి కంఠంతో కంప్లయింట్ చేస్తున్న నాలుగు సంవత్సరాల బిడ్డని చూశాడు నఫీజు.

చీకట్లు నగరాన్ని చుట్టుముడుతున్నాయి. చలిగాలులు మొదలయ్యాయి. చిరుగులు పడిన దుప్పట్లను భుజాల చుట్టూ చుట్టుకుని, నగర శివార్లలో ఒక ఇసుక గుట్ట దగ్గర ముడుచుకు కూర్చుని ఉన్నది ఒక కుటుంబం.

'మహాసుల్తాన్ పరిపాలించే నగరం ఇది. ఆయన మాదిరి వైభోగంగా జీవించలేకపోయినా, ఆకలితో అలమటించవలసిన పరిస్థితులు మాత్రం ఇక్కడ లేవని అందరూ అనుకుంటూ ఉంటారు. మరి మీరేమిటి ఇలా?' గుట్ట దగ్గరికి పోయి, చిన్నకంఠంతో కుటుంబ పెద్దను అడిగాడు.

అతని వదనం కూడా ఆహారం తీసుకోనట్టు నీరసంగానే కనిపిస్తోంది. అతని వాలకం మాత్రం దిక్కుదివాణంలేని వాడి మాదిరిగా కనిపించడం లేదు.

అయోమయమైపోయింది నఫీజుకి. 'నేను అధికంగా మాట్లాడుతున్నట్టు మీకు అనిపిస్తే నన్ను క్షమించేయండి. కాని మీ పరిస్థితి మాత్రం నాకు ఆశ్చర్యం కలిగిస్తోంది' అన్నాడు.

అతని సమాధానం కోసం మాత్రం ఎదురు చూడలేదు. జమేలీ తనకు ఇచ్చిన ఆహారం మూటను ఆ కుర్రవాడి ముందుకు జాచాడు.

ఆబగా అందుకున్నాడు ఆ బుడతడు. మూటని విప్పి, ముందుగా తన తల్లికి కొంత ఆహారం ఇచ్చాడు. తండ్రివైపు కొంతభాగాన్ని జరిపి, మిగిలిన పదార్థాలను తాను ఆరగించటం మొదలు పెట్టాడు.

'రెండు రోజులు అయింది మేము ఆహారం తీసుకుని. మాతోపాటు పాతికమందికైనా విందులు చేయగల స్థోమత నుంచి, బిచ్చగాళ్ళ పరిస్థితికి చేరుకోవాల్సిన కర్మ పట్టింది' గబగబా తింటున్న తమ బిడ్డడి తల నిమురుతూ గద్గదంగా అన్నాడు తండ్రి.

'ఎందుకనో నేను తెలుసుకోవచ్చునా?' మృదువుగా అడిగాడు నఫీజు.

'మహాసుల్తాన్ కొలువునాది. ఆ ధర్మప్రభువు ఎడారిలో హతమార్చబడ్డాడని ఒక నీలివార్త. ఆయన సోదరుడు రహంతుల్లా రాజ్యాన్ని ఆక్రమించుకున్నాడు. మా ప్రభువంటే విశ్వాసం కలిగిన నన్ను, నాతోపాటు ఇంకో వందమందిని కొలువులో నుంచి తప్పించాడు. నిల్వ చేసుకున్న ఆహార పదార్థాలను కూడా లాక్కుని ఒంటిమీద దుస్తులతో వీధుల్లోకి నెట్టాడు' తలవంచుకుంటూ చెప్పాడు ఆ మనిషి.

'వందమంది ఉన్నారు మీరు ఎదురు తిరగలేకపోయారా? మీ సుల్తాన్ దివంగతుడయ్యాడనేది నీలివార్త మాత్రమే. రహంతుల్లా అనుచరులు

## పది నిమిషాలకు ఆరు కోట్లు తీసుకుందట!

*మరి కత్రినాతో స్టేజి పర్‌ఫార్మెన్స్ చేయించాలంటే అంత మొత్తం ఇచ్చుకోక తప్పదు. ఎందుకంటే బాలీవుడ్‌లో ఆమెకున్న డిమాండ్ అలాంటిది. ఇటీవల ఐపీఎల్ ప్రారంభోత్సవం రోజున కత్రినా అదిరిపోయే అందాలతో స్టేజ్ పర్‌ఫార్మెన్స్ ఇచ్చింది. ఇందుకు గాను ఆమెకు ఆరు కోట్ల రూపాయలు సమర్పించుకున్నారట నిర్వాహకులు! అంటే ఓ సినిమా చేస్తే వచ్చేటంత మొత్తం ఒకే ఒక్క స్టేజి పర్‌ఫార్మెన్స్‌కి తీసుకుందన్నమాట!*

ఇంకా ఎడారిలో ఆయన కోసం వెదుకులాడుతూనే ఉన్నారు' అన్నాడు నఫీజు.

'ఏం జరుగుతోందో తెలిసేలోపలే మా ఆయుధాలు రహంతుల్లా వశమై పోయాయి. ఎదురు తిరిగితే మా భార్యాబిడ్డలు అన్యాయం అయిపోతారన్న భయంతో తలలు వంచుకున్నాం' అన్నాడు ఆ మనిషి.

'మీ సుల్తాన్ ప్రాణాలతోనే ఉన్నట్లు తెలిస్తే?' అడిగాడు నఫీజు.

తాచుపాము పడగను పైకి లేపినట్లు చటుక్కున తలను పైకిఎత్తాడు ఆ మనిషి. 'మా ప్రభువు బ్రతికిఉన్నట్లు నికరంగా తెలిస్తే, ప్రాణాలు పోతాయని భయపడటం జరగదు. వట్టిచేతులతోనే రహంతుల్లాని ఎదిరిస్తాం' బింకంగా చెప్పాడు.

ఆకలి తీరినట్లుంది. ఆనందంగా తన తల్లి వడిలో తలపెట్టుకుని, హాయిగా నిద్రకు ఉపక్రమిస్తున్నాడు అతని బిడ్డడు.

'ఏదో ఒకవిధంగా రెండురోజులు ఓపికపట్టి నీతోపాటు వీధుల్లోకి గెంటబడిన వారందరినీ కలుసుకో... అందరికీ ధైర్యం చెప్పు' అంటూ అప్పటికప్పుడు మనసులోకి అడుగుపెట్టిన ఒక ఆలోచనను వెంటనే ఆచరణలో పెట్టేశాడు నఫీజు.

'అందరూ కలిసి అతిరహస్యంగా కోట దగ్గరున్న తోటలో తలలు దాచుకోండి. ఆ తోటలో ఒక చోట చిన్న గొయ్యి ఉంటుంది. మీలో ఒకరు తప్పకుండా ఆ గొయ్యి దగ్గర మాటు వేయండి' చిన్న కంఠంతో చెప్పాడు అతనికి.

అంతకుముందు వరకూ ఎంతో నీరసంగా నిర్వేదం నిండి ఉన్నట్లు కనిపించిన ఆ మనిషి కళ్ళు ఉన్నట్లుండి వింతగా ప్రకాశించటం మొదలుపెట్టాయి.

'ఏం జరుగుతుంది గొయ్యి దగ్గర?' ఆత్రుతగా అడిగాడు.

'మీరు కోటని కాపలా కాసే వాళ్ళ కళ్ళపడితే మీ కొంపలు మునుగుతాయి. మీతోపాటు మీ కుటుంబాలు కూడా రహంతుల్లా రాక్షసచర్యలకు బలైపోతారు' అన్నాడు నఫీజు.

'అది కాదు. ఎవరికీ కనిపించకుండా గొయ్యి దగ్గర మాటువేస్తే ఏం జరుగుతుంది?' రెట్టించాడు ఆ మనిషి.

'ఏం జరుగుతుందో ఇప్పటికిప్పుడు చెప్పలేను. కాని ఎవ్వరైనా ఆడమనిషి వచ్చి మీరు ఎవరని అడిగితే మాత్రం మడ్డిభూతం పంపగా వచ్చామని చెప్పండి. మీరు మహాసుల్తాన్‌కి ఆయన వారసురాలికి విధేయులమని చెప్పండి' అన్నాడు నఫీజు.

అప్పటికీ తృప్తికలగలేదు ఆ మనిషికి.

'మేము మా ప్రభువుల వారికి విధేయులమని నగరంలో అందరికీ తెలుసు. అంతఃపురంలో ఆడవారికి కూడా తెలుసు. విధేయులమవటం వల్లనే కదా మాకు ఈ గతి పట్టింది' నిరాశగా అన్నాడు.

ముందుకు వంగి అతని భుజం తట్టాడు నఫీజు. 'నా మాట నమ్మండి. నేను చెప్పినట్లు చేయండి. మీకు కాకపోయినా మీ కుటుంబాలలోని పసిబిడ్డలు ఆకలికి అలమటించే అవసరం ఉండదు' అంటూ కిందికి జారిన తన ముసుగు సర్దుకుంటూ ముందుకు కదలబోయాడు.

'నువ్వు మా నగరానికి చెందిన వాడివి కాదు' చటుక్కున అన్నాడు ఆ మనిషి. చివ్వునలేచి నఫీజు భుజాలు పట్టుకోబోయాడు.

చటుక్కున తప్పించుకున్నాడు నఫీజు. 'తొందర వద్దు. నేను పరాయివాడినో కాదో నీకు కోట దగ్గర తోటలో తెలుసుకోవటానికి వీలుంటుంది. నేను చెప్పినట్లుచేస్తే మీ ప్రభువు రుణం తీర్చుకోవచ్చు. లేదంటే మీ కర్మ మీరు అనుభవించవచ్చు' అంటూ అతివేగంగా పరుగు మొదలుపెట్టాడు. ఆ మనిషి నఫీజువెంట పాతిక అడుగుల దూరం తాను కూడా పరిగెత్తాడు. కానీ పట్టుకోవటం చేతకాక, నెమ్మదిగా వెను తిరిగి తన కుటుంబం దగ్గరికి వెళ్ళిపోయాడు.

'మంచికో చెడుకో నాకు తోచిన స్టెప్పు వేసేశాను శ్యామ్‌సాబ్. ఆ పెద్దమనిషి నిజాయితీగా మాట్లాడిఉంటే చెల్లాచెదురైన మహాసుల్తాన్ సైనికులు తిరిగి సంఘటితం అవుతారు. అవసరం అయినప్పుడు రహంతుల్లాని ఎదిరించేందుకు అవసరమైన మాన్‌పవర్ మనకి సమకూరుతుంది' తనలో తాను అనుకుంటూ ఎడారిలోకి పోయిన తర్వాత పరుగుఆపి, నెమ్మదిగా నడవటం మొదలుపెట్టాడు నఫీజు.

> **శ్యామ్‌సుందర్ కథ విన్నాక తన తమ్ముడిపై చాలా కోపం వచ్చింది మహాసుల్తాన్‌కి. రహంతుల్లాను హతమార్చడం ఒక్కటే ఇప్పుడు కర్తవ్యం అనుకున్నాడు. సుల్తాన్‌ను వెతుక్కుంటూ వచ్చిన సైనికుల్ని తప్పించుకుని బండలవెనుక దాక్కున్నారు వాళ్ళు. రాత్రి పొద్దుపోయేదాకా ఎదురుచూశారు. ఆ తర్వాత శ్యామ్‌సుందర్ ఏం చేశాడు? అక్కడి నుండి వాళ్ళు ఎలా తప్పించుకున్నారు?**

•••

రాత్రి పది గంటల సమయంలో ఉన్నట్లుండి తెలివి వచ్చింది మహాసుల్తాన్‌కి. 'దింపండి..నన్ను కిందికి దింపండి' జీరపడిన కంఠంతో అస్పష్టంగా అన్నాడు.

కళ్ళు గిర్రున తిరుగుతున్నా లెక్కచేయకుండా మరమనిషి మాదిరి అడుగులు వేస్తున్న శ్యామ్ సుందర్ చటుక్కున ఆగిపోయాడు.

'ప్రభూ. ఎలా ఉంది మీకు?' ఆత్రంగా అడిగాడు బాడీగార్డు.

'నువ్వు నేను తప్ప మన వాళ్ళెవరూ ప్రాణాలతో మిగిలి లేరు. కొత్తగా ఉన్నాడు ఇతను. ఎవరు?' అంత బాధలోను సూటిగా అడిగేశాడు మహాసుల్తాన్.

ఏటవాలుగా ఉన్న ఒక ఇసుకగుట్టమీద ఆయన్ను పడుకోబెట్టి, తన మొఖానికి అడ్డుగా ఉన్న తలపాగాతీసి అవతల పడేశాడు శ్యామ్‌సుందర్. తలవంచి అభివాదం చేశాడు.

'నేను ఎవరినో మీకు తెలియదు. మీరు ఎవరో నాకు తెలుసు. జుబ్బాకొండల్లో ఎక్కడో నిక్షిప్తమై ఉన్న నిధి వెతికి పట్టుకోవటం కోసం మీరు కాంట్రాక్ట్ చేసిన జాబిల్లి' అంటూ మొదలుపెట్టాడు.

'అవును... భగవంతుడికి వేయివేల వందనాలు. ముట్టుకుంటే మాసిపోయేటట్లుండే మహా అందగత్తె. అందాన్ని మించిన తెలివి. ఎలా ఉంది?' అని అడిగాడు మహాసుల్తాన్.

చిన్నగా నవ్వి తమ కథనంతా క్లుప్తంగా ఆయనకి చెప్పాడు శ్యామ్‌సుందర్. 'శక్తిని ఇవ్వు భగవంతుడా... రహంతుల్లా తల నరికి ఎడారి పక్షులకు ఆహారంగా వేసేటందుకు అవసరమైన శక్తిని ఇవ్వు. నా దేశానికి ఉపయోగపడుతుందని నేను భావించిన ఆ నిధి రహస్యం ఒక అమాయకురాలికి తీరని కష్టాలను తెచ్చిపెడుతుందని ఊహించలేదు' కనుకొలకులు చెమరుస్తుండగా అన్నాడు మహాసుల్తాన్.

'మీరు అధైర్యపడవలసిన అవసరం లేదు. జరగాల్సింది ఏదో జరిగి తీరుతుంది. మీరు ఇప్పుడున్న ఈ నిస్సహాయస్థితి నుంచి బయటపడగలిగితే ఆ రహంతుల్లా ఆట కట్టించడం అరక్షణం పని' అన్నాడు శ్యామ్‌సుందర్.

'నా బాధ అదే స్నేహితుడా.. ఈ నిస్సహాయ స్థితి నుంచి బయట పడగలననే నమ్మకం నాకు లేదు. శరీరమంతా భగభగ మంటలు..' అంటూనే తిరిగి అపస్మారక స్థితిలోకి వెళ్ళిపోయాడు మహాసుల్తాన్.

'ప్రభూ.. ప్రభూ' అంటూ అరవబోయిన బాడీగార్డు నోటిని బలంగా అదిమి, కింద పడిపోయేటట్లు వేగంగా నెట్టాడు శ్యామ్‌సుందర్.

'పళ్ళు కొరుకుతూ తన కత్తిమీద చెయ్యి వేశాడు బాడీగార్డు'.

'మూర్ఖుడా ముందుకుచూడు' అంటూ గబగబా ఇసుకను చేతులతో చెల్లాచెదురు చేయటం మొదలుపెట్టాడు శ్యామ్‌సుందర్.

అతను చూడమన్న దిశలోకి చూసి అదిరి పడ్డాడు బాడీగార్డు.

పగలంతా నడిచి నడిచి నీరసపడిపోయిన తమ ఒంటెల్ని అతి బలవంతంగా నడిపిస్తూ, ఆ ఇసుక గుట్ట దగ్గరికే వస్తోంది ఒక గుంపు.

'అయ్యబాబోయ్... ఆ ఆకారాలు రహంతుల్లాకి చెందిన వారివే, నాకు తెలుసు. ఇప్పుడెలా?' వణుకుతున్న కంఠంతో కామెంట్ చేశాడు అతను.

శరవేగంతో పనిచేశాడు శ్యామ్‌సుందర్. 'ఏడు అడుగుల పొడవు, మూారెడు లోతున్న గోతిని తయారుచేశాడు. అచేతనంగా పడిఉన్న మహాసుల్తాన్‌ని ఆ గోతిలోకి లాగి, మొఖాల్ని మాత్రం వదిలి, తిరిగి ఇసుకలో పూడ్చి వేశాడు.

'మీ ప్రభువు ఎటువంటి శబ్దాలు చేయకపోతే ప్రమాదం తప్పిపోతుంది' అంటూ బాడీగార్డు చేతిని పట్టుకుని గుట్ట అవతలి పక్కకు లాక్కుపోయాడు.

మహాసుల్తాన్ ఇసుకలోఉన్న ప్రదేశానికి సరిగ్గా వందగజాల దూరంలో తమ ఒంటెల్ని ఆపి, చీకటి సమయంలో అవి దూరంగా పారిపోకుండా ముంగాళ్ళకు బలమైన బంధాలు వేశారు ఆ గుంపులోని వారు. వాటి మూపురాల మీది మూటల్ని దింపి, వాటిలోని ఆహార పదార్థాలు ఆరగించటం స్టార్ట్ చేశారు.

'చలి ఎక్కువైపోతోంది. నెగడు వేయండి' అన్నాడు వారిలో ఒకతను.

'మాటలు చెప్పటం తేలిక. నెగడు వేటితో వేయాలి? నీ కాళ్ళు, నా కాళ్ళుపెట్టి నిప్పు ముట్టించాలి. ఈ చుట్టుపట్ల ఒక్క ముళ్ళపొద కూడా కనిపించడం లేదు' గొణిగాడు మరో మనిషి.

'వీళ్ళు పొదలను వెతుకుతూ ప్రభువుల వారున్న చోటికి వస్తారేమో..' భయం భయంగా అన్నాడు బాడీగార్డు.

'మన చేతుల్లోలేని పరిస్థితి గురించి బెంగ పెట్టుకోకూడదు. ఎదుర్కొనే ఉపాయం ఆలోచించాలి' అంటూ ముందుగా పాముమాదిరి పాకటం మొదలు పెట్టాడు శ్యామ్‌సుందర్.

'ఎక్కడికి సాబ్?' మొట్టమొదటి సారి సగౌరవంగా సంబోధించాడు బాడీగార్డు.

'మన గోడును గమనించి భగవంతుడు ఇచ్చిన అవకాశం ఇది. రెండు వాహనాల్ని పట్టుకుంటే చాలు. వీళ్ళకి అర్థం అయ్యేలోపు చాలా దూరం వెళ్ళిపోవచ్చు' చెప్పాడు శ్యామ్‌సుందర్.

'అవి వాళ్ళ ఒంటెలు సార్. వాళ్ళ కదలికలకే బాగా అలవాటు పడిపోయి ఉంటాయి. మనం కొత్తవాళ్ళమని చిటికెలో కనిపెట్టేస్తాయి' అన్నాడు బాడీగార్డు.

ఆ మాటలు తనకు వినబడనట్లు ముందుకే పోయి ఆ గుంపు అవతల పాతిక గజాల దూరంలో చుట్టలు చుట్టుకుని పడుకున్న పాము మాదిరి ముడుచుకు పడుకున్నాడు శ్యామ్ సుందర్.

చలితీవ్రత మరింత ఎక్కువయింది. చితుకుల మంట వేసేందుకు అవసరమైన పొదలు ఆ చుట్టుపట్లలేవని అందరూ గమనించటంవల్ల, తిండి తినడం పూర్తి అయిన వెంటనే కంబళీలు కప్పుకుని గాఢ నిద్రలోకి జారిపోయారు అందరూ.

బరువైన రైఫిల్‌ని పట్టుకుని శిలావిగ్రహం మాదిరి అందరి మధ్యా నిలబడ్డాడు ఒక మనిషి.

'రెండు గంటలు అలాగే ఉంటాడు. తర్వాత మరొకడులేచి అతన్ని రిలీవ్ చేస్తాడు.' బాడీగార్డు కాబట్టి అటువంటి డ్యూటీల గురించి తనకు తెలిసింది చెప్పాడు శ్యామ్‌సుందర్ వెనక నక్కిన పెద్దమనిషి.

పెదవులు బిగపట్టి తల ఊపాడు శ్యామ్‌సుందర్. ఉన్నట్లుండి తలతిప్పి బాడీగార్డ్ వైపు చూశాడు.

'నువ్వు రెడీగా ఉండు. మనకి కావాల్సింది రెండు ఒంటెలు..' అంటూ కింద ఉన్న ఇసుకను తడమటం మొదలుపెట్టాడు.

పది నిమిషాల తరువాత లభించింది అతనికి - నున్నగా గుండ్రంగా వెలగకాయ సైజులో ఉన్న ఒక కొండరాయి.

బిగించి పట్టుకుని ఊపిరి బిగపట్టాడు అతను. పావుగంట తరువాత యథాలాపంగా అతను కూర్చున్న వైపు తల తిప్పాడు సెంట్రీ డ్యూటీ చేస్తున్న మనిషి.

తమకు పాతికగజాల దూరంలో కనబడీ కనబడనట్లున్న ఆకారాలు అతని మనసులో రిజిస్టర్ అవుతూ ఉండగానే, చేతిలో ఉన్న రాయిని బలంగా విసిరాడు శ్యామ్‌సుందర్.

'ఎవరు? ఎవరక్కడ?' అని బిగ్గరగా ప్రశ్నించటానికి నోటిని తెరిచాడు ఆ సెంట్రీ. శబ్దం బయటికి రాకముందే, వేగంగా పోయి అతని నుదుటికి తగిలింది రాయి.

బయటికి రాబోయిన శబ్దం మధ్యలోనే ఆగిపోయింది. నుదుటిని చేత్తో అదుముకుంటూ నిలుచున్నవాడు నిలుచున్న చోటనే విరుచుకు పడిపోయాడు సెంట్రీ.

'ఒంటెలు.. త్వరగా తీసుకురా' అంటూ మహాసుల్తాన్ ఉన్న ప్రదేశం దగ్గరికి కదిలాడు శ్యామ్ సుందర్.

అతను ఏం చేయబోతున్నాడో అర్థం అయింది బాడీగార్డుకి. త్వరగానే కదిలాడు తను కూడా. ముంగాళ్ళు బంధింపబడి ఉన్న ఒంటెల బంధనాలన్నిటినీ మహావేగంగా ఛేదించాడు.

బంధనాలు తొలగిపోయిన వెంటనే ఎడారిలోకి పరిగెత్తటం మొదలు పెట్టాయి అవన్నీ. ఒక్క ఒంటెను మాత్రమే తను ఆపగలిగాడు బాడీగార్డు. దాని ముకుతాడును పట్టుకుని అతి బలవంతంగా శ్యామ్‌సుందర్ దగ్గరికి తీసుకు వచ్చాడు.

## దిగులు

ఎంతకీ దిగని,
కొలిక్కిరాని అమ్మ పాలముఖం
దీవించే చేతుల్నిండా
దిగబడిన రథం దుఃఖం
పూలు తురుముకొనే భార్య,
ముస్తాబయ్యే పాపల దిగులు ఇంక ఎలా తీరాలి?

వింటిని విడిచిన అంబుకి వడి దిగులు
లక్ష్యం ఓ నెపం
తపమల్లా వదిలేసిన వేళ్లకు చిక్కొద్దనే...

గూటిని దాటేసిన పక్షికి గడి దిగులు
రెక్కలరంగు మారకపోనీ, ప్రయత్నమల్లా
పంచవన్నెల గతానికి దొరకొద్దనే...

చావుకు దగ్గరైనవాడికి తడి దిగులు
నాలుకతో ముక్కుని తాకామా అని కాదు
వస్తే, రానిస్తే ఈసారి వర్షించే కళ్లని నాకాలనే...

మా అమ్మాయికి పాపిడి దిగులు
కత్తిరింపులూ, ఒత్తిగింపులూ ఒట్టి మాట
ఉన్నదల్లా కల్లోనైనా తల చెదరొద్దనే...

తనమంతా యథాతథం
తలమంతా నిశ్చలం
ఎదుగుదిగుడు బావిలోంచి
దిగులును సేదే చేతులు కావాలిప్పుడు

-రివేరా

మహాసుల్తాన్ వంటి మీద కప్పిన ఇసుక చెల్లాచెదరు చేసి ఆయన్ను బయటికి తీశాడు శ్యామ్‌సుందర్.

ఎడారిలోకి పారిపోతూ ఒంటెలుచేసిన సవ్వడి నిద్రపోతున్న గుంపును ఎలర్ట్ చేసింది.

'పట్టుకోండి.. పట్టుకోండి' అని అరుస్తూ వాటిని వెంబడించటానికి ప్రయత్నాలు మొదలు పెట్టారు వాళ్ళు.

ఆ సందడి మధ్యలో మహాసుల్తాన్‌ని బాడీ గార్డు తీసుకువచ్చిన ఒంటె మీదికి ఎక్కించి తను వెనుక కూర్చున్నాడు శ్యామ్‌సుందర్.

గొడవ గొడవగా లేచిన గుంపుకు అసలు విషయం అర్థం చేసుకునేలోపు రెండు ఫర్లాంగుల దూరం వెళ్ళిపోయారు వాళ్ళు.

●●●

'ఎవరు? ఎవరు అక్కడ?' అంటూ ఒక కరుకు కంఠం క్వశ్చన్ చేసేసరికి అదిరిపడి లేచి కూర్చున్నాడు నఫీజు.

నగరాన్ని వదిలిన తర్వాత అర్ధరాత్రి వరకూ నడిచాడు అతను. ఒక పెద్ద కలబంద పొదదగ్గర కూర్చుని కునికిపాట్లు పడటం మొదలు పెట్టాడు.

తూర్పుదిక్కు తెల్లబడబోతున్న సమయంలో వినవచ్చిందా కేక. ఎక్కడా ఆగకుండా అదేపనిగా నడుస్తూ వస్తున్న ఒక దృఢకాయుడు కనిపించాడు లేచి కూర్చున్న వెంటనే.

'ఎవరు నువ్వు? ఏం చేస్తున్నావు ఇక్కడ?' దగ్గరికి వస్తూ అడిగాడు ఆ దృఢకాయుడు.

'పని మొదలు పెట్టిన వేళ మంచిది కాదని అనిపిస్తోంది. ఇంతవరకూ పూర్తి కాలేదు. రాత్రి మా ఒంటెల్ని ఎవరో దూరంగా తరిమేశారు' అసలు పని వదిలి ఇప్పుడు అందరం వాహనాల కోసం వెతుక్కుంటున్నాం' అన్నాడు.

'నువ్వు ఇటుగా ఎందుకు వచ్చావు?' అడిగాడు నఫీజు.

'రహంతుల్లా సాబ్‌కి చెప్పి ఇంకా కొంత మందిని వెంటబెట్టుకుపోవాలి. ఒంటెలతో పాటు ఆహారం కూడా పోయింది. ఆయుధాలు గల్లంతు అయినాయి' బరువుగా నిట్టూరుస్తూ చెప్పాడు అతను.

సానుభూతి సూచకంగా తల ఊపడం అయితే ఊపాడు గాని, లోలోపల మహా సంతోషానికి గురి అయినాడు నఫీజు.

దొంగదెబ్బకి మహాసుల్తాన్ తల్లక్రిందులు అవటం యదార్థమే అయినా, ఆయన రహంతుల్లా సైనికులకు దొరకలేదు. ఇప్పుడు ఇంకా కొంత మంది ఆయన్ను వెతకటానికి బయలుదేరితే ఈసారి దొరికిపోవచ్చు. అప్పటికప్పుడు ఒక డ్రాస్టిక్ స్టెప్ వేసేశాడు నఫీజు.

కంటికి కనిపించని వేగంతో కదిలాడు. చేతులు రెండింటినీ కలిపి మహాబలంగా కొట్టాడు ఆ మనిషి తలమీద.

అటువంటి దెబ్బ తగులుతుందని ఎదురు చూడక పోవడంవల్ల ఏమరుపాటుగా ఉన్నాడు ఆ మనిషి. పిడుగు మాదిరి వచ్చి తలమీద దెబ్బ పడేసరికి తల్లకిందులు అయిపోయాడు.

వెల్లకిలా పడిపోయిన అతని కంఠం మీద ఇంకో దెబ్బ వేశాడు నఫీజు.

'నువ్వు రహంతుల్లా దగ్గరికిపోకూడదు. ఎడారిలో ఏం జరుగుతుందో ఎవరికీ తెలియకూడదు.' తనలో తను అనుకుంటూ అతని తలపాగాను నిలువుగా చింపి, బలమైన తాళ్ళు పేనాడు. నోటితో అతని కరచరణాలను కదలకుండా బంధించి, నోటిలో నాలుగు పీలికల్ని కుక్కాడు.

'నక్కలో, కుక్కలో ఎడారి తోడేళ్ళో వచ్చి నీ బాగోగులు విచారించేంత వరకు నువ్వు క్షేమంగా ఉంటావు. నీ అదృష్టం బాగుంటే నగరంలో నుంచి ఎవరో ఒకరు ఇటుగా వచ్చి నన్ను విడిపిస్తారు. అంతవరకూ నీకూ ఈ కలబంద పొదదగ్గర కాపురం తప్పదు' అనుకుంటూ అతన్ని పొద వెనుక పడుకోబెట్టి, అతని ఆయుధాల్ని తాను తీసుకున్నాడు.

చాలా బరువుగా ఉన్నట్టు అనిపించింది అతని దగ్గర ఉన్న రైఫిల్. 'సినిమాల్లో చూడటమే. స్వయంగా పట్టుకోవడం ఇంతవరకూ జరగలేదు. మనకి దాన్ని గురించి పూర్తిగా తెలియనప్పుడు వెంట బెట్టుకు తిరగటం చాలా ప్రమాదకరం' అంటూ రైఫిల్ ఒకచోట ఇసుకలో పాతి పెట్టేశాడు. కత్తిని మాత్రం దుస్తుల్లో భద్రపరుచుకుని నడక స్టార్ట్ చేశాడు. సూర్యుడు అప్పుడే పైకి వచ్చి, ఎడారినంతా కాంతిమంతం చేయటం మొదలు పెట్టాడు.




●●●

'తెల్లవారి చాలాసేపైంది. చూస్తూ చూస్తూ ఉంటే మధ్యాహ్నం అవుతుంది. మళ్ళీ చీకటి పడుతుంది. నువ్వు బయటికి వచ్చేది ఏమైనా ఉన్నదా లేదా?' కోపం నిండిన కంఠంతో ఘనీసుల్తాన్ అరిచేసరికి, వెహికల్‌లో నుంచి కాలు బయటికి పెట్టింది జాబిల్లి.

'ఎండ నా ఒంటికి ప్రమాదం. పది నిమిషాలు ఎండలో నిలబడితే నాకు ఎలర్జీ వచ్చేస్తుంది. కళ్ళు తిరిగి కింద పడిపోతాను' అంటూ కొండగుట్ట దగ్గరికి బయలుదేరింది.

'పాముతోక మాదిరి కనిపించే ఈ గుట్ట మొట్టమొదటి గుర్తు అని చెప్పావు. రెండో గుర్తు ఏమిటో చెప్పు' మందపాటి వస్త్రాన్ని ఆమె తల మీద కప్పుతూ అడిగాడు ఘనీసుల్తాన్.

'పద్మం ఆకారంలో కొన్ని రాళ్ళు కనిపిస్తాయి. ఈ గుట్ట మీద నిలబడి చూస్తే అవి కనిపిస్తాయి' గుట్టఎక్కి నిలబడుతూ చెప్పింది జాబిల్లి.

పద్మం అంటే అర్థం కాలేదు ఘనీసుల్తాన్‌కి.

'నీళ్ళు అధికంగా ఉండే ప్రదేశాల్లో కనిపించే పువ్వు. రేకలు చాలా ఎక్కువగా ఉంటాయి. నీళ్ళ మీద తేలుతున్నట్టు ఉంటుంది' చెప్పింది జాబిల్లి.

'తాగటానికి కూడా నీటిబొట్లు కనిపించని ప్రదేశం ఇది. నీటి మీద తేలుతూ ఉండే పువ్వులు ఎక్కడినించి వస్తాయి?' కోపంగా అడిగాడు ఘనీసుల్తాన్.

'నేను చెపుతున్నది నిజమైన పువ్వుల గురించి కాదు. వాటి మాదిరిగా కనిపించే రాళ్ళ గురించి' అంటూ అతని దగ్గర ఉన్న బైనాక్యులర్స్ తీసుకుని గుట్టకి దూరంగా ఉన్న పరిసరాలను పరికించటం మొదలు పెట్టింది జాబిల్లి.

రెండే నిమిషాల తరువాత తళుక్కున మెరిసి మాయమైపోయింది ఒక వెలుగు. భుజం మీద ఎవరో బలంగా చరిచినట్లు ఉలిక్కిపడబోయి, ప్రక్కనే నిలబడి తన వంకే చూస్తున్న ఘనీసుల్తాన్‌ని గమనించి, ఎంతో ప్రయత్నం మీద ఆ ఉలికిపాటును కప్పిపెట్టుకున్నది ఆమె.

తను బైనాక్యులర్స్ ఉపయోగిస్తున్నట్లుగానే వేరెవరో సరిగ్గా అదేపని చేస్తున్నారు. తనకు కనిపించిన మెరుపు అశ్వం మీద పడి రిఫ్లెక్ట్ అయిన సూర్యకిరణమే.

వేగంగా కొట్టుకోవడం మొదలు పెట్టాయి జాబిల్లి గుండెలు. నుదుటి మీద ప్రత్యక్షం అవసాగాయి స్వేద బిందువులు. అప్పటికప్పుడు అటుకేసి బయలుదేరాలన్న కోరికను అతి ప్రయత్నం మీద అణుచుకున్నది ఆమె.

అవతల ఉన్నది ఎవరో తనకు తెలియదు. రహంతుల్లా అనుచరులే అయితే పెనం మీది నుంచి మంటల్లో పడినట్లు అవుతుంది తన పరిస్థితి. అలాగని చెప్పి ఆగిపోవడం కూడా తప్పే అవుతుంది. ఎలా?

*(ఇంకా వుంది)*

# కొత్త కాపురం

-సోమవర్ఘుల నాగేంద్రప్రసాదు

**ఆకాశం నిండా నల్లటి కారు మబ్బులు కమ్ముకుని చల్లటి గాలి వీస్తూ మంచి వాన పడేటట్లుగా ఉంది. బెంగుళూరు ట్రైనింగ్ కోసం వచ్చిన పుష్కర్ ఆ రోజు ఆదివారం కావడంతో గెస్టుహౌస్ బాల్కనీలో నిలబడి వేడివేడి టీ తాగుతూ అందమైన ఆ చల్లటి వాతావరణాన్ని ఎంజాయ్ చేస్తున్నాడు.**

**ఈ మధ్యనే పెళ్ళైన పుష్కర్ ఓ నెల్లాళ్ళు బెంగుళూరు ట్రైనింగ్ కోసం రావడం, ఆషాఢ మాసంలో భార్య లావణ్య పుట్టింటికి వెళ్ళడం ఒకేసారి జరిగాయి.**

అలా టీ తాగుతున్న పుష్కర్‌కి అందమైన తన భార్య లావణ్య రూపమే మాటిమాటికీ గుర్తుకు వస్తోంది. రొమాంటిక్ ఆలోచనలు అతని బుర్రని వేడెక్కిస్తున్నాయి. ఏంటో చక్కగా ఇలాంటి వాతావరణంలో లావణ్య పక్కనే ఉంటే ఎంతో మజాగా ఉండేది. కానీ ఏంచేస్తాం తనకా యోగం లేదనుకుని నీరసంగా కుర్చీలో వెనక్కువాలి మెల్లగా కళ్ళు మూసుకున్నాడు. అతని ఆలోచనలు గతంలోకి జారుకున్నాయి.

•••

'ఒరేయ్ పుష్కర్ కాస్త తొందరగా రెడీ అవు నాయనా అవతల వర్షం వస్తోందని మీ నాన్న తెగ కంగారు పడిపోతున్నారు' పెళ్ళిచూపులకు రెడీ అవుతున్న పుష్కర్‌ను తల్లి మరోసారి తొందరపెట్టింది. 'ఆ అమ్మా ఇదిగో వచ్చేస్తున్నాను' అంటూ ఎంతో అందంగా తయారైన పుష్కర్ వెళ్ళి కారులో తల్లి పక్కన కూర్చోవడంతో కారు మెల్లిగా ముందుకు కదిలింది. కారు గమనంతో పాటుగా పుష్కర్ ఆలోచనలు కూడా తను చేసుకోబోయే అమ్మాయి లావణ్య గురించే సాగాయి.

ఆరోజు వాట్సప్‌లో నాన్న పంపిన లావణ్య ఫోటో చూసిన మరుక్షణంలోనే ఎంతగానో నచ్చింది. ఒత్తైనజుట్టు, విశాలమైన నుదురు, కలువల్లాంటి కళ్ళు, కోటేరు లాంటి ముక్కు, దొండపండులాంటి ఎర్రటి అధరాలతో, అమాయకమైన గుండ్రని ముఖం ఎంతో అందంగా ఉంది. చేసుకుంటే ఈ అమ్మాయినే చేసుకోవాలని నిర్ణయించుకున్న పుష్కర్ క్రమేపీ ఆమెతో ఫేస్‌బుక్ పరిచయం, చాటింగ్‌లో ఒకరి గురించి మరొకరు బాగా తెలుసుకోవడంతో ఆమెనే పెళ్ళి చేసుకోవాలని ఇంకా దృఢంగా నిర్ణయించుకున్నాడు. ఇప్పుడు జరగబోయే పెళ్ళిచూపులు నామ మాత్రానికే. పుష్కర్ లావణ్యను తన భార్యగా ఏనాడో ఊహించుకున్నాడు. అదే విషయం ఆమెకు చెప్పేశాడు కూడా. అయితే పెద్దల మాట కాదనలేక ఇప్పుడు ఇలా పెళ్ళి చూపులకు బయలుదేరాడు. కట్నం గురించి మాట్లాడవద్దని ఇంట్లోంచి బయలుదేరేముందే తల్లిదండ్రులకు అతను కచ్చితంగా చెప్పేశాడు. 'ఒరేయ్ పుష్కర్ నువ్వు మమ్మల్ని అర్థం చేసుకున్నది ఇంతేనా! మనకు దేనికీ లోటు లేదు. మరి అటువంటప్పుడు నేను కట్నం తీసుకుంటానని ఎలా అనుకున్నావు? నీకు తెలుసో లేదో నేను కూడా మీ అమ్మను కట్నం లేకుండానే చేసుకున్నాను. మీ అమ్మ వచ్చిన వేళావిశేషం మనకు అన్నీ కలిసి వచ్చి ఈనాడు మనం మంచిస్థితిలో ఉన్నాం. మాకు ఎలాగూ ఆడపిల్లలు లేరు. ఇప్పుడు రాబోయే కోడలితో మాకు ఆ లోటు కూడా తీరిపోతుంది. నేను కోరుకునేది ఒక్కటే, వచ్చే ఆ అమ్మాయి నిన్ను ప్రేమగా చూసుకుంటే చాలు. అందుచేత నువ్వు ఆ విషయంలో నిశ్చింతగా ఉండు. మాకు కట్నకానుకలు ఏమీ వద్దు, పెళ్ళి మాత్రం మా తాహతుకు తగ్గట్లుగా జరిపించండి చాలని ఈ రోజుల్లో చాలా మంది తెలివిగా చెబుతూ అనవసర ఆర్భాటాలూ, గొప్పలకూ పోయి ఆడపిల్ల వాళ్ళ చేత చాలా డబ్బు వృధాగా ఖర్చు పెట్టిస్తున్నారు. కానీ అటువంటి వంకలతో నేను వాళ్ళని ఏ మాత్రం ఇబ్బంది పెట్టను. వాళ్ళు పెళ్ళి ఎలా చేసినా సర్దుకుపోతాను. కోడలికి మేము జరపాల్సిన ముద్దుముచ్చట్లన్నీ ఆ అమ్మాయి మనింటికి వచ్చిన తర్వాతే హాయిగా జరిపించుకుంటాం" అని తండ్రి నవ్వుతూ అనడంతో వెంటనే అదే విషయాన్ని లావణ్యకు వాట్సప్‌లో మెసేజ్ చేశాడు. 'అబ్బా నేను ఎంత అదృష్టవంతురాలిని, నిజంగా అలాంటి అత్తమామలు దొరకడం నా పూర్వజన్మ సుకృతం' అని ఆమె తిరిగి జవాబు ఇవ్వడంతో ఆనందంగా ఊపిరి పీల్చుకున్నాడు పుష్కర్. కట్ చేస్తే, ఓ శుభముహూర్తాన 'పంచ మాంగల్యాలతో' పుష్కర్ జీవితంలోకి ప్రవేశించింది లావణ్య.

•••

పెళ్ళైన ప్రతి ఒక్కరి జీవితంలోను మర్చిపోలేని మధురానుభూతులను మిగిల్చేది 'తొలి రేయి'. అందుకే ప్రతి జంటా ఆరోజు కోసం ఎంతో ఆత్రంగా ఎదురుచూస్తుంది. ఆ రోజు మనసులు కలిసిన వారు ప్రేమతో దగ్గరైతే ఇంక వాళ్ళ దాంపత్య జీవితానికి ఏమాత్రం ఢోకా లేకుండా ప్రతి రాత్రి తొలిరాత్రిగానే గడుస్తుందని పెద్దలు చెబుతారు.

పుష్కర్ లావణ్యలకు ఆరోజే తొలిరాత్రి. శాస్త్రపరంగా అన్ని లాంచనాలు పూర్తిచేసి నవ దంపతులను గదిలో బంధించి ముసిముసిగా నవ్వుకుంటూ వెళ్ళిపోయారు బంధుజనం. మంచం మీద ఓ మూల సిగ్గుగా కూర్చున్న లావణ్య కేసి ఆరాధనగా చూసిన పుష్కర్ తనకు దగ్గరగా రమ్మన్నట్లుగా కళ్ళతోనే సైగచెయ్యడంతో సిగ్గుపడ్డ ఆమె అతని చేతికి పాలగ్లాసు అందించి ఇంకా మంచం పక్కనే నించోవటంతో ఆమె చేతిని చొరవగా పట్టుకుని తన పక్కనే కూర్చోబెట్టు కున్నాడు పుష్కర్.

అలా కూర్చున్న ఆమె తల ఎత్తకుండా దుప్పటి మీద తన చూపుడు వేలుతో వలయాలు చుడుతూ అతను ఇంకా ఏదైనా చేస్తే బాగుండును అన్నట్లుగా అతని చేష్టలకోసం ఎదురుచూస్తోంది.

'లావణ్యా, దేనిగురించి ఆలోచిస్తున్నావు. గదిలో మనిమిద్దరమే ఉన్నాం, ఏదైనా మాట్లాడకూడదా' ఆమెకు దగ్గరగా జరుగుతూ అన్నాడు పుష్కర్.

'... ... ...'

'ఏంటి రాత్రంతా ఇలా మౌనంగానే ఉంటావా?' నవ్వుతూ ఆమె చేతిని తన చేతిలోకి తీసుకుంటూ అన్నాడు పుష్కర్.

దృఢమైన శరీరం, కుదురైన మీసకట్టుతో మగతనం ఉట్టి పడుతున్న అతని ముఖంలోకి సూటిగా చూడలేని లావణ్య ఇంకా తలదించుకునే ఉంది.

'ఏంటి లావణ్యా! ఇంకా సిగ్గుపడితే ఎలా' అంటూ ఆమె చుబుకం పట్టుకుని విరిసీ విరియని మొగ్గలాంటి ఆమె బుగ్గమీద తన పెదవులతో ప్రేమగా తొలి 'ముద్దు' సంతకం

చేశాడు. ఆమె కన్నులు అర మోడ్పులై, సిగ్గుతో బుగ్గలు ఎరుపెక్కి, ఆమె మేను పులకించింది. ఆమెకు తెలియకుండానే చిగురుటాకులా మెల్లగా వణికింది.

'ఏంటి, ఎందుకలా బెరుకుగా ఉన్నావు? నేను నిన్నేం కొరుక్కు తినేయనులే, కాస్త ఫ్రీగా ఉండు. ముఖపుస్తకంలో ఎంతో హుషారుగా సమాధానాలు ఇచ్చే నువ్వు ఇప్పుడిలా మౌనంగా ఉండటం కాస్త ఆశ్చర్యంగానే ఉందే' నవ్వుతూ అన్నాడు పుష్కర్.

'అదేం కాదు, అది ముఖ పుస్తకం, ఇప్పుడు ముఖాముఖి. ఎంతైనా తల్లిచాటు ఆడపిల్లను. ఆ మాత్రం సిగ్గు, భయం సహజమే కదా' కాస్త మెల్లగా అంది లావణ్య.

'ఔను కదూ! అయినా ఇందులో ఎవరికీ ముందుగా అనుభవాలు ఉండవు! నాకూ కొత్తే మరి. అవునూ నువ్వు టీవీలు, సినిమాలు చూడవా? అడిగాడు పుష్కర్.

'ఎందుకు చూడను, హాయిగా చూస్తాను. ఏం అలా అడిగారు?' అంది లావణ్య.

ఏం లేదు, సినిమాల్లోను, టీవీల్లోను 'శోభనం' సీన్లు చాలా చక్కగా చూపిస్తున్నారు కదా! అవును, నువ్వు పత్రికల్లో వచ్చే 'ఆ' ప్రశ్నలకు ఇచ్చే సలహాలు, సమాధానాలు చదువుతావా? కొంటెగా అడిగాడు పుష్కర్.

చదువుతాను. చాలామంది అమ్మాయిల్లా నేనూ దొంగ చాటుగానే చదువుతాను. సిగ్గుగా చెప్పింది లావణ్య.

'ఏంటి దొంగచాటుగానా...! ఎందుకు? అయినా సైకాలజిస్టులు చెప్పేదాంట్లో తప్పేముంది?

తప్పులేదనుకోండి. కానీ అలా కొంతమంది బరితెగించి అడిగే ప్రశ్నలకు సిగ్గేస్తుంది బాబూ. "బావుంది, ఇటువంటి విషయాల్లో సిగ్గుపడితే మనకే నష్టం. అయినా అన్ని విషయాల మీద అవగాహన ఉండాలి. అప్పుడే మనం ఏ భయం లేకుండా హాయిగా ఉంటాం" చెప్పాడు పుష్కర్.

"నిజమే కాదనను. అయినా వాళ్ళు అక్రమ సంబంధాలు పెట్టుకోవద్దని గట్టిగా చెప్పరు" అంది లావణ్య.

"చెబితే మాత్రం ఎవరు వింటారు? అందరూ అందులో ఏదో ఉందనుకుని తర్వాత ఏమీలేదని తెలుసుకొని బాధ పడతారు. తెలివైన వారు వారి సలహాలు పాటించి ముందుగానే జాగ్రత్తపడతారు."

అవునూ మీరేంటి, వాళ్ళని అంతలా వెనకేసు కొస్తున్నారు. కొంపదీసి మీరు కూడా ఏమైనా సలహాలు అడిగారా? నవ్వుతూ అంది లావణ్య.

'అడిగితే తప్పేంటి?' కవ్వింపుగా అన్నాడు పుష్కర్.

'అబ్బో, అయితే ఏం అడిగారేంటి' తిరిగి అడిగింది లావణ్య.

'ఏమీ అడగలేదు. ఏదో ఊరికే సరదాగా నిన్ను ఆట పట్టిద్దామని అన్నాను. చూడు నువ్వు నాకు బెడ్డు విషయంలో ఏదైనా లోటు చేస్తే అప్పుడు వాళ్ళే నాకు శరణ్యం. అందుకే ఇంట్లో బోల్డన్ని పోస్టుకార్డులు, ఫోన్ నంబర్లు ఉంచుకున్నాను" అన్నాడు పుష్కర్.

'అబ్బా ఇంక ఆపండి బాబూ... అయినా మీకు ఆ అవసరం రాదులెండి' నవ్వుతూ అంది లావణ్య.

అది అలా రా దారికి... అయినా నేనేం అమాయకుణ్ణి కాను, నాకు అన్నీ తెలుసు. ఏమిటో ఎన్ని నేర్చుకున్నా దాంపత్య జీవితంలో ఇంకా నేర్చుకోవాల్సింది ఎంతో ఉంటుందని మా ఫ్రెండు చెప్పాడు.

ఏంటి మీ ఫ్రెండు చెప్పాడా, అంటే మీరు మీ ఫ్రెండుతో ఇటువంటి విషయాలు కూడా షేర్ చేసుకుంటారా? అమాయకంగా అడిగింది లావణ్య.



అవును. కొన్నికొన్ని విషయాలు ఫ్రెండ్స్‌ను అడిగే తెలుసు కోవాలి. ఎందు కంటే పెద్దవాళ్ళను, అమ్మానాన్నలను అడగలేం కదా.

'పోనీ మీ పెద్దవాళ్ళను కూడా అడిగి తెలుసుకోండి. వాళ్ళైతే ఇంకా అనుభవజ్ఞులు కదా. అప్పుడు అందరి సలహాలు పాటించి కొత్తకొత్తగా ట్రై చేస్తూ భార్య ముందు మీ సత్తా చూపించుకోవచ్చు' అతన్ని ఆటపట్టిస్తూ అంది లావణ్య.

బావుంది. కొంతమంది సలహాలు పాటిస్తే మనకే మంచిది. అప్పుడే ఆడదాని లోతేంటో తెలుస్తుంది.

'ఇందులో తెలియడాని కేముంది. నీట్లోపడితే ఎవరైనా ఈదుతారు. ఇదీ అంతే! అయినా చేప పిల్లకు ఒకరు ఈత నేర్పాలా ఏంటి...! అవసరం వచ్చినప్పుడు అన్నీ వాటంతటవే తెలుస్తాయి. లేకపోతే నేర్చుకుంటారు' చక్రాల్లాంటి కళ్ళను గుండ్రంగా తిప్పుతూ అంది.

అమ్మో లావణ్యా, నువ్వు చాలా తెలివైన దానివి, నీతో వాదించడం కష్టం. ఏదిఏమైనా సంసారంలో భార్యదే పైచేయి అవుతుందని పెద్దలు ఏనాడో ఒప్పుకున్నారు. అయినా నేను నీకు అంత తొందరగా లొంగను. కాస్త బింకంగా అన్నాడు పుష్కర్.

సరే అదీ చూద్దాం. ఎవరు పైనో ఎవరో కిందో... ఏమైనా మీరు ఓడిపోతారు. కాస్త ధీమాగా అంది లావణ్య.

'ఏంటో అంత ధీమా' అడిగాడు పుష్కర్.

'ధీమా కాదు, ధైర్యం. నెగ్గుతానని నాకు తెలుసు'.

అయితే ఇంకెందుకు ఆలస్యం, మొదలెడదామా ఆట' ఆమె ఎదకేసి ఓరగా చూస్తూ అన్నాడు పుష్కర్.

'ఏ.. ఆ..ట' చిన్నగా నవ్వుతూ సిగ్గుగా అడిగింది లావణ్య.

అదే అమ్మానాన్నల ఆట. ఏం చిన్నప్పుడు మీ ఫ్రెండ్స్‌తో ఆడలేదా?

'అమ్మానాన్నలాట నేనెప్పుడూ ఆడలేదే. అయినా నేను పట్నంలో పెరిగాను కదా నాకు ఇవేమీ తెలియవు. అవునూ ఆ ఆట మీకు తెలుసా? మీరు ఎవరితోనైనా ఆడారా? నవ్వుతూ అంది లావణ్య.

"ఆ... చిన్నప్పుడు మా చుట్టుపక్కల పిల్లలు అందరం కలిసి ఆడుకునేవాళ్ళం. అలాగే తాటాకు బొమ్మలకు పెళ్ళిళ్ళు కూడా చేసేవాళ్ళం" చెప్పాడు పుష్కర్.

"మరింకేం చిన్నప్పుడు ఏ అమ్మాయితో ఆడారో ఆ అమ్మాయినే చేసుకోక నన్నెందుకు చేసుకున్నట్లో", చిన్నగా ఉడుకుమోత్తనంతో అంది లావణ్య.

"అదెలా కుదురుతుంది. ఏదో సరదాగా చిన్నప్పుడు తెలిసీ తెలియని వయసులో అలా ఆడుకునే వాళ్ళం, అలాగే ఎన్నెన్నో కలలు కనేవాళ్ళం కూడాను. పైగా ఆ వయసులో ఏం ఆడుకున్నా ఎవరూ ఏమీ అనరు. సరికదా ఎంతో ఆనందంతో ఎంజాయ్ చేస్తారు" నవ్వుతూ అన్నాడు పుష్కర్.

'ఓహో, అంటే మీకు స్వీట్ డ్రీమ్స్ చాలా ఉన్నాయన్న మాట'.

'అవును లావణ్యా, చిన్నప్పుడు చాలా కలలు కన్నాను' చెప్పడం ఆపాడు.

'ఏంటో ఆ క...ల...లు' అడిగింది లావణ్య.

'ఏం చెప్పను, ఎన్నని చెప్పను, చెప్పాలంటే చాలానే ఉన్నాయి. ఓ అందమైన అమ్మాయి భార్యగా రావాలని, ఆమె నన్ను ఎంతగానో ప్రేమించాలని, ఇద్దరం హాయిగా ఎప్పుడూ చిలకా గోరింకల్లా కలకాలం ఉండాలని.. ఇంకా... ఏదో చెప్పబోతున్న అతని మాటలకు మధ్యలోనే అడ్డు వస్తూ...' అయితే మరి మీ కలల రాణి దొరికిందా..?' అందమైన కాటుక కళ్ళను మరోసారి పెద్దవి చేస్తూ అడిగింది.

"ఎందుకు దొరకలేదు. అందుకే కదా నిన్ను ఏరి కోరి పెళ్ళి చేసుకున్నాను. మొదటి కోరిక తీరింది, మరి ఆ రెం...డ..వ కోరిక తీర్చడం నీ చేతుల్లో ఉంది" ఆమె చేతిని మరోసారి తన చేతిలోకి తీసుకుంటూ అన్నాడు.

'అచ్చు తప్పు... నా చేతుల్లో కాదు... మన చేతుల్లో ఉంది' నవ్వుతూ అంది లావణ్య.

'నిజమే లావణ్యా... అంతా మన చేతుల్లోనే ఉంది' ఆమె అరచేతిని మెల్లిగా నొక్కుతూ అన్నాడు పుష్కర్.



# నిర్మాతకి నరకం చూపిస్తోందట!

కోలీవుడ్‌లో సక్సెస్‌కి కేరాఫ్ అడ్రస్‌గా ఉన్న నయనతారను తిరిగి తెలుగులో తీసుకురావడానికి చాలా మంది చాలా ప్రయత్నాలు చేశారు. ఆఖరికి ఓ నిర్మాత ప్రయత్నం ఫలించి తెలుగులో వెంకటేష్ సరసన 'బాబు బంగారం' సినిమాలో నటించడానికి ఓకే చెప్పింది. అంత వరకూ బాగానే ఉంది కానీ, కాల్‌షీట్ల విషయంలోనే నయనతార నిర్మాతకు నరకం చూపిస్తోందని సినీ జనాలు అంటున్నారు. అడిగినన్ని రోజులు ఇవ్వకుండా ఇష్టానుసారంగా ఒకటిరెండు రోజులు డేట్లు ఇవ్వడం, ఇచ్చిన డేట్ల రోజున కూడా సమయానికి షూటింగ్‌కి రాకపోవడం వంటివి చేస్తోందట! ఈ సినిమా ఆలస్యం అయిందీ అంటే దానికి నయనతారే కారణమవుతుందని వారు చెబుతున్నారు.

అలా అతను ఆమె చేతిని సుతిమెత్తగా నొక్కడంతో ఆమె మేను పులకరించింది. చెప్పలేని అనిర్వచనీయమైన అనుభూతికి లోనవడంతో తమలపాకులాంటి ఆమె లేత అధరాలు మెల్లగా అదురుతూ పువ్వులా విచ్చుకున్నాయి. అలా విచ్చుకున్న అధరాలను తన పెదవులతో మెత్తగా స్పృశించిన పుష్కర్ మెల్లగా ఆమె నడుం మీది వంపులపై చెయ్యివేసి మెత్తగా నొక్కడంతో ఆమె ఒంట్లో నరాలన్నీ ఒక్కసారి జివ్వుమన్నాయి. అతన్ని గట్టిగా తన కేసి హత్తుకుని తమకంగా కళ్ళు మూసుకుంది. అలా హత్తుకున్న ఆమెను ఇంకా గట్టిగా పొదివి పట్టుకుని మెల్లగా మంచం మీదకు చేర్చాడు. సన్నజాజి రెమ్మ లాంటి ఆమె సన్నని నాజూకైన నడుము మడతను తన చేతివేళ్ళతో సుతారంగా మీటాడు పుష్కర్. మత్తుగా మూలిగి తమకంగా కళ్ళు మూసుకుందామె. చంద్రకిరణాలు సోకిన కలువల్లా విచ్చుకున్న ఆమె అధరాలను మరోసారి మెల్లగా తన పెదవులతో మూస్తూ ఆమె ఒంటి మీది ఎత్తుపల్లాలను ఆర్తిగా కొలవసాగాడు. అతను కోరుకున్న కొలతలు కనిపించడంతో తృప్తి పడ్డ అతను ఆమె శరీరంలోని భాగాలను ఇంకా ఎక్కడెక్కడో తాకుతూ ఆమెను ఇంకా రెచ్చగొట్టడంతో ఆ తీపిబాధ తట్టుకోలేని ఆమె అమాంతం అతన్ని తన మీదికి లాక్కుని ముద్దులతో ముంచెత్తింది. దాంతో రెచ్చిపోయిన అతను కోడెదూడ లాంటి ఆమె ఒంటి పరువాలపై అణువణువు తీపి ముద్దులతో ముద్రలు వేస్తూ మెల్లగా ఆమెను ఆక్రమించుకోవడంతో ఆ నవదంపతులు చలిమంట లోని వెచ్చదనాన్ని ఒకరి కౌగిలిలో మరొకరు ఆ రాత్రంతా ఎన్నోసార్లు అనుభవించారు.

అలా ఎంతో ఆనందంగా ప్రతిరాత్రీ ఓ 'తొలిరాత్రి'గా సాగిపోతున్న వారి కొత్త కాపురంలో లావణ్య స్నేహితురాలు రమణి ఫోను కలతలు రేపింది.

●●●

'ఏమే లావణ్యా, ఎలా ఉంది నీ 'కొత్త కాపురం' ఓనాడు మధ్యాహ్నం ఫోను చేసి అడిగింది లావణ్య చిన్ననాటి స్నేహితురాలు రమణి.

'చాలా బావుందే' నవ్వుతూ సమాధానమిచ్చింది లావణ్య.

'ఔను మీవారు 'ఆ' టైములో ఎలా ఉంటారు' కొంటెగా అడిగింది రమణి.

'చాలా హుషారుగా ఉంటారు. ఏం అలా అడిగావు? మీ వారు అలా ఉండరా' అడిగింది లావణ్య.

'ఇంకెక్కడి మావారే, మేం విడిపోయి రెండు నెలలు దాటింది' చాలా క్యాజువల్‌గా చెప్పింది రమణి.

'అదేంటే అలా అంటావు! నిన్ను ప్రేమించి పెళ్ళి చేసుకున్న భర్తతో విడిపోవడం బాధగా లేదూ' అంది లావణ్య.

'బాధగానే ఉంది, కానీ ఏం చేస్తాం. కొంతమంది మగ వాళ్ళు అంతే! ముందు చాలా ప్రేమ నటిస్తారు, ఆ తర్వాతే అసలు రూపం బయటపెడతారు. ఈయనా అంతే, వాళ్ళ కోరికలు తీరితే చాలు, మన మనసులతో పని ఉండదు' కాస్త వ్యంగ్యంగా అంది రమణి.

'అబ్బా, కాస్త అర్థమయ్యేలా చెప్పవే బాబూ!' అని లావణ్య అనడంతో 'ఏంలేదే, అతనికి ఎప్పుడు మూడ్ వస్తే అప్పుడే అన్నీ జరిగిపోవాలి. అబ్బా నాకు మూడ్ లేదు అంటే చచ్చినా ఒప్పుకునేవాడు కాదు' అని అంటున్న రమణి మాటలను మధ్యలోనే కట్ చేస్తూ 'అదీ మంచిదే కదే! అయినా కొత్తగా పెళ్ళైన వాళ్ళకు వేళాపాళా ఎందుకూ, ఎప్పుడు కావాలనుకుంటే అప్పుడే కదా. ఏం నీకలా ఉండదా' అంది లావణ్య.

'ఎందుకుండదు, అయితే నీకో విషయం చెప్పనా, అతను పని అయిపోగానే పక్కకు వాలిపోతాడు. ఓ మాటా ఉండదు మంతీ ఉండదు. అందుకే నాకు చిరాకేసి ఓనాడు గట్టిగా నిలదీసి అడిగాను.' అప్పుడు అతను ఏమన్నాడో తెలుసా, 'నేను అంతే నీకు ఇష్టం ఉంటే సహకరించు, లేకపోతే లేదు. నన్ను ఇష్టపడేవాళ్ళు చాలామందే ఉన్నారు' అంటూ నా మనసుతో పనిలేదన్నట్టు ఏవేవో మాట్లాడాడు. దాంతో నాకు చాలా బాధేసింది. ఇక అప్పటినుండీ అతను ఒకటి రెండుసార్లు అడిగితే గానీ ఒప్పుకునే దాన్ని కాను. దాంతో ఆయన నా మీద కోపంతో ఆఫీసు కొలీగ్‌తో క్లోజ్‌గా ఉండడం మొదలు పెట్టాడు. ఇంక నేనంటే ఇష్టం లేనట్లు, నా ముందే ఆమెతో నవ్వుతూ తుళ్ళుతూ మాట్లాడడంతో అతనంటే అసహ్యం వేసింది, బ్రేకప్ చెప్పేశాను' అని బాధగా అంటూ, 'చూడు లావణ్యా మగవాణ్ణి మన గుప్పెట్లో పెట్టుకున్నప్పుడే వాళ్ళు మన మాట వింటారు. నువ్వు కూడా మీవారిని నీ గుప్పెట్లో ఉంచుకో, లేకపోతే 'మగబుద్ధి' ఎప్పుడైనా మారుతుంది జాగ్రత్త' అంది. 'చూడు రమణీ అందరు మగవాళ్ళు అలా ఉండరు. అది గుర్తుంచుకో. అయినా ఇందులో నీ తప్పు చాలా ఉంది' అని మరికొంత సేపు మాట్లాడాక ఫోను పెట్టేసిన లావణ్య ఆలోచనల్లో పడింది. పుష్కర్ కూడా 'అది' అయిన వెంటనే పక్కకు తిరిగి పడుకుంటాడు. అంటే అతనికి తన మనసుతో పని లేదా? లేక ఇంకెవరైనా అతని మనసులో ఉన్నారా? అప్పుడప్పుడు ఆయనకి అర్ధరాత్రి పూట ఫోన్లు వస్తాయి, ఎవరు అని అడిగితే ఆఫీసు కొలీగ్ అంటాడు. అంత అర్ధరాత్రి కొలీగ్ ఫోనా? నమ్మబుద్ధి అయ్యేది కాదు. ఏమో, రమణి చెప్పినట్లు మగవాళ్ళను నమ్మలేం. ఎందుకైనా మంచిది ఆయనతో కాస్త బెట్టుగా ఉండాలి, అలాగే ఓ కంట కనిపెట్టి ఉండాలి అనుకుంది. అనుకోవడమే కాదు, తక్షణం ఆచరణలో కూడా పెట్టింది.

●●●

పుష్కర్ ఆఫీసు నుండి వచ్చే సమయానికి చక్కగా ముస్తాబై తలలో మూరెడు మల్లెపూలు తురుముకునే లావణ్య ఆరోజు మామూలుగా ఉంది. అలసివచ్చిన పుష్కర్ అప్పుడామెను అంతగా గమనించలేదు. అయితే ఆ తేడా అతనికి రాత్రి బెడ్‌రూమ్‌లో స్పష్టంగా తెలిసింది.

'ఏంటి లావణ్యా, ఒంట్లో బాగోలేదా? పోనీ ఎవరైనా ఏమైనా అన్నారా? లేక మీ అమ్మా

నాన్నలు గుర్తుకు వచ్చారా? ఎలాగూ ఓ వారం రోజుల్లో ఆషాఢం వస్తోంది. అప్పుడు మీ ఇంటికి వెళ్ళు. నేను బెంగుళూరు ట్రైనింగ్‌కి వెళ్తాను' అని ప్రేమగా ఆమెను దగ్గరకు తీసుకుని నుదుటి మీద ముద్దుపెడుతూ అన్నాడు.

'అదేం లేదు' అని పొడిపొడిగా సమాధానమిచ్చి లావణ్య అటు తిరిగి పడుకుంది.

బెడ్రూంలో ఎప్పుడూ తనకన్నా హుషారుగా ఉండే లావణ్య మూగబోయిన వీణలా మౌనంగా ఉండటం తట్టుకోలేకపోయాడు పుష్కర్. 'లావణ్యా ఏం జరిగిందో చెబితే కదా నాకు తెలుస్తుంది. ఇలా మౌనంతో నన్ను బాధపెట్టకు. ప్లీజ్' అంటూ ఆమెను తన వైపు తిప్పుకున్నాడు.

భర్త చేతి స్పర్శ తగలడంతో అంతవరకు ఎంతో నిగ్రహంతో ఉన్న లావణ్య మనసులో ఏదో మూల ఉన్న కోరిక ఆ నిగ్రహాన్ని జయించింది. మెల్లిగా అతని వైపు తిరిగి తన శరీరాన్ని మాత్రం అతనికి అర్పించింది. అయితే మెల్లగా ఆమె మనసులోమాట తెలుసుకోవాలనుకున్న పుష్కర్‌కు నిరాశే మిగిలింది. పుట్టింటికి వెళ్ళే ముందు వారం రోజులూ లావణ్య అలా మూడీగానే ఉంది. భర్తకు ఆ సుఖాన్ని మనస్ఫూర్తిగా అందించలేకపోయింది.

●●●

లావణ్యా, నీ ఆరోగ్యం జాగ్రత్త. వారం రోజులుగా నిన్ను ఎంత బతిమాలినా ఏం జరిగిందో చెప్పకుండా మూడీగా ఉన్నావు. నావల్ల ఏదైనా పొరపాటు జరిగితే చెప్పు సరిదిద్దుకుంటాను. సర్లే మనకు ఎలాగూ ఓ నెల్లాళ్ళు వియోగం తప్పదు. తిరిగి మనం కలుసుకునే నాటికైనా నువ్వు మారి మరలా నా లావణ్యలా ఉంటావని ఆశిస్తున్నాను. నాకు తెలిసి నేను ఏ తప్పూ చెయ్యలేదు. ప్లీజ్ టేక్ కేర్' అంటూ ఆమె చేతిని మెత్తగా నొక్కి చెప్పిన పుష్కర్ బాధగా బెంగుళూరు ట్రైనింగ్‌కి వెళ్ళిపోవడంతో లావణ్య తన తండ్రితో పుట్టింటికి బయలుదేరింది.

●●●

ఆరోజు రాత్రి ఒంటరిగా కూర్చొని టీవీ చూస్తున్న లావణ్యకి మాటిమాటికి పుష్కర్, అతను చేసే చిలిపి పనులూ గుర్తుకు రాసాగాయి. ఛ... రమణి చెప్పుడు మాటలు విని ఆయన్ని అనవసరంగా దూరంగా ఉంచుతూ ఎంతో ఇబ్బంది పెట్టింది. రమణి చెప్పిందాంట్లో ఎంత నిజముందో తెలియదు కానీ, దాని పర్యవసానం మాత్రం ఇద్దరం అనుభవిస్తున్నాం. భర్తకు వెంటనే లొంగిపోతే ఇంక జీవితాంతం చెప్పుకింద తేలులా మనల్ని అణచిపెట్టి ఉంచడానికి ప్రయత్నిస్తారు. అందుకే ముందు నుండి వాళ్ళే మనకు లొంగేటట్లు చేసుకోవాలి. అలా జరగాలంటే 'తొలి రేయి' నుండే బెట్టు చేస్తూ మగవాడికి అందీ అందనట్లు ఉంటే మగవాడు చచ్చినట్లు మన వెంటే కుక్కపిల్లలా తిరుగుతాడు. మనం గీసిన గీటు దాటకుండా మనం చెప్పినట్లు నడుస్తాడు. ఇప్పటికీ మించిపోయింది లేదు. మీ ఆయన పక్కలోకి ఎప్పుడు రమ్మన్నా బెట్టు చెయ్యి, లేక ఏదో సాకుచెప్పి అందీ అందనట్టుండు. అప్పుడు చూడు మీ ఆయన తప్పకుండా నీ మాట జవదాటడు. ఇదేగా రమణి చెప్పింది. పిచ్చిది, భర్తను తన చెప్పుచేతల్లో ఉంచుకోవాలనే ఉద్దేశంతో అభం శుభం తెలియని ఆయన్ని ఇన్నాళ్ళూ దూరంగా ఉంచి తాను బాధ పడడమేకాదు ఆయన్ని కూడా ఎంతో బాధ పెట్టింది. అర్థంపర్థం లేని అనుమానాలు, అపోహలతో రమణి ప్రవర్తించి ఉంటుంది. ఆ బాధ పడలేకే ఆమెభర్త తెగతెంపులు చేసుకుని మరో పెళ్ళి చేసుకున్నాడు. దాని కాపురం ఎలాగో చెడింది, ఇప్పుడు నా కాపురం పాడు చెయ్యాలన్న ఆలోచనతో కావాలనే నన్ను రెచ్చగొట్టింది. పిచ్చిదాన్ని. దాని మాయమాటల్లో పడి ఆయన్ని తను ఎంతో ఇబ్బందిపెట్టింది. పాపం ఆయన ఎన్నో సార్లు సారీ చెబుతూ ఫోన్లు కూడా చేశారు. ఛ... అర్థంపర్థం లేకుండా తనే మూర్ఖంగా ప్రవర్తించింది. ఇప్పుడు అమ్మా వాళ్ళకి ఈ విషయం తెలిస్తే ఎలా ఫీలౌతారో కదా' అని బాధగా అనుకున్న ఆమె ఆ రాత్రివేళ చల్లగాలి కోసం డాబా మీదకు వెళ్ళింది. అయితే అప్పటికే ఆరుబయట తెల్లటి పండు వెన్నెల్లో మంచం మీద అమ్మ ఒళ్ళో తలపెట్టుకుని, నాన్న సరదాగా కబుర్లు చెబుతుంటే, అమ్మ నాన్న మీదకు వంగి ఏదో చెబుతూ, తిరిగి నవ్వుతూ అతని నుదుటి మీద ముద్దుపెట్టడం ఆ వెన్నెల్లో స్పష్టంగా కనిపించింది. అహో... ఈ వయసులో కూడా వీళ్ళు ఎంతో చక్కగా నవ దంపతుల్లా కబుర్లు చెప్పుకుంటూ ఎంతో ఆనందంగా ఉన్నారు. మరి నిన్నగాక మొన్న పెళ్ళైన తను మాత్రం రమణి మాటలకు మోసపోయి బెట్టు చూపించింది. తనతో పాటు బెంగుళూరు రమ్మని ఆయన పిలిచినా ఆషాఢం వంకతో తగుదునమ్మా అంటూ తను పుట్టింటికి వచ్చేసింది.

దాంపత్యమన్నది ఓ 'ఊటబావి'లాంటిది. అనుభవిస్తున్న కొద్దీ 'ప్రేమ' అనే 'ఊట' ఊరుతూనే ఉంటుంది. 'కొత్తకుండ'లోని నీరు ఎంత తియ్యగా ఉంటుందో 'కొత్త కాపురం'లో కూడా ఆలుమగల సాంగత్యం అంతే మధురంగా ఉంటుంది. అందుకే అనుమానాలతో కాకుండా ప్రేమానురాగాలతో బలపడిన 'దాంపత్యం' ఎంతో తియ్యగా, ఆనందంగా ఉంటుందంటారు. ఇప్పుడు అమ్మానాన్నలను చూస్తుంటే ఆ విషయం బాగా అర్థమౌతోంది. భర్త చెప్పినట్లు నడుచుకుంటూ, అతని కోరికలు తీరిస్తే ఏ భర్తైనా భార్య మాటకు విలువనిస్తూ, ఆమె కనుసన్నల్లోనే అనునిత్యం మెలుగుతూ ఉంటాడు. ఈ విషయం తెలుసుకోలేక అర్థంపర్థం లేకుండా, మూర్ఖంగా ఎవరో ఏదో చెప్పారని గుడ్డిగా నమ్మి ఇన్నాళ్ళూ కొత్తావకాయ రుచిలా కొత్తకాపురంలో ఉన్న ఆనందాన్ని ఆస్వాదించకుండా భర్త పొందుకి దూరమైంది. పుష్కర్ మంచివాడు, అర్థం చేసుకునే మనసుంది కాబట్టి సరిపోయింది. అలా కాకుండా తన మీద కోపంతో ఆయన ఇంకెవరితోనైనా... అమ్మో ఊహించుకోవడానికే ఎంతో భయంగా ఉంది'. పశ్చాత్తాపంతో లావణ్య వెంటనే భర్తకి ఫోను చెయ్యడానికి మేడ మెట్లు దిగింది.

***సెల్: 94153 68475***

## పెళ్లి కోసమే పూజలు చేసిందా?

పూజలు, వ్రతాలపై పెద్దగా నమ్మకం లేని నిత్యామీనన్ ఇటీవల శ్రీకాళహస్తిలో రాహుకేతు, సర్పదోష నివారణ పూజలు చేసింది. ఈ పూజలే ఇప్పుడు హాట్ టాపిక్ అయ్యాయి. కెరీర్ పరంగా చూసుకుంటే నిత్యాకి పెద్దగా ఇబ్బందులేమీ లేవనే అంటారు. కథ పక్కాగా నచ్చితేనే సినిమా చేస్తుంది. చేసిన సినిమా తప్పకుండా మంచి విజయాన్నే సాధిస్తుంది. మరి ఇంక దేని కోసం శ్రీకాళహస్తిలో పూజలు నిర్వహించి ఉంటుంది? అనే అనుమానం చాలా మందికి వచ్చింది. పెళ్ళి కోసమే నిత్య పూజలు చేసి ఉంటుందని సినీ జనాలు డిసైడ్ అయిపోతున్నారు. మూడు పదులకి దగ్గరలో ఉన్న నిత్య పెళ్ళి కోసమే పూజలు చేసి ఉంటుందనీ, గతంలో కూడా చాలా మంది హీరోయిన్లు పెళ్ళికి ముందు ఇలాంటి పూజలు నిర్వహించి ఉండడంతో ఈ కారణమే నిజమై ఉంటుందని అంటున్నారు.

# కోడికూతకు ముందే లేస్తావా? ముసుగుతన్ని పడుకుంటావా?

**"అలవాట్లు" మనిషిని సరైన మార్గంలో నడిపించి, దిశా నిర్దేశంచేసి, గమ్యంవైపు అడుగు వేయించి, లక్ష్యాలు సాధించేలా చేసి... విజయాన్నందిస్తాయి.**

-జాన్‌రస్కిన్

విజయ సాధకులు, శిఖరాలధిరోహించిన వాళ్ళ అలవాట్లు సామాన్యులకంటే విభిన్నంగా ఉంటాయి. వాళ్ళ దినచర్య అందరిలాంటిదే. కానీ వాళ్ల పనులు, ఆలోచనలు, పని తీరే వ్యత్యాసం.

### అలవాట్లు

మన ప్రవర్తన 90 శాతం మన అలవాట్ల మీదే ఆధారపడి ఉంటుందంటారు మనోతత్వ నిపుణులు. ఉదయం నిద్ర లేచింది మొదలు రాత్రి పడుకోబోయే వరకు ఎన్నో పనులు మార్పులేకుండా చేస్తుంటాం. ఉదయం కాల కృత్యాలు, డ్రెస్ చేసుకోవడం, అల్పాహారం తినడం, న్యూస్‌పేపర్లు చదవడం మొదలుకుని పనిలో ప్రవేశించే వరకూ సామాన్యులందరి అల వాట్లూ దాదాపు ఒకటే. ఆఫీసుల్లో ఒక్కొక్కళ్ళదీ ఒక్కో స్టైల్. కొంతమంది గంటకోసారి టీ తాగటం, సిగరెట్ కాల్చడం.. ఇలా ఒక జీవన విధానానికి అలవాటు పడతారు. కాలక్రమంలో ఈ అలవాట్లు యాంత్రికంగా మారిపోయి ఆలో చించే అవసరాన్ని తగ్గిస్తాయి. నిద్రలేవగానే ఏమేం చెయ్యాలో, ఆఫీసుకెళ్ళగానే ఏయే సమ యంలో ఏయే పనులు చెయ్యాలో, సాయంత్రం ఇంటికి వచ్చిన దగ్గర్నుంచీ రాత్రి నిద్రించే వరకూ ఏమేం చెయ్యాలో అన్నీ యాంత్రికంగా మారి పోయి, మెదడుకు ఆలోచించేపనే లేకుండా చేస్తాయి. క్రమంగా స్తబ్దత అలవాటవుతుంది. ఈ స్తబ్దత కొత్త అలవాట్లకి, లక్ష్యాలకి మనల్ని దూరం చేయటమే కాకుండా సక్సెస్‌కి కూడా దూరం చేస్తుంది.

జీవితంలో ఉన్నత శిఖరాల్ని చేరిన వ్యక్తులు సామాన్యంగానే ఉంటారు. మనమధ్యనే తిరుగు తుంటారు. వాళ్ళకి మనకుమల్లే రోజుకి 24 గంటలే. కానీ వాళ్ళ దినచర్య, అలవాట్లు, జీవన విధానం, లక్ష్యాలు ఉన్నతంగా విభిన్నంగా ఉంటాయి కాబట్టే విజయాన్ని తమ విలాసంగా మార్చుకుని మార్గదర్శకులు కాగల్గుతున్నారు.

### ఉదయాన్నే నిద్రలేవడం

ఆలస్యంగా నిద్రలేవడానికి కారణం, ఆల స్యంగా నిద్రపోవడమే. రాత్రి పూట పార్టీలు, కంప్యూటర్, టి.విలతో కాలక్షేపం చేసి లేటుగా బెడ్‌మీది కెళ్తారు. దీనివల్ల అద్భుతమైన ప్రభాత సమయాన్ని కోల్పోవడమే కాదు, ఆ రోజు చెయ్యాల్సిన పనులన్నింటి మీద ఆ ప్రభావం పడు తుంది.

అలాకాకుండా రాత్రి త్వరగా పనులన్నీ ముగించు కుని, కనీసం ఎనిమిది గంటలు నిద్రపోయి ఉదయాన్నే మంచి ఆలోచనలతో నిద్రలేచి, తెలివి తేటలను ఎలా ఉపయోగించుకోవాలో, ఏ పని ఏ సమయంలో చెయ్యాలో ప్రణాళికాబద్ధంగా నిర్ణయించుకుని ఆ ప్రకారం నడుచుకోవడం... తద్వారా 'విజయం' సాధించడం కంటే వరం మరొకటి ఉంటుందా? ఆలోచించండి.. అలా చెయ్యగలిగిన వారే విజేతలు.

కోడికూయక ముందే నిద్రలేచే వ్యాపార దిగ్గ జాల్లో ఆపిల్ సి.ఇ.ఒ. టిమ్‌కుక్ ఒకరు. తెల్లవారు జామున 3.30 - 4 గంటల మధ్య నిద్రలేస్తారు.

### పుస్తక పఠనం

చిన్నఖాళీ దొరికితే ఇ-మెయిల్స్ చెకింగ్, ఫోన్, ఫేస్‌బుక్, వాట్సప్‌తోనే ఎక్కువసమయం గడిపే బదులు, మంచి పుస్తకం చదవడానికో, రాయటా నికో సమయం కేటాయించండి. ఈ అలవాటు మనల్ని ఆలోచించేలా, ఎదిగేలా కొత్తవిషయాలు నేర్చుకునేలా చేస్తుంది. వ్యాపార దిగ్గజాల్లో ఒకరు అజయ్ పిరమల్. తన మార్గదర్శి భగవద్గీత అని చెబుతారాయన. అది కేవలం ఆధ్యాత్మిక గ్రంథం మాత్రమే కాదు, మేనేజ్‌మెంట్‌కు దాన్ని మించింది మరొకటి లేదంటారాయన.

### ప్రభాత ప్రభావం

చాలామంది నిద్రలేవగానే దేవుణ్ణి జపిస్తారు. దాంతోపాటే ఓ సక్సెస్ మంత్రాన్ని తల్చుకుంటూ లేవండి. ఆ రోజు అమలు పరచాలనుకున్న అంశాలను మననం చేసుకుంటూ నిద్రలేవండి. మనం నిద్రలేచిన తొలిగంటలో మన ఆలోచనల ప్రభావం కచ్చితంగా ఉంటుంది. అది మనలో పాజిటివ్ ఆలోచనలకి, క్రియేటివ్ థాట్స్‌కి పునాది వేస్తుంది. మెడిటేషన్, యోగా, వాకింగ్ వంటివే కాకుండా, మంచి పుస్తకం చదవడానికి సమయం కేటాయించండి. ఆ ప్రభావం ఆ రోజంతా మన మీద ఉంటుంది.

సిస్కో, మోటరోలా సంస్థలకు సి.ఇ.ఓ.గా చేసిన వ్యాపార దిగ్గజం పద్మశ్రీ వారియర్. ఆమె వేకువనేలేచి గంటసేపు వ్యాపార విషయాలు చూస్తారు. వ్యాయామం, యోగా, న్యూస్ పేపర్లు చూశాకా... ఉదయం 8.30కి ఆఫీసులో ఉంటా రామె.

### దూరదృష్టి

మార్గం, గమ్యం, లక్ష్యం లేని జీవితం నిర ర్థకం. విజేతలెప్పుడూ అందరికీ తెల్సిన విష యాల్ని, అందరికంటే ముందే ఎక్కడో ఒకచోట చూడగల్గుతారు. తెల్సిన విషయాల్నే కొత్త కోణంలో ఆవిష్కరించడానికి నిరంతరం వాటిని దూరదృష్టితో చూస్తారు. దీర్ఘకాలిక ప్రయోజనా లను ఆలోచిస్తారు. ఎంత పెద్ద విజయాల్ని

## విజయ విలాసం

స్టెప్స్ టు సక్సెస్

17

-ఎం. వెంకటేశ్వరరావు, సెల్: 90307 07037

అయినా అవలీలగా కైవసం చేసుకోవడానికి ఇదో శక్తిమంతమైన ప్రక్రియ.

కొండలు, గుట్టలు, రాళ్ళు, రప్పలుగా ఉన్న బంజారాహిల్స్‌లో ఏనాడో అన్నపూర్ణా స్టూడియోస్ నిర్మించడం వేల మందికి పని కల్పించడం, కీ.శే. అక్కినేని దూరదృష్టికి మచ్చుతునక.

### విశ్రాంతి

విజయం కావాలనుకునే వ్యక్తులు, నిద్రను నిర్లక్ష్యం చెయ్యరు. హాయిగా ఎనిమిది గంటలు నిద్ర పోతారు. మెడిటేషన్, యోగావంటి ప్రక్రియలతో రోజూ మెదడు శుభ్రపరుస్తుంటారు. అలాగే వాళ్ళు నమ్మిన ప్రక్రియలు అమలు చేస్తూ ఒత్తిడి నుండి విడుదలవుతారు. దీనితో పనిలో శ్రమించడానికి, మంచి ఫలితాలు రాబట్టడానికి, స్ట్రెస్, డిప్రెషన్లకి దూరంగా ఉండటానికి అలవాటు పడతారు.

"మారికో ఛైర్మన్ హర్ష్ మారివాలా... పుస్తక ప్రియుడు. నెలకో పుస్తకమైనా చదవాలన్నది ఆమె నియమం. వారాంతాలు, విమాన ప్రయాణాల్లో, కార్లో ఆఫీసుకి వస్తున్నప్పుడు ఇంటికి వెళ్తున్నప్పుడు పుస్తకం చదవటం తనకి గొప్ప విశ్రాంతి అంటారు".

### పూర్తి బాధ్యత

ప్రతికూల ఫలితాలు వచ్చినప్పుడు ఇతరులని నిందించటమో, పరిస్థితుల్ని తప్పు బట్టడమో చేస్తాం. కానీ విజేత మాత్రం తన పనులకు, ఫలితాలకు, తానే పూర్తి బాధ్యత వహించి, ఆ తప్పులు సరిదిద్దుకుంటాడు.

"కలిసికట్టుగా పని చేస్తే విజయం మనదే నని సిబ్బందికి వివరంగా చెప్పి, పని తీరును ఆదాయాన్ని పరుగెట్టించగల దిట్ట సునీల్ మిట్టల్. సంస్థలో వైఫల్య బాధ్యత అత్యున్నత స్థాయిలో ఉన్న కార్పొరేట్ సిబ్బంది భరించాలన్న సూత్రాన్ని తమ సంస్థలలో అమలు చేశాడు మిట్టల్".

### సత్సాంగత్యం

విజయపథంలో నడిచేవారు తమచుట్టూ సద్భావన, క్రియేటివిటీ ఉన్న వ్యక్తులు ఉండాలనీ, ఏదైనా సాధించాలన్న పట్టుదల ఉన్న వ్యక్తులతో గడపాలనీ ఎల్లప్పుడూ కోరుకుంటారు.

### పడుకోబోయే ముందు

విజేతలకు ఉదయం నిద్రలేవడం నుండే వారి ఫలితాలు మొదలవుతాయి. రాత్రి పడుకోబోయే వరకూ వాళ్ళు పాటించే అలవాట్ల మీదే ఆ విజయాలు ఆధారపడి ఉంటాయి.

పడుకోబోయే ముందు రేపటి ప్రణాళికలు సిద్ధం చేసుకుని, కొద్ది సమయం పుస్తక పఠనానికో, మెడిటేషన్ చేయడానికో, కేటాయిస్తారు విజేతలు.

'చదువుకోకుండా పెట్రోలు బంకులో పని చేసిన మానాన్నే ఇంత పెద్దవ్యాపార సామ్రాజ్యాన్ని సృష్టిస్తే, విదేశాల్లో చదువుకున్న నేనింకెంత వ్యాపారవేత్తని కావాలి? ముసుగుతన్ని పడుకుంటే అది సాధ్యం కాదుగా! అందుకే సమయానికి నిద్ర వేళలు పాటించటం నా అలవాట్లలో ముఖ్యమైనది' అంటారు ముఖేష్ అంబాని.

### ప్రాధాన్యం

ఈరోజు పదిపనులు పూర్తి చెయ్యాల్సి ఉంటే అందులో ముఖ్యమైనవి ముందు మొదలుపెట్టి సకాలంలో పూర్తిచేస్తారు విజేతలు. అభివృద్ధి, సంపాదన, అనుకున్న ఫలితాల్ని సాధిస్తారు.

"వేగంగా నిర్ణయాలు తీసుకోవటం, వాటిలో ముఖ్యమైనపనులు ముందే పూర్తి చెయ్యటం, వేగంగా లక్ష్యాలవైపు అడుగువేయటం గౌతమ్ అదానీ ప్రత్యేకత.

### నిర్మోహమాటం

తాము చేసే పనులకు అంతరాయంగా ఉండే అలవాట్లకు, వ్యక్తులకు విజేతలు దూరంగా ఉంటారు. ఆరోగ్యానికి హాని కలిగించే జంక్‌ఫుడ్, పార్టీలు, ఆల్కహాలు వంటివాటినీ, చాడీలు చెప్పేవాళ్ళనీ నిర్మోహమాటంగా దూరంగా ఉంచుతారు.

### ఆధ్యాత్మికంగా

విజేతలు.. పుస్తక పఠనం, ధ్యానం, సంగీత ఆస్వాదన, క్రియేటివిటీ ఉన్న వ్యక్తులతో కలిసి ఉండటం, ఛారిటీలు, సత్సాంగత్యాలు కలిగి ఉంటారు. ఎప్పటికప్పుడు కొత్త విషయాలు తెల్సుకోవడానికి, జ్ఞాన సముపార్జనకు ఆసక్తి కనబరుస్తారు.

మంచి అలవాట్లు వ్యక్తి సక్సెస్ మీద ఎంత ప్రభావం చూపుతాయో చదివారుగా. మీలో మార్చుకోదగ్గ అలవాట్లుంటే ఈ క్షణం నుండే తరిమెయ్యండి. సద్గుణాలను అలవర్చుకుంటే విజయ విలాసం మీదే.

*(ఇంకా వుంది)*

## హేట్సాఫ్

వ్యాపార రంగంలో ప్రముఖంగా విన్పిస్తున్న కొత్తపేరు అదానీగ్రూప్. ఆ గ్రూప్ యజమాని గౌతమ్ అదానీ. కాలేజీ చదువు మధ్యలో ఆపేసి, ముంబయి వెళ్ళి అక్కడ వజ్రాలను వేరుచేసే ఉద్యోగంలో చేరాడు. 1978-82లో నాలుగేళ్ళు వ్యాపార మెళకువలు నేర్చి, తన సోదరుడు నిర్వహించే పి.వి.సి. ఫిల్మ్ ఫ్యాక్టరీలో అడుగు పెట్టాడు.

కొత్త అవకాశాలు ఎక్కడ నుండి రాబోతున్నాయో పసిగట్టడం గౌతమ్ అదానీ గొప్ప లక్షణం. పాలిమర్స్‌కి మంచి మార్కెట్ రాబోతోందని గ్రహించి, వాటిని దిగుమతిచేసి చిన్న, మధ్యతరహా పరిశ్రమలకి సరఫరా చేశాడు. ఆ తర్వాత మెటల్స్, టెక్స్‌టైల్స్, వ్యవసాయ, నౌకాశ్రయాల నిర్మాణంలో అడుగుపెట్టాడు. మోడీ ప్రభుత్వ విధానాల్ని అర్థం చేసుకుంటూ, దానికి తగ్గట్టు తన పథకాల్ని రూపొందించుకుంటాడు గౌతమ్ అదానీ.

ఎందుకూ పనికిరాని కచ్ ప్రాంతపు భూముల్ని పారిశ్రామిక భూములుగా మార్చాడు. మాంద్ర నౌకాశ్రయం అదానీ ఆలోచనే. ఇప్పుడు దేశవిదేశాలలోకి గనులు, నౌకాశ్రయాల వ్యాపారం లోకి విస్తరించింది అదానీ గ్రూపు.

త్వరిత నిర్ణయాలు, ఆ నిర్ణయాలకు కట్టుబడి వేగంగా అమలు చెయ్యటం గౌతమ్ ప్రత్యేకత. అదానీతో వ్యాపార భాగస్వాములుగా చేరడానికి విదేశీ సంస్థలు ముందుంటాయి. అదానీ గ్రూపులో పనిచెయ్యడానికి ఉద్యోగులూ ఇష్టపడతారు.

"ఇన్ని వేలకోట్ల వ్యాపార సామ్రాజ్యానికి కారణం" తన అలవాట్లు, క్రమబద్ధమైన జీవితం, ఆరోగ్యం, ఆలోచనలు, వేగం, నిర్ణయాలు" అంటాడీ యువ వ్యాపార దిగ్గజం. హేట్సాఫ్.

## మీకీ అలవాట్లున్నాయా?

**ఒకవేళ మీకు ఈ అలవాట్లుంటే వాటిని తొలగించే ప్రయత్నం చెయ్యండి.**

- ఆలస్యంగా పడుకోవడం, ఆలస్యంగా నిద్ర లేవటం.
- ఉద్యోగానికి ఆలస్యంగా రావటం, త్వరగా వెళ్ళిపోవటం.
- పనిలో నిబద్ధత లేకపోవటం.
- ఫోన్లో ఎదుటివారికి విసుగొచ్చే వరకూ మాట్లాడటం.
- పనులు సకాలంలో చెయ్యకపోవటం, విశ్వసనీయత లేకపోవటం.
- ఎదుటివారిని విమర్శించటం.
- నీట్‌గా డ్రెస్ చేసుకోకపోవటం, ఆరోగ్యం మీద అశ్రద్ధ.

# కామరూప 2

-డాక్టర్ ధేనువకొండ శ్రీరామమూర్తి
సెల్: 98852 97983

**రామచంద్రుడి హాస్పిటల్‌లో మెడికల్ ఓ.పి. చాలా రద్దీగా ఉంటుంది. ఎందుకో గాని సర్జికల్ కేసులు తక్కువగా ఉంటాయి. అదే విషయాన్ని దాక్షాయిణి అడిగింది.**

**కనుబొమ్మలు ఎగురవేస్తూ "ఐ డోంట్ నో ది కాజ్. కారణం నీవే పరిశోధించు".**

**"పరిశోధించాల్సిన అవసరం లేదు. చాలా సింపుల్. సర్జికల్ ఫీల్డ్‌లో చాలా చాలా మార్పులు, అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ వస్తున్నది. మనం అంత వేగంగా అందుకో లేకపోవడమే కారణం! అదీ గాక మెడికల్ నీకు ఇష్టమైనదిగా!"**

"డెఫినెట్‌లీ, ఐ అడ్మిట్ ఇట్. కానీ నేను ఒక్కణ్ణి. టీమ్ లేదు. ఎక్స్‌పర్ట్స్ కావాలి" అంటూ చప్పరించాడు.

రాత్రి భోజనాల సమయంలో దాక్షాయిణి మరలా హాస్పిటల్ విషయాలు అడిగింది.

"మంచి డయాగ్నస్టిక్ యూనిట్ ఉంది. సర్జికల్ థియేటర్స్ ఉన్నాయి. కీమోథెరపీ, రేడియేషన్ విభాగం అన్నీ ఉన్నాయి. మంచి కేన్సర్ హాస్పిటల్‌గా వృద్ధి చెందాలి. ఆర్ యూ శాటిస్‌ఫైడ్ విత్ ద హాస్పిటల్ వర్క్ రామ్?"

రామచంద్రుడు విని మెదలకుండా ఉన్నాడు. ఏమీ సమాధానం చెప్పలేదు. తను మరలా ఏమీ మాట్లాడలేదు.

వీరి సంభాషణ సీత మౌనంగా వింటూ ఉన్నది. ఏమీ కల్పించుకోలేదు.

భోజనాలు అయ్యాక హాల్లో కూర్చుంటూ "కావల్సిన సౌకర్యాలు, ఎక్విప్‌మెంట్ అన్నీ బాగానే ఉన్నాయి. లోపం పీ.ఆర్. మేనేజ్‌మెంట్. మనం ప్రజలకు క్వాలిటీ కేర్ ట్రీట్‌మెంట్ ఇవ్వగలగాలిగా! అందుకే నిన్ను రిక్వెస్టు చేసి రప్పించింది".

"అవేకాదు మెడికల్ ప్రొఫెషన్‌లో హ్యూమన్ ఎలిమెంట్, డివైన్ టచ్ ఉండాలి".

"నూటికి నూరు శాతం నిజం".

ఆ రాత్రి చాలాసేపు చర్చించుకున్నారిద్దరూ. చివరికి దాక్షాయిణి చెప్పిన విషయాలను విస్మయంతోను, ఆనందంతోను అంగీకరించాడు. దాక్షాయిణి సునిశిత పరిశీలనకు ఆశ్చర్యపోయాడు.

"ఇంత పరిశీలనాత్మక పరిజ్ఞానం ఎలా వచ్చింది?" ఆశ్చర్యంగా ప్రశ్నించాడు.



## నవ్యవీక్లి-లక్ష్మీనారాయణ జైని మెమోరియల్ ఛారిటబుల్ ట్రస్ట్ సంయుక్త నిర్వహణలో

# ద్వితీయ బహుమతి పొందిన నవల

### జరిగిన కథ

తల్లి కోరిక మేరకు అమెరికా నుండి తిరిగొచ్చి ఆసుపత్రి ప్రారంభిస్తాడు డాక్టర్ రామచంద్రుడు. ప్రియురాల్ని త్యాగం చేసి తల్లి చెప్పిన అమ్మాయినే పెళ్ళాడి అడ్జస్ట్ అయిపోతాడు. కాలేజీ రోజులనాటి మధురానుభూతులింకా రామచంద్రుడు, దాక్షాయిణిల అంతరంగాలనూ వెంటాడుతూనే ఉంటాయి. ఆ తరువాత....

"నేను హాస్పిటల్ మేనేజ్‌మెంట్ కోర్సు చేశాను. అదీ అడ్వాంటేజ్. ఈ అవగాహన దానివల్లే వచ్చింది. మరేమీ లేదు. మనం కొంచెం టెక్నికల్ డెవలప్‌మెంట్ మీద దృష్టి పెట్టాలి. సిటీ స్కానర్లు, న్యూక్లియర్ రెజొనెన్స్ లేజర్ ఎక్విప్‌మెంట్, ఎండోస్కోపీ అధునాతన పరికరాలు ఇలా ఎన్నో లేటెస్ట్‌గా వస్తున్నాయి. వైద్యరంగంలో ఎన్నో అనూహ్య మార్పులు వచ్చాయి".

"నిజమే, ఇదివరకటిలా ఇప్పుడు అల్సర్ ట్రీట్‌మెంట్ కేవలం మందుల ద్వారానే, జిజె సర్జరీ అవసరం లేకుండా పోయింది".

"అయితేనేం, కొత్త వైరస్‌లు వస్తున్నాయి. కేన్సర్ విజృంభిస్తోంది".

"అందుకే ఎండోస్కోపీ కొలనోస్కోపీ ద్వారా ముందుగా కనిపెట్టగలిగే అవకాశాలు వచ్చాయి. ఆయా పరికరాలు ఉంటే వాటిని నివారించడం చాలా సులువు. యూరోలజీ, గ్యాస్ట్రోఎంట్రాలజీ డిపార్ట్‌మెంట్లను అభివృద్ధి చేయాలి".

"ఏమో దాక్షాయిణి, అంతలోతుగా ఆలోచించలేదు. ఇది చాలు అని ముడుచుకుపోయాం. ఒంటరిగా ఆలోచించే కొద్దీ అయోమయంలో పడటం తప్ప జీవితం అర్థం కాదు. సునిశితంగా ఆలోచించేశక్తి కోల్పోయానేమో అనిపిస్తోంది" నిర్వేదంగా అన్నాడు.

"అంతటి నిర్వేదన ఎందుకు?"

మనిషితీరు ఏ మాత్రం మారలేదు. ఎంత సైన్సు వృద్ధి చెందినా మనిషి మనస్తత్వం మారటం లేదు.

సరే అయితే, ప్రొసీడ్, నీకు కావలసిన టీమ్ ఏర్పాటు చేసుకో, యు ఆర్ ఎట్ లిబర్టీ.

రవిని రూమ్‌లోకి షిఫ్ట్ చేశారు.

రూమ్‌కి వెళ్ళాడు రామచంద్రుడు. రవి తలకు బ్యాండేజీ ఉంది. అన్నను చూసి కదలబోయాడు. వారించాడు రామచంద్రుడు.

"అన్నా, నిజంగా దాక్షాయిణి నా పాలిటి దేవత. నెల రోజులు నరకం అనుభవించాను. నొప్పి గుర్తుకువస్తేనే భయమేస్తోంది. ఎంత దైవికం. ఆమె నా కోసమే ఇండియా వచ్చింది" సంతోషంగా చెప్పుకు పోతున్నాడు రవి.

భుజం తాకుతూ ఓదార్చాడు రామచంద్రుడు. ఇంతలో వసుంధర, సీత, రమ్య వచ్చారు.

అందరూ కూర్చున్నారు.

"ఎలా ఉంది నాన్నా..." ప్రేమగా అడిగింది వసుంధర.

"మళ్లీ నీ రవి వచ్చాడమ్మా, విత్ ఆల్ హర్ బ్లెస్సింగ్".

•••

"గుడ్‌మార్నింగ్ రామ్, రాత్రంతా నిద్ర లేకుండా చేశావు".

"అదేమిటి ఎందుకలా?"



"నీ డ్రీమ్ హాస్పిటల్ గురించే రాత్రి ప్రొఫెసర్‌తో వివరంగా మాట్లాడాను. నా రిటర్న్ జర్నీ వాయిదా వేసుకుంటున్నాను. ఆయన మన ప్లాన్స్‌కు సపోర్టు చేస్తామన్నారు. తను పర్సనల్‌గా ఇండియా వస్తానన్నారు.

ఆ సంతోషంతో అసలు నిద్ర పట్టలేదు. ఎప్పుడు తెల్లవారుతుందా, నీకు ఎప్పుడు చెప్తానా, అని ఆసక్తిగా ఎదురు చూడటంతో తెల్లవారింది. నిజంగా గుడ్ మార్నింగ్".

తనకున్న వ్యక్తిగత పరిచయాల ద్వారా, ఒక ఉన్నత ఆశయంతో పూర్వ పరిచయ స్నేహితులను కలిసింది. అందరూ ఆయా విభాగాలలో నిపుణులు. ఎటువంటి కండీషన్సు లేకుండా ఒక టీమ్‌గా ఏర్పడి ఒక ఆదర్శవంతమయిన వైద్య సంస్కరణలకు రూపకల్పన కావించుదాం అనే ఒక గొప్ప కార్యక్రమంగా రూపుదిద్దేలా అందరి సహకారాన్ని కోరింది. డాక్టర్ శ్రీమతి, డా. నరసింహమూర్తి, డా. ప్రసాదరావు, డా. కుమార్ అందరూ తమ సంసిద్ధత తెలియజేశారు. అందరూ తమ తమ భావాలను వ్యక్తీకరించారు.

ఇప్పటి వైద్యరంగంలో పెనవేసుకుపోయిన పోకడలను మార్చివేద్దామని దాదాపు అందరూ అంగీకరించారు.

అనవసర వైద్యపరీక్షలు, అనవసర మందులు, అనవసర లావాదేవీలు, అన్నిటినీ ఆయా విభాగాలలో పాతుకుపోయిన ఈ చీడపీడల్ని వదిలించుకొని, ఎటువంటి మధ్యవర్తులు లేకుండా స్వచ్ఛంగా వ్యవహార సరళి ఉండే విధంగా జాగ్రత్తగా ప్లాన్ చేసుకున్నారు.

విజిలెంట్ స్క్వాడ్స్ ఏర్పాటులో ఉన్నారు. ఎలాంటి మధ్యవర్తులు లేకుండా భద్రతా వ్యవస్థను కూడా ఏర్పాటు చేస్తున్నారు.

•••

"నాకు కంగ్రాట్స్ చెప్పండి" అంది నవ్వుతూ దాక్షాయిణి.

"ఏంటి విశేషం? ఏమీ చెప్పకుండానే!!'

"మన రెనోవేషన్ మిషన్ సక్సెస్ కాబోతోంది. నగరంలోని ఎమినెంట్ స్పెషలిస్టులు మన

గ్రూపులోకి రాబోతున్నారు. ఇప్పుడు ఉన్న డిపార్ట్ మెంట్ హెడ్స్‌తో మీటింగ్ ఏర్పాటు చేద్దాం. కొంచెం రివోల్ట్ రావచ్చు. కొందరు నిష్క్రమించవచ్చు. వారి ఆటలకు ఇక కట్ చెప్పాను. బీ ప్రిపేర్" హెచ్చరిస్తూ అంది దాక్షాయిణి.

"నీ ఇష్టం, నా ఫుల్ సపోర్టు ఉంటుంది" అన్నాడు రామచంద్రుడు.

అందరి బయోడేటాలు, వాళ్ల పనితీరు అన్నీ గోప్యంగా సేకరించింది. ముఖ్యంగా లేబొరేటరీల నుంచి ఎవరెవరికి ఎంతెంత రెమ్యునరేషన్ అందుతున్నది, ఎంత పర్సంటేజీ, మందుల కంపెనీల వ్యవహార లావాదేవీలు, ఎవరెవరు బయట క్లినిక్కులకు ఏయే వేళలలో వెళ్తున్నది, మొత్తం సమాచారం దాక్షాయిణి రాబట్ట గలిగింది.

ఇది కాకుండా మంచి వాక్చాతుర్యం గల డాక్టర్లను ఎంపిక చేసి ఎలక్ట్రానిక్ మీడియాలో వివిధ వ్యాధులపై అవగాహన ఏర్పరుస్తూ ఇంటర్వ్యూలు ఏర్పాటుచేసింది. ప్రజల నుంచి మంచి రెస్పాన్స్ రావటం ఆయా విభాగాల ఔట్ పేషెంట్స్ పెరగటం జరిగింది. స్టాఫ్‌లో ఒక విధమైన ఎలర్ట్‌నెస్ వచ్చేసింది. ఏదో కొత్తవిధానం రూపొందబోతోందని జాగ్రత్తతో వినయ విధేయతలను ప్రదర్శిస్తూ నడుచుకుంటున్నారు. ఇదివరకటి రఫ్‌నెస్ పోయింది. మానసికంగా కొత్త వాతావరణం ఏర్పాటయింది. కొందరి ముఖాలు వెలవెలపోయాయి. ఒకరి కళ్లు మరొకరి కళ్ళను పరిశీలనగా గమనిస్తున్నాయి.

•••

బాగా చురుకుగా, ఉత్సాహంగా ఉండే వసుంధర ఆరోగ్యం సడన్‌గా క్షీణించింది. మనిషి సాయం లేకుండా ఉండలేక పోతున్నది. సీత ఎప్పుడూ వెన్నంటే ఉంటున్నది. అన్ని పరీక్షలు నార్మల్‌గానే ఉన్నాయి. రవి ఆరోగ్యస్థితి వల్ల మానసికంగా అప్‌సెట్ అయిందని రామచంద్రుడు భావించాడు.

**ఇంగ్లాండ్ కంటే అమెరికాలోని ఫ్లోరిడా రాష్ట్రమే పెద్దది.**

"అమ్మా, రవి ఆరోగ్యం చక్కగా ఉంటుంది. త్వరలో కోలుకుంటాడు. మళ్ళీ యుఎస్ వెళ్ళవచ్చు. లేదా ఇక్కడే ఉండొచ్చు. నీవు అనవసరంగా ఆందోళనపడి నీ ఆరోగ్యం పాడు చేసుకోవద్దు".

'వాడు అక్కడే ఉంటే ఏమయ్యేవాడో కదా? ఆ ఆలోచన ఉంటుంది".

"ఇప్పుడు అన్నీ సవ్యంగా టైమ్లీగా జరిగాయి కదండీ. ఇంకా ఆలోచనలు ఎందుకు?" ఓదార్పుగా అంది సీత.

"సరియైన వైద్యం అందకపోవటం వల్లే మీ మావయ్యను పోగొట్టుకున్నాం. ఆయన గొంతు కేన్సరుతో పోయారు. అలాగే మీ పెద్దమ్మ కూడా పోయింది. అవన్నీ ఇప్పుడే గుర్తుకువస్తున్నాయి. ఈపాటి సౌకర్యాలు అప్పుడే ఉంటే!!" అంటూ పక్కనే ఉన్న సీతను పట్టుకొని ఏడ్చేసింది.

**దాక్షాయిణి రాకతో రామచంద్రుడి ఆసుపత్రిలో, ఇంట్లో ఎన్నో మార్పులు. ఆసుపత్రిని సంస్కరించాల్సిన అవసరాన్ని గుర్తించిందామె. వెంటనే రంగంలోకి దిగింది. రామచంద్రుడు తల్లికి కూడా కొత్త జవసత్వాలు వచ్చాయి. అతడి భార్య సీత ఆరోగ్యంపైన కూడా దృష్టి కేంద్రీకరించింది దాక్షాయిణి. ఓ ఏకాంత సమయంలో రామచంద్రుణ్ణి అల్లుకు పోయిందామె. ఆ సంఘటన ఎలా జరిగింది? ఏ భావోద్వేగాలు వారినలా పురిగొల్పాయి?**

"ఇంతగా వైద్యరంగం, పరిశోధనలు లేవండీ. కాలంలో మార్పులతో ఈ సౌకర్యాలు లభిస్తున్నాయి. అయినా వైద్యానికి నోచుకోని కొత్తకొత్త రోగాలు ఇప్పుడు వస్తున్నాయి కదా" దాక్షాయిణి అడిగింది.

"ఏమోనమ్మా, నా వాళ్ళకు వైద్యం అందలేక పోయిందే! అని నా బాధ" అంది కళ్లు తుడుచుకుంటూ వసుంధర.

"మరిచానమ్మా, పొద్దున్న మా ఊరి నుండి మా పాలేరు కొడుకును తీసుకువచ్చారు. పిలుస్తానుండు" అంటూ ఎక్కడలేని ఓపిక కూడదీసుకొని పెద్దగా.

"రంగయ్యా" అంటూ కేకవేసింది.

రంగయ్య వచ్చి చేతులు కట్టుకొని నిలబడ్డాడు.

"రంగయ్య ఏమైంది, చెప్పు మీ వాడి సంగతి"

"ఇక్కడ కాదు ఆసుపత్రి దగ్గరకు తీసుకురా".

రంగయ్య ముఖంలో ఆందోళన స్పష్టంగా కనిపిస్తోంది. ఆ అబ్బాయి చూడటానికి మామూలుగానే ఉన్నాడు.

కానీ కొంచెం ముఖం పాలిపోయి ఉంది. పని చేయాలంటే నీరసమంటాడు. పని చేయక పోతే కుదరదు అన్నాడు రంగయ్య.

ఊరి డాక్టరు ఇచ్చిన ఉత్తరం, బ్లడ్ రిపోర్టు కాగితాలు అందించాడు. అయినా మరలా రక్త పరీక్షలు చేయాలని అడ్మిట్ చేశారు. రిపోర్టులు వచ్చాక, ల్యుకేమియా అని నిర్ధారణ అయింది. వ్యాధి పూర్వాపరాలు అతని తండ్రికి వివరంగా తెలియచెప్పి దీర్ఘకాలం చికిత్స చేస్తే అతని జీవిత కాలం ఎక్కువ ఉంటుందని, భయపడవద్దని దాక్షాయిణి చెప్పింది.

ఇప్పుడు దీనికి కొత్తమందులు వచ్చాయి. అది బ్లడ్ కేన్సరని కొన్ని ఖరీదైన మందులు తెప్పించి వాడదామని భరోసా ఇచ్చింది.

మొదటగా ఏదైనా కేన్సర్ ఇనిస్టిట్యూట్‌కు పంపించేద్దామన్నాడు రామచంద్రుడు.

"డయాగ్నసిస్ స్పష్టంగా తెలుస్తుంటే, ట్రీట్‌మెంట్, వ్యాధి ప్రోగ్రెస్ తెలుస్తుంటే వారికి కష్టం కలిగించటం ఎందుకు?" అని ప్రశ్నించింది.

"బోన్‌మారో పరీక్ష చేయించింది" కేన్సర్ నివారణ మందులతో చికిత్స మొదలైంది.

స్వల్పకాలంలోనే వాడి ముఖంలో ఆరోగ్యం వచ్చి కొంత మెరుగుదల కనిపించింది.

రోగి తల్లిదండ్రుల ముఖాలలో ఉపశమనం కనిపించింది.

రోగి క్రమంగా కోలుకోవడంతో సత్వర మార్పు కనిపించింది.

బ్లడ్‌కౌంట్ దాదాపు నార్మల్‌కి వచ్చింది.

మందులు వాడుతూ మూడు నెలలకొకసారి వచ్చి చూపించండి. హాస్పిటల్‌లో ఉండనక్కరలేదు అని భరోసానిచ్చి డిశ్చార్జ్ చేశారు.

వారు ఇంటికి వెళ్ళి వసుంధరకి చీర, స్వీట్లు, పండ్లు ఇచ్చి పాదాభివందనం చేసి వెళ్లారు.

ఈ కేసుతో దాక్షాయిణి ప్రతిభ అందరికీ తెలిసిపోయింది. గొప్ప గౌరవభావం అందరికీ కలిగింది.

అన్ని విభాగాల సిబ్బంది, డాక్టర్లు, పారామెడికల్ సిబ్బందితో చిన్నపాటి మీటింగ్ ఏర్పాటు చేసింది దాక్షాయిణి. అందరూ కాఫీ, బిస్కట్లు అందుకున్నారు.

రామచంద్రుడు లేచి నిలబడి "గుడ్ ఈవ్నింగ్. మన హాస్పిటల్ నిర్వహణ విషయాలు డాక్టర్ దాక్షాయిణి గారితో చర్చించి కొన్ని మార్పులు చేర్పులు, మెరుగైన సౌకర్యాల కోసం అడ్మినిస్ట్రేటివ్ సంస్కరణలు మీ అందరి సహకారంతో చేపట్టాలని నిర్ణయించాం. డా. దాక్షాయిణి గారు వివరంగా చెప్తారు" అంటూ కూర్చున్నారు.

దాక్షాయిణి కూర్చునే "అందరికీ నమస్కారం. విలువైన, మెరుగైన సేవలను సామాన్య ప్రజానీకానికి సైతం అందే విధంగా ఆసుపత్రి నిర్వహణ వ్యవహారాలు ఉండాలి. అది రామచంద్రుడి తల్లి గారి కోర్కె. ఎంతో ఉన్నతస్థితిలో అమెరికాలో బాధ్యతలు నిర్వహించిన రామచంద్రుడు గార్ని ఇండియాకి రప్పించడంలో వసుంధర గారి ఆశయాన్ని మనం సాకారం చేద్దాం. ఇక్కడ సింక్రొనైజ్డ్‌గా ఉండిపోవడం నాకు నిరాశ కలిగించింది. మీ అందరి మేధకు సరిపడినట్టు ఈ హాస్పిటల్ లేదు. పరిస్థితులు కొంచెం చక్కదిద్దితే అద్భుతమైన ఫలితాలు అందుతాయి. మీ వ్యక్తిగతమైన ఇబ్బందులు ఏమైనా ఉంటే నాకు కాగితంపై రాసి, ఇవ్వండి. సానుకూలంగా మార్చుకుందాం కానీ ఇక నుంచి ఫంక్షనింగ్ డాక్టరు గారయినా, టెక్నికల్ సిబ్బంది, మిగతా వారు ఎవరైనా, చాలా పర్‌ఫెక్ట్‌గా ఉండాలి. నేను చాలాలోతుగా అన్ని విషయాలూ పరిశీలించి చెప్తున్న మాటలివి, ఇది అందరిది. మనది".

•••

రవి, సుమ కలిసి దోమల్‌గూడ రామకృష్ణ మఠానికి వెళ్లారు. హాలు నిండి ఉంది. స్వామి

ఉపన్యసిస్తున్నారు. "అక్కడ కూడా వ్యక్తులు ప్రదర్శించే అతీతశక్తులు సాధించిన ప్రయోజనాలు కలవి కావు. ఎవరైనా ఈ శక్తులతో కరువు కాటకాలు రాకుండా, రోగాలన్నీ నయమయేట్లు చేస్తే సామాజిక ప్రయోజనం కలుగుతుంది. ఇటువంటి శక్తులను శాస్త్రవేత్తలు పరిశోధించాలి. వాటికి సంబంధించిన విజ్ఞానం లభిస్తే క్రమబద్ధం చేస్తే వాటిని సామాజిక ప్రయోజనాల కోసం ఉపయోగించే అవకాశం ఉంటుంది.

ఆధ్యాత్మిక శక్తులు ఆవేశించిన వ్యక్తులు అసాధారణ శారీరక స్థితులను సాధిస్తారు. ఆధ్యాత్మిక వాదులు పరిణామవాదాన్ని కాదనరు. వారు ఏ శాస్త్ర ప్రమాణాలనూ కాదనరు. వారనేదల్లా మామూలు శాస్త్ర పరిశోధనల ద్వారా తేలని అనేక సృష్టి రహస్యాలు, ప్రకృతి రహస్యాలు ఆధ్యాత్మిక పరిశోధనల ద్వారా మాత్రమే స్పష్టమవుతాయి అని వారి భావన.

**"హరి ఓం తత్సత్ ఓం శాంతి శాంతి శాంతిః"** అంటూ స్వామి ప్రవచనం పూర్తిచేశారు. అందరూ లేచి నిలబడి స్వామి వారికి నమస్కరించి బయల్దేరారు.

రవి మనస్సులో అనేక ఆలోచనలు... అసలు ప్రతి వ్యక్తికీ శక్తులు ఉంటాయా? వాటిని ఆధ్యాత్మిక శక్తిగా గుర్తించటం ఎలా?

"అసలు జ్ఞానమంటే ఏమిటి? దాన్ని పొందటం ఎలా?" బయటికి వచ్చాక కార్లో పోతూ సుమను అడిగాడు రవి.

"సాధువుల దగ్గర నేనెంతో కష్టపడి ఇటు కేరళ నుంచి అటు హిమాలయాల దాకా తిరిగి తిరిగి శోధిస్తున్నా, అది తెలిస్తే ఇంక చెప్పడానికి ఏమీఉండదు. చెప్పాలనే తాపత్రయం. అది తెలిసే దాకనే... తెలిస్తే ఇక చెప్పేదేమీ ఉండదు.

మనిషికిలేని అనేకశక్తులు చిన్నప్రాణులలో ఉండడం మనం గమనిస్తున్నాం. తేనెటీగలు తేనె పట్టులు కడతాయి. ఒక్కొక్కపక్షి చాలా అద్భుతంగా గూడు కట్టుకుంటుంది. అనేక ప్రాణులు చీకటి లోనూ చూస్తాయి. పావురాళ్లు ఎంత దూరం నుంచి అయినా సూటిగా ఇళ్ళకు తిరిగి వస్తాయి. చేపలు ఏటా కొన్నివందల మైళ్ల దూరాన ఉండే స్థావరాలకు వెళ్లి అక్కడ గుడ్లు పెడతాయి. ఈ శక్తులు వాటి జన్మతహా వస్తాయి. ఆశ్చర్యం కదా" అన్నాడు సుమ.

మౌనంగా వింటూ ఆలోచిస్తున్నాడు రవి. సుమ కల్పించుకొని తన చిన్ననాటి అనుభవాన్ని చెప్తున్నాడు.

"నా చిన్నప్పుడు ఒకరోజు చీకటి పడకముందు మా ఇంటి ప్రాకారం చుట్టూ తిరుగుతున్నాను. బాదం చెట్టుకు దగ్గరగా నడిచాను. ఆ చెట్టు కింద ఎవరో నుంచొని నన్ను తన ముందుకు రమ్మనమని సైగ చేశారు.

వేగంగా నడిచి త్వరగా ఆయన ముందు నిలుచున్నాను. ఆ వింత మనిషివైపు చాలా ఆసక్తిగా చూశాను. ఏ సంకోచమూ లేకుండా ఆయన నా తలమీద తన కుడిచేతిని పెట్టాడు. తరువాత నా తల మీద పెట్టిన చేతిని తీసి నా ఛాతి మధ్య భాగాన్ని తట్టుతూ "నీకు తరువాత అర్థమవుతుందిలే. ఇక ఇంట్లోకి తిరిగి పో" ఇంట్లోకి వెళ్తుంటే అతని చేతి స్పర్శానుభవం విద్యుల్లతలా అనిపించింది. అసాధారణ అనుభవం. ఒక రహస్యమయ జీవితం ప్రారంభం అయింది. ఈ అసాధారణ అనుభవం ఎవరితోను పంచుకోవటం నాకు చేతకావటం లేదు. ధ్యానమంటే తెలియక పోయినా ధ్యానం కొనసాగుతూనే ఉంది. దానితో అసాధారణ అనుభవాలు కలిగాయి. పవిత్ర పురుషులు వికసితాత్మలు నా జీవితంలోకి వచ్చారు" విస్మయంతో చెప్పుకుపోయాడు సుమ.

రవి ఆశ్చర్యపోయి విస్మయంగా సుమను చూస్తూ దగ్గరగా జరిగి పాద నమస్కారం చేశాడు.

●●●

సాయంత్రం బ్యాక్‌యార్డ్‌లో కుర్చీలు వేసి ఉన్నాయి. కొద్ది సేపు ముందే పచ్చిక మీద వాటరింగ్ చేయటం వల్ల ఆకుపచ్చటి గడ్డి అప్పుడే స్నానం చేసినట్లు అక్కడక్కడ నీటి బిందువులతో మెరిసిపోతున్నది. ఒక కుర్చీలో వసుంధర కూర్చుంది. సీత లోపలి గదిలో ఉంది. వాతావరణం ప్రశాంతంగా ఉంది. వసుంధర గారిని చూసి దాక్షాయిణి వచ్చి కూర్చుంది.

"మీరింత చిన్నగా ఎలా కనిపిస్తారో తెలుసుకోవాలని ఉంది. ఏమైనా జాగ్రత్తలు తీసుకుంటారా" అడిగింది వసుంధర.

## మనమీదేనర్రోయ్!

సరసి



"ఏమీలేదు. సంతోషంగా ఉంటాను. అదే రహస్యం. ఆలోచనలు అస్సలు పెట్టుకోను" అంది దాక్షాయిణి.

"ఇవాళ పౌర్ణమి" అంది వసుంధర.

"ఇవాళ ఇక్కడే మూన్‌లైట్ డిన్నర్ చేద్దామా సరదాగా, పిల్లలుంటే ఎంత బాగుండు, సందడి చేసేవారు".

ఒక్కపెట్టున ఏడ్చేసింది వసుంధర. లేచివెళ్ళి ఆమెను అక్కున చేర్చుకొని "ఏమైంది, ఏమైంది పొరపాటుగా ఏమైనా అన్నానా? సారీ క్షమించండి" అంది దాక్షాయిణి.

"కాదమ్మా, నా మనసులోని బాధని ఏమని చెప్పుకోను, ఎవరితో చెప్పుకోను, కడుపు కోతమ్మా కడుపుకోత!"

"సారీ అమ్మా, కష్టపెట్టాను".

"దామ్మా... దా.. కూర్చో ఇదే సరి అయిన సమయం ఎందుకో గాని, నా మనిషివమ్మా నువ్వు... నాకదే అనిపిస్తుంది" వసుంధర కళ్లు తుడుచుకుంది. ఆమె చెక్కిలిమీద చిన్న కనురెప్ప వెంట్రుక కనిపించింది.

"ఒక్కక్షణం" అంటూ జాగ్రత్తగా దాన్ని తీసి వసుంధరకు ఇస్తూ "ఏదైనా కోరికను కోరుకొని అలా ఆకాశంలోకి ఈ కన్రెప్ప వెంట్రుక విసిరేస్తే మీరనుకున్నది జరుగుతుంది" అంటూ జాగ్రత్తగా ఆ కనురెప్ప వెంట్రుకను వసుంధర అరచేతిలో పెట్టింది.

వసుంధర, ఆమె ఉత్సాహం చూసి ఒక్కక్షణం కళ్లు మూసుకుని మనసులో ఏదో కోరికను కోరుకుంది. ఆకాశంలోకి ఎగురవేసి లేచి నుంచుని దాక్షాయిణిని కౌగలించుకుంది.

ఆ సాయంత్రం ఇంకా వెలుతురుగానే ఉంది.

"ఏం కోర్కె కోరుకున్నారు".

"వంశాంకురం రావాలని"

"ఈ ఇద్దరి దంపతుల పరిస్థితి అగమ్యగోచరంగా ఉంది. వాడి ఆరోగ్య పరిస్థితి అట్లా ఉంటే, వీళ్ళు ఎడముఖం పెడముఖం, ఎవరితో చెప్పుకోను నా బాధ".

"పెద్దవారు. మీరు బాధ పడకూడదు. పాజిటివ్‌గా ఉండండి. అన్నీ సమకూరుతాయి".




"కాదమ్మా, జరిగినవేవో జరిగాయి, మాటల పట్టింపు ఉంటే ఎట్లా? ఎవరో ఒకరు సర్దుకు పోవాలిగదా?"

సీత వస్తూ కాఫీలు కూడా తెచ్చింది. తనూ కూర్చుంది.

"ఇవాళ పౌర్ణమి. ఇక్కడే భోజనాలు చేద్దామని దాక్షాయిణి అంటోంది. తొందరగా రమ్మని వాళ్లకు కూడా చెప్పు సీతా!" అంది వసుంధర.

"అట్లాగే, గుడ్ టేస్ట్".

వంటామెను పిలిచి రోటీలు, కర్రీ చేయమని సూచన చేసింది.

"అమ్మాయి, సీతకు ఏదో ఆరోగ్యసమస్య ఉందమ్మా. ఏవో మందులు వాడుతున్నది. వివరాలు చెప్పు సీతా!" అంటే, "ఏమీ లేదండీ ప్రీ మెన్‌స్ట్రువల్ టెన్షన్, గైనకాలజిస్ట్ ఏవో హార్మోనల్ టాబ్లెట్స్ ఇస్తున్నది".

"మామోగ్రామ్ చేయించారా, పాప్‌స్మియర్ ఇతర టెస్ట్‌లు చేయించారా?"

"ఏమో చేయించారు కానీ రెస్పాన్స్ లేదు. ఆ లక్షణాలు, బాధలు తగ్గలేదు".

"ఒక్కసారి రిపోర్టులు చూద్దాం".

"ఏంటో ఒక్కోసారి డిప్రెసివ్‌గా ఉంటుంది".

"అన్నీ కలెక్టివ్‌గా చూద్దాం" అంది దాక్షాయిణి.

"వర్తమానాన్ని ఊహించుకుంటూ జీవించే మనం గతాన్ని నిర్లక్ష్యంగా చూస్తే భవిష్యత్తు పోగొట్టుకున్న వాళ్లమవుతాం. భవిష్యత్తును సరిగ్గా అంచనా కట్టినప్పుడే వర్తమానం సార్థకత, జీవితానికి విలువ' చాలా సీరియస్‌గా అందర్నీ ఉద్దేశించి అంది వసుంధర.

ఇదివరలా ఆలోచనలతో, నిరుత్సాహంగా లేదు. కొత్త ఉత్సాహం ఊపందుకుంది వసుంధరలో. దాక్షాయిణి సపోర్టు బాగా నిర్ణయాత్మక ఉత్సాహాన్ని ఇచ్చింది.

•••

దాక్షాయిణి, గైనకాలజిస్టు డాక్టర్ శ్రీమతిని లంచ్‌కు ఆహ్వానించింది. ప్రొఫెషన్‌గానే కాకుండా హాస్టల్‌లో ఇద్దరూ రూమ్‌మేట్స్, సీత విషయం చర్చించవచ్చనే ఉద్దేశంతో లంచ్‌కి ఆహ్వానించింది. పైగా ఆదివారం డే ఆఫ్, నర్సింగ్ హోమ్ విభాగాలు చూపించాక లంచ్‌కోసం ఇంటికి వచ్చారు. రాగానే స్టార్టర్ డ్రింక్స్ ఇచ్చాక సీతని రిపోర్టులు తీసుకు రమ్మంది. వాళ్లు ముగ్గురు రూమ్‌లో కూర్చున్నారు. మిగిలిన వారు రూమ్ బయట ఉన్నారు. పరీక్షలు పూర్తి అయినాక ఇంకా చేయవలసిన పరీక్షలు నిర్ధారించారు. మామోగ్రామ్ రిపీట్ చేద్దామనుకున్నారు.

డాక్టర్ శ్రీమతి రావటం, సీత, దాక్షాయిణి ప్రత్యేక సమావేశం కొంతలో కొంత అర్థం అయింది రామచంద్రుడికి. డాక్టర్ శ్రీమతి వెళ్ళాక ఎవరూ లేని ఏకాంతంలో ఇద్దరూ ఒకరికొకరు అభిముఖంగా మరింత సన్నిహితంగా... అతనే చేతులు చాచాడో, ఆమే వెళ్ళి అతని గుండెల మీద వాలిపోయిందో కానీ ఒక్క నిమిషంలో ఇద్దరూ కౌగిలింతలోకి జారిపోయారు.

"వసుంధరమ్మ ఎంత బాధపడుతుందో, కుమిలిపోతుందో తెలుసా? అర్థం చేసుకోలేదా?"

అతను ఒక చేత్తో దాక్షాయిణి నడుము చుట్టూ చేయివేసి నెమ్మదిగా తన రెండు చేతులతో ఆమెని అలాగే పొదివి పట్టుకున్నాడు. ఆమె నడుముని అలాగే చుట్టి ఉంచి గాలి కూడా చొరబడనంత దగ్గరగా ఆమెను హత్తుకొని మరోచేత్తో ఆమె తలను నిమురుతూ ఉండిపోయాడు. ఆమె తలెత్తి చూడకుండా అతని గుండెల మీద అలాగే తల ఆన్చి ఉండిపోయింది.

ఆమె కళ్ళల్లోంచి నీళ్లు కారిపోతున్నాయి. చొక్కా తడిసింది. అతని కళ్లల్లో కూడా నీళ్లు తిరిగాయి. ఆమెను నెమ్మదిగా సోఫాలో కూర్చోబెట్టి కర్చీఫ్‌తో, ఆమె చెక్కిలి మీద జారుతున్న కన్నీళ్లను తుడిచాడు. ఈ కన్నీళ్లు వారిలో ప్రేమ ఇంకా సజీవమై ఉన్నందుకో ఏమో ఇద్దరికీ తెలీదు.

ఎవరినుంచి ఏమీ మాటలు లేవు. ఈ ఆత్మీయ స్పర్శ ఇప్పుడు నిజంగా అనుభవంలోకి వచ్చింది. ఆ ఇద్దరి మధ్య, ఆ కౌగిలిలో ఎలాంటి దేహకాంక్ష లేకుండా మరో శరీరాన్ని స్పర్శించిన మహత్తర అనుభవం మాత్రమే ఆ క్షణంలో...

•••

సీత తనంతట తానే మెడికల్ రిపోర్ట్స్ అన్నీ తీసుకొని వచ్చి హాస్పిటల్‌కి వెళ్లడానికి సిద్ధమయింది. ఇద్దరూ కలిసి డాక్టర్ శ్రీమతి దగ్గరకు బయలుదేరారు. శ్రీమతిని ఇంటి దగ్గరే పికప్ చేసుకొని శ్రియమ్ హాస్పిటల్స్ దగ్గరకు వచ్చారు.

శ్రీమతి, దాక్షాయిణి అన్ని రిపోర్టులూ చూశారు. ఫిజికల్ టెస్ట్ చేశాక మామోగ్రామ్ అవసరం అని నిర్ధారణ చేసుకొని, పాప్‌స్మియర్ కూడా చేద్దామనుకున్నారు.

పరీక్షలన్నీ పూర్తిఅయ్యాక లంచ్‌కి సీత ఇంటికే వెళ్ళారు. వసుంధర చాలా సంతోషంగా కనిపించింది. లంచ్ ఏర్పాట్లుచేసి వచ్చి అందర్నీ రమ్మని పిలిచింది రమ్య.

వసుంధర వివరాలు అడగడమయింది. "రిపోర్టులు వచ్చాక మాట్లాడదాం" అని క్లుప్తంగా అంది దాక్షాయిణి. భోజనాల సమయం ఏదో పిచ్చాపాటి కబుర్లతో గడిచిపోయింది.

**(ఇంకావుంది)**

## ఎయిర్ బబుల్ స్మార్ట్‌బెడ్‌లు!

పగలంతా కష్టపడి వచ్చినా రాత్రి నిద్రపట్టక అటూఇటూ పొర్లే వారికి ఇదో శుభవార్త. నిద్ర పట్టనివారికోసం ఇప్పుడు స్మార్ట్ బెడ్‌లు వచ్చేస్తున్నాయి. దీనిపై అలా పడుకుంటే చాలు ఇట్టే నిద్ర పట్టేస్తుంది. అంతే కాదు, దీన్లో ఎన్నో సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన ఫీచర్స్ ఉన్నాయి. మన భాగస్వామి గురకపెట్టి ఇబ్బంది పెడుతుంటే వెంటనే వారిని హెచ్చరించే టెక్నిక్‌లు కూడా ఈ బెడ్‌లో ఉన్నాయి. ఇంకా దీని గొప్పతనం ఏంటంటే, నిద్రించేటప్పుడు కావల్సినంత టెంపరేచర్‌ను, కావల్సినంత కూలింగ్‌ను కూడా స్వీయ నియంత్రణ ద్వారా మెయిన్‌టైన్ చేసుకుంటుంది. అంతకంటే ముఖ్యమైనదేంటంటే, నడుము

నొప్పితో బాధపడేవారికి ఈ స్మార్ట్ బెడ్ ఎంతగానో ఉపయోగిస్తుంది. దీనిపై నిద్రపోతే, నడుము నొప్పిని ఎవరోతీసి అవతల పారేసినట్టు మాయం అయిపోతుందట. ఎంత ఒబేసిటీ ఉన్నవారైనా సరే, ఎంత పొడుగూ, పొట్టీ ఉన్నవారైనా సరే ఈ స్మార్ట్ బెడ్ చక్కగా సరిపోవడమే కాదు, వారికి నిద్రలేని రాత్రులను మాయంచేస్తుంది. మార్కెట్‌లో ఈ స్మార్ట్‌బెడ్‌ని Balluga mattress అని పిలుస్తారు. ఇంతకూ ఈ స్మార్ట్ బెడ్‌ను దేంతో తయారు చేశారో తెలుసా? నురగతో! ఆశ్చర్యపోకండి. దీని లోపలిభాగం ఎయిర్ బబుల్స్ అంటే గాలిబుడగలతో నిండి ఉంటుంది. బ్రిటీష్ డిజైనర్లు దీనిని అభివృద్ధి చేశారు. దీనిమీద పడుకుంటే ఎంచక్కా బెలూన్‌మీద పడుకున్నట్టు, అచ్చంగా కదిలే మేఘాలపై నిద్రిస్తున్న ఫీలింగే కలుగుతుందన్నమాట! క్లైమేట్ కంట్రోల్, వైబ్రేషన్స్‌తో అవసరమైన మెస్సేజ్‌లు అందించడం, గురక నివారణా పరిజ్ఞానం, లెడ్ లైటింగ్ పరిజ్ఞానం వంటి నాలుగు ప్రధాన ఫీచర్లు ఈ బెడ్‌లో ఉన్నాయి.

ఉదయమే ఇది నిద్రలేపుతుంది కూడా. ఉత్తర లండన్‌కు చెందిన జో కటన్ దీనిని ఎనిమిదేళ్ళు పరీక్షించారు. సింగిల్ బెడ్ 1,200 డాలర్లు, డబుల్ బెడ్ ఖరీదు 2000 డాలర్లు. ఆరు నెలల్లో ఇది అందుబాటులోకి వస్తుంది. ఫోన్ యూజర్లు ఒక యాప్ ద్వారా దీన్ని కంట్రోల్ చేసుకోవచ్చు.

**మా అగ్రహారం (కరివేన) కథలు**
నిడిచెనమెట్ల శేషఫణిశర్మ
ధర: 100 రూపాయలు
పేజీలు: 218
ప్రతులకు: రచయిత, శ్రీలక్ష్మీ నగర్, కర్నూలు-02
ఫోన్: 08518-230506

ఈ కాలంలో అంతరించిపోతున్న మనదైన సాంస్కృతిక విలువలను, నిబద్ధతతో కూడిన జీవన విధానాన్నీ కళ్ళకు కట్టి మనసు మూలాల్ని తాకే కథలివి. నేటి తరం తెలుసుకోవల్సిన కథలివన్నీ.

**తమిరిశ జానకి మినీ కథలు**
ధర: 100 రూపాయలు
పేజీలు: 136
ప్రతులకు: అన్ని ప్రధాన పుస్తక కేంద్రాలు

అరవయ్యొ దశకంనాటి ప్రముఖ రచయిత్రుల వరుసలోనివారు జానకి. క్లుప్తత, గాఢతతో పాత్రల వాస్తవిక చిత్రణ ఆమె సొంతం. మనుషుల మనస్తత్వాలలోని అనేక పార్శ్వాలను కళ్ళకుకట్టి అనంత వైవిధ్యం దర్శింపజేయగల 25 మినీ కథల సంపుటిది.

**కళాప్రపూర్ణ గణపతిరాజు అచ్యుతరామరాజు ఆత్మీయానుబంధాలు-జ్ఞాపకాలు**
సంకలనకర్త: గణపతిరాజు పెరుమాళ్ళరాజు
ధర: 180 రూపాయలు
పేజీలు: 200
ప్రతులకు: సంకలనకర్త, విశాఖపట్నం -17
సెల్: 89127 11576

సంస్కృతాంధ్ర, ఆంగ్ల సాహిత్యాలకు త్రివేణీ సంగమం వంటి వారు అచ్యుతరామరాజు. నాటక, సాహిత్య, కళా రంగాలకు సేవ అందించినవారు. ఆయన అంతరంగం, ఆత్మీయానుబంధాలు, జ్ఞాపకాలే ఈ పుస్తకం.

**నాటక రంగ ప్రముఖులు**
సంకలనం: వల్లూరు శివప్రసాద్, గంగోత్రి సాయి
ధర: 50 రూపాయలు,
పేజీలు: 64
ప్రతులకు: విశాలాంధ్ర బుక్‌హౌస్ బ్రాంచీలు

నాటకరంగ వికాసానికి దోహదం చేసిన 208 మంది ప్రముఖుల్ని, వారి కృషిని గుర్తుచేసిన సంకలనమిది.

**మళ్ళీ సూర్యోదయం కథల సంపుటి**
రంగనాథ రామచంద్రరావు
ధర: 80 రూపాయలు, పేజీలు: 108
ప్రతులకు వి.లక్ష్మీకుమారి, ఫోర్త్‌ఫ్లోర్, ఫ్లాట్ 402, స్టీఫెన్ కాటేజ్, శ్యామల్ బిల్డింగ్, బేగంపేట,హైదరాబాద్-16

వివిధ ప్రక్రియల్లో రచనలు చేస్తున్న రామచంద్రరావు పన్నెండు కథల సంపుటి ఈ రచన. అత్యాచారయత్నం చేయబోయిన మృగప్రాయుడిపై కూడా కరుణచూపగల స్త్రీ కథే మళ్ళీ సూర్యోదయం. మనిషి జీవన శైలి, జీవన కడగండ్లు, మనస్తత్వ వైరుధ్యాలనూ ఆవిష్కరించే కథలున్నాయి ఇందులో.

## స్వీకారాలు

**ఆయుర్వేదమ్**
నేత్రన్ దుర్గేష్
ధర: 125 రూపాయలు
పేజీలు: 256
ప్రతులకు: శ్రీబాలాజీ పబ్లికేషన్స్, అరండల్‌పేట, విజయవాడ-2 సెల్ 9441176276

**స్థూలకాయం తగ్గించడమెలా?**
తంగిరాల చక్రవర్తి
ధర: 30 రూపాయలు
పేజీలు: 78
ప్రతులకు: సెల్ 9441176276

**సంపూర్ణ పోషకాహారం ఫ్రూట్స్**
కూర్పు: శ్రీవాసవ్య
ధర: 125 రూపాయలు
పేజీలు: 256
ప్రతులకు: సెల్: 94411 76276

**కాలం నది ఒడ్డున** కవిత్వం
బిక్కి కృష్ణ
ధర: 100 రూపాయలు, పేజీలు: 180
ప్రతులకు: ప్రముఖ పుస్తక దుకాణాలు

**నాలో నీలో గజల్ శ్రీనివాస్**
డా.ఎస్.ఆర్.ఎస్.కొల్లూరి
ధర: 60 రూపాయలు
పేజీలు: 56
ప్రతులకు: ప్రధాన పుస్తక కేంద్రాలు

-లలితా త్రిపుర సుందరి

# చావు కూడా ఓ సెలబ్రేషనే!

**మనిషి పుట్టాడంటే ఎప్పుడో ఒకప్పుడు చనిపోవడం తథ్యం. కన్నుతెరిస్తే జననం, కన్నుమూస్తే మరణం. అదో గొప్పవైభవం. చావు పుట్టుకలు రెండూ గొప్ప పండుగలే! అంటారు యోగి పుంగవులు. అందుకే తమ ఆశయాలకనుగుణంగా చావును కూడా ఓ సెలబ్రేషన్‌గా ముందే ప్లాన్ చేసుకుంటారు కొందరు! చనిపోయిన తర్వాత కూడా గుర్తుండి పోయేందుకు తమ అంత్యక్రియలు విభిన్నంగా నిర్వహించాలని ఆశిస్తారు. అలాంటి వీలునామాలు కూడా రాసి పెట్టుకుంటారు. వారు ఆశించిన ప్రకారమే అంత్యక్రియలు నిర్వహిస్తారు కుటుంబసభ్యులు. మరి అలాంటి వింత అంత్యక్రియలు ఏంటో చదివేసేయండి!**

వింత మనస్తత్వాలున్నవారికి విచిత్రమైన కోరికలుంటాయి. అలాంటివారు అన్నీ విభిన్నంగా ఉండాలని కోరుకుంటారు. ప్రతీదీ డిఫరెంట్‌గా ఉండాలనుకునేవారు చివరికి తమ అంత్యక్రియలు కూడా కొత్తగా, తమ అభిరుచులకు అనుగుణంగా, విచిత్రంగానే ఉండాలని కోరుకుంటారు. అందుకే కుటుంబ సభ్యులు కూడా మృతులకు ఆత్మశాంతి కలిగించేందుకు వారికి ఇష్టమైన విధంగా అంత్యక్రియలు నిర్వహిస్తారు. ఇదంతా ఒకెత్తయితే అలా అంత్యక్రియలు నిర్వహించడం మాత్రం ఆశ్చర్యం కలిగించకమానదు!

### తన శవపేటిక తానే తయారుచేసుకుని..

చనిపోకముందే తన శవపేటికను తానే తయారు చేసుకున్నాడో వ్యక్తి. చూసేవారికి ఆ పేటిక అద్భుతంగా కనిపించాలన్నదే అతడి తపన! పోలాండ్‌కు చెందిన ఫ్రెడ్ గుంటెర్ట్ తన శవపేటికపై అత్యద్భుతమైన ఈజిప్టు కళాకృతులను చెక్కి అందంగా తయారుచేసుకున్నాడు. ఈజిప్ట్ దేవత ఐసిస్, ఆకాశ దేవత, ఈజిప్ట్ ఆచార వ్యవహారాలు, సంస్కృతిని ప్రతిబింబించే కథల్లోని దృశ్యాలను తన శవపేటికపై ఎంతో కళాత్మకంగా చెక్కుకున్నాడు ఫ్రెడ్ గుంటెర్ట్. అనేక చిత్రాలను ఆ శవపేటిక మీద చిత్రించి చాలా అద్భుతంగా తయారు చేసుకున్నాడు.

### పాతికేళ్ళు కష్టపడ్డాడు!

గుంటెర్ట్ తన శవపేటిక తయారు చేసుకోవడానికి 25 సంవత్సరాలు కష్టపడ్డాడంటే మీరు నమ్ముతారా? ఇది నిజం. 2015లో అతడు మరణించాడు. అప్పటికి అతని వయసు 92 సంవత్సరాలు. అతను ఎంతో ఇష్టంగా తయారు చేసుకున్న ఆ శవపేటికలోనే వింటర్ పార్క్‌లోని గ్లెన్ హెవన్ స్మశానవాటికలో అతన్ని ఖననం చేశారు.

### అంత్యక్రియల్లో టీవీ ప్రసారాలే తోడు!

ఈ రోజుల్లో ప్రతి కుటుంబంలో టీవీ ఓ భాగమైపోయింది. టీవీలో వచ్చే సీరియల్స్, కార్యక్రమాలపైన వివిధ రకాల జోక్స్ వేసుకుని నవ్వుకుంటుంటాం. అలాగే ఎన్నో అలరించే కార్యక్రమాలు వస్తుంటాయి. తెలియదుగానీ ఎంతోమంది టీవీ వ్యామోహంలో బతుకుతూ ఉంటారు. అలా అనడంలో ఆశ్చర్యమేమీ లేదు కూడా! మనదేశంలోనే కాదు విదేశాల్లో కూడా దీని వ్యామోహంలో పడిన వారు చాలా మందే ఉన్నారు. అలాంటి వ్యక్తే జేమ్స్ హెన్నీ స్మిత్. ఇతనికి టీవీలో ఫుట్‌బాల్ మ్యాచ్‌లు చూడడం చాలా ఇష్టం. ఫుట్‌బాల్‌లో పిట్స్‌బర్గ్ స్టీలర్స్ ఆట మరీ ఇష్టమట. దాంతో అతడి ఇష్టాలు బాగా తెలిసిన అతని భార్య, అతడు చనిపోయిన తర్వాత శ్మశానవాటికలో టీవీ పెట్టి పిట్స్‌బర్గ్ ఆటలోని హైలెట్స్ ప్రసారం చేస్తూ అంత్యక్రియలు జరిపించిందట. అయినా మన ఆత్మ సంతృప్తి కోసమే గానీ చనిపోయిన వారేమన్నా టీవీ చూస్తారా మీరే చెప్పండి!

### మోటార్ సైకిల్ తోడు!

ఓ ఇరవై రెండేళ్ళ యువకుడు తనకిష్టమైన బైక్‌ని తనతోపాటే ఖననం చేయమని కోరుకున్నాడట. విభిన్నతకు ప్రాధాన్యమిచ్చే ఆ యువకుడి పేరు డేవిడ్ మోరల్ సన్. ఇరవై రెండేళ్ళ వయసులో హత్యకు గురైన మోరల్ సన్ అంతిమ ఘడియల్లో తన కుటుంబ సభ్యులను ఈ చివరికోరిక

## బతికుండగానే సమాధి!

పోయినవారికి బదులు బతికున్నవారినే ఖననం చేస్తే? అవును అక్కడ బతికున్న మనిషినే ఖననం చేస్తారు! ఎందుకంటే కీడు పోవడానికట! అర్థం కాలేదు కదూ! క్యూబాలోని శాంటియాగో డిలాస్ వెగాస్ గ్రామ ప్రజలకు ఈ రకంగా అంత్యక్రియలు చేయడం ఓ మూఢనమ్మకం లాంటిది! అక్కడ పునర్జన్మకు సూచికగా విచిత్రమైన అంత్యక్రియల తతంగాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తారు. వీధుల్లో ఊరేగింపుగా శ్మశానానికి తీసుకెళతారు. బంధువులు ఏడుస్తారు. ఆత్మీయులు ఆయన మంచి చెడ్డలను గురించి గొప్పగా చెప్పుకుంటారు. ఈ తతంగమంతా ఎంతో రక్తి కట్టేలా సాగుతుంది. చివరగా శవపేటికను గోతిలో దించిన తర్వాత గ్రామస్థులు మృతుడి(బతికి ఉన్న మనిషే) గొంతులో రమ్ పోయగానే అతను ఎంచక్కా లేచి కూర్చుని బయటకు వచ్చేస్తాడు. ఇలా చేయడం వల్ల అతన్ని పీడిస్తున్న దుష్టశక్తులు తొలగిపోతాయనేది అక్కడి వారి నమ్మకం. అంటే ఆ మనిషి ఆ తతంగం పూర్తయ్యే వరకు చచ్చిపోయినట్టు నటిస్తాడన్నమాట!

## శవాలను ఆహారంగా వేస్తారు

ఎవరిమీదైనా బాగా ఆగ్రహం వస్తే, నిన్ను చంపి గద్దలకూ, రాబందులకూ ఆహారంగా పారేస్తాను జాగ్రత్త అని తీవ్ర హెచ్చరికలు చేస్తారు. కానీ నిజంగా అలా చెయ్యరు కదా! మృతులకు దహనక్రియలో, ఖననక్రియలో చేస్తారు. కానీ పర్షియా దేశంలో కొన్ని తెగలు మాత్రం చనిపోయిన వారిని నిజంగానే పక్షులకు ఆహారంగా వేస్తారు. అలా శవాలను పక్షులకు ఆహారంగా వేయడమే వారి సంప్రదాయ అంత్యక్రియలు! వినడానికి ఆశ్చర్యంగా ఉన్నా ఇది నిజం! బతికి ఉన్నప్పుడే కాదు చనిపోయిన తర్వాత కూడా మనిషి శరీరం జీవులకు ఉపయోగపడాలన్న ఉద్దేశంతో శవాన్ని పాతిపెట్టకుండా పక్షుల ఆకలి తీర్చడానికి ఉపయోగిస్తారు. మరణించిన వారి శవాన్ని గద్దలు, రాబందులు లాంటి పక్షులకు ఆహారంగా వేస్తారు. అయితే ఇప్పుడు ఈ పద్ధతిలో కొంచెం మార్పులు చేశారు. శవాలను సోలార్ ప్లేట్లపై ఉంచి దహన ప్రక్రియ కొనసాగిస్తున్నారు. అయినప్పటికీ ఇంకా అక్కడ ఉన్న కొన్ని అమాయక తెగలు పాత ఆచారాన్నే పాటిస్తున్నాయట. అయితే, న్యూగినియా, బ్రెజిల్ లాంటి కొన్నిదేశాలలో పూర్వం  కొన్ని ఆటవిక జాతులు మరణించిన వారి శవాలను ముక్కలు ముక్కలుగా చేసుకొని తినడం ద్వారా అంత్యక్రియలు చేసేవారట. అయితే ప్రస్తుతం మాత్రం ఇలాంటి పద్ధతులేవీ అమలులో లేవు.

కోరాడట. ఆ ప్రకారమే కుటుంబసభ్యులు ఆతన్ని మోటారు సైకిల్‌మీద కూర్చోబెట్టి బండి నడుపుతున్న భంగమలో మూడు రోజులు ప్రదర్శనగా ఉంచి అదే భంగిమలో శ్మశాన వాటికలో ఖననం చేశారు.

### సిగెరెట్ కాలుస్తూ.. మందు కొడుతూ..

సిగెరెట్ తాగుతూ మందుకొడుతూ చనిపోవాలనేది ఆమె చివరి కోరిక. తల్లి కోరిక ప్రకారమే ఆమె అంత్యక్రియలు జరిపించారు కుమార్తెలు. న్యూ ఓర్లీన్స్‌లో నివసించే మిరియం బర్మాంక్‌కు తాగడం, పార్టీల్లో ఎంజాయ్ చేయడం అంటే చాలా ఇష్టం. చనిపోయిన తర్వాత కూడా తనను అదే భంగిమలో ఖననం చేయాలని ఆమె కోరుకునేది. ఆమె చివరికోరిక ప్రకారం, బర్మాంక్ మృతదేహం చేతిలో బీరుసీసా, సిగరెట్ పెట్టి ఆ సమాధిని పబ్‌లాగా నిర్మించి అందులోనే అంత్యక్రియలు కానిచ్చేశారు.

అల్పాహార థీమ్ నేపథ్యంలో అంత్యక్రియలను నిర్వహించారు మరో వ్యక్తికి. బేసలూ కుటుంబానికి చెందిన ఓ వ్యక్తికి అల్పాహారం అంటే విపరీతమైన ఇష్టం. అందుకే అతడికి ఇష్టమైన అల్పాహారం డిజైన్లతో కూడిన దుస్తులతో అతడి భౌతిక కాయాన్ని అలంకరించి డల్లాస్‌లోని గోల్డెన్ గేట్ శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. అంతేకాదు, అంత్యక్రియలకు హాజరైన వారంతా అలాంటి దుస్తులనే ధరించారు.

### బాక్సర్ భంగిమలో...

కొందరికి కొన్ని జీవిత ఆశయాలుంటాయి. పాడుతూ చనిపోవాలనీ, నాట్యం చేస్తూ చనిపోవాలనీ, రచనలు చేస్తూ చనిపోవాలనీ కోరుకుంటారు. బాక్సింగ్ క్రీడాకారుడు క్రిస్టోఫర్ రివేరా అమోరా అలాంటి కోరికే కోరుకున్నాడు. బాక్సింగ్ అంటే అతనికి ప్రాణం. చనిపోయిన తర్వాత బాక్సర్ దుస్తుల్లో అదే భంగిమలో తనను ఖననం చేయాలని తల్లిని కోరాడు. అతని కోరిక ప్రకారం డల్లాస్‌లోని గోల్డెన్ గేట్ స్మశానవాటికలో బాక్సింగ్ రింగ్ ఏర్పాటు చేసి ఆ రింగ్‌లోనే అతని అంత్యక్రియలను జరిపించేశారు. చేతికి గ్లవుస్‌లు తొడిగి, బాక్సింగ్ రింగులో ఎలా నిలబడతారో అదే భంగిమలో అమోరాను నిలబెట్టి మరీ ఖననం జరిపించారట.

### కారుతో పాటే ఖననం

వచ్చేటప్పుడు మనం వెంట ఏదీ తీసుకురాలేదనీ, పోయేటప్పుడు కూడా వెంట ఏదీ రాదనీ మనకు తెలుసు. కానీ కొందరు మాత్రం పోయేటప్పుడు తమకు ఇష్టమైనవాటిని తమవెంటే పంపించమని బతికుండగానే ఆజ్ఞాపిస్తున్నారు!

ఎవరైనా చనిపోతే వారికి ఇష్టమైన, వారు ఉపయోగించిన వస్తువుల్ని కూడా సమాధిలో ఉంచడం ఈజిప్టు నాగరికత కాలం నుండీ ఉన్న సంప్రదాయమే. సరిగ్గా అదే కోరుకున్నాడో వ్యక్తి. కారు డ్రైవింగ్ అంటే అతడికి చచ్చేంత ఇష్టం. చనిపోయిన తర్వాత కూడా ఆ ఇష్టాన్ని కొనసాగించాలనుకున్నాడు ఆ కారు డ్రైవర్. తన శవాన్ని తనకిష్టమైన కారులోనే పెట్టి ఖననం చేయమని చివరికోరిక కోరాడట. ఇంకేముంది 71 యేళ్ళ ఆ వృద్ధుడి కోరిక ప్రకారమే అతని కుటుంబ సభ్యులు కారుతో సహా అతన్ని ఖననం చేశారు. 1994లో ఈ సంఘటన జరిగింది.

### నిలబడి అంత్యక్రియలు

'పుర్రెకో బుద్ధి జిహ్వాకో రుచి' అనేది సామెత. ఎంజెల్ పాన్ టోజా అనే యువకుడు కూడా ఆ తరహాలోనే ఆలోచించాడు. ఇరవై నాలుగేళ్ళ వయసులో అనుకోని కారణాల వల్ల మరణించాడు టోజా. నిలబెట్టి అంత్యక్రియలు జరిపించుకోవాలనేది ఆ యువకుని కోరిక. అతని తల్లి, ఇతర కుటుంబ సభ్యులంతా ఆ ప్రకారమే అతన్ని నిలబెట్టి సమాధి చేశారు.

- సంతోషలక్ష్మి దహగాం




**రెండు పక్షాలుగా విడిపోయి విపక్షం ఏంచేసినా విమర్శిస్తూ, స్వపక్షం ఏంచేసినా సమర్థించడం మనుషుల్లో సర్వసాధారణం. కానీ ఏ కుటుంబమైనా, సమాజమైనా ప్రగతిపథంలో నడవాలంటే ప్రతి అంశాన్నీ సంపూర్ణంగా అవగాహన చేసుకోవాలి. ఎదుటివారి అభిప్రాయానికి విలువనివ్వాలి. తార్కికంగా విశ్లేషించాలి.**

**చదువైపోగానే అమెరికా వెళ్లిపోయి, ఆ తర్వాత అక్కడే స్థిరపడిపోవడం వల్ల నేనిలా అనుకుంటున్నానని మావాళ్లే కొందరంటారు. నేనూ ఔననుకున్నాను కానీ చాలా కుటుంబాల్లో అత్తాకోడళ్ల మధ్య వచ్చే సమస్యలకు పరిష్కారం, ఈ నా ఆలోచనలోనే ఉందని ఇటీవలే నాకు అనుభవమైంది.**

నిజానికి అత్తాకోడళ్ల సమస్యల గురించి వినడమే తప్ప ఈ మధ్య దాకా స్వానుభవం లేదు నాకు. నా పెళ్లయ్యాక నేను అత్తగారితో కలిసున్నది అంతంతమాత్రం. మా అబ్బాయి పెళ్లయ్యాక నేను కోడలితో కలిసున్నదీ అంతంతమాత్రం. నా జీవితం నాకుంది. అది చాలా బాగుంది. ఆ పరిధి దాటి వెళ్లను నేను. నా పిల్లలకు పెళ్ళిళ్ళయ్యాక వాళ్లు నా పరిధి దాటి వెళ్లినట్లే భావించి వాళ్లతో అంటీముట్టనట్లుంటాను. అనవసరంగా వాళ్ల వ్యవహారాల్లో జోక్యం చేసుకోను. అందుకేనేమో నాకు తెలిసి నా గురించి నా అత్త కానీ, కోడలు కానీ ఎక్కడా నోరు జారిన సందర్భాలు లేవు.

అందుకే సుమిత్ర కోడలు అన్న మాటలు నాకు ఆశ్చర్యం కలిగించాయి. అసలేం జరిగిందంటే..

అమెరికా పౌరసత్వం తీసుకున్నా, నా మూలాలు ఇండియాలోనే కదా! అడపాతడపా ఇండియా వచ్చి అయినవాళ్లతో గడిపి వెడుతూంటాను. ఉన్న ఆ కాసిని రోజుల్లోనూ ఎన్నో చేదు అనుభవాలు నాకు. కారణం నావాళ్లు ప్రతీ చిన్న విషయానికీ స్వపక్షం, విపక్షంగా విడిపోవడం. అది అభిప్రాయాలకే పరిమితమైతే ఫరవాలేదు. సమాజంలో వినాశకతత్వానికి దోహదమౌతోందని నా బాధ. కానీ నావాళ్లు, నా దేశం అన్న భ్రమలో వాటిని భరించడం అలవాటు చేసుకున్నాను. సుమిత్ర విషయంలో తప్ప..

సుమిత్ర నా మేనత్త కూతురు. వయసులో నాకంటే పదిగంటలు పెద్దది. ఉద్యోగరీత్యా మామయ్యకు తరుచూ బదిలీలుండేవి. అందుకని దాని చదువు చిన్నప్పట్నించీ మా ఇంట్లోనే.

ఇంటర్ దాకా ఇద్దరం కలిసి చదివాం. చదువులో తనే నాకంటే ముందుండేది. దాన్ని మించాలన్న పట్టుదలతో బాగా కష్టపడి చదివేదాన్ని. దాన్ని మించడం నావల్లనయ్యేది కాదు కానీ, నాకూ మంచి మార్కులు వచ్చేవి. అలా సుమిత్ర నా ప్రగతికి కొంత కారణమయింది.

ఇంటర్ అవగానే పెద్దలు సుమిత్రకు పెళ్లి చేసేశారు. నేను పై చదువులు చదివి అమెరికా వెళ్లేసరికి దానికో కొడుకూ, కూతురూ కూడా. "ఇంకా చదువుకోవాల్సిన వయసులో పెళ్లికి తోడు, ఈ పిల్లలు కూడా ఏమిటే" అని సుమిత్ర దగ్గర బాధపడ్డానోసారి.

మనసులో ఏముందో కాని, "నీ చదువు క్లాస్ రూమ్‌లో, నా చదువు జీవితంలో" అని నవ్వేసిందది.

క్లాస్‌రూం చదువుకంటే జీవితంలో చదువే గొప్పదంటారు చాలా మంది. కానీ ఆ గొప్పతనం చెప్పుకుందుకే తప్ప జీవితంలో ఎదగడానికి పనికిరాదని నేననుకుంటాను. అయినా సుమిత్రతో వాదించలేదు. "పోనీలే, పరిస్థితులకు అనుగుణంగా సరిపెట్టుకుని సర్దుకుపోతోంది. ఏ కాంప్లెక్సూ లేకుండా సంతోషంగా ఉంది" అని మనసులో తృప్తిపడి ఊరుకున్నాను.

తర్వాత నాకూ పెళ్లయింది. గ్లోబలైజేషన్ వచ్చింది. అంతే మధ్యతరగతి రూపురేఖలు మారిపోవడం మొదలైంది. ఎవరి జీవితాలు వాళ్లవయ్యాయి. భౌగోళికంగా పెరిగిన దూరంతో పాటు, క్రమంగా నాకూ, సుమిత్రకీ మధ్య మాటలూ తగ్గిపోయాయి. అలాగని మా మధ్య పొరపొచ్చాలేం లేవు. చాలా మందికి తోడబుట్టినవారు, కన్నవారితోనే సంబంధ బాంధవ్యాలు తగ్గి

పోతున్న రోజులివి మరి.

కాలం పరుగెడుతోంది. మా పిల్లలు పెద్ద వాళ్లయ్యారు. వాళ్లకి పెళ్ళిళ్ళు కూడా అయ్యాయి.

సుమిత్ర కొడుకూ కోడలూ, కూతురూ అల్లుడూ కూడా అమెరికా చేరుకున్నారు. కొడుకు పిల్లల సంరక్షణకని సుమిత్ర రెండుసార్లు అమెరికా వచ్చి వెళ్లింది. అలా మమ్మల్ని కలుసుకున్నప్పుడు నాకు సుమిత్ర పిల్లలతో పరిచయమైంది. అది ఇండియాకి తిరిగి వెళ్లిపోయినా, దాని పిల్లలతో ఆ పరిచయం కొనసాగింది. ముఖ్యంగా మాక్కాస్త దగ్గర్లో ఉన్న సుమిత్ర కొడుకూ, కోడలితో ఆ పరిచయం కాస్త గాఢం కూడా అయింది.

సుమిత్ర కోడలు నాకు నచ్చింది. ఆ అమ్మాయిది నేటికి తగ్గ ఆధునిక దృక్పథం. సుమిత్ర ప్రసక్తి వచ్చినప్పుడు ఆమె నాతో, “అత్తయ్య చాలా మంచివారు. కానీ అన్నీ పాతకాలపు ఆలోచనలు. ఈ రోజుల్లో ఇల్లెలా నడపాలో, పిల్లలనెలా పెంచాలో బొత్తిగా తెలియదు. అట్టే చదువుకోకపోవడం వల్లనేమో, లోకజ్ఞానం అబ్బలేదు. లేకపోతే తనూ, మా అమ్మలా నాకెంతో ఉపయోగపడేవారు” అంది.

అప్పుడు నాకు ఆశ్చర్యం, బాధ రెండూ కలిగాయి.

చిన్నప్పుడు సుమిత్ర నేను అసూయ పడేటంత తెలివైనది కదా, ఆ తెలివంతా ఏమయిపోయిందని ఆశ్చర్యం!

చదువుకోవాల్సిన వయసులో పెళ్లి చేసుకుని, పిల్లల్ని కని, ఆ తర్వాత చదువు గురించి పూర్తిగా మరిచిపోయి, ఇప్పుడిలాగై పోయిందా అని నా మనసులో బాధ.

సుమిత్రని కలుసుకోవాలి. మారుతున్న కాలంతో పాటు మనమూ ఎందుకు మారాలో, ఎలా మారాలో చెప్పడానికి చిన్న క్లాసు తీసుకోవాలి. అందువల్ల ప్రయోజనముంటుందా అన్న అనుమానం నాకు లేదు. ఏం చెప్పినా వెంటనే ఆకళింపు చేసుకోగల సత్తా దానికున్నదని నాకు తెలుసు.

అందుకే ఈసారి ఇండియా ట్రిప్పులో కనీసం ఓ వారం రోజులు సుమిత్రతో గడపాలనుకున్నాను.

అనుకున్నట్లే ఇండియా వచ్చినప్పుడు ముందుగానే చెప్పి సుమిత్ర ఇంటికి వెళ్లాను.

నన్ను చూస్తూనే సుమిత్ర ముఖం వెలిగిపోయింది.

సుమిత్ర భర్త ఈశ్వర్ నాతో, “ఈమధ్య కాలంలో మీ వదినలో ఇంత ఉత్సాహం చూడలేదు. నువ్వు వారం రోజులు తనతో గడుపుతావని తెగసంబరపడిపోతోంది” అని తనూ సంబరపడ్డాడు.

వాళ్ల ఇల్లు తీర్చిదిద్దినట్లుంది. వాళ్ల అన్యోన్యతకు మారుపేరులా ఉన్నారు. ఇక ఆతిథ్యంలో సుమిత్ర అన్నపూర్ణే. ఆ పైన మా ఇద్దరికీ చిన్ననాటి ముచ్చట్లు ఎన్నో. పంచుకోవడంలో సుమిత్ర వాటిని రసవత్తరం చేసిన విధానం అనితర సాధ్యం, అనుభవైకవేద్యం.

మొదటి రోజు రాత్రి నాకు టైమే తెలియలేదు. ఉన్నట్లుండి, సుమిత్రే “ టైం పన్నెండయిందే, ఈ రోజుకిక తెరదించేద్దాం” అంది.

“అదేమిటే, నాకోసం ఒక్క రాత్రికే అన్నయ్యను వదిలి పడుకోలేవా?” అన్నాను చిలిపిగా.

## పరిణీతి దాదాపు ఖాయమైనట్లే!

బాలీవుడ్ హీరోయిన్ పరిణీతి చోప్రాను టాలీవుడ్‌కి తీసుకురావడానికి గతంలో చాలా మంది చాలా చాలా ప్రయత్నించారు. కానీ అవేవీ సక్సెస్ కాలేదు. అయితే ఇప్పుడు పరిణీతి టాలీవుడ్‌లో నటించే అవకాశాలు చాలా చాలా కనిపిస్తున్నాయి. ‘బ్రహ్మోత్సవం’ తరువాత మహేష్‌బాబు నటించే సినిమాలో పరిణీతి దాదాపు ఓకే అయిందని అంటున్నారు. ఇప్పటికే మహేష్ పక్కన దక్షిణాది హీరోయిన్లు దాదాపు అందరూ నటించేశారు.

ఈ సారి కొత్త హీరోయిన్ అయితే బాగుంటుందన్న ఉద్దేశంతో ఆ చిత్ర దర్శకనిర్మాతలు పరిణీతిని కలిశారట! వారి ప్రపోజల్‌కి పరిణీతి ఓకే అందట! పరిణీతితో డిస్కషన్స్ జరుగుతున్నాయనీ, పూర్తి వివరాలు త్వరలోనే తెలియజేస్తామనీ అంటున్నారు దర్శకనిర్మాతలు.

సుమిత్ర నవ్వి “నువ్వేమైనా అనుకో, వచ్చి మమ్మల్ని విడదీశావన్న నిష్ఠూరం నీకు రానివ్వను. నువ్వు మళ్లీ మళ్లీ మా ఇంటికొస్తూ ఇంతకంటే ఎక్కువ రోజులుండాలి మరి” అని నన్ను ఒంటరిగా వదిలి భర్త పక్కలోకి వెళ్లిపోయింది.

దాని లౌక్యానికి ముచ్చటేసింది. ఆ ఇల్లొక ఆలయంలా, సుమిత్ర ఆ ఇంట్లో వెలిసిన దేవతలా అనిపించింది.

“నీ ఇంట్లోనే కాదు, నీ కోడలింట్లోనూ నువ్వలాగే దేవతవి అనిపించుకోవాలి. ఒకటి రెండు రోజుల్లో నీకు చిన్న క్లాసు తీసుకుంటాగా” అనుకున్నాను మనసులో.

కబుర్లలో తెలియలేదు కానీ, సుమిత్ర వెళ్లగానే కళ్లు మండుతున్నాయి. ఐతే వెంటనే నిద్ర పట్టలేదు. ఆలస్యంగా పడుకున్నాను కాబట్టి మర్నాడు ఉదయం బాగా ఆలస్యంగా నిద్రలేవాలనుకున్నాను.

కానీ వాళ్ల కాలింగ్‌బెల్‌ది సమర శంఖారావం. దాంతో మర్నాడు ఏడింటికే మెలుకువొచ్చేసింది.

మండుతున్న కళ్లు తెరవకుండా, అలాగే మంచం మీద కళ్లు మూసుకుని పడుకున్నాను కానీ - ప్రతి ఐదు, పదినిమిషాలకొకసారి చొప్పున కాలింగ్‌బెల్ అలా మోగుతూనే ఉంది.

నిద్ర కోసం నేను చేసిన వన్నీ వృథా ప్రయత్నాలే అయ్యాయి. ఇక లాభం లేదని లేచి గదిలోంచి బయటికి వచ్చాను.

డ్రాయింగ్ రూంలో నిలబడి ఎవరితోనో మాట్లాడుతోంది సుమిత్ర. అక్కడే సోఫాలో కూర్చుని దినపత్రిక చూస్తున్న ఈశ్వర్ నన్ను చూసి లేచి దగ్గరకొచ్చి జాలిగా నవ్వి, “అనుకున్నాను, ఈ కాలింగ్ బెల్ నిద్ర పట్టనివ్వదని, కానీ ఏం చేస్తాం - ఈ చుట్టుపక్కల వాళ్లందరికీ మీ వదిన కోడీ, కుంపటీనూ” అన్నాడు.

ఆ మాటల అర్థం తర్వాత తెలిసింది.

నేను బ్రష్ చేసుకొచ్చే సరికి, సుమిత్ర ఫలహారం ఏర్పాట్లకని వంటింట్లో ఉంది. పలకరిద్దామని వంటింట్లోకి వెళ్లబోతుంటే వీధి గుమ్మంలోంచీ ‘పిన్నీ’ అన్న పిలుపు వినిపించింది.

ఎవరా అని అటు చూస్తే - ఒకామె చకచకా లోపలికొచ్చింది. చంకలో రెండేళ్ల పిల్లాడున్నాడు.

పలకరిద్దామనుకున్నాను. ఆమెకూడా, ఈవిడెవరూ అన్నట్లు నాకేసి ఓ చూపు చూసింది. కానీ ఆగలేదు. నన్నేమాత్రం పట్టించుకోకుండా, నా పక్కనుంచే తిన్నగా వంటింట్లోకి వెళ్లిపోయింది.

అర్థమయింది. ఇప్పుడు సుమిత్ర వంటింట్లో ఉందని ఈమెకు తెలుసు. అంటే సుమిత్రే కాదు, సుమిత్ర టైం టేబుల్ కూడా ఈమెకు బాగా తెలిసుండాలి.

ఎందుకొచ్చిందో, ఏం మాట్లాడుతుందో అన్న కుతూహలంతో నేనామెని అనుసరించి వంటింట్లోకి వెళ్లాను.

ఆమె లోపలకెళ్లి ఏ ఉపోద్ఘాతం లేకుండా, “పిన్నీ, మా బుజ్జిగాడికి అన్నం అరుగుతున్నట్లు లేదు. అక్కడికీ అన్నం మిక్సీలో గ్రైండ్ చేసి పెడుతున్నాను” అంది సుమిత్రతో.

విద్యార్థి వేయబోయే ప్రశ్నకు సిద్ధంగా ఉన్న

టీచర్లా ముఖం పెట్టింది సుమిత్ర. "అరగడం లేదని ఎలా తెలిసింది నీకు రాధా?" అంది.

రాధ ఏదో చెప్పింది. సుమిత్ర ఇంకేదో అడిగింది. అలా వాళ్లిద్దరి మధ్యా కాసేపు ప్రశ్నోత్తర సంవాదం జరిగింది. అమెరికాలో ప్రొఫెషనల్ డాక్టర్లు కూడా విజిటర్సుతో మాట్లాడ్డంలో అంతటి నేర్పు ప్రదర్శించలేరనిపించింది. అప్పుడు పిల్లల పెంపకం గురించి చాలా కొత్త విషయాలు తెలిశాయి.

ఆసక్తికరంగా వింటున్నాను. చివరికి సుమిత్ర, "అన్నం మెత్తగా వండితే చాలు. గ్రైండింగ్ చేయాల్సిన అవసరం లేదు. వేయించిన వాములో ఉప్పు వేసి నూరి మొదటి ముద్దలో ఆ పొడి వేసి కొద్దిగా నెయ్యి వేసి కలిపి పెట్టు. బుజ్జిగాడికి అజీర్ణమనేది ఉండదు" అని సలహా ఇచ్చింది.

సుమిత్ర చెప్పింది శ్రద్ధగా విని, "నువ్వు చెప్పినట్లే వాము పొడి చేస్తాను. కానీ మా బుజ్జిగాడికి గ్రైండ్ చెయ్యని అన్నం తినడం ఇంకా చేతకాదు పిన్నీ" అంది రాధ.

సుమిత్ర నవ్వి, 'ఇది చాలా బాగుంది. వాడు జీవితాంతం ఇలాగే అన్నం గ్రైండ్ చేసుకుని తినాలంటావా ఏంటి?" అంది.

"అలా ఎందుకంటాను పిన్నీ! ఇప్పటికింకా రాదంటున్నానంతే!" అంది.

"అంటే, ఎప్పటికో అప్పటికి నేర్చుకోవాలి కదా! వాడు నేర్చుకోవాలంటే నువ్వే నేర్పాలి కదా! అది ఈరోజే మొదలెట్టు" అంది సుమిత్ర మళ్లీ నవ్వి.

"లాభం లేదు పిన్నీ! చాలా ప్రయత్నాలు చేశాను. కలిపిన అన్నమయితే, వాడు నోట్లో పెట్టగానే తుపుక్కున ఉమ్మేసి, పైగా అదేదో ఘనకార్యం చేసినట్లు భలే నవ్వుతున్నాడు కూడా" అంది రాధ దిగాలుగా.

"అంటే నువ్వు కలపడంలోనే ఏదో తేడా ఉండి ఉంటుంది. నేను కలుపుతానుండు. ఎందుకు తినడో చూద్దాం" అంటూ సుమిత్ర అప్పటికప్పుడు వేరే కుక్కర్లో మెత్తగా అన్నం వండింది.

నీటి ఏనుగు తన నోటిని నాలుగు అడుగుల పిల్లాడు పట్టేంత వెడల్పున తెరవగలదు.

కుక్కరు మూత బయటకొచ్చాక ఇంట్లో సిద్ధంగా ఉన్న వాము పొడి తీసింది. ఇంత పొడీ, ఇంత నెయ్యీ వేసి కలిపి ముద్దలు చేసింది.

రాధ కొడుక్కి ఆ ముద్దలు తినిపించబోతే వాడు తుపుక్కున ఉమ్మేసి కిసుక్కున నవ్వాడు. వాడి చేష్ట ఎంత ముద్దొచ్చిదంటే, వాడు మళ్లీ మళ్లీ అలాగే చేస్తే చూడాలని అనిపించింది. వాడికీ అలా చెయ్యాలనుందేమో, ఇంకో ముద్ద పెట్టమన్నట్లుగా చిలిపిగా తల్లిని చూస్తున్నాడు.

"చూశావా పిన్నీ, ఇదీ వరస" అంది రాధ.

"పిల్లలకిది ఆటల వయసు. నువ్వు పెట్టడం, వాడు ఉమ్మేయడం ఇదంతా వాడికో ఆటలా ఉంది. నువ్వు వాణ్ణి కాస్త మరిపించాలి. ఎలాగో నేను చూపిస్తానుండు" అంటూ సుమిత్ర బుజ్జిగాణ్ణెత్తుకుంది. అవీ ఇవీ చూపిస్తూ కబుర్లలో పెట్టి వాడికి తెలియకుండానే గోరుముద్దలు పెట్టింది. రెండు మూడు ముద్దలు తిన్నాక రుచి

**జీవిత పాఠశాలను మించిన చదువు లేదంటారు. కానీ అది మాటలకే తప్ప కార్యాచరణలో ఉపయోగపడేదికాదని ఆమెకు తెలుసు. అందుకే ఎదుగూబొదుగూ లేకుండా ఉండిపోయిన సుమిత్రకు ఈ సారి గట్టి క్లాసు తీసుకోవాలనీ, ఆమె మానసిక స్థాయిని పెంపొందించాలనీ గట్టిగా నిర్ణయించుకుందామె. ఆమెకు ఏ విషయంలో క్లాసు తీసుకుంది? ఏం నేర్పింది?**

మరిగినట్లున్నాడు అడిగి మరీ తినడం మొదలెట్టాడు వాడు. సుమిత్ర కలిపిన ముద్దలన్నీ అయిపోయాయి.

"అయ్యో! ముందే మరికాస్త కలపాల్సింది" అని నొచ్చుకుంది సుమిత్ర.

రాధ బుజ్జిగాణ్ణి సుమిత్ర నుంచి తీసుకుని, "తెలిసిందిగా, ఇక నేనే చూసుకుంటాను పిన్నీ! ఇలా చెప్పేవాళ్లుంటే నాకు గ్రైండర్ పని ఎప్పుడో తప్పేది." అని ఆనందంగా వెళ్లిపోయింది.

"ఈరోజుల్లో చాలా మంది తల్లులు పుస్తకాలు చదివి పిల్లల పెంపకం నేర్చుకుంటున్నారు. మనమేదైనా చెప్పినా, పుస్తకాల్లో రాసిందానికి భిన్నంగా ఉంటే ఒప్పుకోరు. మనం మరీ నొక్కిస్తే మొహమాటానికి -" మీరు చెప్పినట్లే చేశాం, ఫలితం లేదు" అని అబద్ధంతో తప్పించుకుంటారు. వాళ్లకి మనం ప్రాక్టికల్‌గా డిమాన్‌స్ట్రేట్ చేసి చూపించాలి" అంది సుమిత్ర.

ఏదో అందామనుకున్నాను కానీ ఆ తర్వాత మరొకామె వచ్చింది.

అలా వరుసగా వరుసలు కలుపుతూ చాలా మంది వచ్చారు. కొందరికామె పిన్ని. కొందరికి అత్త. కొందరికి వదిన. కొందరికి అక్క.

ఆరోగ్య సూత్రాల్నించి, వంటల్నించి, సంప్రదాయాల్నించి, షాపింగ్‌నుంచి, ఫ్యాషన్ టిప్స్ దాకా సలహాలు సంప్రదింపుల కోసం ఎందరో వచ్చి తృప్తిగా తిరిగి వెడుతున్నారు,

సుమిత్ర ఎదుటి వాళ్లు చెప్పేది శ్రద్ధగా వింటోంది. వాళ్లు వితండవాదం చేసినా ఓపికగా సమాధానాలిస్తోంది. తను చెప్పింది చేసి చూపిస్తోంది. వాళ్ల మనసులు గెల్చుకుంటోంది. ఇంటికొచ్చిన వాళ్లని ఆదరిస్తూనే తన ఇంటిపనులు కూడా చేసుకుపోతోంది.

నేను ఆశ్చర్యం పట్టలేకపోయాను.

పెద్ద చదువులు చదివానన్న మాటే కానీ, అమెరికాలాంటి అత్యాధునిక దేశంలో ఉన్నానన్న మాటే కానీ, సుమిత్ర జ్ఞానపరిజ్ఞానాలకు నేను దీటు రాగలనా అనిపించింది. ఆమెకు ఏదో చెబుదామని వచ్చినదాన్ని. ఆమె ఇతరులకు చెప్పేది వింటూ నాకు తెలియకుండానే మూడు రోజులు గడిపేశాను.

అప్పటికి నాకు అర్థమైపోయింది. ఈ సుమిత్ర అసాధారణ వ్యక్తి. చిన్నప్పుడు నాకు తెలిసిన కంటే ఇంకా ఇంకా చాలా చాలా తెలివైనది.

సుమిత్ర కోడలి మాట విని, సుమిత్రకు క్లాసు తీసుకోవాలనుకున్నాను. సుమిత్రని చూశాక నేనిప్పుడు క్లాసు తీసుకోవాల్సింది ఆమె కోడలికే కానీ ఆమెకి కాదనిపించింది.

నిజానికి అలాగని మొదటిరోజునే అనిపించింది. అయినా తొందరపడలేదు. ఎందుకైనా మంచిదని మరి కొన్నాళ్లు అబ్జర్వేషన్లో పెట్టాలని ఆగాను. కానీ నాలుగో రోజున ఇక ఆగలేక, 'సుమీ! హేట్సాఫ్ టు యూ! నీ జ్ఞానం, విజ్ఞానం, పరిజ్ఞానం, లోకజ్ఞానం, వివేకం, విచక్షణ నాకాశ్చర్యం కలిగిస్తున్నాయి. ఆపైన నీ అవగాహన, ఆత్మవిశ్వాసం, సహనం అనితరసాధ్యం అనిపిస్తోంది. నువ్వు నువ్వేనా అని నమ్మలేకపోతున్నాను" అన్నాను.

సుమిత్ర నవ్వి, "ఇంటర్ దాకా చదివాను. నా సబ్జెక్టు కూడా సైన్సు. ఆసక్తి ఉండాలి కానీ, చదువుకి క్లాసురూమే కావాలా? జీవితమే చదువు అనుకుంటే శాస్త్రీయ దృక్పథం అసాధ్యమా?" అని ఓ క్షణం ఆగి, "నిన్నో మాటడగనా?" అంది.

"అడుగు" అన్నాను.

"ఇంటర్‌తో చదువాపేశాను నేను. ఇంజనీరింగు పూర్తి చేసి అమెరికా వెళ్లావు నువ్వు. నీతో పోల్చుకుని చిన్నతనం ఫీలౌతానేమోనని జాలి పడి, నువ్వు నన్ను మెచ్చుకోవడం లేదు కదా!" అంది సుమిత్ర నెమ్మదిగా.

ఆమె అలా అన్నందుకు మనసు చివుక్కుమంది. "అంటే నీ తెలివి మీద నీకు నమ్మకం లేదా?" అన్నాను.

"నా తెలివి మీదే కాదు, నా మీదా నాకు చెప్పలేనంత నమ్మకముంది' అంది సుమిత్ర నిబ్బరంగా.

"అయితే నా నిజాయితీ మీద నమ్మకం లేదా?" అన్నాను నిష్ఠూరంగా,

"నిన్ను నమ్మకపోవడమా? ఇప్పుడు నా గురించి నీ అభిప్రాయం చెప్పావు కదా! అది నువ్వు నిజంగానే చెప్పి ఉంటే, నీకింకో నిజం చెబుతున్నాను విను. నేనీ రోజున ఇలా ఉండడానికి కారణం నువ్వు. ఈ నా వ్యక్తిత్వానికి క్రెడిట్ అంటూ ఉంటే అది నీది" అంది సుమిత్ర.

"ఇది మరీ బాగుంది. నీకు పెళ్లయ్యాక మన మధ్య దూరం పెరిగింది, మాటలు తగ్గిపోయాయి.'

సుమిత్ర నవ్వి, "మర్చిపోయావా? అప్పట్లో నీతో నేనేమన్నానో "నీ చదువు క్లాస్ రూంలో అయితే నా చదువు జీవితంలో" అని కదా! అనేస్తే సరిపోదుగా, ఆ తర్వాత నా జీవితమంతా ఆ మాట నిరూపించుకుందుకే కృషి చేశాను, చేస్తున్నాను" అంది.

మాటల్లో దాన్ని గెలవడం ఎప్పుడూ నావల్ల కాదు. కానీ ఇప్పుడు సుమిత్రంటే కొత్తగా పెరిగిన ఆరాధనాభావం వల్ల "ఎంత ఎదిగిపోయావే"

అన్నాను అప్రయత్నంగా.

"మరీ నన్నంతలా ఆకాశానికెత్తేయకు. ఎవరో ఏదో అడుగుతారు. నా అనుభవాన్ని బట్టి నాకు తోచింది చెబుతూంటాను వాళ్లకి. నన్ను స్వపక్షం అనుకున్న వారికి ఆ సలహా నచ్చుతుంది. నా మాటల వల్ల లాభం పొందామనుకుంటారు. మరి నన్ను విపక్షం అనుకునే వారు కూడా కొందరుంటారు కదా! వాళ్లకి నా సలహాలు నచ్చవు. నా మాటలు విని అన్ని విధాలా నష్టపోయామనే అనుకుంటారు. అనుకుని ఊరుకోరు. ఆ విషయమ్మై అందరితో అంటారు. నా మిత్రులకు కూడా నచ్చజెప్పి, వారికీ నాకూ భేదభావాలొచ్చేందుకు ప్రయత్నిస్తారు. కాబట్టి నా సలహాల గొప్పతనం - సలహాల్లో కాదు సలహాలు తీసుకున్నవారు స్వపక్షమా, విపక్షమా అన్న దానిమీద ఆధారపడి ఉంటుంది." అంది సుమిత్ర వెంటనే.

సరిగ్గా అప్పుడే సలహాకో, సంప్రదింపుకో అక్కడికొచ్చింది పక్కింటామె. మా మాటలు ఆమె విన్నట్లుంది. "అంతా విన్నాను వదినా! అతివినయం ధూర్త లక్షణమంటారు కానీ, నిన్ను చూస్తే అలా అనిపించదు. నీలో వినయం పాలు అతివినయానికి కాస్త ఎక్కువే కానీ, తక్కువ కాదు. అయినా నిన్ను మహాత్ముల కోవలో తప్ప ఇంకెక్కడా ఉంచలేం" అంది.

సుమిత్ర ఇబ్బందిగా నవ్వి, "నన్ను మరీ మహాత్ముల కోవలోకి తొయ్యడం బాగోలేదు కౌసల్యా! ఇంకో మాట చెప్పు" అంది.

అప్పుడు కౌసల్య ఆమెవైపు చూడకుండా, నావైపు తిరిగి, "చూడమ్మా! నీకు తెలియదు కాబట్టి చెబుతున్నాను. కత్తా, బద్దా అనేలాగుండేవాళ్లం నేనూ, నా కోడలూ. మా ఇద్దరికీ సఖ్యత కుదిర్చి, మా ఇంటిని స్వర్గం చేసింది సుమిత్ర! తన గురించి చెప్పడానికి మహాత్మురాలు కాక ఇంకో పదముందంటావా?" అంది.

ఆమె చెప్పిన వివరాలు చాలా ఆసక్తికరంగా ఉన్నాయి.

మన కుటుంబాల్లో అత్తాకోడళ్ల మధ్య సమస్యలు సాధారణం. వేరు కాపురాల్లో ఈ సమస్యల గురించి పెద్దగా పట్టించుకోనక్కర్లేదు. కానీ అత్తాకోడళ్లు కలిసుండాల్సొచ్చినప్పుడు ఆ సమస్యకి పరిష్కారం తప్పనిసరి.

కొడుకుమీద ఆధిపత్యం కోసం తల్లీ, మగడిమీద ఆధిపత్యం కోసం భార్యా ప్రయత్నించినప్పుడు అత్తాకోడళ్ల మధ్య వైషమ్యాలొస్తాయి.

పెళ్లయ్యాక కూతురు తనకంటే తన అత్తగారిని ఎక్కువ ఇష్టపడితే తల్లి ఓర్వలేదు. పెళ్లయ్యాక భర్త తన తల్లికంటే అత్తగారినే ఎక్కువ చూస్తే భార్య ఓర్వలేదు. అలా మొదలవుతాయి గొడవలు.

అత్తాకోడళ్లు కలిసుంటే కుటుంబంలో అంతా సుఖశాంతులతో ఉంటారు. అత్తాకోడళ్లు గొడవపడితే ఆ కుటుంబంలో అందరికీ జీవితం నరకప్రాయమవుతుంది.

"ఈ విషయం మా ఇద్దరికీ బుర్రకెక్కేలా చెప్పి, మా ఇద్దరికీ గొడవల్లేకుండా చేసిందీమె. ఇది సామాన్యమైన విషయమా?" అంది కౌసల్య.

"నీ పొగడ్తలు నాకు కొత్తేం కాదు కానీ. ఇంతకీ నాలోఏదో అతివినయం కనిపించిందన్నావ్! అదేమిటో చెప్పు, తెలుసుకుంటాను" అంది సుమిత్ర.

"అతి వినయం కాకపోతే, నీ సలహా నచ్చని వాళ్లని ఒక్కరంటే ఒక్కర్ని చూపించు' అందామె.

"అత్తయ్య చాలా మంచివారు. కానీ అన్నీ పాత కాలపు ఆలోచనలు. ఈ రోజుల్లో ఇల్లెలా నడపాలో పిల్లలనెలా పెంచాలో బొత్తిగా తెలియదు. అట్టే చదువుకోకపోవడంవల్లనేమో, లోకజ్ఞానం అబ్బలేదు. లేకపోతే తనూ మా అమ్మలా నాకెంతో ఉపయోగపడే వారు" అన్న సుమిత్ర కోడలి మాటలు నా చెవుల్లో ప్రతిధ్వనించాయి.

సుమిత్ర కోడలుకీ అభిప్రాయం కలిగిందంటే కారణమేమిటి?

కోడలు మీద తల్లి ప్రభావమా? లేక కోడలు అత్తని విపక్షంగా భావించడం వల్ల ఏర్పడిందా? లేక అత్త కోడల్ని విపక్షంగా భావించడం వల్ల ఆమెకి సరైన సలహాలివ్వలేదా? లేక తామెలాగూ కలిసుండడం లేదు కదా అని సుమిత్ర ఉపేక్షించిందా?

సుమిత్ర, కోడలు - వీరిద్దరిలో ఎవరు నాకు స్వపక్షమో అన్నదానిమీద - ఈ నా సందేహానికి సమాధానం ఆధారపడిందని నాకు తెలుసు. అందుకే ఈ విషయమ్మై లోతుగా ఆలోచించలేదు.

అయితే ఎవరు ఎవరికి స్వపక్షం, విపక్షం అవుతారన్నది వారి వారి చేతల్లో కాక, మనసుల్లో ఉంది. స్వపక్ష విపక్షాలనేవి మనసు మనలో సృష్టించిన భ్రమ. దాన్నుంచి బయటపడితేనే ఏ కుటుంబంలోనైనా శాంతి, ప్రశాంతి!

ఇదీ నాలో ఇప్పుడేర్పడిన కచ్చితమైన అభిప్రాయం.

ప్రతి అంశాన్ని అవగాహనతో తార్కికంగా ఏకపక్షమ్మై విశ్లేషించినప్పుడే ఏ కుటుంబమ్మైనా సమాజమ్మైనా ప్రగతిపథంలో వెడుతుందని అమెరికాలో తెలుసుకున్నాను.

మరి ఇండియాలో..?

సెల్: 98856 20065

## ఐశ్వర్య కాలికి గాయం!

ఐష్‌కి సంబంధించి ఏ చిన్న వార్త వచ్చినా అది సెన్సేషనే అవుతుంది. అలాంటిది షూటింగ్‌లో ఆమె కాలికి గాయం అయితే వార్త కాకుండా ఎలా ఉంటుంది? కచ్చితంగా సెన్సేషనల్ న్యూసే అవుతుంది. సరిగ్గా ఇదే జరిగింది. అయితే గాయం పెద్దది కాకపోవడంతో ఐష్ యథావిధిగా షూటింగ్ పూర్తి చేసేసిందట! ఇంతకీ అసలు జరిగిందేమిటంటే....ఐష్ తాజా సినిమాలో ఓ గల్లీలో పరిగెత్తే సన్నివేశాన్ని చిత్రీకరిస్తున్నారు. కొత్త చెప్పులతో పరిగెత్తడంతో అవి స్లిప్ అయి కాలికి గాయం అయిందట! కావాలంటే షూటింగ్ క్యాన్సిల్ చేద్దామని డైరెక్టర్ చెప్పినా ఐష్ వినలేదట! కాలు నొప్పి పెడుతున్నా, ఆ బాధ ముఖంలో కనిపించకుండా షూటింగ్ పూర్తి చేసేసిందట!

# షార్ట్‌కట్ దారి

**'మా అమ్మాయి కనబడటం లేదు. సెల్‌ఫోన్ నాట్ రీచబుల్ అని వస్తోంది. పోలీసులకు ఫిర్యాదుచేశాం. పరిశోధిస్తున్నారు. కానీ ఇంత వరకు ఎలాంటి కబురూ లేదు. అందుకని మీ దగ్గరకు వచ్చాను. మీరే మా అమ్మాయి జాడ కనుక్కోవాలి' డిటెక్టివ్ శరత్‌తో చెప్పాడు రాఘవరావు.**

'అమ్మాయి పేరేమిటి?'

'స్వాతి' డిగ్రీ ఫైనలియర్ చదువుతోంది. పరీక్షల ప్రిపరేషన్ కోసం ఫ్రెండ్ ఇంటికి వెళ్తానని బయలుదేరింది. రాత్రి ఆలస్యమవుతుంటే ఫోను చేశాం. ఫ్రెండ్ ఇంటికి చేరలేదు. ఫోన్ స్విచ్ఛాఫ్ వస్తోంది. ఆ తరువాత నాట్ రీచబుల్. ఏమైందో తెలియటం లేదు' కన్నీరు కారుతుండగా చెప్పాడు రాఘవరావు.

అసిస్టెంట్ రాము వైపు చూశాడు శరత్. రాము తల ఊపి, బయటకు వెళ్లాడు. కాసేపటికి రాఘవరావు తేరుకున్నాడు.

'మా అమ్మాయి బుద్ధిమంతురాలు. బ్రిలియంట్ స్టూడెంట్. పెద్దపెద్ద చదువులు చదవాలన్న ఆశ ఉంది' ఇంకా ఏదోచెప్పబోయిన ఆయన గొంతు గద్గదికమవటంతో ఆగిపోయారు.

ఇంతలో రాము ఫైలు తెచ్చి శరత్‌కి అందించాడు.

శరత్ ఫైలు చదివాడు. తలెత్తి రాఘవరావు వైపు చూశాడు.

'నేను కేసు టేకప్ చేస్తాను' అన్నాడు.

ఆయన వెళ్లిన తరువాత రాముతో చెప్పాడు.

'రాము. అమ్మాయి ఫోన్‌కాల్ రికార్డులు సేకరించు, ఆమె ఫ్రెండ్స్‌ని ప్రశ్నించు'. తల ఊపి వెళ్లిపోయాడు రాము. రాము వెళ్లిన తరువాత ఫైలు మరోసారి చదివాడు. ఆరోజు ఇంట్లోంచి పొద్దున్నే బయలుదేరింది స్వాతి. వాళ్ల ఫ్రెండ్ ఇంటికి గంట ప్రయాణం. ఆమె ఇంటి దగ్గర నుండి డైరెక్ట్ బస్ ఉందిగానీ అమ్మాయి స్నేహితురాలి ఇంటికి చేరుకోలేదు. ఏమైందో తెలియదు. అమ్మాయికి లవ్ ఎఫైర్లు ఏమైనా ఉన్నాయేమోనని పరిశోధించారు పోలీసులు. అలాంటివేవీ లేవు.

ఆలోచిస్తూ కూచున్నాడు శరత్ కాస్సేపు. తరువాత అమ్మాయి ఫోటో జేబులో వేసుకుని బయలుదేరాడు.

•••

'ఈ అమ్మాయి రోజూ నా బస్సులోనే ఎక్కుతుంది. నన్ను చూసి నవ్వేది' చెప్పాడు బస్ డ్రైవర్.

'అమ్మాయి పేరు స్వాతి అనుకుంటాను. పాస్ మీద చూశాను. చాలామంచి అమ్మాయి. ఈ మధ్య రావటం లేదు' అన్నాడు కండక్టర్.

'బస్సులో అమ్మాయి ఒంటరిగా కూర్చునేదా? ఫ్రెండ్స్ ఎవరయినా ఉండే వారా?'.

'తన క్లాస్‌మేట్స్ ఉండేవారు. కాలేజీ పిల్లలంటే గోలగోల కదా'.

'బాయ్ ఫ్రెండ్స్ ఎవరయినా...?' అడిగాడు శరత్.

కండక్టర్ తల అడ్డంగా ఊపాడు. 'లేదండి. బస్సులో నేను చూసినంతవరకూ ఆ విధంగా ఎవరూ లేరు..'

'రిటన్‌లో కూడా మీ బస్సే ఎక్కేదా?

'మధ్యాహ్నం రెండుకల్లా మా డ్యూటీ అయిపోతుందండీ'.

'అమ్మాయిని చూసిన గుర్తుంది కానీ.. కాలేజీ వదిలే టైమ్‌లో గుంపులు గుంపులుగా వచ్చి ఎక్కుతారు. ప్రత్యేకంగా ఎవరినీ గుర్తుంచుకోవటం కష్టం' డ్రైవర్, కండక్టర్ ఇద్దరూ అదే మాట చెప్పారు.

కాలేజీ దారిలో ఉన్న హోటళ్ళు, ఐస్‌క్రీమ్ పార్లర్లు, ఇంటర్నెట్ కెఫేల్లో అమ్మాయి ఫోటో చూపించి అడిగాడు శరత్.

ఎవరి దగ్గర నుంచి ఎలాంటి ఆధారం దొరకలేదు.

•••

'బాస్.. కాల్ రికార్డ్స్ ఇవిగో. అమ్మాయి ఫ్రెండ్స్ కూడా ఎలాంటి ఆధారాలు చెప్పలేకపోయారు. అమ్మాయి క్లాసులు ఎగ్గొట్టి సినిమాలు కూడా చూసేది కాదట. క్యాంటీన్‌కి కూడా వచ్చేది కాదు' చెప్పాడు రాము.

కాల్ రికార్డ్స్ పరిశీలించటం ప్రారంభించాడు శరత్.

ముఖ్యంగా ఆమె అదృశ్యమైన రోజు తొమ్మిదిన్నర తరువాత సెల్‌ఫోనుకు అందిన కాల్స్, సెల్‌ఫోన్ నుండి చేసిన కాల్స్‌పై దృష్టిపెట్టాడు.

రిసీవ్డ్‌కాల్స్ రెండే ఉన్నాయి. చేసిన కాల్స్ మూడు ఉన్నాయి.

మధ్యాహ్నం రెండున్నరకు చివరికాల్ ఉంది.

అంటే, అమ్మాయి ఇంటి నుంచి బయలుదేరిన తరువాత ఫోన్లు చేసింది. రిసీవ్ చేసుకుంది రెండున్నర వరకూ.

ఆయా ఫోన్ నెంబర్లు నోట్ చేసుకున్నాడు.

'రామూ.... ఈ అయిదుకాల్స్. ఈ ఫోనుకి వచ్చినప్పుడు ఫోన్ లొకేషన్ కనుక్కో'.

'యెస్‌బాస్' అన్నాడు రాము.

ముందుగా ఫోనుకు అందిన నెంబర్లను కలపటం ప్రారంభించాడు.

'నేను శ్రీదేవినండీ. మా ఇంటికి వస్తానంది స్వాతి. ఇంకా రాలేదని ఫోను చేశాను' శరత్ ప్రశ్నకు సమాధానం ఇచ్చింది శ్రీదేవి.

'ఏమంది?'

'దారిలో ఉన్నానని చెప్పింది. మళ్లీ కాస్సేపటికి ఫోను చేస్తే స్విచ్ఛాఫ్ వచ్చింది.' చెప్పింది శ్రీదేవి.

పోలీసు ఫైలు తెరచి ఫైల్లో ఉన్న సమాధానంతో పోల్చాడు. సరైన సమాధానమే. రెండో నెంబరుకు ఫోను చేశాడు.

'నేను మల్లికనండి. శ్రీదేవిని కూడా మా ఇంటికి రమ్మన్నాను. స్వాతిని కూడా వచ్చేయమన్నాను. వస్తానంది. రాలేదు. మధ్యలో ఓసారి ఫోన్ చేసి దారి అడిగింది. అంతే'.

'మీ ఇల్లు ఎక్కడ?'

అడ్రసు రాసుకున్నాడు. పోలీసులకు ఇచ్చిన సమాధానాలతో పోల్చాడు. సరిగ్గానే చెప్పింది.

ఆమె చేసిన ఫోనులు చూశాడు. ఒకటి వాళ్ల నాన్నకు చేసింది. రెండింట్లో ఒకటి శ్రీదేవికి ఫోన్ చేసింది. రెండోది మల్లికకు చేసింది.

కాస్సేపు ఆలోచించాడు. బయలుదేరాడు. స్వాతి ఇంటి నుంచి మల్లిక ఇంటికి వెళ్లే దారిలో కారు దూకించాడు.

•••

దారిలో ఉన్నప్పుడు రాము నుంచి ఫోను

**డిగ్రీ ఫైనల్ ఇయర్ చదువుతున్న అమ్మాయి పరీక్షలకు ప్రిపరేషన్ కోసం ఫ్రెండ్ ఇంటికి బయలుదేరింది. తోవలో మిస్ అయింది. మనిషిజాడే లేదు. పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రోగ్రెస్ లేదు. అమ్మాయి తండ్రి డిటెక్టివ్ శరత్‌ను ఆశ్రయించాడు. ఆమెకు లవ్ ఎఫైర్ ఉందా? బోయ్ ఫ్రెండ్ చేతిలో మోసపోయిందా? అని ఆలోచించాడు డిటెక్టివ్. అమ్మాయి బతికుందా లేక హత్యకు గురైందా? అసలు జరిగిందేమిటి?**

వచ్చింది. స్వాతి సెల్ నుంచి వెళ్లిన చివరి కాల్ శ్రీదేవి ఇంటికి వెళ్లే దారిలో నుంచే వచ్చింది. జై జవాన్‌నగర్ బాలాజీనగర్‌ల దారిలో నుంచి ఫోను చేసింది. కారును ఆ దారిలోకి మళ్లించాడు. అదింకా అంతగా అభివృద్ధి చెందని దారిలా ఉంది. మట్టి రోడ్డు. దారికి ఇరువైపుల దుకాణాల బదులు చెట్లున్నాయి. గుబురు గుబురు చెట్లు. ఓ చోట కారు ఆపి చుట్టూ చూశాడు.

కనుచూపు మేరలో మనిషి లేడు.

కాస్త ముందుకు వెళ్లగానే బస్టాపులాంటిది వచ్చింది. అదీ పాడయిపోయి, దుమ్ముధూళి, చెత్తచెదారంతో ఉంది. అక్కడ నేలమీద ఓ వృద్ధుడు కూర్చుని ఉన్నాడు. జీవం లేని కళ్లతో చూస్తున్నాడు. కారు ఆపి అతని దగ్గరకు వెళ్లాడు శరత్.

'తాతా... ఈ ఫోటోలో అమ్మాయిని చూశావా?' అడిగాడు.

నిరాసక్తంగా ఫోటోవైపు చూశాడు. తల అడ్డంగా తిప్పాడు.

'ఎవరింటికి బాబూ?' అడిగాడు.

'మల్లిక అని...' అడ్రసు చెప్పాడు శరత్.

విని తల ఊపాడు ముసలాయన. ఇంటికి ఎలా వెళ్లాలో చెప్పాడు.

'థాంక్స్' చెప్పి శరత్ వెనక్కు తిరిగాడు.

'మీరు వాళ్లకి బంధువులా బాబూ?' అడిగాడు ముసలాయన.

'కాదు. ఈ ఫొటోలో అమ్మాయి ఫ్రెండు మల్లిక. ఆమెని కలవటం కోసం అమ్మాయి వచ్చింది. ఇక్కడివరకూ వచ్చింది. తరువాత అదృశ్యమయింది. ఏమయిందో తెలుసుకోడానికి వచ్చాను. మీరు ఊళ్లోకి వెళ్తారా?' అడిగాడు ముసలాయన.

'అవును'.

'నన్ను తీసుకువెళ్తారా? ముసలివాడిని ఎండలో నడవలేను'.

'రండి' అన్నాడు శరత్.

అతికష్టం మీద లేచాడు ముసలాయన. కారులో కూర్చుని తన పక్కన సీటు తలుపు తెరిచాడు శరత్.

ముసలాయన వెనకసీటు తలుపులు తెరుచుకుని అతి కష్టం మీద కూర్చున్నాడు. 'వెనుక కూర్చుంటే నేను మీ డ్రయివరయినట్టు' నవ్వుతూ అన్నాడు శరత్ కారు స్టార్ట్ చేస్తూ. ముసలాయన నవ్వాడు. దగ్గొచ్చింది. దగ్గాడు దీర్ఘంగా.

ముసలాయన సూచించినట్టు కారు నడపసాగాడు శరత్. కానీ కాస్సేపటికి తాము ఊరికి వ్యతిరేక దిశలో నిర్మానుష్యమైన ప్రదేశంలోకి వెళ్తున్నట్టు గ్రహించాడు శరత్.

'ఏం తాతా... సరైన దారే చూపిస్తున్నావా?' నవ్వుతూ వెనక్కి తిరిగాడు.

కానీ క్షణంలో శరత్ కళ్లముందు నక్షత్రాలు మెరిశాయి. కారు అదుపు తప్పింది. కానీ ముసలాయన స్టీరింగ్‌ని కుదురుగా చేశాడు. ఇగ్నిషన్ కీ తిప్పాడు. కారు ఆగిపోయింది.

అతడు అనూహ్యంగా కొట్టిన దెబ్బ నుంచి శరత్ తేరుకునేలోగా ముసలాయన వెనుక నుంచి ఓ వైరును శరత్ మెడచుట్టూ తిప్పి గట్టిగా ఒత్తిపట్టుకున్నాడు. దాన్ని బిగించసాగాడు. శరత్‌కి ఊపిరందటం కష్టం అవుతోంది.

కాళ్లని డాష్‌బోర్డ్‌కి వత్తి పట్టాడు. శరీరంతో కుర్చీని వెనక్కి ఒత్తసాగాడు. కానీ మెడచుట్టూ బిగుస్తున్న వైరు మెడ దగ్గర చర్మాన్ని కోసుకుని లోపలికి దిగబడుతోంది.

ఊపిరి అందటం కష్టంగా ఉంది శరత్‌కు. కళ్లు చీకట్లు కమ్ముతున్నాయి. మెడపై ఒత్తిడి

తీవ్రమవుతోంది.

తన చేతిని సీటు పక్కన ఉన్న మీట దగ్గరకు జరిపాడు శరత్. సీటును పడుకునేందుకు వీలుగా కూర్చొని జరిపే మీట అది. దాన్ని పట్టుకుని ఒత్తాడు శరత్.

వెంటనే కుర్చీ వెనక్కు వాలింది.

శరత్ మెడ ఒత్తటంపై దృష్టి పెట్టిన అతడికి సీటు తగిలింది. ఊహించని పరిణామానికి అతడు బిత్తరపోయాడు. వైరుపై పట్టు సడలింది. వెంటనే శరత్ లేచి వెనక్కు తిరిగి అతడు తేరుకునేలోగా తన శక్తిని ఉపయోగించి దవడపై మోదాడు. వెంటనే లేచి అతడి చేతులు బంధించాడు.

'చెప్పు. అమ్మాయిని ఏం చేశావు?' అడిగాడు జేబులోంచి తుపాకీ తీస్తూ.

●●●

'ఇప్పటికే అయిదుగురు యువతులు అదృశ్యం అయ్యారు. కానీ ఈ కేసులన్నింటినీ విడివిడిగా డీల్ చెయ్యడంవల్ల ఆ రోడ్డులోనే యువతులు అదృశ్యం అవడాన్ని ఎవరూ గమనించలేదు. వాడు తొందరపడి నాపై దాడిచేయకపోతే ఇప్పుడు కూడా దొరకటం కష్టం అయ్యేది. వాడి పేరు మార్టిన్ మార్షా. రౌడీ షీటర్. అతడిపై పలు పోలీసు కేసులున్నాయి. పోలీసుల నుంచి తప్పించుకునేందుకు పలు వేషాలు వేస్తాడు. అందులో భాగంగానే వృద్ధుడి వేషంలో నాకు కనిపించాడు. శ్రీదేవి దగ్గరకు వెళ్ళేందుకు ఆ రోజు తోవలో కనిపించిన ఆటో ఎక్కింది స్వాతి. ఆటో డ్రైవర్ వేషంలో ఉన్న మార్టిన్ దారి తెలియనట్టు నటించాడు. స్వాతి ఫోను చేసి అడ్రసు కనుక్కుంది. ఆ అడ్రస్ తనకు తెలుసు నని, 'షార్ట్‌కట్‌లో తీసుకువెళతాననీ చెప్పి గుబురు చెట్లున్న ఆ నిర్మానుష్యమైన మట్టిరోడ్డువైపు తీసుకువచ్చాడు. ఆమెపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. చంపి పాతిపెట్టాడు. అతడు చూపించినచోట తవ్వటంవల్ల అయిదు శవాలు బైటపడ్డాయి. నా అదృష్టం బాగుండటం వల్ల ఈ రోజు మీకు ఈ విషయాలు చెప్పగలుగుతున్నానుగానీ, లేకపోతే నాది ఆరో శవమయ్యేది, మిగతా నలుగురినీ గుర్తించే ప్రయత్నాలు జరుగుతున్నాయి' చెప్పాడు శరత్.

**-కస్తూరి మురళీకృష్ణ**
**సెల్: 98496 17392**

# శృంగారానికి చక్కటి ఆహారం

**తిండి, నిద్ర, సెక్స్ ఈ మూడూ ప్రతి జీవికీ మౌలికమైనవే. అందుకే ఇవి ఒకదానితో మరొకటి ముడి పడుంటాయి. ఈ మూడు కోరికలూ తీరకపోతే సమాజంలో మనం సరైన రోల్ ప్లే చేయలేం. మంచి ఫుడ్ తినకపోతే శృంగారాన్నీ నిద్రనీ రెంటినీ కూడా ఆస్వాదించలేం!**

**రొమాంటిక్ సంగీతం వింటుంటే మంచి ఫీల్ వస్తుంది. మరి ఆ పాటలో ఎవర్ గ్రీన్ రొమాన్స్ ఉంటుంది. పాత పాటల్లో మరీనూ. చెప్పఖ్కర్లేదు! జీవితంలోనూ, స్త్రీ పురుషుల అనుబంధంలోనూ రొమాన్స్‌కే ఎక్కువ ప్రాధాన్యం. దాంపత్య మాధుర్యాన్ని అందించడమే కాదు, భార్యా భర్తల అనుబంధాన్ని శాశ్వతం చేసేదీ ఈ రొమాన్సే.**

కానీ చాలామంది అనేక రకాల కారణాల వల్ల శృంగార జీవితాన్ని ఆస్వాదించలేకపోతున్నారు. ఇది సర్వేలు చెబుతున్న నిజం. ఎంజాయ్ చేయడానికి పడకగదిలోకి ఎంతో ఉత్సాహంగా వెళతారు. తీరా అక్కడికి వెళ్లిన తర్వాత మూడ్ రాకపోతే శృంగారాన్ని ఆస్వాదించలేరు. పూర్తి స్థాయిలో శృంగారాన్ని ఆస్వాదించాలంటే మానసికంగా, శారీరకంగా దృఢంగా ఉండాలి. దాంపత్య జీవితంలో మంచి రొమాంటిక్ మూడ్ సొంతం కావాలంటే మంచి ఫుడ్డు కూడా మన సొంతం కావాలి. దంపతులు కొన్నిరకాల ఆహార పదార్థాలను మెనూలో జేర్చుకుంటే సెక్స్ సామర్థ్యం పెరగడమే కాదు, శృంగారాన్ని పూర్తి స్థాయిలో ఆస్వాదించవచ్చని సూచిస్తున్నారు. అవేంటో మీరూ తెలుసుకోండి!

### అరటిపండు

అరటిపండులో బ్రొమిలిన్ అనే ఎంజైమ్ శృంగార కోరికలను పెంచుతుంది. అలాగే వీటిలో ఉండే విటమిన్ బి, పొటాషియం శరీరానికి శక్తిని అందిస్తాయి. అందువల్ల అరటిపండు తింటే సెక్స్ సమయంలో శక్తి పుంజుకోగలుగుతాం.

### పుచ్చకాయ

వేసవిలో విరివిగా లభించే పుచ్చకాయ వల్ల శరీరాన్ని డీహైడ్రేషన్ సమస్య నుంచి గట్టెక్కించడమే కాదు రొమాంటిక్ మూడ్‌నీ సొంతం చేసుకోవచ్చని చెబుతున్నారు నిపుణులు. ముఖ్యంగా ఇందులోని సిట్రులిన్ అనే అమైనో ఆమ్లం శరీరంలోని రక్తనాళాల్ని ప్రశాంత పరిచి క్రమంగా రొమాంటిక్ మూడ్‌ని పెంచడంలో సహాయపడుతుంది.

### మిర్చి మూడ్ ఖాయం!

చూడడానికి తినడానికి ఎంతో స్పైసీగా ఉండే మిర్చి రొమాంటిక్ మూడ్ తీసుకురావడానికి భార్యాభర్తలకు ఎంతో ఉపయోగపడుతుంది. మిర్చిలో అధికంగా ఉండే క్యాప్‌సైసిన్ అనే రసాయనం శరీరంలో బాగా రక్తప్రసరణ జరగడానికి తోడ్పడుతుంది. అలాగే మానసిక స్థితిని గాడిలో పడేసి మూడ్‌ను మెరుగుపరిచే ఎండార్ఫిన్లను ఉత్పత్తి చేస్తుంది. దాంతో మన మూడ్ ఆటోమేటిక్‌గా మారిపోతుంది.

### వెల్లుల్లితో రొమాంటిక్ మూడ్

కొందరికి వెల్లుల్లి వాసన అసలే పడదు. అందువల్లే దీన్ని కూరలు, ఇతర పదార్థాల్లో వేసినా తినేటప్పుడు తీసి పక్కన పెట్టేస్తారు. మరి మీరూ అలానే చేస్తున్నారా? అయితే మీరు కావాలనుకుంటున్న రొమాంటిక్ మూడ్‌ని మీ చేజేతులా దూరం చేసుకున్నట్టే లెఖ్ఖ! అవునండీ వెల్లుల్లికి రొమాంటిక్ మూడ్‌ని అందించే శక్తి ఉంది. వెల్లుల్లిలోని అలిసిన్ అనే పదార్థం శరీరంలోని అవయవాలన్నింటికీ సరైన రక్తప్రసరణ జరిగేలా చూస్తుంది. తద్వారా గుండె ఆరోగ్యంగా ఉండడమే కాదు ఆ కోరికలూ రెట్టింపవుతాయి.

### తేనె

దంపతుల్లో రొమాంటిక్ మూడ్ పెంచే శక్తి తేనెకు కూడా ఉంటుంది. తియ్యగా అనిపించే తేనె తింటే దాంపత్యాన్ని కూడా తీపి జ్ఞాపకాలతో నింపుకోవచ్చు. ఇందులో అధికంగా ఉండే బోరాన్ స్త్రీలలో ఈస్ట్రోజన్ హార్మోన్ స్థాయిల్ని పెంచుతుంది. అలాగే పురుషుల్లో టెస్టోస్టిరాన్ హార్మోన్ స్థాయిల్ని రెట్టింపు చేయడానికి కూడా తేనె ఎంతగానో దోహదం చేస్తుంది. తద్వారా ఇద్దరి మూడ్ రొమాన్స్‌కి అనుకూలంగా మారుతుంది.

### దాల్చిన చెక్క

మంచి రొమాంటిక్ మూడ్‌తో దంపతులు ఇద్దరూ ఆనందంగా గడపాలంటే వారు రోజూ దాల్చిన చెక్కను ఆహారంలో భాగం చేసుకోవడం ఎంతో అవసరమంటున్నారు నిపుణులు. అంతే కాదు ఇది రక్తంలో చక్కెర స్థాయిల్ని అదుపులో ఉంచి మూడ్‌తో పాటు శరీరానికి శక్తిని కూడా అందిస్తుంది అని ఓ పరిశోధనలో వెల్లడైంది. కాబట్టి భార్యాభర్తలు రొమాంటిక్ మూడ్ సొంతం చేసుకోవాలనుకుంటే వెంటనే దాల్చిన చెక్కను రోజు వారీ ఆహారంలో భాగం చేసుకోవాలి. మరి మంచి అనుభవం కావాలంటే కొంచెం ఘాటు తినక తప్పదు కదా!

### స్ట్రాబెర్రీస్

శరీరంలో రక్తప్రసరణ సరిగ్గా జరిగినప్పుడే

# వంటగదే శృంగార నిలయం

చాలామంది దంపతులు వంటగదిలోనే రొమాన్స్ చేయడానికి ఆసక్తి చూపుతారని తాజా సర్వే వెల్లడించింది. ఆస్ట్రేలియాలో వేయిమంది దంపతులపై చేసిన ఈ సర్వేలో కొన్ని ఆసక్తికర విషయాలు వెల్లడయ్యాయి. ఈ సర్వే ప్రకారం 44 శాతం మంది తమ భాగస్వాములతో కిచెన్‌లో రొమాన్స్‌నే ఇష్టపడుతున్నారట. ఇంటిలో వంట చేసే సమయంలోనే మధుర క్షణాలను అనుభవించేస్తున్నట్లు వేయిమందిలో 53 శాతం ఒప్పుకున్నారట.

మనం అనుకున్నట్లుగా రొమాంటిక్ మూడ్‌ని సొంతం చేసుకోవచ్చు. మరి అందుకు దోహదం చేసే పదార్థాల్లో స్ట్రాబెర్రీ కూడా ఒకటి. వీటిలో ఎక్కువ మొత్తంలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు శరీరంలోని అవయవాలన్నింటికీ రక్తప్రసరణ మెరుగ్గా జరిగేలా చేస్తాయి. వీటితో పాటు ఇందులోని విటమిన్ సీ పురుషుల్లో శుక్రకణాల సంఖ్యను రెట్టింపు చేస్తుంది. తద్వారా దంపతులు ఇద్దరూ రొమాంటిక్ మూడ్ పెంచుకోవచ్చు.

### డార్క్ చాక్లెట్

చాక్లెట్ తింటే మూడ్ మారుతుందన్న సంగతి తెలిసిందే. అయితే డార్క్ చాక్లెట్‌లో ఉండే థియో బ్రోమిన్ అనే అల్కలాయిడ్ మనసుకు హాయి కలిగిస్తుంది. కాబట్టి శృంగార సమయంలో చాక్లెట్లు తింటే ఆ మజాయే వేరంటున్నారు నిపుణులు.

### గుడ్లు

గుడ్డు వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయనే సంగతి అందరికీ తెలిసిందే. ఇందులో ఉండే విటమిన్లు సెక్స్ హార్మోన్ల స్థాయిని పెంచడమే కాకుండా సెక్స్ సమయంలో శక్తి తగ్గకుండా చేస్తాయి.

### అవకాడో

అవకాడోలో ఎక్కువ మొత్తంలో ఫోలిక్ యాసిడ్ ఉంటుంది. అది మన శరీరానికి విటమిన్లు, ప్రోటీన్లు అందించడమే కాకుండా పొటాషియం వంటివి సెక్స్ కోరికల్ని రెట్టింపు చేస్తాయి.

### బాదం పప్పు

బాదం పప్పుల్ని తినడం వల్ల మన శరీరానికి అవసరమైన ఫ్యాటీ యాసిడ్లు అందుతాయి. అంతే కాకుండా మన శరీరంలోకి సెక్స్ హార్మోన్లను విడుదల చేసేందుకు దోహదపడుతుంది. రక్త సరఫరా సాఫీగా జరగడానికీ, రక్తనాళాలకు ఉపశమనం కలిగించడానికీ బాదం పప్పు ఎంతో ఉపయోగపడుతుంది. మహిళల్లో కోరికలు పెరగడానికి బాదం చాలా బాగా ఉపయోగపడుతుందని నిపుణుల అభిప్రాయం. ఆల్మండ్స్‌లో ఎమినో యాసిడ్స్ అధికంగా ఉంటాయి. అందుకని కొత్తగా పెళ్ళయిన దంపతులు తరుచూ బాదం తీసుకుంటే మంచిది.

### ఆయిస్టర్స్

శృంగార భావన పెంపొందించే పదార్థాల్లో ముఖ్యమైనది ఆయిస్టర్స్. వీటిలో ఉండే జింక్ లైంగిక సామర్థ్యాన్ని పెంపొందిస్తే డోపమైన్ కోరికల్ని పెంచుతుంది. దీన్ని తీసుకుంటే ఆరోగ్యానికి ఎంతో మేలు జరగడమే కాకుండా శరీరానికి కావల్సిన అన్ని పోషకాలనూ అందిస్తుంది. ఇవే కాకుండా మామిడి, ద్రాక్ష లాంటివి కూడా రసాస్వాదనను పెంచుతాయి.

### కుంకుమ పువ్వు

రెగ్యులర్‌గా కుంకుమ పువ్వును ఆహారపదార్థాలలో వాడడం అలవాటు చేసుకోవాలి. దాంపత్య జీవితానికి కావాల్సిన శక్తి సామర్థ్యాలను అందిస్తుంది కుంకుమపువ్వు. అయితే తగిన మోతాదులో మాత్రమే కుంకుమ పువ్వు వాడాలి.

### వాల్‌నట్స్

శృంగార వాంఛల్ని రగిలించడంలో వాల్‌నట్స్ పాత్ర అమోఘం. వీర్యకణాల వృద్ధికి వాల్‌నట్స్ ఎంతగానో తోడ్పడుతాయి. ఇందులోని ఔషధ గుణాలు సంతాన సాఫల్యానికి ఉపకరిస్తాయని పలు సర్వేలు వెల్లడిస్తున్నాయి.

### నీళ్లు

నీళ్ల బాగా తాగడం వల్ల డీ హైడ్రేషన్ ఉండదు. సరైన మోతాదులో నీరు తాగడంవల్ల వ్యక్తుల మూడ్ మారుతుంది. ఎనర్జీలెవల్స్ కూడా పెరుగుతాయి. మెంటల్ ఫంక్షన్స్‌కి ఉపయోగపడుతుంది.

### ఓస్ట్రెస్

సీఫుడ్స్ అంటే చేపలు, రొయ్యలు, పీతలే కాకుండా ఓస్ట్రెస్ కూడా ఒక రకం సీఫుడ్. ఇందులో విటమిన్ డి అధిక శాతంలో ఉంటుంది. వీటిని తరచూ తీసుకోవడంవల్ల ఫెర్టిలిటీ స్థాయి పెరుగుతుంది. అంతేకాదు వీటిలో జింక్, సెలీనియం, మాంగనీస్, కాపర్ అధిక శాతంలో ఉంటాయి.

### క్యాప్సికమ్

ఎర్రని లేదా గ్రీన్ క్యాప్సికమ్‌లో విటమిన్ సి అధికంగా ఉంటుంది. ఇవి స్ట్రెస్ హార్మోన్లు తగ్గించడానికి ఉపయోగపడతాయి. విటమిన్ సి మరి కొన్ని పచ్చి తాజా పండ్లలో కూడా లభ్యమవుతుంది.

### సాల్మన్

కేవలం 90 గ్రాముల కేన్డ్ సాల్మన్ ఫిష్ తినడం ద్వారా మన శరీరానికి రోజంతా అవసరమైన దానికంటే ఎక్కువగా డి విటమిన్, 180 మిల్లీగ్రాముల కాల్షియం లభిస్తాయి. శరీరానికి సరిపడా విటమిన్ డి కనుక లభించకపోతే, ఆకలిని కలిగించే లెప్టిన్ హార్మోన్ తన విధులు సరిగ్గా నిర్వర్తించలేదట. డిప్రెషన్‌ను తగ్గించడంలో ఈ హార్మోన్ ప్రముఖ పాత్ర పోషిస్తుంది. ఎటువంటి మూడ్‌లో ఉన్నా సరే సంతోషం రావాలంటే అందుకు ఉపయోగపడే సప్లిమెంట్స్ ఈ సాల్మన్ ఫిష్‌లో పుష్కలంగా ఉన్నాయి.

- విజేత

## ఇవి కూడా తినండి

- చిలగడదుంపలో ఉండే పొటాషియం భార్యాభర్తలిద్దరిలో రొమాంటిక్ మూడ్ పెంచేదుకు ఉపయోగపడుతుంది.
- తులసి ఆకుల్లోని యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు శరీరంలోని అన్ని భాగాలకు ముఖ్యంగా లైంగిక అవయవాలకు సరైన రక్తప్రసరణ అందించడంలో తోడ్పడుతాయి. దీంతో దంపతులిద్దరూ మంచి మూడ్ సొంతం చేసుకోవచ్చు. ఇందుకోసం ఈ ఆకులతో తయారు చేసిన నీరు, సూప్స్ వంటివి తీసుకున్నా లేక డైరెక్ట్‌గా తులసి ఆకుల్ని వాడినా చక్కటి ఫలితం ఉంటుంది.
- పాలకూర తినడం ద్వారా కూడా మూడ్ మార్చేసుకోవచ్చు. పాలకూరలో ఉండే ఫోలేట్ రక్త ప్రసరణను మెరుగు పరుస్తుంది. శారీరక అలసట, నీరసం తొలగించి శరీరానికి చక్కని శక్తిని కలిగిస్తుంది. తద్వారా మంచి మూడ్ సొంతం అవుతుంది.

# నిండు నూరేళ్ళు

2

-సింహప్రసాద్
సెల్: 98490 61668

**"అబ్బాయితో వస్తే అమ్మాయికి డ్రింక్స్ ఉచితమట!" పైకి చదివింది రమ.**

**"ఇదేదో బావుందే. మనకి అబ్బాయిలు దొరికితే బావుణ్ణు ఫ్రీ పార్టీ అయిపోను.." సంబరంగా అంది ప్రాంజలి. అంతటితో ఆగలేదు. కళ్ళతోనే చుట్టూ వెదికింది.**

"అది బిజినెస్ టాక్టిక్స్‌లేగానీ పదండి. డోంట్ వర్రీ ఎబౌట్ పర్స్. మై హూనా!"

నా మాటలకి, "బంగారు పిచ్చుక తోడుండగా మనకేంటి, ఛలో ఛలో.." ముందుకు తోసింది సుధా రాణి.

లోపల చాలామంది యువతీయువకులు జంటలు జంటలుగా ఉన్నారు. సర్వం మరచి మరో ప్రపంచంలో విహరిస్తున్నారు.

సంగీత హోరులో చీకటిలాంటి వెలుగులో ఇష్టానుసారం నర్తిస్తూ చెలరేగిపోతున్నారు. తింటున్నారు తాగుతున్నారు తందనాలాడుతున్నారు.

"వావ్ ఎంత బావుందో. మనల్నెవరూ గుర్తు పట్టలేదోచ్.." వచ్చీ రాని డాన్సు చేసేసింది ప్రాంజలి.

"అమ్మాయిలు గ్రూపుల్లా ఉన్నారు గాని అబ్బాయిలు లేరేం?" కించిత్తు నిరాశగా అడిగింది రమ.

"అమ్మాయిల తోడు లేకుండా అబ్బాయిల్ని లోనికి రానివ్వరు" నవ్వుతూ చెప్పాను.

"మరైతే మనకి జంట దొరికే ఛాన్స్ లేదా!"

సుధారాణి మాటలకు నవ్వారంతా. "అడుగు పెడుతూనే అర్రులు చాస్తే ఎలా? లెటజ్ వెయిట్..." అన్నాను దాట వేస్తూ.

కాసేపు కాళ్ళూ చేతులూ ఊపుతూ అటూ ఇటూ తిరిగాం.

"అమ్మాయిల తోడు కోసం చూసే అబ్బాయిలు

## జరిగిన కథ

ఏడు నెలల క్రితం విజ్జీ రాజేశ్వర్‌ల పెళ్ళయింది. ఓ అర్ధరాత్రి విజ్జీ సెల్‌కు మెస్సేజ్, విహాన్ ఆత్మహత్య చేసుకో బోతున్నాడని ఆమెలో టెన్షన్. అతన్ని కాపా డాలి. ఎలా? ఆమె పూణెలో, అతడు హైదరాబాద్‌లో. ఆమె యత్నాలన్నీ విఫలమయ్యాయి. చివరకు ఆమె తెగించి ఎయిర్‌పోర్ట్‌కు చేరు కుంది. ఆ తర్వాత....

బయటున్నారేమో చెక్ చేద్దామా?" ప్రాంజలి అడిగింది.

"నోర్మూయ్యవే. మరీ సీరియస్‌గా తీసు కుంటావేం. మనం జస్ట్ ఎంజాయ్ చేయడానికొచ్చాం. డోంట్ ఎక్స్‌పెక్ట్ మోర్ ఫ్రమ్ దిస్ డ్రంకర్స్ మాబ్..."

"నీకేమే, ఎన్ని నీతులైనా చెబుతావు..." అనిం కేదో అనబోయిన సుధారాణి నేను ఉరిమి చూసే సరికి నోటికి తాళం వేసేసింది.

"ఫస్ట్‌టైమ్ పబ్‌కొచ్చాం. ఏదేవిటో తెలుసు కుందాం. లిమిట్స్‌లో ఉంటూనే అన్నీ అబ్జర్వ్ చేద్దాం. మన లక్ టెస్ట్‌కి పెడదాం" రమ పెద్దరికం మీదేసుకుంది.

"డ్రింక్స్ తీసుకుందాం రండి.."

బార్ కౌంటర్ వైపెళ్తోంటే నా చెయ్యి పట్టుకుని వెనక్కి లాగింది సుధారాణి "ఆల్కహాలా?"

"అయితే అవ్వనీ. ఇప్పుడు కాకపోతే ఇంకెప్పుడూ మజా చెయ్యలేం" తాగకుండానే ఊగిపోయింది ప్రాంజలి.

"బిగినర్స్ డ్రింక్స్ తీసుకుందాం. వాటిల్లో పండ్ల రసం, ఏవో మూలికలు, తక్కువశాతం ఆల్కహాలు మిక్స్ చేస్తారు. తీయగా ఉంటుంది. మాంచి హుషారెక్కిస్తుంది"

"నీ ప్రపోజల్ ఓకే కానీ విజితా, కొంచెం కిక్కు కూడా ఉంటే బావుంటుందే. వ్రతం చెడ్డా ఫలం దక్కాలి" ప్రాంజలి అంది.

"ఫన్ ఉండాల్సిందే. అప్పుడే మజామజాగా ఉంటుంది" సుధారాణి సంకోచపు ముసుగు తీసేస్తూ అంది.

"ఓకే ఓకే..." వారికి సర్దిచెప్పి "బిగినర్స్ డ్రింక్సేం ఉన్నాయి" బార్ టెండర్ని అడిగాను.

"స్లిప్పరీ నిపుల్, స్క్రీమింగ్ ఆర్గాజమ్, ఫ్రెంచ్‌కిస్..."

"ఫ్రెంచ్ కిస్‌ని కిస్ చేద్దాం" అరిచింది ప్రాంజలి.

అదే ఆర్డర్ చేసి, సిప్ చేస్తూ, డిస్కోకాంతులకు అబ్బుర పడుతూ మ్యూజిక్‌కి అనుగుణంగా కాళ్ళూ ఒళ్ళూ కదిలిస్తున్నాం.



**పుట్టినరోజు పార్టీ గ్రాండ్‌గా చేయాలని ఫ్రెండ్స్ అడిగారు. మొదటిసారిగా పబ్బుకు వెళ్ళి ఎంజాయ్ చేద్దామని బయలుదేరారు. స్టార్టర్ డ్రింక్‌గా ఫ్రెంచ్‌కిస్ ఆర్డరిచ్చారంతా. ఇంతలో ఆ అయిదుగురు అమ్మాయిల మధ్యకి ఓ అపరిచితుడొచ్చి డాన్స్ చేద్దాం రమ్మంటూ రూడ్‌గా బిహేవ్ చేయడం మొదలెట్టాడు. భయపడిపోయారు వాళ్ళంతా. ఈలోపు అతడు ఎంట్రీ ఇచ్చాడు. ఎవరతను. ఏం చేశాడు?**

ప్రాంజలి, రమ మొహాలు వెలిగిపోతున్నాయి. సుధారాణి మాత్రం తననెవరైనా గుర్తిస్తే బావుణ్ణని ఆశగా వెదుకుతోంది. నవ్వుకున్నాను.

ఇంతలో ఒక జంటలోని ఒకతను తన పార్ట్‌నర్‌ని వదిలి మా దగ్గరకొచ్చి "హాయ్‌గాళ్స్!" అంటూ విష్ చేశాడు. బాగా తాగి ఉన్నాడేమో ఊగిపోతున్నాడు.

"హాయ్" అని కోరస్‌గా బదులిచ్చామో లేదో అతడు ప్రాంజలిని సమీపించాడు.

"కమాన్ లెటజ్ డాన్స్" చొరవగా ఆమె చెయ్యి పట్టుకుని మీదకి లాక్కుని ఆమె నడుం చుట్టూ చేయి చుట్టి పట్టు బిగించాడు.

ఆమె కెవ్వుమంది. తోసెయ్యబోయింది గాని అతడు పట్టు బిగించి హత్తుకో బోయాడు.

మేం షాకయ్యాం. భయం భయంగా చూశాం.

ఇంతలో ఒక బౌన్సర్ దూసుకొచ్చాడు. మృదువుగా అతడి చెయ్యి ఆమె మీంచి తీసేశాడు. "రేయ్" అంటూ ఎదురు తిరగాలని చూశాడతడు. కాని బౌన్సర్ కళ్ళెర్రజేసి చూపుడు వేలు చూపి బెదిరించేసరికి తగ్గిపోయాడు. అతన్ని దూరంగా పంపేశాడు.

మాకు తప్ప వేరెవ్వరికీ చిన్నపాటి అనుమానం రాకుండా, గొడవ పడకుండా చక్కబెట్టాడు.

నల్లని సఫారీలో ఉన్న ఆ బౌన్సర్‌తో 'టైమ్లీ యాక్షన్. వెల్ మ్యానేజ్డ్. థాంక్యూ" అన్నాను మెరుస్తోన్న కళ్ళతో.

"ఇట్స్ మై డ్యూటీ" గిరుక్కున వెనుదిరిగాడు. అంతలోనే మళ్ళీ వెనక్కొచ్చాడు. నా ముందుకొచ్చాడు. నా ముఖంలోకి సూటిగా చూస్తూ ప్రశాంత వదనంతో "మీ నవ్వుకి ఫిదా అయిపోయాను" అంటూ వంగి సలాము చేశాడు.

నిశ్చేష్టమయ్యాను. ఇంతింతకళ్ళతో అపనమ్మకంగా చూశాను.

"మీ నవ్వు పెదవి అంచుల్లోంచి కాకుండా గుండె లోతుల్లోంచి వస్తుంది".

ఫ్లాట్ అయిపోయాను. పొగడ్తలకి పడిపోని ఆడపిల్ల ఉండదు!

గుండెల్లో కోటికోయిలలు గళమెత్తాయి. శతకోటి వీణలు జత కలిశాయి. ఆనందోత్సాహాలు నా నరనరంలోనూ ఉరుకులూ పరుగులూ పెట్టాయి!

"థాంక్స్ ఫర్ ద కాంప్లిమెంట్..."

"ఇది జస్ట్ కాంప్లిమెంట్ కాదు. గుండె లోతుల్లో వెల్లి విరిసిన అనుభూతి!";

కనురెప్పలు సిగ్గుబరువుతో వాలిపోయాయి.

క్యాజువల్ కామెంట్లకి అతిగా స్పందిస్తున్నానేమో అన్పించింది. కలవరపడుతూ కళ్ళల్లోకి కోపం

తెచ్చుకోవాలని ప్రయత్నిస్తూ చూశాను.

ఎదుట అతడు లేడు. గాయబ్!

సన్నగా నిట్టూర్చాను అప్రయత్నంగా.

"ఏంటీ ఏవంటున్నాడు?" సంగీత హోరులో సరిగ్గా వినిపించలేదేమో ఆరా తీసింది ప్రాంజలి.

"నా నవ్వుకి ఫిదా అయిపోయాట్ట పాపం!" గల గలా నవ్వాను. తెరలు తెరలుగా నవ్వాను.

ఫ్రెండ్సూ నవ్వేరు. ఆ నవ్వులన్నీ ఒకే రకంగా లేవు.

నవ్వుతూనే యథాలాపంగా తలెత్తాను. కాస్త దూరాన నిలబడి నన్నే చూస్తున్నాడు. గతుక్కుమన్నాను. గుండె ఎందుకో ఝల్లుమంది.

తడబడుతూ నా అటెన్షన్ డైవర్ట్ చేసుకోడానికి వాళ్ళని ఓ టేబుల్ దగ్గరకి లాక్కుపోయాను.

కబుర్లు, నవ్వుతూ ఆశ్చర్యార్థకాలూ ప్రశ్నార్థకాలూ కలగలుపుకున్నాం.

తిన్నాం. తాగాం. వాగాం. ఊగాం.

మాకు తెలీకుండానే ఎక్కువ తాగేసినట్టున్నాం. సరిగ్గా నిలబడలేక పోతున్నాం. తూగుతున్నాం. తూలుతున్నాం. ఒకరి చేతులు ఒకరం గట్టిగా పట్టుకుని బయటికెళ్ళడానికి ప్రయత్నించాం.

కొందరు యువకులు "లిఫ్ట్ కావాలా" "హెల్ప్ చెయ్యనా" అంటూ ముందుకొచ్చారు. వద్దన్నకొద్దీ వాగే వారెక్కువై పోయారు. మీద పడే వాళ్ళు కూడా!

ఇలాంటి ఇబ్బందికర పరిస్థితి మేం ఊహించలేదు. వాళ్ళనెలా ఎదుర్కోవాలో వాళ్ళ నుంచెలా తప్పించుకుని బయటపడాలో తెలీలేదు.

ఇంతలో దేవుళ్ళా ఇందాకటి బౌన్సర్ గబగబా ముందుకొచ్చాడు. వాళ్ళందర్నీ పక్కకి తోసేసి మాకు దారి చేశాడు.

ఎలాగైతేనేం బయటికొచ్చి పడ్డాం. నా కారు ఎక్కడుందో గుర్తు పట్టలేకపోయాను. కళ్ళు మూతలు పడుతున్నాయి. మిగతా వాళ్ళు ఏదేదో వాగుతున్నారు. "జస్టే మినిట్..." అంటూ తూలిపడబోతే అతడు పట్టుకున్నాడు. వింతగా చూశాను.

నా చేతుల్లోంచి కారు కీస్ తీసుకుని ఆన్ బటన్ నొక్కాడు. నా కారు లైట్లు వెలిగి ఆరుతున్నాయి.

"అదే నా కారు..." అరిచాను.

కారు ఎక్కించి, "డ్రైవ్ చేయగలరా మిస్?" అనడిగాడు.

"ఏంటన్నావ్? డ్రైవింగా? నేనా?...." బిగ్గరగా నవ్వేను.

"నువ్వు చేయొద్దే బాబూ, యాక్సిడెంటవ్వుద్ది" అరిచింది ప్రాంజలి.

"కరెక్ట్... కమాన్, నువ్వు రా. డ్రైవ్‌చెయ్..." అతడి చేయి పట్టుకుని లాగాను.

అతడు ఫోన్లో ఎవర్తోనో మాట్లాడి అనుమతి కాబోలు తీసుకుని, డ్రైవర్ సీట్లో కూర్చున్నాడు.

ఫ్రంట్ సీట్లో నేనూ బ్యాక్ సీట్లో స్నేహితులూ కూర్చున్నాం.

"ఇంటి అడ్రస్ చెప్పండి మేడమ్..." వినయంగా అడిగాడు.

"జూబ్లీహిల్స్... ఫ్లాట్ నెంబర్..." ముక్క ముక్కలుగా గొణిగాను.

ఎలా అర్థం చేసుకున్నాడో ఏమో మొత్తానికి మమ్మల్ని మా ఇంట్లో దిగబెట్టి వెళ్ళిపోయాడు.

మర్నాడు లేస్తూనే తలలు పట్టుకున్నామంతా. మా తలలు నిలువునా పగిలి పోతున్నాయి!

## అసిన్ అలా అనలేదట!

ఆడవారి మాటలకు అర్థాలే వేరులే అంటున్నారు సినీ జనాలు. ఈ పోలిక అసిన్‌కు చక్కగా వర్తిస్తుందని కూడా చెబుతున్నారు. ఎందుకంటే.... మొన్నటికి మొన్న తాను ఇక సినిమాలు చేయను అంటూ చెప్పిన అసిన్ అంతలోనే ప్లేట్ ఫిరాయించింది. సినిమాలకు శాశ్వతంగా గుడ్‌బై చెబుతానని తాను ఎప్పుడూ ఎక్కడా అనలేదనీ, ప్రస్తుతానికి ఫ్యామిలీ లైఫ్‌కే ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తానని మాత్రమే చెప్పానని చెప్పుకొచ్చింది. అంటే భవిష్యత్తులో సినిమాల్లోకి వచ్చే అవకాశం లేకపోలేదంటూ పరోక్షంగా హింట్ ఇచ్చిందన్నమాట!

"ఇదేం పీడ?" ప్రాంజలి అంది వింతగా మొహం పెట్టి.

"దీన్నే హ్యాంగోవర్ అంటారు.."

"రాత్రి కొంచెం ఎక్కువే తాగాం. మొదటిసారే అలా తాగకూడదు" కణతలు రుద్దుకుంటూ అంది రమ.

"అదో థ్రిల్లు. కదా ప్రాంజలీ?" నవ్వేను.

"యా. బాగా ఎంజాయ్ చేశాం. లైఫ్‌లో మరచిపోలేం" అంది ప్రాంజలి.

"ఆ వాతావరణం వెర్రెత్తించింది. మైమరచి పోయాం. మత్తులో కూరుకుపోయాం. పాపం బౌన్సర్ ఎవడో హెల్ప్ చెయ్యబట్టి గానీ, లేక పోతే... బాబోయ్... అలా ఎప్పుడూ వెళ్ళకూడదు. అలాంటప్పుడే అత్యాచారాలు జరుగుతుంటాయి" గుండెల మీద చేతులు పెట్టుకుంది సుధారాణి.

"పబ్ లోనూ పబ్ బయటా అలాంటివి జరక్కుండా చూడటమే ఆ బౌన్సర్ల పని. వాళ్ళొక రకమైన సెక్యూరిటీ గార్డులే. సెలబ్రిటీలు ఏవైనా కార్యక్రమాలకు వెళ్ళినప్పుడు చుట్టూ రక్షణ వలయంగా ఏర్పడి మాబ్ నుంచి క్రౌడ్ నుంచి రక్షిస్తుంటారు. వాళ్ళ కళ్ళెప్పుడూ ట్రబుల్ క్రియేటర్స్ కోసం వెదుకుతుంటాయి. అలాంటి వారిని బయటికి పంపడమో సైలెంటుగా వార్నింగ్ ఇవ్వడమో చేసి కార్యక్రమం సజావుగా జరిగేలా చూస్తారు.." నాకు తెలిసిందంతా కక్కేశాను.

"అబ్బో, మా విజిత బౌన్సర్లని బాగా స్టడీ చేసిందే" అదోలా నవ్వింది రమ.

"అతడు పాపం చాలా మంచోడే. నలుగురం ఆడపిల్లలమే అయినా ఎక్కడా అమర్యాదగా ప్రవర్తించలేదు. జాగ్రత్తగా ఇంటికి చేర్చాడు. ఈసారెప్పుడైనా కన్పిస్తే థాంక్స్ చెప్పాలి" సాలోచనగా అంది సుధారాణి.

"ఇక గురుడు కనిపిస్తూనే ఉంటాడే. పాయింటేవిటంటే మన విజిత నవ్వుకి అతడు ఫిదా అయ్యాడు. అతడి పర్సనాలిటీకి విజిత ఫిదా అయ్యింది!".

ప్రాంజలి మాటలకు నాతో సహా అంతా హాయిగా నవ్వుకున్నాం.

"టు బి ఫ్రాంక్.. అతడి పర్సనాలిటీ మ్యాన్లీగా ఉంటే అతడి ప్రవర్తన జెంటిల్మాన్‌లా ఉంది" రాత్రి అతడన్న మాటలు గుర్తుతెచ్చుకుంటూ అన్నాను.

"అరె నిజావా! నిన్న చెప్పి ఉండాల్సింది విజితా అతడికి పెళ్ళయ్యిందో లేదో కనుక్కునేవాళ్ళం. పోనీ ఇవాళ ట్రై చెయ్యమా?" రమ అంది.

"షటప్"

"సారీయే" నాలిక్కరుచుకుంది రమ. "సరదాకు అన్నానే సీరియస్‌గా తీసుకోకు"

"సారీ ఎందుకు. విజిత అన్నదీ కరెక్టే, రమ పాయింటూ కరెక్టే. అతడు మీకెప్పుడైనా ఎక్కడైనా కన్పిస్తే ఆ వివరాలు కనుక్కుని నాకు చెప్పండి. ఐ లైక్ హిమ్".

సుధారాణి మాటలకు నోళ్ళు తెరిచామంతా.

ఆమె మొహం సిగ్గుతో ఎర్రబడింది.

అది చూసేసరికి నాలోనూ ఏదో భావం తలెత్తుతున్నట్టు అర్థమైంది.

చిత్రంగా ఆ రాత్రంతా అతడి మాటా చూపూ నన్ను వెంటాడుతూనే ఉన్నాయి! వేటాడుతూనే ఉన్నాయి!

•••

నెక్లెస్‌రోడ్‌లో మేం నలుగురం పానీపూరీ తింటున్నాం. అందరితో పోటీపడి అందరికన్నా ఎక్కువగా లాగించేస్తున్నాను.

"సుధా! అడిగోనేవ్ నీ హీరో, మిస్టర్ బౌన్సర్!" అరిచినంత పని చేసింది ప్రాంజలి.

ఆ మాటలు విన్పించి నడచి వెళ్తోన్న వాడల్లా ఆగి చూశాడు. మమ్మల్ని గుర్తించాడు. మందహాసం చేస్తూ మా దగ్గరికొచ్చి "హలో" చెప్పాడు.

ఎంబరాసింగ్‌గా ఫీలవుతూనే "హాయ్" అన్నాం.

సుధారాణి వంకర్లు తిరిగి పోవటం చూసి, "మా సుధ మీ ఫ్యాన్ అయిపోయింది. మీ పేరేమిటి?" ప్రశ్నించింది రమ.

"విహాన్" నన్నే సుధ అనుకున్నాడు కాబోలు నా వంక చూస్తూ చెప్పాడు.

అతడి కళ్ళల్లో ఆనందపు మెరుపులు కన్పించాయి. స్టన్నయ్యాను. మరింత ఇబ్బందిగా ఫీలయ్యాను.

మనసులో మాత్రం తీయని సంచలనం! సరాగాల ఆలాపన!

"నైస్‌నేమ్. బైదిబై నా పేరు విజిత. వీళ్ళంతా నా ఫ్రెండ్స్ ప్రాంజలి, రమ, సుధారాణి..." పరిచయం చేశాను.

"నమస్తే" చేతులు జోడించాడు.

సుధ చేయి చాపి షేక్ హేండిచ్చింది.

"మీరు మళ్ళీ కన్పించాలని కోరుకున్నాను గానీ నిజంగానే కన్పిస్తారనుకోలేదు".

సిర్ఫ్ నాతోనే అన్నాడు!

ఎగిరి గంతేసినంత పని చేశాను. "యాక్చు

## తమ్మూకి బంపర్ ఆఫర్

'బాహుబలి'కి ముందు తమన్నాకి బాలీవుడ్‌లో తిరిగి అడుగుపెట్టే పరిస్థితి లేదు. కానీ ఈ సినిమా తమన్నా సినీ కెరీర్‌నే మార్చివేసింది. ఇటు టాలీవుడ్, కోలీవుడ్‌ల నుంచే కాక బాలీవుడ్‌నుంచి కూడా తమన్నాకు మంచి మంచి అవకాశాలు వస్తున్నాయి. బాలీవుడ్ టాప్‌స్టార్ అయిన రణవీర్ సింగ్‌తో నటించే అవకాశం తమన్నా తలుపు తట్టింది. ఇదంతా 'బాహుబలి' మహత్యమే అంటూ మిల్కీబ్యూటీ తెగ మురిసిపోతోందట అన్నిటికంటే ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే ఈ సినిమాకి తమన్నా ఐదుకోట్ల రూపాయలు రెమ్యునరేషన్‌గా అందుకోనుంది. దక్షిణాది నుంచి ఉత్తరాదికి వెళ్ళిన ఏ హీరోయిన్ కూడా ఇంత పెద్ద మొత్తంలో రెమ్యునరేషన్ అందుకోలేదు. ఈ విషయమే తమన్నాను ఆనందంతో ఉక్కిరిబిక్కిరి చేస్తోందట!

వల్లీ మేం పబ్ పక్షులం కాదు. అవాళ నా బర్త్‌డే. పార్టీ స్పెషల్‌గా వెరైటీగా ఇవ్వాలని వీళ్ళంతా పట్టుబడితేనూ..." నా తప్పేం లేదని పరోక్షంగా చెప్పాను.

"మీకు కొత్త అని చూడగానే గ్రహించాను"

"థాంక్స్. పానీపూరీ తీసుకోండి. ఫస్ట్‌క్లాస్‌గా ఉన్నాయ్.." నా ప్లేటు ముందుకి చాపాను.

"నో థాంక్స్. మీకు పానీ పూరీ ఇష్టమా?"

"మామూలు ఇష్టం కాదండి బాబూ, చచ్చేంత ఇష్టం. ట్విన్ సిటీస్‌లోని ప్రతి బడ్డీలోని ప్రతి షాపులోని పానీపూరీ లాగించెయ్యాలన్నది నా డ్రీమ్!" ఉత్సాహంతో ఊగిపోతూ చెప్పాను.

అపురూపమైన వ్యక్తిని చూసినట్టుగా చూశాడతడు.

"మీరు సో సింపుల్. జూబ్లీహిల్స్‌లో ఉండే మీరు నేలమీద నిలబడటం... గ్రేట్!" మెచ్చుకున్నాడు.

నా భుజాలు రెండంగుళాలు పెరిగాయ్. "నా దృష్టిలో ఎక్కువా తక్కువా రిచ్చీ పూర్‌లాంటివేం ఉండవ్. సంతోషంగా ఉండేవాళ్ళూ ఏడుస్తూ ఉండేవాళ్ళూ - రెండే తరగతులు. వాడ్డాయూ సే?"

"హండ్రెడ్ పర్సంట్ కరెక్ట్".

"ఐతే పానీపూరీ తీసుకో"

మళ్ళీ ఆఫర్ చేశాను. మారు మాట్లాడకుండా తీసుకునే సరికి అంతా నోరెళ్ళ బెట్టారు.

"ఈ పానకంలో పుడకని క్షమించాలి. మా సుధకేవో డౌట్లున్నాయి. అన్నీ క్లియర్ చేసుకోకపోతే దానికి నిద్ర పట్టదు. మీకభ్యంతరం లేకపోతే అలా కూర్చుని మాట్లాడుకుందామా?" సుధ మోచేత్తో పొడవగా మా మధ్యలో కొచ్చి అంది ప్రాంజలి.

అతడంగీకరించాడు. అందరం హుస్సేన్‌సాగర్ ఒడ్డున చతికిలబడ్డాం.

"మీరేం చదివారు? ఈ జాబ్ కెందుకొచ్చారు?" సుధారాణి ప్రశ్నించింది.

"యమ్మే చేశాను. పాడతాను. ఆడతాను. మిమిక్రీ చేస్తాను. డ్రమ్స్ వాయిస్తాను.."

"వావ్! ఎన్ని కళలో!" సంబరంగా అరిచింది సుధ.

"ప్చ్... బ్యాడ్‌లక్. సరైన జాబ్ దొరకలేదు. సంపాదన అత్యవసరం. పబ్‌లో డీజే ఐమీన్ డిస్క్ జాకీ పోస్టు ఖాళీగా ఉందని తెలిసివెళ్ళాను. నా పర్సనాలిటీ చూసి బౌన్సర్ జాబిస్తానన్నారు. చెప్పేనుగా డబ్బు అవసరమని. మరో ఆలోచన లేకుండా చేరిపోయాను".

"అంత చదువు చదివి అలాంటి ఉద్యోగం చెయ్యడానికి సిగ్గెయ్యలేదూ?" రమ అడిగింది.

నాకు పూనకం వచ్చేసింది.

"సిగ్గెందుకే. విశ్వకుబేరుడు వారెన్ బఫెట్ పేపర్ బోయ్‌గా జీవితాన్ని ప్రారంభించాడు తెలుసా? యువతకు అద్భుతమైన శక్తి సామర్థ్యాలు, మేధస్సూ ఉన్నాయి. వారు తలచు కుంటే కృషి చేస్తే సాధించలేని విజయాలూ అధిరోహించలేని శిఖరాలూ ఉండవు. అసలు ఏ దేశ భవిష్యత్తు అయినా యువత ప్రతిభ, ప్రజ్ఞ, సృజనాత్మకతల మీద ఆధారపడి ఉన్నాయి తెలుసా? యువతే నవతకి ప్రగతికి పరివర్తనకి ప్రతీక!" ఆవేశంగా లెక్చరిచ్చి వగర్చసాగాను.

"నువ్వేం మాట్లాడుతున్నావే!" విస్తుబోయింది ప్రాంజలి.

విహాన్ మాత్రం "కూల్‌డౌన్. మీ ఉపన్యాసం మైండ్ బ్లోయింగ్" అన్నాడు.

అతడి ఉద్దేశమేంటో తెలీదుగానీ నేను మాత్రం ప్రశంసగానే తీసుకున్నాను. ఫ్రెండ్స్ వైపు చూసి పోజు కొట్టాను.

సుధారాణి ముఖం చిట్లించేసరికి గుటకలు మింగాను.

"నువ్వు కొంచెం లోప్రొఫైల్ మెయిన్‌టెయిన్ చెయ్యి. సుధకి అడ్డం పడకు" చెవి కొరికింది ప్రాంజలి.

వెర్రిగా నవ్వి సర్దుకు కూర్చున్నాను.

"మీ జీతం ఎంత?" ప్రాంజలి అడిగింది.

"నాట్ బ్యాడ్. 15000".

"మీ ప్రతిభకది చాలా తక్కువ. ముష్టి పడేస్తున్నారు" కల్పించుకున్నానో లేదో ప్రాంజలి తలపట్టుకుంది.

నేను వెనకడుగు వేశాను.

"పనిని బట్టే జీతమిస్తారు" అన్నాడతడు.

"మీ మిమిక్రీ విద్య ఏ పాటిదో చూడాలని ఉంది. శాంపిల్ చూపిస్తారా?" రమ కోరింది. నేనూ ఉత్సుకతగా చూశాను. ఇక సుధ అయితే అబ్బురపడుతూ చూసింది.

నలుగురు ప్రముఖ నటుల్నీ, ఇద్దరు రాజకీయ నాయకుల్నీ, కొన్ని జంతువుల అరుపుల్నీ చక్కగా అనుకరించాడు.

తప్పట్లు కొట్టాం. అంతాఆగినా నేను ఆపలేదు. సుధ చూపులు చూసి ఆపేశాను.

"మీరు నాకు చాలా బాగా నచ్చారు. మీ అభిమానినై పోయానంటే నమ్మండి" అంటూనే హ్యాండ్ బ్యాగ్‌లోంచి చిన్న పుస్తకం బయటికి తీసింది. దాన్నతడి ముందుకు చాచి "ఆటోగ్రాఫ్ ప్లీజ్..." అంది సుధారాణి.

సున్నితంగా తిరస్కరిస్తూ "నేను వీఐపి అయ్యాక ఇస్తాను" అన్నాడు.

"వీఐపి అవుతానన్న నమ్మకం ఉందా?" రమ అడిగింది.

"అదేం పిచ్చిప్రశ్న..." అని అడ్డుకోబోయాను గాని ప్రాంజలి నన్ను ఆపింది.

"అయ్యితీరతాను" పిడికిలి బిగించి మరీ చెప్పాడు.

అతడి ఆత్మవిశ్వాసం నాకు నచ్చింది. అతడి మాటలూ, పద్ధతీ, గర్వం లేక పోవడం నన్ను బాగా ఆకట్టుకున్నాయి. ప్రేమాదోమా అంటూ నా వెంట బడే మా కాలేజీ అబ్బాయిల్లో లేని కన్పించని మెచ్యూరిటీ అతడిలో మెండుగా కన్పించింది!

"రేడియో జాకీ కెందుకు ప్రయత్నించకూడదు? ఇవాళ రేపు బోలెడు డిమాండ్ ఉందిగా" ఉండబట్టలేక అన్నాను.

మంచి ప్రశ్న అన్నట్టు చూసింది సుధ. విసుగ్గా చూసింది ప్రాంజలి.

"ఆర్జే? దానికీ ప్రయత్నిస్తున్నాను. ప్రతీక్షణం చాకచక్యంగా సమయస్ఫూర్తితో విరామరహితంగా మాట్లాడుతూ మధ్య మధ్య పాటల్ని అనుసంధానం చేస్తూ శ్రోతల్ని మంత్ర ముగ్ధుల్ని చెయ్యగలనని నా విశ్వాసం".

"ఈ రెండు మాటల్లోనే మమ్మల్ని చేసేశారు" సుధ అంది. నేనేదో చెప్పబోవటం గమనించి, "మీ మాటలు అమృతపు సోనలే. ఆల్ ది బెస్ట్" అంటూ కరచాలనం చేసింది పద్మ.

"మధురమైన గొంతు. దాన్నిండా స్థైర్యం. భాషమీద పట్టు. పలికే ప్రతిపదం మీద విశ్వాసం. కావల్సినంత లోకజ్ఞానం. ఇవన్నీ మీ ఎస్సెట్స్. ఆర్జేగా తప్పక రాణిస్తారు" మనస్ఫూర్తిగా మెచ్చుకున్నాను.

"థాంక్యూ. మీ మాటలు నాకు బలాన్నీ స్ఫూర్తినీ ఇస్తున్నాయి. నేనెప్పటికైనా ఆర్జేనైతే ఆ క్రెడిట్ యావత్తు మీకే దక్కుతుంది..."

నేను పొంగిపోయాను. సుధ మోము ఎర్రబడింది.

"డ్యూటీకి టైమవుతోంది. వెళ్ళాలి. బై..." అతడెళ్ళి పోయాడు.

"నైస్ గై" రమ కామెంట్ చేసింది.

'అతగాడి దగ్గర మార్కులు కొట్టేయాలని సుధ తాపత్రయ పడుతోంటే నువ్వు అడ్డొస్తావేంటే. నీకిలాంటి వాడెందుకూ, ఏ ఇంద్రుడ్నో చంద్రుడ్నో కొని స్తారుగా మీ డాడీ!" అంది నాతో ప్రాంజలి.

"అబ్బెబ్బే.. నాకే ఉద్దేశం లేదే. యదార్థం చెప్పడం కూడా తప్పుగా కన్పిస్తోందా మీకు!"

ఎదురు దాడికి దిగాను.

"మీరాగండే.. అతడి ఫోన్‌నెంబర్ తీసుకోవడం మర్చిపోయాం" బాధగా అంది సుధ.

"నేనొకటి చెప్పనా సుధా? మనమిప్పుడు డిగ్రీ ఫైనల్ ఇయర్లో ఉన్నాం. మనం చదవాల్సిందీ సాధించాల్సిందీ ఎంతో ఉంది. ఇప్పుడీ ప్రేమలూ కాలక్షేపాలూ అవసరమా?" నా స్వరం నాకే వింతగా అనిపించింది. ఎందుకలా మాట్లాడానో కూడా తెలీదు.

నా మిత్రులు ముగ్గురూ నన్నో వింత జంతువులా చూశారు!

•••

కారు డ్రైవ్‌చేస్తూ కాలక్షేపానికి ఎఫ్ఎమ్ రేడియో పెట్టాను.

"హాయ్ ఎవ్రీబడీ... విహంగ వేగంతో విహాన్ని వచ్చేశాను. వెల్కం టు మై షో... మీకు తెలుసు ముందుగా నేను చేసే ప్రార్థన ఏమిటో. ఆర్జేకి కావాల్సిన సమయస్ఫూర్తి మాటల చాతుర్యం చక్కనిగొంతూ అన్నీ ఉన్నాయంటూ నన్ను ప్రోత్సహించి నా ఈ స్థితికి కారణమైన మూడక్షరాల దేవతకి అభివాదాలు అభివందనాలు తెలియజేస్తూ మీ విహాన్... చరిత్రలో ఇవాళ్టికి చాలా చాలా ప్రాముఖ్యత ఉంది. ఎన్నో అద్భుతాలు జరిగిన రోజిది.."

సడన్ బ్రేక్ వేశాను.




అతడు బౌన్సర్ విహాన్! మైగాడ్ ఆర్జే అయ్యాడన్నమాట!

నా ఒళ్ళు ఒక్కసారిగా పులకించింది. అతడు దేవతగా రిఫర్ చేసింది నన్నే!

ఒక అపురూప భావన అనిర్వచనీయమైన అనుభూతి నా అణువణువులోనూ వ్యాపించి కుదిపేసింది.

నా వెనకాలి వాహనాల వాళ్ళు రోడ్డు మధ్య ఆగినందుకు అదేపనిగా హారన్ మోగిస్తున్నారు. నా కారు కదలకపోయేసరికి తిట్టుకుంటూ పక్కనుంచి వెళ్ళిపోతున్నారు.

అవేవీ నా చెవికెక్కటం లేదు. ఒక ఉల్లాస భరితమైన అనుభూతిని ఆస్వాదిస్తూ స్తబ్దుగా ఉండిపోయాను.

ట్రాఫిక్ పోలీసు వచ్చి కారు అద్దం మీద చిన్నగా శబ్దం చేశాడు.

ఇహానికొచ్చి, కారు ముందుకు పోనిచ్చి, ఓ పక్కగా ఆపాను.

విహాన్ వాక్ప్రవాహం సెలయేరులా సాగిపోతూనే ఉంది.

తనతో ఆలోచనలు పంచుకోవాలనుకున్నవాళ్ళు కాల్ చెయ్యమంటూ ఓ ఫోన్ నెంబరు చెప్పాడు.

నా వేలు చకచకా డయల్ చేసింది.

"హలో విహాన్! విజితని... కంగ్రాట్స్ యార్..."

"మీరేనా? రియల్లీ? గాడీజ్‌గ్రేట్? ఇవాళ నిజంగానే మహత్తరమైన రోజు. ఎన్నిరోజులు ఎన్ని గంటలు ఎన్ని నిమిషాలు ఎన్ని సెకన్లు గడిచాయో అన్నిసార్లు అన్ని క్షణాలు తలచిన తపించిన దేవత కరుణించి కాల్ చేసింది. ఇది మీ భిక్షే మేడం... థాంక్యూ థాంక్యూ థాంక్యూ... గోదావరి మీద పడవ ప్రయాణం చేస్తున్నంత హాయిగా హ్యాపీగా ఉంది. ఈ సందర్భంగా ఎప్పటికీ మరుపురాని మరువలేని ఎప్పటికీ మరుగునపడని గోదావరి మీది పాట... మీ కోసం.."

"ఈనాటి ఈ బంధమేనాటిదో
ఏ నాడు పెనవేసి ముడివేసెనో..."

పాట వింటూ వెన్నెల్లో గోదావరి మీద విహరిస్తూ మరో లోకంలో కెళ్ళిపోయాను.

"థాంక్యూ మిస్ దేవతా. ఈ పాట మీకే అంకితం. ఎప్పటికీ మీరు, మీ మాటలే నాకు స్ఫూర్తి.. బై ఫర్ నౌ..."

ఆ పాట విని అతడి మాటలు విన్నాక మా ఇద్దరి మధ్య ఏదో ఎప్పటిదో బంధం ఉన్నట్టు అనుభూతిలో మునిగిపోయాను.

ఆ సాయంత్రమే అతడి నుంచి ఫోన్ వచ్చింది.

"హాయ్ విజితా... మీకు బుల్లి ట్రీట్ బాకీ పడ్డాను. మీరంగీకరిస్తే ఇవాళ తీర్చేస్తాను".

అతడి మాటలు అడిగిన తీరు నచ్చింది. అతడి అభిమానం, సంస్కారం ప్రతి అక్షరంలో పోతపోసుకుని ఆహ్వానిస్తోంటే, వ్యతిరేకంగా జవాబివ్వడమంటే గుండెల్ని మొండి కత్తితో ముక్కలుగా నరకడమే!

"వచ్చేస్తున్నా..."

చక్కగా తయారై బయల్దేరుతోంటే "సినిమా కెళ్దామా" అంటూ ఫోన్ చేసింది సుధారాణి.

"ఒక ఫ్రెండ్ పార్టీ కెళ్తున్నాను".

"ఎవరా ఫ్రెండ్? ఆడా మగా?"

"ఫ్రెండ్‌షిప్‌కి ఆడా మగా అన్న తేడా ఉండదు. స్నేహమంటే ఒక నమ్మకం. ఒక ధైర్యం. ఒక స్ఫూర్తి. మంచికి చెడుకి పక్కన నిలబడే ఒక తోడు. తెల్సిందా?"

"ఇప్పుడు నేనేమన్నానని క్లాసు పీకుతున్నావ్?"

"అహహ. జనరల్‌గా చెబుతున్నాను. ఆ ఫ్రెండ్ నీకు తెలీదులే.."

ఎందుకు విహాన్ పేరు దాచిపెట్టానో, ఎందుకలా అతిగా రియాక్టయ్యానో నాకే తెలీదు! ఏదో తెలీని ఉద్వేగం అమాంతం వచ్చి నా గుండెల్లో చేరిపోతోంది!

విహాన్ చెప్పిన రెస్టారెంట్‌కి చెప్పిన టైంకి వెళ్ళాను.

నన్నుచూస్తూనే చాటంత మొహం చేసుకుని గులాబీ గుచ్ఛాన్ని నా చేతుల్లో పెట్టి ఎయిరిండియా మహారాజులా వంగి ఆహ్వానించాడు.

చిరునవ్వులు చిందిస్తూ మహారాణిలా అనుసరించాను.

ఒక చెయిర్ కొద్దిగా వెనక్కిలాగగా వెళ్ళి కూర్చున్నాను. అతడు నాకిస్తోన్న గౌరవానికి ప్రాముఖ్యతకి నాకు చాలా ఆనందంగా ఉంది.

నా ఎదుటి కుర్చీలో అతడు కూర్చున్నాడు.

"కంగ్రాట్యులేషన్స్ వన్స్‌ఎగైన్. అనుకున్నది సాధించావు. నాకు చాలా హ్యాపీగా ఉంది" షేక్ హ్యాండిచ్చాను.

కంఠం కింది చర్మాన్ని పట్టుకుని అన్నాడు. ప్రామిస్ పూర్వకంగా చెబుతున్నాను. మీ మాటలు నా మీద మంత్రాల్లా పనిచేశాయి. నా ఆత్మవిశ్వాసం డబులయ్యింది. అదే కాన్ఫిడెన్సుతో ఇంటర్వ్యూ ఫేస్ చేశాను. సెలక్టయ్యాను. గొంగళిపురుగు నుంచి సీతాకోకచిలుక వచ్చినట్టుగా బౌన్సర్ నుంచి ఆర్జే పుట్టాడు.."

"ఇది తొలి అడుగు మాత్రమే. ఇంతటితో నీ ప్రయాణం ఆగకూడదు. నువ్వు ఇంకా చాలాదూరం వెళ్ళాలి. ఎన్నో ఎత్తులకు ఎగబాకాలి. నీకు నువ్వే సాటి కావాలి. అప్పుడే నాకు తృప్తి."

"మీ మాటలు నిద్రలో కూడా గుర్తు చేసుకుంటాను. మీరేమీ అనుకోనంటే ఒక సెల్ఫీ తీసుకుంటాను".

కించిత్తు అనీజీగా ఫీలవుతూనే తలాడించాను.

అతడు నా పక్కకొచ్చి తీస్తాడనుకున్నాను. ఊహు. తన ముఖాన్ని తీసుకున్నాడు! చిత్రమైన మనిషి!

సెల్‌లోని తన ఫోటో చూపిస్తూ అన్నాడు. "నా ముఖం దేదీప్యమానంగా వెలిగిపోతోంది కదండీ".

"ఊ"

"సృష్టిలోని ఆనందమంతా దక్కగా ఉక్కిరిబిక్కిరై పోతున్నట్టుగా ఉంది కదండీ.."

"యా...." విసుగు కప్పిపుచ్చుకుంటూ అన్నాను.

"ఎందుకో తెలుసా? ఈ భూమ్మీద అత్యంత అందమైన మనస్సుగల అమ్మాయి నా ఎదురుగా కూర్చుని నన్నే చూస్తోంది గనుక! నా కంటే అదృష్టవంతుడెవరుంటారు చెప్పండి?"

అతడి భావం అర్థమవుతూనే నాలోకి ఆనందం వెల్లువలా తోసుకొచ్చింది.

"కబుర్లు కమ్మగా చెబుతారు" చిన్నగా నవ్వుతూ అన్నాను.

"అదే కదా నా పెట్టుబడి".

"నీకు చక్కని రూపం ఉంది. నీ ముఖంలో హావభావాలు చక్కగా పలుకుతాయి. టీవీ యాంకర్‌గా ప్రయత్నించు. నీ సమయస్ఫూర్తి నిన్ను అక్కడా హిట్ చేస్తుంది. ఆ తర్వాత సినీ రంగంలో ప్రవేశించి హీరో అయినా అయిపోవచ్చు. హిందీ సినిమా హీరో రణవీర్‌సింగ్ ఒకప్పుడు ఆర్జేయే. తెలుసుకదా?"

"యస్సెస్. మీలాంటి శ్రేయోభిలాషి ప్రోత్సాహముంటే మీరన్నవన్నీ అవుతాను".

"నన్ను అతిగా పొగిడేస్తూ అందలం ఎక్కించేస్తున్నారు. నిజానికి నేను ఆ పొగడ్తల్ని ఎంజాయ్ చేస్తున్నాను".

**(ఇంకా వుంది)**

# సెలవుల్లో పిల్లల అల్లరి!

**పరీక్షలు అయిపోయాయి. ఇక ఎండాకాలం సెలవులు ఇచ్చేశారు. మామూలుగా ఆదివారాలు సెలవులు వస్తేనే పిల్లల అల్లరి తట్టుకోవడం కష్టం. ఇక వేసవి సెలవులు రెండునెలలు అంటే ఇల్లు పీకి పందిరి వేస్తారనడంలో సందేహమే అక్కర్లేదు. ఉదయం లేచిన దగ్గర నుంచి పడుకునే వరకూ వారి గురించి జాగ్రత్త తీసుకోవల్సిందే!**

ఇంట్లో ఒక అమ్మాయో, అబ్బాయో ఉన్నారంటే కొంతవరకూ జాగ్రత్తలు తీసుకోగలం కానీ ఇద్దరు పిల్లలున్న ఇంట్లో అయితే తల్లిదండ్రుల కష్టాలు చెప్పనవసరం లేదు. ఒకరితో ఒకరు వాదులాడుకోవడం, దెబ్బలాడుకోవడం, పోటీపడడం, మారాం చేయడం ఇలా చెప్పుకుంటూ పోతే చిట్టా పెద్దదే అవుతుంది. మరి అలాంటి పరిస్థితుల్లో వేసవి సెలవుల్ని ఎలా సద్వినియోగ పర్చుకోవచ్చో, పిల్లల అల్లరిని ఎలా తగ్గించుకోవచ్చో ఈ మార్గాలు మీకోసం!

### బిజీగా ఉంచండి

ఖాళీ సమయం దొరికితేనే కదా పిల్లలు అల్లరి చేసేది. అందుకని ఉదయం లేచిన దగ్గర నుంచి రాత్రి పడుకునే వరకు వాళ్లకు తీరిక లేకుండా చేయండి. మామూలు రోజుల్లో మీరు వాళ్లకు చేసిన పనులన్నీ సెలవుల్లో వారికి వారే చేసుకునేలా ప్రోత్సహించండి. వాళ్లంతట వాళ్లే ఏమేం చేయాలో ప్రణాళిక ఏర్పరుచుకునేలా చూడండి. దీనివల్ల వారికి కూడా అది పాటించాలనే ఆసక్తి కలుగుతుంది. దాన్లో ఏమైనా మార్పులు చేర్పులు ఉంటే మీ సలహాలివ్వండి. కేవలం ఆటలే కాక కొన్ని కొన్ని పుస్తకాలను ఇచ్చి చదవమని ప్రోత్సహించండి. మీరు చేసే పనులలో వారిని కూడా భాగస్వామ్యం చేయించండి. చిన్న చిన్న పనులు వారికి కూడా అప్పచెప్పండి. అలాగే ఉదయం లేదా సాయంత్రం వ్యాయామం, యోగా వంటివి చేసేలా ప్రోత్సహిస్తే మంచిది. సమయానికి తినడం కూడా ముఖ్యమే. కొన్ని స్కూళ్లు వేసవిసెలవుల్లో పిల్లలకు ప్రాజెక్ట్ వర్క్ పేరుతో హోమ్‌వర్క్‌లు ఇస్తుంటాయి. అయితే చాలామంది పిల్లలు సెలవుల ప్రారంభంలో టైంపాస్ చేసి సెలవులు పూర్తవుతాయనగా ఆదరాబాదరాగా ఆ పని పూర్తి చేస్తారు, మరికొందరేమో తొలిరోజుల్లోనే పూర్తి చేసి మిగిలిన రోజులలో దానిగురించి పట్టించుకోకుండా వదిలేస్తారు. ఇలాకాకుండా ముందు నుండీ రోజుకు కొంచెం కొంచెం చొప్పున చేసుకునేవిధంగా వారికి గైడెన్స్ ఇవ్వడం మంచిది.

### శిక్షణకు పంపండి

వేసవిలో పిల్లలకు బోర్ కొట్టకుండా ఉండడానికి అనేక సంస్థలు నైపుణ్యాలనిచ్చే శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నాయి. కొందరు ఫ్రీగా నేర్పిస్తే మరికొందరు డబ్బులు తీసుకుని నేర్పిస్తుంటారు. ఆటలు, స్విమ్మింగ్, మ్యూజిక్ ఇలాంటివే కాకుండా సృజనాత్మకత పెంచే భాషా నైపుణ్యాలు, పదజాలాలు నేర్పించే శిక్షణా తరగతులు సమ్మర్ క్యాంప్స్ చాలానే ఉన్నాయి. కాబట్టి పిల్లల ఆసక్తిని బట్టి వారిని ఇలాంటి వాటిలో చేర్పించడం ఉత్తమం. దీంతో వారు రోజూ ఈ తరగతులకు వెళ్లి రావడం, ఇంట్లో సాధన చేయడంతో సమయం గడిచిపోతుంది. ఇక అల్లరికి తావుండదు.

### బయట ప్రాంతాలకు

వేసవి సెలవులొచ్చాయంటే చాలు పిల్లలు అమ్మమ్మ, నాన్నమ్మ దగ్గరికో లేక ఇతర బంధువుల ఇళ్లకో వెళ్దామని మారాం చేస్తుంటారు. ఇలా సరదాగా వారిని తీసుకుని వెళ్లిరావడం మంచిదే. అందరూ కలిసి బంధువుల ఇళ్లకు వెళ్లడం వల్ల వారితో సత్సంబంధాలు మెరుగుపడే అవకాశం ఉంటుంది. అలాగే మీ పిల్లలకు మీ బంధువులతో వారి పిల్లలతో బంధాలు దృఢమవుతాయి. వారితో కలిసి ఆడుకుంటారు. కాబట్టి అల్లరి కూడా చేయరు. అయితే అక్కడ వాళ్లతో ఎలా మెలగాలి అనేది కూడా ముందే పిల్లలకు చెప్పి తీసుకెళ్లడం ఉత్తమం. దీనివల్ల బంధువుల పిల్లలతో గొడవలు పడే అవకాశం ఉండదు. అంతేకాదు పిల్లల్ని విహారంతో పాటు విజ్ఞానాన్ని అందించే ప్రదేశాలకు తీసుకెళ్లడం ఉత్తమం. దీనివల్ల వారు సెలవుల్లో కొత్త విషయాలు నేర్చుకునే అవకాశం ఉంది.

### ఇంట్లోనే శిక్షణ

కొంతమంది తల్లిదండ్రులకు పిల్లల్ని ఎండలో శిక్షణ తరగతులకు పంపడం ఇష్టం ఉండదు. ఇలాంటి వారు ఇంట్లోనే పిల్లల తెలివితేటల్ని పెంచి వారి బోర్‌డమ్‌ని తగ్గించే ఇండోర్ గేమ్స్ నేర్పించడం మంచిది. లేదా ఇంటికే ట్యూటర్‌ని పిలిపించి ఏదైనా నేర్పిస్తే మంచిది. లేదంటే ఆన్‌లైన్ గేమ్స్, టీవీ అంటూ సమయం వృథా చేసే అవకాశం ఉంటుంది. అలాగే గేమ్స్ అన్నాం కదా అని రోజంతా వాటిపైనే గడపకుండా వాటికోసం నిర్ణీత సమయాన్ని కేటాయించాలి. విజ్ఞానం, శారీరక దృఢత్వం పెంపొందించే గేమ్స్‌కు ప్రాధాన్యం ఇవ్వడం మంచిది. ఈ సమయంలోనే వారికి పై తరగతికి అవసరమైన జ్ఞానాన్ని అందజేస్తే మంచిది. దీనివల్ల వారు కొత్త తరగతిలో కొత్త పాఠాలతో ఇబ్బంది పడకుండా ఉంటారు.

\- నివేదిత

# రామాయణం

83

**ఆకాశమధ్యంలోకి సూర్యుడు ప్రవేశించిన సమయాన్ని 'విజయం' అంటారు అన్నాడు రాముడు. యుద్ధానికి అంతకన్నా మంచి ముహూర్తం లేదన్నాడు. లంకపై దాడికి సర్వ సైన్యాలనూ హెచ్చరిస్తూ, రావణుని అంతు చూసేందుకు అదే సరైన లగ్నం అన్నాడు. వానర వీరులను ఉత్సాహపరిచాడు. సైన్యంసహా రాత్రింబవళ్ళు నడచి దక్షిణసముద్రతీరంలోని మహేంద్రగిరికి చేరుకున్నాడు. అక్కడ విడిది చేశాడు.**

## రావణుని ఆలోచన:విభీషణుని వేదన

దేవతలు కూడా ప్రవేశించలేని లంకానగరం లోనికి ఓ వానరుడు ప్రవేశించాడు. ప్రవేశించడమే కాదు, ఒంటరిగా యుద్ధం చేసి వేలాది సైనికుల్ని మట్టుబెట్టాడు. అంతటితో ఆగలేదు. లంకను కాల్చాడు. కాల్చి, అదురూ బెదురూ లేకుండా వెనుతిరిగాడు. అంటే... వజ్రసమానమైన లంకకు బెజ్జం పడింది. శత్రువులకు దారి ఏర్పడింది. దీనిని చూస్తూ ఊరుకుంటే లంకకు ముప్పు తప్పదు. అరికట్టాలి. అడ్డుకోవాలి. ముందుగానే మేల్కొవాలి అనుకున్నాడు రావణుడు. జరగబోయే పరిణామాలను ముందే ఊహించాలనుకున్నాడు. మంత్రి మండలిని అత్యవసరంగా సమావేశపరిచాడు.

వేళకాని వేళ రాజు సమావేశాన్ని ఏర్పరిచాడంటే... ఏదో కష్టకాలం దాపురించిందనుకున్నారు మంత్రులూ, ముఖ్యులూ. ఉన్నపళంగా వచ్చి రాజసభను అలంకరించారు. రాజాజ్ఞ కోసం వేచి చూడసాగారు. సింహాసనం పైనుండి లేచి నిల్చున్నాడు రావణుడు. మాట్లాడరానిది మాట్లాడబోతున్నట్టుగా, సిగ్గుపడుతున్నట్టుగా చేతివేళ్ళను నలచుకున్నాడు. అప్పుడు చెప్పాడిలా.

"మంత్రులారా! రామదూతనంటూ ఓ వానరుడు ఇటీవల ఇక్కడకు వచ్చాడు. వచ్చినవాడు వచ్చినట్టు ఉండక, నేను అపహరించి తెచ్చిన రాముని భార్య సీతతో మాట్లాడాడు. ఆమెతో మాట్లాడడమే కాదు, మన వీరుల్ని చంపి, నగరాన్ని కాల్చి మరీ వెళ్ళిపోయాడు. ఈ సంగతి మీకు తెలిసిందే! అయినా ఎందుకు చెబుతున్నానంటే... ఈ అల్లరి ఇంతటితో ఆగదని నాకు అనిపిస్తోంది. రాముడు వీరుడు. అతను తలచుకుంటే సముద్రజలాల్ని స్తంభిస్తాడు. సముద్రం మీద సేతువు నిర్మించినా ఆశ్చర్యపోనక్కరలేదు. ఒకవేళ సేతువు నిర్మించాడా, అతను వానర సైన్యాలతో లంకను ముట్టడించడం ఖాయం."

లంక మీదికి రామదండు రానున్నదంటే... భయపడ్డారంతా. ఒకరిని ఒకరు అయోమయంగా చూసుకున్నారు.

రావణుడు మళ్ళీ అన్నాడిలా.

"ఒకవేళ వానరసైన్యాలతో రాముడు లంకను ముట్టడిస్తే నగరాన్నీ, ప్రజలనూ ఎలా రక్షించాలో మీ మీ అభిప్రాయాలను నిర్మొహమాటంగా నాకు తెలియజేయండి. విజయానికి సమాలోచనే మూలం. దానిని శాస్త్రదృష్టితో ఆలోచించి చెప్పాలి. ఐకమత్యంగా మీరు చేసే నిర్ణయాలు మహారాజులకు శిరోధార్యాలు. బలాబలాలు గుర్తించక, తారతమ్యాలు తెలియక ఇష్టానుసారం మీరు నిర్ణయాలు తీసుకుంటే అది మీకే కాదు, మొత్తం రాజ్యానికే ప్రమాదం అని గుర్తించండి. పరిస్థితిని సమగ్రంగా చర్చించి మరీ ఒక నిర్ణయానికి రండి."

"అలాగే ప్రభూ" అన్నది మంత్రిమండలి. ఆలోచనలో పడ్డది. ముందుగా ప్రహస్తుడు తేరుకున్నాడు. అతను ప్రధానమంత్రేగాక సైన్యాధ్యక్షుడు కూడా. అన్నాడిలా.

"మహారాజా! సీతను అపహరించి, చేజేతులా ప్రమాదాన్ని కొని తెచ్చానని బాధపడుతున్నారేమో! అందుకు మీరు బాధపడనవసరం లేదు. అలాగే ఆ వానరుడి సంగతి ఆలోచిస్తే... మనల్ని గెలిచేదెవరు? మనల్ని మించేదెవరు? మనంతటివారం మనం అనుకుని మనం ఏమరపాటుగా ఉన్న కారణంగానే ఆ వానరుడు లంకలో ప్రవేశించగలిగాడని విన్నవించుకుంటున్నాను. కల్లోలాలు సృష్టించడం కోతులకు అలవాటు. సృష్టించి పారిపోయింది కోతి. లేకపోతే..."

**వజ్ర సమానమైన లంక భద్రతకు బెజ్జం పడింది, ముందే మేల్కోవాలనుకున్నాడు రావణుడు. మంత్రిమండలిని అత్యవసరంగా సమావేశపరిచాడు. విభీషణుడు రావణుడికి హిత వాక్యాలు చెప్పి సత్యదర్శనం చేశాడు. సీతను అపహరించి తెచ్చిన నాటి నుండే లంకలో లెక్కకు మిక్కిలి అపశకునాలు తోస్తున్నాయి, ఆమెను సగౌరవంగా రాముడికి అప్పగిస్తే సమస్య తీరిపోతుందని అన్నాడు. అందుకు రావణుడెలా స్పందించాడు?**

అతని మాట పూర్తి కానేలేదు. మధ్యలో కల్పించుకున్నాడు రావణుడు. అన్నాడిలా.

"చేతికి చిక్కిన శత్రువు పారిపోవడమే పెను ప్రమాదం. దాని గురించే ఆలోచించమంటున్నాను."

రాముడి గురించీ, వానరసేన గురించీ మహారాజు బాగా భయపడుతున్నాడని అర్థం చేసుకున్నాడు ప్రహస్తుడు. చెప్పాడిలా.

"నగరాన్ని గురించి, నగర ప్రజల గురించి మీరు చింతించాల్సిన అవసరం లేదు మహారాజా! నేను తగిన ఏర్పాట్లు చేస్తాను. అలాగే మీరు అనుమతిస్తే కిష్కింధపై దండెత్తి, ఆ రామలక్ష్మణులనూ, వానరసైన్యంసహా సుగ్రీవుణ్ణీ తెగటార్చి వస్తాను."

"సెబాస్" అన్నాడు రావణుడు. మెచ్చుకోలుగా ప్రహస్తుణ్ణి చూశాడు.

మంత్రులకు మహారాజు మనసు తెలిసింది. దాంతో వజ్రదంష్ట్రుడు, నికుంభుడు, వజ్రహనులాదిగా అంతా రాజును మెప్పించే విధంగా మాట్లాడారు.

తమకు సమస్త ఆయుధాలూ ఉన్నాయన్నారు. తక్షకుడూ, వాసుకీవంటి నాగుల్ని జయించిన గొప్ప సైన్యం ఉన్నదన్నారు. ఇంద్రుని జయించిన మేఘనాథుని అండ ఉన్నదన్నారు. ఆజ్ఞ ఇవ్వండి చాలు అన్నారు. రామ లక్ష్మణులనూ, వానరసైన్యంసహా సుగ్రీవుణ్ణీ ఇట్టే హతమార్చి వస్తామన్నారు. ఆయుధాలు గాలిలో ఆడిస్తూ బలగర్వాన్ని ప్రదర్శించారు. ప్రగల్భాలు పలికారు.

రాజసభలో యుద్ధవాతావరణం నెలకొంది. నిలబడి గోల చేయసాగారంతా. వారందర్నీ వారించాడు నీతికోవిదుడు విభీషణుడు.

"దయచేసి కూర్చోండి." అన్నాడు. కూర్చున్నారంతా. అప్పుడు అన్న రావణుణ్ణి చూశాడు విభీషణుడు. చేతులు జోడించి అతనికి నమస్కరించాడు. అన్నాడిలా.

"అన్నా! నీకు తెలియంది కాదు, చెప్పడం నా ధర్మం కాబట్టి చెబుతున్నాను. సామ, దాన, భేదాలు మూడూ విఫలమైతేనే దండానికి పూనుకోమంటారు పెద్దలు. అప్పుడు కూడా ఇంద్రియలోలుడు, పిరికిపంద, బాలుడు, రాజకార్యాల్లో ఆసక్తి, దైవసహాయం లేని వారి మీద బాగా తర్కించి మరీ యుద్ధాన్ని ప్రకటించమన్నారు.

అడుగుతున్నానని ఏమీ అనుకోకపోతే రాముడిలో నేను చెప్పిన అవలక్షణాలు ఏమైనా ఉన్నాయా?"

ఏమో అన్నట్టుగా పెదవి విరిచి, కళ్ళు విప్పార్చాడు రావణుడు.

"నాకు తెలిసి రాముడికి ఎలాంటి అవలక్షణాలూ లేవు. ఆయన ఇంద్రియాల్ని జయించాడు. ఏమర



పోటు లేని వ్యక్తి. ప్రచండవిక్రమశాలి. అనంత వానరసైన్యం ఆయన సొంతం. అలాంటి మహావీరునితో నిర్లక్ష్యంగా యుద్ధానికి దిగడం మనకే ప్రమాదం. అయినా రాముడితో యుద్ధం దేనికి? ఆయన ఎలాంటి అపకారమూ మనకి చెయ్యలేదే!" అని ఆగాడు విభీషణుడు.

"చెయ్యలేదు, కానీ..." అని ఏదో చెప్పబోయి అంతలోనే మాటల్ని మింగేశాడు రావణుడు.

"అన్నా తప్పు మనది! ఆ తప్పు నువ్వు చేశావు. ఒంటరిగా ఉన్న సీతమ్మను ధర్మవిరుద్ధంగా అపహరించి తీసుకొచ్చింది నువ్వు. అవునా? కాదా?" అడిగాడు విభీషణుడు.

రావణుని దగ్గర నుంచి సమాధానం లేదు. సమాధానం చెప్పలేక, సిగ్గుతో తల వంచుకోలేక కళ్ళు మూసుకున్నాడతను.

"మన ఖర దూషణాదుల్ని రాముడు చంపలేదా అని నువ్వు అంటావేమో! ఆ మాట అన్నావంటే అంతకంటే అవివేకం మరొకటి లేదు. రామలక్ష్మణులతో కయ్యానికి కాలు దువ్వించెదెవరు? మనవాళ్ళే! వారి మానాన వారున్న రామలక్ష్మణుల మీద మన వాళ్ళే యుద్ధం ప్రకటించారు. ఆత్మరక్షణకోసం వారిని హతమార్చాడు రాముడు. అది తప్పు కాదు కదా? ఆలోచించు." చెప్పాడు విభీషణుడు.

కళ్ళు తెరిచాడు రావణుడు. తమ్ముణ్ణి అసహనంగా చూశాడు.

"ఎత్తి చూపిస్తున్నానని అనుకోకపోతే... మహారాజా! నువ్వు సీతాదేవిని ఆశించిన కారణంగానే మనకి ఈ ఆపద వచ్చింది. పరుల భార్యను ఆశించడం అధర్మం. ఆశిస్తే ఇంతే! సంపదలూ, ఆయువూ, యశస్సూ నశిస్తాయి."

అలాగా అన్నట్టుగా వ్యంగ్యంగా సన్నగా నవ్వాడు రావణుడు.

"అన్నా! జరిగిందేదో జరిగిపోయింది. ఇప్పటికైనా మించిపోయింది లేదు. నేను చెబుతున్నానని నువ్వు ఏమీ అనుకోకపోతే ఓ పని చెయ్యి! సీతను తీసుకువెళ్ళి సగౌరవంగా రాముడికి అప్పగించు. సమస్య తీరిపోతుంది. చేతులు జోడించి నమస్కరించి చెబుతున్నాను, నా మాట విను. ధర్మవిరుద్ధంగా ప్రవర్తించకు." అని చేతులు పట్టుకుని, అన్నను మరింతగా బతిమాలేందుకు విభీషణుడు రెండు అడుగులు ముందుకు వేశాడో లేదో అతన్ని చేయి ఎత్తి వారించాడు రావణుడు. రాజాజ్ఞను అనుసరించి ఉన్న చోటనే ఉండిపోయాడు విభీషణుడు.

మనసుకు తగ్గట్టుగా మంత్రులు మాట్లాడి ఆనందింపచేశారు. హాయి హాయనిపించింది. తమ్ముడు అందుకు విరుద్ధంగా మాట్లాడాడు. బాధగా ఉంది. తప్పు చేశాడా తను? ఆత్మ విమర్శకు లోనైనాడు రావణుడు.

"ఇదే విషయం మీద రేపు మళ్ళీ మాట్లాడుకుందాం. అంత వరకు సభ చాలిస్తున్నాను." అన్నాడు రావణుడు. అక్కడ నుంచి వెళ్ళిపోయాడు.

ఆ రోజు గడిచింది.

తెల్లారుతూనే విభీషణుడు, మహారాజు మందిరానికి బయల్దేరాడు. అన్నకు అన్ని రకాలుగా నచ్చజెప్పాలి. రాముడితో యుద్ధం కూడదని చెప్పాలి. ప్రమాదం నుంచి రాక్షసజాతిని గట్టెక్కించాలి అన్నది అతని ధ్యేయం. అందుకు అనుగుణంగానే మందిరానికి చేరుకుంటూనే అన్నకు జేజేలు పలికాడు విభీషణుడు. తర్వాత అన్నకు సాష్టాంగ నమస్కారం చేశాడు. వినయంగా చేతులు కట్టుకుని నిల్చున్నాడు. ప్రసన్నుడయ్యాడు రావణుడు. సోదరప్రేమతో పులకించిపోయాడు. అది గమనించిన విభీషణుడు అన్నాడిలా.

"అన్నా! నీ హితం కోరి నేను విన్నవీ కన్నవీ నీకు చెబుతున్నాను. దయచేసి శ్రద్ధగా విను. ఏనాడైతే సీతను అపహరించి తెచ్చి, ఈ లంకలో నువ్వు పెట్టావో ఆనాటి నుంచే అపశకునాలు లెక్కకు మిక్కిలిగా తోస్తున్నాయి. పవిత్రమంత్రాలతో హవిస్సులు అగ్నిలో వేస్తినా చిటపటలూ, పొగలేకాని, జ్వాలలు రావడం లేదు. అలాగే అగ్నిగృహాల్లోనూ, వేదస్వాధ్యాయాలు జరిగే చోటా పాములు తిరుగుతున్నాయి. గోగణాల పొదుగులు శుష్కిస్తున్నాయి. ఏనుగులు, ఒంటెలు, గుర్రాలు, కంచరగాడిదలు మేతలు ముట్టడం లేదు. పైగా కన్నీరు కారుస్తున్నాయి. మందిరాలపై కాకులు గుంపులుగా చేరుతున్నాయి. కర్ణకఠోరంగా అరుస్తున్నాయి. ఇవన్నీ నీ మంత్రులకూ, ఆప్తులకూ తెలియనివి కావు. తెలుసు. తెలిసినా నీకు చెప్పడానికి భయపడుతున్నారు. నా మాటలు నువ్వు నమ్మకపోతే వేరే ఎవరినైనా పిలిచి కనుక్కో! నీకే తెలుస్తుంది."

సరేనన్నట్టుగా తలూపాడు రావణుడు.

"ఈ అనర్థాలన్నీ తొలగించుకునేందుకు ఒకే ఒక్క ఉపాయం ఉందన్నా! అది... సీతను రాముడికి నువ్వు అప్పగించడం."

"విభీషణా" కోపంతో అరిచాడు రావణుడు.

"నీ పరాక్రమం తెలియకో, లేదంటే బతుకు మీది ఆశతోనో నేను ఈ మాట చెప్పడం లేదన్నా! నువ్వే ఆలోచించు. బాగా ఆలోచించి ఓ నిర్ణయానికి రా! తర్వాత నీ ఇష్టం."

"నా ఇష్టం కాకపోతే నీ ఇష్టమా? మహారాజుగా నేనెప్పుడు ఏం చెయ్యాలో నాకు బాగా తెలుసు. అయినా ఇప్పుడు వచ్చి పడిన ముప్పేం ఉందిరా? ఎందుకు ఇంతగా భయపడుతున్నావు?" అడిగాడు రావణుడు.

ఏం చెప్పాలో తెలియక వెర్రిచూపు చూశాడు విభీషణుడు.

"తెచ్చిన సీతను తిరిగి ఇవ్వడం జరగదుగాక జరగదు. అలాగే నేను బందీ చేసిన సీతను రాముడు విడిపించడం కూడా జరగదు. వానరసైన్యాలతోనే కాదు, మహేంద్రసమేతుడై దేవతలు అందరి సహా వచ్చినా రాముడు నా ముందు నిలవడం అసాధ్యం. రాజ్యం లేని రాముడు రాజు ఎలా కాడో అలాగే భార్యను కోల్పోయిన రాముడు ఇక సీతకు భర్త కాడు, కాలేడు." ఖరాఖండీగా చెప్పాడు రావణుడు.

నిశ్చేష్టుడయ్యాడు విభీషణుడు. నోరెళ్ళబెట్టి చూడసాగాడు.

"చాలు! నిన్నటి నుంచి రాముని గురించి చెప్పి చెప్పి బాగా అలసిపోయావు. వెళ్ళు, వెళ్ళి విశ్రాంతి తీసుకో!" అన్నాడు రావణుడు. అయినా కదలక నిల్చున్న విభీషణుడిని నిరసనగా ఓ చూపు చూసి తానే మందిరం అంతర్భాగంలోనికి చరచరా వెళ్ళిపోయాడు రావణుడు. అన్న అలా విసవిసా నడచి వెళ్ళిపోవడాన్ని జీర్ణించుకోలేని విభీషణుడు తప్పనిసరై అక్కణ్ణుంచి నిష్క్రమించాడు. మందిరం బయటికి వచ్చాడు. భరించలేనంతగా కాకిగోల వినవచ్చింది. తలెత్తి మందిరం కేసి చూశాడు. మంచుకొండలా మెరిసిపోయే రావణమందిరం, కాకుల గుంపుతో చచ్చిన దున్నపోతులా కనిపించింది. కన్నీరుపెట్టుకున్నాడు విభీషణుడు. మెల్లగా నడిచాడక్కణ్ణుంచి.

-అరణి

# సౌభాగ్య చక్రం

ఏప్రిల్ 20 నుంచి
ఏప్రిల్ 26 వరకు

శ్రీ బిజుమళ్ళ బిందుమాధవశర్మ

**మేషం (మార్చి 21 - ఏప్రిల్ 20 మధ్య పుట్టినవారు)**

వివాహాది శుభకార్యాలు, ఆర్థిక వ్యవహారాలు, విద్యా విషయాలు, ప్రయాణాలపై ఈ వారం దృష్టి పెడతారు. బుధ, గురువారాల్లో వివాహాది శుభకార్యాల్లో పాల్గొంటారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు సేకరిస్తారు. స్పెక్యులేషన్లలో జాగ్రత్త. 22, 23, 24 తేదీల్లో ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. పెట్టుబడులు లాభిస్తాయి. విరాళాలు, వైద్య విషయాలకు ఖర్చు చేస్తారు. 25, 26 తేదీల్లో పెట్టుబడులకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. ఆర్థికపరమైన వ్యూహాలు ఫలిస్తాయి. సమావేశాలు, చర్చల్లో నిదానం అవసరం.

**వృషభం (ఏప్రిల్ 21 - మే 21 మధ్య పుట్టినవారు)**

వృత్తి, వ్యాపారాలు, వివాహాది వేడుకలు, పెట్టుబడులు, ఆర్థిక విషయాలకు ఈ వారం ప్రాధాన్యం ఇస్తారు. బుధ, గురువారాల్లో కొత్త ప్రాజెక్టుల ప్రారంభానికి అనుకూలం. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి. 22, 23, 24 తేదీల్లో జనసంబంధాలు విస్తరిస్తాయి. శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. పందాలు, పోటీల్లో విజయం సంభవం. న్యాయ వివాదాల్లో పైచేయి సాధిస్తారు. 25, 26 తేదీల్లో పెన్షన్, బీమా, బ్యాంకింగ్, మ్యూచువల్ ఫండ్ రంగాల వారికి శుభప్రదం. ఆత్మపరిశీలన చేసుకుంటారు. రుణప్రయత్నాలు ఫలించకపోవచ్చు.

**మిథునం (మే 22 - జూన్ 21 మధ్య పుట్టినవారు)**

విద్య, వృత్తి, వ్యాపారాలు, వేడుకలు, జనసంబంధాలపై ఈ వారం దృష్టి సారిస్తారు. బుధ, గురువారాల్లో విద్యార్థులకు శుభప్రదం. దూరంలో ఉన్న ప్రియతములకు సంబంధించి కీలక సమాచారం సేకరిస్తారు. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. 22, 23, 24 తేదీల్లో వృత్తి, వ్యాపారాలకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు. శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది. ఆరోగ్యం, యోగ,. ధ్యానాలపై దృష్టి పెడతారు. 25, 26 తేదీల్లో రాజకీయ, సినీ రంగాల వారు గౌరవ మర్యాదలు అందుకుంటారు. ప్రత్యర్థులపై ఒక కన్నేసి ఉంచండి.

**కర్కాటకం (జూన్ 22 - జులై 22 మధ్య పుట్టినవారు)**

ప్రేమానుబంధాలు, ఆర్థిక వ్యవహారాలు, వేడుకలు, పెట్టుబడులపై ఈ వారం దృష్టి పెడతారు. బుధ, గురువారాల్లో రియల్ ఎస్టేట్ రంగంలోని వారికి శుభప్రదం. కుటుంబసభ్యుల కోసం ఖర్చులు అధికం. 22, 23, 24 తేదీల్లో పెట్టుబడులు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. 25, 26 తేదీల్లో వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. ఉద్యోగపరమైన సమావేశాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. విందు వినోదాల్లో పరిమితి పాటించాలి.

**సింహం (జులై 23 - ఆగస్టు 23 మధ్య పుట్టినవారు)**

విద్య, బదిలీలు, వేడుకలు, ప్రముఖులతో చర్చలు, చిన్నారుల విషయాలపై ఈ వారం దృష్టి సారిస్తారు. బుధ, గురువారాల్లో వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక సమాచారం లభిస్తుంది. కాంట్రాక్టులు, అగ్రిమెంట్ల విషయంలో ప్రతికూలత తప్పకపోవచ్చు. 22, 23, 24 తేదీల్లో బదిలీ ప్రయత్నాలు ఫలిస్తాయి. కీలక పదవులు అందుకుంటారు. పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. 25, 26 తేదీల్లో సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో సత్ఫలితాలు సాధిస్తారు. చిన్నారులు, ప్రియతముల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

**కన్య (ఆగస్టు 24 - సెప్టెంబర్ 22 మధ్య పుట్టినవారు)**

విద్యా విషయాలు, వృత్తి, వ్యాపారాలు, పెట్టుబడులు, సమావేశాలకు ఈ వారం ప్రాధాన్యం ఉంటుంది. బుధ, గురువారాల్లో ఆర్థిక విషయాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సమావేశాల్లో సౌకర్యం లోపించే అవకాశం ఉంది. 22, 23, 24 తేదీల్లో వాహనాల కొనుగోలుకు, ప్రయాణాలకు అనుకూలం. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. శుభవార్త అందుకుంటారు. 25, 26 తేదీల్లో సమావేశాలకు ఏర్పాట్లు చేస్తారు. గృహనిర్మాణం, స్థలసేకరణకు సంబంధించిన ప్రయత్నాలకు ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది.

**తుల (సెప్టెంబర్ 23 - అక్టోబర్ 23 మధ్య పుట్టినవారు)**

పెట్టుబడులు, బదిలీలు, విద్యా విషయాలు, వృత్తి వ్యాపారాలకు ఈ వారం ప్రాధాన్యం ఉంటుంది. బుధ, గురువారాల్లో పెట్టుబడులు లాభిస్తాయి. బ్యాంకులతో పనులు పూర్తవుతాయి ఆరోగ్యం పట్ల శ్రద్ధ అవసరం. 22, 23, 24 తేదీల్లో ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. డిపాజిట్లపై మంచి ప్రతిఫలం అందుకుంటారు. 25, 26 తేదీల్లో పెట్టుబడులు లాభిస్తాయి. విలువైన పత్రాలు అందుకుంటారు. ఆర్థిక విషయాల్లో సన్నిహితులు మొహమాట పెట్టే అవకాశం ఉంది.



**వృశ్చికం (అక్టోబర్ 24 - నవంబర్ 22 మధ్య పుట్టినవారు)**

శ్రీవారు, శ్రీమతి విషయాలు, ఆర్థికపరమైన వ్యూహాలు, సమావేశాలు, పెట్టుబడులకు ఈ వారం అనుకూలం. బుధ, గురువారాల్లో సినీ, రాజకీయ రంగాల వారికి జనసంబంధాలు విస్తరిస్తాయి. భాగస్వామి వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. 22, 23, 24 తేదీల్లో సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. జనసంబంధాలు విస్తరిస్తాయి. శ్రీవారు, శ్రీమతి వైఖరి ప్రోత్సాహకరం. 25, 26 తేదీల్లో ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. స్పెక్యులేషన్లు, పెట్టుబడులు లాభిస్తాయి. ప్రియతముల కోసం విలువైన వస్తువులు సేకరిస్తారు. ఖర్చులు అధికం.



**ధనుస్సు (నవంబర్ 23 - డిసెంబర్ 21 మధ్య పుట్టినవారు)**

వృత్తి, వ్యాపారాలు, ప్రేమానుబంధాలు, ఆరోగ్యం, సమావేశాలపై ఈ వారం దృష్టి పెడతారు. బుధ, గురువారాల్లో ఆర్థిక విషయాల్లో ప్రోత్సాహకరంగా ఉంటుంది. బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. సన్నిహితుల ఆరోగ్యం కలవరపెడుతుంది. 22, 23, 24 తేదీల్లో శ్రమకు తగిన ప్రతిఫలం అందుకుంటారు. సినీ, రాజకీయ రంగాల వారికి సంకల్పం నెరవేరు తుంది. విందు వినోదాల్లో పాల్గొంటారు. 25, 26 తేదీల్లో కొత్త ప్రాజెక్టులు చేపడ తారు. ఆస్పత్రులు, హోటల్, రిటైల్ రంగాల వారికి శుభప్రదం. ఆరోగ్యం పట్ల శ్రద్ధ చూపించాలి.

**మకరం (డిసెంబర్ 22 - జనవరి 20 మధ్య పుట్టినవారు)**

పొదుపు పథకాలు, ప్రేమానుబంధాలు, పెట్టుబడులు, వేడుకలకు ఈ వారం అనుకూలం. బుధ, గురువారాల్లో సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. చిన్నారుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది. 22, 23, 24 తేదీల్లో వేడుకల్లో పాల్గొంటారు. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం. ప్రియతములతో ఉల్లాసంగా గడుపుతారు. పొదుపు పథకాలపై మంచి ప్రతిఫలం అందుకుంటారు. 25, 26 తేదీల్లో రాజకీయ, సినీ రంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాల్లో ఆటంకాలు ఎదురయ్యే అవకాశం ఉంది.

**కుంభం (జనవరి 21 - ఫిబ్రవరి 18 మధ్య పుట్టినవారు)**

బదిలీలు, మార్పులు, ప్రియతముల కలయిక, పెట్టుబడులు, వేడుకలపై ఈ వారం దృష్టి పెడతారు. బుధ, గురువారాల్లో సమావేశాలు, ప్రయాణాలకు ఏర్పాట్లు చేసుకుంటారు. వేడుకల్లో కొంత అసౌకర్యం కలిగే అవకాశం ఉంది. 22, 23, 24 తేదీల్లో వృత్తి, వ్యాపారాల్లో మార్పులకు అనుకూలం. తల్లిదండ్రుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. ప్రముఖులను కలుసుకుంటారు. 25, 26 తేదీల్లో బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. ఇంటి కోసం విలువైన వస్తువులు సమకూర్చుకుంటారు. ఆర్థిక విషయాల్లో కుటుంబ సభ్యుల వైఖరి మనస్తాపం కలిగిస్తుంది.

**మీనం (ఫిబ్రవరి 19 - మార్చి 20 మధ్య పుట్టినవారు)**

విద్య, ఆర్థిక విషయాలు, కుటుంబ వ్యవహారాలు, బదిలీలు, వేడుకలకు ఈ వారం ప్రాధాన్యం ఉంటుంది. బుధ, గురువారాల్లో ఆర్థిక విషయాలకు సంబంధించిన సమాచారం సేకరిస్తారు. సన్నిహితుల ఆరోగ్యం కలవరం కలిగిస్తుంది. 22, 23, 24 తేదీల్లో విద్యార్థులకు శుభప్రదం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. దూరంలో ఉన్న వ్యక్తులకు సంబంధించి ముఖ్య సమాచారం అందుకుంటారు. 25, 26 తేదీల్లో వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. పైఅధికారులతో చర్చల సమయంలో జాగ్రత్తగా వ్యవహరించాలి.

# నవ్య సినిమా

## ఎవరూ చూడని వాటికి అవార్డులా?

'బాహుబలి'కి జాతీయ స్థాయి అవార్డు రావడాన్ని చాలా మంది విమర్శిస్తున్నారు. అలాంటి వారికి ఆ సినిమా కథా రచయిత, దర్శకుడు రాజమౌళి తండ్రి విజయేంద్ర ప్రసాద్ తనదైన శైలిలో కౌంటర్ ఇచ్చారు. ఎక్కువమంది చూసి, మెచ్చుకున్న సినిమాకు అవార్డు ఇస్తే తప్పేంటి? అని ప్రశ్నిస్తున్నారు విజయేంద్రప్రసాద్. ఎవరూ చూడని సినిమాకు అవార్డులు ఇస్తే ప్రయోజనం ఏమిటని ఆయన అంటున్నారు. 'బాహుబలి' సినిమాకి అవార్డు ఇవ్వడం మరికొందరికి స్ఫూర్తిగా నిలుస్తుందని ఆయన అభిప్రాయ పడుతున్నారు.

## ఈ బుడతడు సామాన్యుడు కాదు

తెలుగు రాష్ట్రాలు 'సర్దార్' మేనియాలో మునుగుతున్న తరుణంలో చడీ చప్పుడు లేకుండా ఓ బుడతడు థియేటర్లలోకి వచ్చేశాడు. 'సర్దార్' మత్తు మొదటి రోజుతోనే వదిలిపోవడంతో ప్రేక్షకుల కళ్ళకి అప్పుడు కనపడ్డాడు ఈ బుడతడు. ఇంకేముందీ? వెండితెర మీద ఈ చిన్నోడి విన్యాసాలు చూడడానికి ప్రేక్షకులు క్యూ కడుతున్నారట! ఇంతకీ ఈ బుడతడు ఎవరో చెప్పలేదు కదూ! 'జంగిల్ బుక్' చిన్నోడు నీల్ సేథి నటనకు ప్రేక్షకులు ముగ్ధులైపోతున్నారట!

ఈ సినిమాకు తక్కువ థియేటర్లే దక్కినా, జనాలతో కళకళలాడిపోతున్నాయట! ఓ పెద్ద సినిమా విడుదలయిన రోజు విడుదలయిన ఈ సినిమా మాత్రం బ్లాక్‌బస్టర్‌గా నిలవడానికి కారణం నీల్ సేథినే అంటున్నారు బాలీవుడ్ విశ్లేషకులు. తెలుగు రాష్ట్రాలలో ఈ సినిమా ప్రభావం కొద్దిగా తగ్గినా దేశవ్యాప్తంగా మాత్రం తొలి వారంలో 40కోట్లు రాబట్టే అవకాశం ఉందని అంటున్నారు. మొత్తానికి ఈ పిల్లవాడు సామాన్యుడు కాదు అని అందరూ అంటున్నారు.

## మన మేధావి ఇప్పుడు గుర్తుకొచ్చాడు

శ్రీనివాస రామానుజన్... ఈ పేరు తెలియని భారతీయ విద్యార్థి ఉండడు. గణిత శాస్త్ర మేధావిగా పేరొందిన ఈయన గొప్పతనాన్ని భారతీయ సినిమా గుర్తించకపోయినా, హాలీవుడ్ వాళ్ళు గుర్తించారు. ఈ మేధావిపై 'ది మ్యాన్ హూ న్యూ ఇన్ఫినిటీ' (అనంతం తెలిసిన వ్యక్తి అని చెప్పుకోవచ్చు) అనే సినిమా నిర్మించి విడుదల చేయగా అక్కడ మంచి పేరు తెచ్చుకుంది. ఇప్పుడు ఈ సినిమా మీద మనవాళ్ళ కన్ను పడింది. ఆ సినిమా చాలా గొప్ప సినిమా అనీ, దాన్ని భారతీయ భాషలో తీస్తే బాగుంటుందని కొందరు దర్శక నిర్మాతలు ఆలోచన చేస్తున్నారట! కాస్త ఆలస్యంగా అయినా ఆ మేధావిని మన వాళ్ళు గుర్తించినందుకు సినీ ప్రియులు కొందరు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

## కంటెంట్‌తో కమిట్ చేయించాడట!

ఓ హీరోని విలన్ వేషం వేయమని అడగడం దుస్సాహసమే! కానీ ఆ వ్యక్తే విలన్‌గా సరిపోతాడు! మరి ఆ హీరోని ఎలా ఒప్పించాలి? ఇక్కడే బోయపాటి తెలివి ఉపయోగించాడట! ఇంతకీ అసలు సంగతేమిటంటే... 'సరైనోడు' సినిమాలో ఆది పినిశెట్టి విలన్‌గా చేస్తున్న సంగతి తెలిసిందే! ఈ పాత్రకు ఆదిని ఎలా ఒప్పించాలా? అని బోయపాటి చాలా తర్జనభర్జన పడ్డాడట. చివరికి మేటర్‌ను అల్లుఅరవింద్‌కి పోస్ట్ చేశాడు. అల్లుఅరవిందకి ఆది పినిశెట్టి తండ్రి రవిరాజా పినిశెట్టి మంచి స్నేహితుడు. అలాగని తన కొడుకు కోసం స్నేహితుడి కొడుకును విలన్‌గా చేయమని అడగలేరు కదా! అదే మాట బోయపాటితో చెప్పి నీ పాట్లేవో నువ్వు పడు అన్నాడట అల్లు అరవింద్. అయితే బోయపాటి అల్లు అరవింద్‌ని ఓ చిన్న ఫేవర్ చేయమన్నాడట. ఆదిని కేవలం కథ వినమని చెప్పండి, మిగతాది నేను చూసుకుంటాను అని బోయపాటి చెప్పడంతో అల్లు అరవింద్ ఆదిని అదే రిక్వెస్ట్ చేశాడట! అలా ఆదికి బోయపాటి 25 నిమిషాలు కథ చెప్పగానే ఆది ఇందులో నేను చేయవలసింది విలనా? హీరోనా అని అడిగాడట! విలన్ అని చెప్పగానే ఆది సంతోషంగా ఒప్పుకున్నాడట! విలన్ పాత్ర వెనుక ఇంత కథ జరిగిందట! ఆదిని కంటెంట్‌తో కమిట్ చేయించానంటూ బోయపాటి ఇటీవల చెప్పుకొచ్చాడు.

# నేను కొంచెం తింగరిదాన్ని!

**-కాజల్**

**'చందమామ'లాంటి చక్కనైన మోములో 'గన్నుల్లాంటి కనులు', ముఖమంతా పరుచుకునే చిరునవ్వు, పిడికిట ఇమిడే నడుము, యువరాణిని పోలిన హుందాతనం...అన్నీ కలిసి కాజల్‌ను టాలీవుడ్ క్వీన్‌ని చేశాయి. తెలుగులోకి అడుగుపెట్టి దాదాపు దశాబ్దం గడుస్తున్నా కాజల్ 'దూకుడు' ఏమాత్రం తగ్గలేదు. అలనాటి 'లక్ష్మీకల్యాణం' నుంచి రాబోయే 'బ్రహ్మోత్సవం' వరకూ గ్లామర్ విషయంలో తోటి హీరోయిన్లకు ఎప్పటి కప్పుడు సవాలు విసురుతూ ఎవర్‌గ్రీన్ హీరోయిన్‌గా వెలిగిపోతున్న కాజల్‌తో....**

**మొత్తానికి 'సర్దార్ గబ్బర్‌సింగ్'కి డబ్బింగ్ చెప్పలేదుగా?**

చెప్పాలన్న కోరిక నాకూ ఉంది. సినిమా విడుదలకు ఎక్కువ సమయం లేకపోవడంతో చెప్పడం కుదరలేదు. హిందీలో డబ్బింగ్ చెప్పాను. రాబోయే 'బ్రహ్మోత్సవం'కి తప్పకుండా డబ్బింగ్ చెబుతాను.

**ఇన్ని సంవత్సరాలుగా గ్లామర్ పాత్రలకే పెద్ద పీట వేస్తున్నారెందుకు?**

మామూలుగా సినిమాల్లో హీరోయిన్లని గ్లామరస్‌గా, అందంగా చూడడానికే ప్రేక్షకులు, అభిమానులు ఇష్టపడతారు. హీరోయిన్ ఓరియెంటెడ్ సినిమా చేయాలని ఎప్పటి నుంచో అనుకుంటున్నాను. అవకాశం రాలేదు. అవకాశం, సమయం వచ్చినప్పుడు తప్పకుండా చేస్తాను.

**వెనుదిరిగి చూసుకున్న సందర్భం?**

దాదాపు ఏదీ లేదు. ప్రతి సినిమా నాకొక చక్కని పాఠం నేర్పింది. చేసిన తప్పులు తిరిగి చేయకుండా ఎలా ఉండాలో నేర్చుకున్నాను. వెండితెరకు వచ్చిన కొత్తల్లో ఇన్ని సినిమాలు చేస్తానని కానీ, ఇంత మంది అభిమానులను సంపాదించుకుంటానని కానీ ఎప్పుడూ అనుకోలేదు. ఎప్పుడైనా ఈ విషయాలు తలుచుకుంటే నాకే ఆశ్చర్యం వేస్తుంది తప్ప ఎప్పుడూ బాధ అనిపించలేదు.

**తెలుగులో ఇంత కాలం పనిచేయడం గురించి....**

దాదాపు పది సంవత్సరాలుగా హీరోయిన్‌గా కొనసాగడం నా అదృష్టం అనే చెప్పాలి. ఇప్పటి వరకూ నేను చేసిన సినిమాలన్నీ ఇష్టపడి చేసినవే! ఒకటి రెండు సినిమాలు నన్ను నిరాశ పరిచినా దాదాపు అన్ని సినిమాలు నన్ను 'మహారాణి' స్థానంలో నిలబెట్టినవే!

**కథల ఎంపికలో దేనికి ప్రాధాన్యం ఇస్తారు?**

కచ్చితంగా కథకే! ఆ తరువాతే బేనర్, దర్శకులు, ఇతర విషయాలు. నాకు కథ నచ్చితే చాలు. సినిమా పెద్దదా? హీరో ఎవరు? అన్నవి అస్సలు పట్టించుకోను. చిన్న హీరోలతో చేయడానికి కూడా నేను వెనకాడలేదు.

**మరిచిపోలేని అనుభూతులు**

చిన్నతనం నుంచి నేను కొంచెం తింగరిదాన్నే. నా పనులతో, నా చేష్టలతో అమ్మకు చెప్పలేనంత కోపాన్నీ, విసుగునూ తెప్పించేదాన్ని. నా 20వ యేట వరకూ అలాగే ఉండేదాన్ని. ఆ తరువాత క్రమేపీ నాలో మార్పు వచ్చింది. ఆ మార్పుకు కారణం అమ్మే! తనే ఎంతో ఓపికగా నాలో మార్పు తీసుకు వచ్చింది. ఇప్పుడు నాలో బాగా పరిపక్వత వచ్చింది. స్థిరంగా ఆలోచించ గలుగుతున్నాను. సరైన నిర్ణయాలు

తీసుకోగలుగుతున్నాను.

గతంలో ప్రతి చిన్న విషయానికీ డాడీ దగ్గరకి పరిగెత్తే దాన్ని. ఇప్పుడు స్వంతంగా నిర్ణయాలు తీసుకుంటున్నాను.

**మహేష్‌బాబుతో కలిసి రెండవసారి చేస్తున్నట్టున్నారు?**

ఆయనతో షూటింగ్ అంటే చాలా స్మూత్‌గా సాగిపోతుంది. ఆయన టెన్షన్ పడరు. తోటి నటీనటులను టెన్షన్ పెట్టరు. చాలా కామ్ గోయింగ్. అవసరం అయితే తప్ప మాట్లాడరు.

**ఈ సినిమాలో మరో ఇద్దరు హీరోయిన్లు చేస్తున్నట్టున్నారు?**

అవును. సమంత, ప్రణీత. బయట కూడా మేం ముగ్గురం మంచి స్నేహితులం. ఇప్పుడు ఈ సినిమాతో మరింత క్లోజ్ అయ్యాం.

**పవన్‌కల్యాణ్‌తో చేస్తున్నప్పుడు ఎలా ఫీలయ్యారు?**

పవన్‌గారితో నటించే అవకాశం వస్తుందని కలలో కూడా ఊహించలేదు. షూటింగ్ మొదటి రోజు చాలా భయం వేసింది. ఆయనతో సమానంగా చేయగలనా? లేదా? అని తెగ టెన్షన్ పడ్డాను. అది కొన్ని రోజులే! ఆ తరువాత అలవాటయిపోయి ఫ్రీగా చేసేశాను. ఆయన కూడా అంతే! చాలా జోవియల్‌గా ఉంటారు. ఒక్క నాతోనే కాదు. యూనిట్‌లో ప్రతి ఒక్కరితోనూ ఆయన చాలా క్లోజ్‌గా మూవ్ అవుతారు. అందరి గురించీ కేర్ తీసుకుంటారు.

**కాజల్ ఏడుపు సన్నివేశాల్లో బాగా కష్టపడుతుంది అంటారు నిజమేనా?**

మొదట్లో ఇబ్బంది పడిన మాట నిజమే! ఇప్పుడు ఆ ఇబ్బంది లేదు. సన్నివేశం వినగానే సహజంగానే ఏడుపు వచ్చేస్తూ ఉంటుంది. తెరమీద నా ఏడుపు చూసి మావాళ్ళు నిజంగా చాలా బాగా చేశావు అంటూ మెచ్చుకుంటూ ఉంటారు. నిజం చెప్పాలంటే డ్యాన్స్‌కే నేను ఎక్కువగా కష్టపడుతుంటాను. బాగా డ్యాన్స్ చేసే హీరోల పక్కన చేయాలంటే ఇప్పటికీ నాకు వణుకే!

**కోలీవుడ్‌లో స్టార్ హీరోయిన్ రేస్‌లో వెనకబడినట్టున్నారు?**

వెనకపడింది అంటూ ఏమీ లేదు. కాకపోతే తక్కువ సినిమాలుచేసిన మాట నిజమే! టాలీవుడ్‌లో బిజీగా ఉన్న సమయంలో కోలీవుడ్‌లో అవకాశాలు వచ్చాయి. డేట్లు అడ్జస్ట్ చేయలేక కొన్ని సినిమాలు వదులుకోవలసి వచ్చింది. ఇప్పుడు ఆ ఇబ్బంది లేదు. కోలీవుడ్, టాలీవుడ్‌లలో సినిమాలు చేసే విధంగా డేట్లు అడ్జస్ట్ చేసుకోగలుగుతున్నాను. ఇక నుంచి అక్కడ కూడా నావి వరుసగా సినిమాలు విడుదలవుతుంటాయి.

**మొదటిసారి కోలీవుడ్‌లో విక్రమ్‌తో చేస్తున్నట్టున్నారు?**

అవును. గతంలో ఓ సారి అవకాశం వచ్చింది కానీ చేయలేకపోయాను. ఈసారి చేస్తున్నాను. నేను చేయబోయే సినిమా గురించి ఇప్పుడే చెప్పేస్తే థ్రిల్ ఉండదు.

**తీరిక సమయంలో బాగా ఇష్టపడి చేసే పని?**

పుస్తకాలు చదవడమే! పుస్తకాలు నా నేస్తాలు. ఆ తరువాత దూర ప్రయాణాలు. బీచ్ ఉండే ప్రదేశాలంటే చాలా ఇష్టం. బీచ్ చూడగానే చిన్న పిల్లలాగా మారిపోతాను. నేనొక హీరోయిన్‌ని అన్నవిషయమే గుర్తుకు రాదు.

**నాజూకుగా కనిపించడానికి ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటారా?**

అలాంటివి ఏవీ చేయను. తినాలని అనిపించినవి తినేస్తూంటాను. నేను మాంసాహార ప్రియురాల్ని. ఆమధ్య కొన్ని రోజులు నాన్ వెజ్ మానేశాను. కానీ తినకుండా ఉండడం నావల్ల కాలేదు. తిరిగి మొదలెట్టేశాను. ఎక్కువగా తిన్నాను అనుకున్నరోజు ఎక్కువగా వ్యాయామం చేస్తాను. లేకపోతే ప్రతిరోజూ గంటా, గంటన్నర వ్యాయామానికి కేటాయిస్తాను.

**అయితే బాగా వంట చేస్తారా?**

సినిమాల్లోకి రాకపోతే అలాగే చేసే దాన్నేమో! ఇప్పుడు ఆ ఛాన్స్ లేదు. కొన్నిసార్లు తినేందుకే టైముండదు. ఇక చేయడం ఎక్కడ కుదురుతుంది? కొన్ని ఐటెమ్స్ మమ్మీ దగ్గర నేర్చుకున్నాను. అవి బాగా చేస్తానని నా ఫ్రెండ్స్ అంటూంటారు.

**పెళ్ళి గురించి....**

మనసుకు నచ్చిన వ్యక్తి దొరికితే చేసుకోవడానికి ఎలాంటి ఇబ్బంది లేదు. నాకు సరిపోయే వ్యక్తిని చూసే బాధ్యత మా పేరెంట్స్ మీద పెట్టేశాను. వాళ్ళే చూసుకుంటారు.

-చిన్ని

## వారికి నిద్ర లేకుండా చేస్తుంది

రకూల్ ప్రీత్‌సింగ్ దెబ్బకి టాలీవుడ్‌లో కొందరు హీరోయిన్లు కుదేలయిపోయారు. ఇక్కడ తట్టా బుట్టా సర్దేసుకుని కోలీవుడ్‌కి వెళ్ళిపోయారు. ఇప్పటి దాకా రకూల్ కోలీవుడ్ మీద దృష్టిపెట్టకపోవడంతో వారంతా అక్కడ హ్యాపీగా సినిమాలు చేసుకుంటున్నారు. ఇప్పుడు రకూల్ తాజాగా కోలీవుడ్‌లో ఓ సినిమా ఒప్పుకుంది. దాంతో సదరు హీరోయిన్లకు నిద్ర పట్టడం లేదట! టాలీవుడ్‌లో ఆమె ఉందనే కోలీవుడ్‌కి వస్తే ఇక్కడికి కూడా తయారైంది అంటూ సన్నిహితుల వద్ద వాపోతున్నారట!

**ఇంటర్వ్యూ**

# నా సినీ జీవితమే ఓ మధుర జ్ఞాపకం

**-జయచిత్ర**

**చక్కని నటనకు చిరునామా జయచిత్ర. నిర్మాత, దర్శకురాలు, పంపిణీదారు. ఒకేరోజు అయిదుగురు హీరోలతో కాల్షీట్లు చేసిన నటి. బుల్లితెరను కూడా అలరించారామె. బాల నటిగా ప్రవేశించి ఐదు దశాబ్దాలుగా పలు భాషల్లో దాదాపు 200 చిత్రాలకు పైగా నటించిన జయచిత్ర ఇంటర్వ్యూ...**

నేను 1957 సెప్టెంబరులో చెన్నైలో జన్మించాను. నాన్న గారు మహేంద్ర. ఆయన వెటర్నరీ డాక్టర్, న్యాయవాది. అమ్మ జయశ్రీ. తల్లిదండ్రులు నాకు పెట్టిన పేరు రోహిణి. టి.నగర్ విద్యోదయా కాన్వెంట్‌లో ఎస్సెస్సెల్సీ వరకు చదివాను.

### నటనకు ప్రేరణ

ముందు మా అమ్మగారి గురించి చెప్పాలి. మా అమ్మ ప్రముఖ నటి జయశ్రీ. అమ్మాజీ అని పిలుస్తారు. దైవబలం, రాజుపేద, అన్నదాత తదితర తెలుగు చిత్రాల్లో, మహావీరన్ సహా పలు తమిళ చిత్రాల్లో నటించింది. పరిశ్రమలో అంతా తెలిసినవాళ్ళు, పరిచయస్తులే గనుక నన్ను సినిమాల్లో జేర్పించాలని, నా కెరీర్ తీర్చిదిద్దాలని మా అమ్మ ఆశించేవారు.

### నాట్యానుభవం

ఐదవయేటనే కూచిపూడి, భరతనాట్యం నేర్చుకున్నాను. స్కూల్లో ఎన్నో ప్రదర్శనలు ఇచ్చేదాన్ని. తోటి విద్యార్థులెందరికో డాన్స్ నేర్పాను. స్కూలు వార్షికోత్సవాల్లో ప్రథమ బహుమతులు నావే. అందువల్ల స్టేజీ ఫియర్ ఉండేదికాదు.

### బాల నటిగా

పదేళ్ళ వయసులోనే భక్త పోతన చిత్రంలో బాల నటిగా నటించాను. ఈ చిత్రాన్ని 1966లో తెలుగులోకి రీమేక్ చేశారు. ఈ చిత్రానికి దర్శకుడు కె.వి. రెడ్డి. నిర్మాతలు ఎం.నారాయణస్వామి, బి.నాగిరెడ్డి. ఈ చిత్రంలో చిత్తూరు నాగయ్య, గుమ్మడి వెంకటేశ్వరరావుగారు తదితరులు నటించారు. బాల నటిగా ఈ చిత్రంలో ఎన్నో ప్రశంసలు పొందాను.

### చేజారిన అక్కినేని చిత్రం

నా పదిహేనవ యేటనే అక్కినేని నటించిన బీదలపాట్లు చిత్రానికి నన్ను హీరోయిన్‌గా ఎంపిక చేశారు. స్క్రీన్ టెస్ట్ పూర్తయింది. కానీ మరీ చిన్నగా ఉన్నాననీ, మరో రెండేళ్ళు వయసు ఎక్కువ ఉంటే బాగుంటుందనీ దర్శకుడు బి.విఠలాచార్య ఆలోచించారు. దాంతో అక్కినేనితో కృష్ణకుమారి, గుమ్మడి, నాగయ్య తదితరులు నటించారు.

### తమిళంలో

దర్శకుడు కె.యస్.గోపాలకృష్ణన్ తమిళంలో నిర్మించిన 'కొరత్తి మగన్' చిత్రంలో అవకాశం ఇచ్చారు. బీదలపాట్లు చిత్రానికి స్క్రీన్ టెస్ట్ చేస్తుండగా ఆయన నన్ను చూశారు గానీ, అంతగా శ్రద్ధ చూపించలేదు. కానీ తర్వాత నన్ను పిలిపించారు. స్క్రీన్ టెస్ట్ కోసం ఇచ్చిన డైలాగులను నేను టకటకా చెప్పేయడంతో ఆయన ఆశ్చర్యపోయారు. ఆయనే నా పేరును రోహిణి నుంచి జయచిత్రగా మార్చి ఆశీర్వదించి, మా అమ్మగారి సమక్షంలో అగ్రిమెంట్ తీసుకున్నారు. ఆయన దర్శకత్వంలో పొన్నుక్కు తంగ మనసు చిత్రంలో కూడా నటించాను. ఈ రెండూ విజయవంతమై నా సినీ జీవితానికి పునాదిరాళ్ళు వేశాయి. 1973లో విడుదలైన 'కొరత్తి మగన్' చిత్రాన్ని తెలుగులో 'మేమూ మనుషులమే' అనే టైటిల్‌తో రీమేక్ చేశారు. 1974లో విడుదలైన ఈ చిత్రంలో జమున, కృష్ణంరాజు నటించారు.

ఎంజీఆర్‌గారితో 'నవరత్నం' కె.బాలచందర్ గారి 'సొల్లత్తాన్‌నైనకిరిన్', 'అరంగేట్రం' చిత్రాల్లో నటించాను. కమలహాసన్ హీరోగా నటించిన 'వయసు పిలిచింది', 'కల్పన' హిందీచిత్రం 'అనామికలో నటించాను. ముఖ్యంగా కమల్‌హాసన్‌తో ఎక్కువ తమిళ చిత్రాల్లో నటించాను. అవన్నీ 1974-1978 మధ్య వచ్చినవే.

### నాయకరిన్‌మగళ్

నా 100 వ చిత్రం 'నాయకరిన్‌మగళ్'. కె.ఎస్. గోపాలకృష్ణన్ దర్శక నిర్మాత. కమల్‌హాసన్ హీరో. దాసి కులంలో పుట్టిన నాట్యగత్తె, మహారాణిగా మారుతుంది. 1982లో విడుదలైన ఈ చిత్రం విజయవంతమైంది.

### రష్యన్ ఫెస్ట్‌కి సోగ్గాడు

తెలుగులో సూపర్‌హిట్ చిత్రం సోగ్గాడు. శోభన్‌బాబు హీరో. కె.బాపయ్య దర్శకుడు. డి.రామానాయుడుగారు నిర్మించిన ఈ చిత్రం 1975లో విడుదలై ఎంతో విజయవంతమైంది. నాతోపాటు జయసుధ, అంజలి, సత్యనారాయణ, రాజబాబు, నగేష్, అల్లురామలింగయ్య నటించారు. నాకెంతో పేరు తెచ్చిన ఈ చిత్రాన్ని రష్యన్ ఫిలిం ఫెస్టివల్‌లో ప్రదర్శించారు. నేను, రామానాయుడుగారు, హిందీ ప్రముఖులు రాజ్‌కపూర్, శశికపూర్, షబానా

కుటుంబసభ్యులతో...

ఆర్జీ అందరం కలిసి ఆ ఫెస్టివల్‌కి వెళ్ళాం.

అదేవిధంగా బోయిన సుబ్బారావుగారి దర్శకత్వంతో కృష్ణ నటించిన సావాసగాళ్ళు, 'కక్ష, చిల్లర కొట్టు చిట్టెమ్మ, 'మంచిబాబాయ్', బొబ్బిలిపులి, మువ్వగోపాలుడు, కటకటాల రుద్రయ్య, అబ్బాయి గారు, ఘరానాబుల్లోడు, రాజేశ్వరీ కల్యాణం, రావణుడే రాముడైతే, భారతంలో ఒక అమ్మాయి, కక్ష వంటి ఎన్నో చిత్రాల్లో నటించాను. ప్రేక్షకులు బ్రహ్మరథం పట్టిన చిత్రాలివి.

## ఒకేరోజు ఐదుగురు హీరోలతో

ఏడాదికి 23 చిత్రాలు చేసేదాన్ని. ఉదయం నుండి సాయంత్రం వరకు విరామం లేకుండా రోజుకు అయిదు కాల్షీట్లు చేసేదాన్ని. నాలుగు భాషల్లో నటించేదాన్ని. ఐదుగురు హీరోలతో ఒకే రోజులో షూటింగ్స్ సాధ్యమేనా? అనుకోవచ్చు. కానీ శివాజీ గణేశన్, రజనీకాంత్, కమల్‌హాసన్, విజయ్, అజిత్... వీళ్ళందరితోనూ ఒకేరోజు కాల్షీట్లు సాధ్యమే అని నేను చేసి చూపించిన రోజులున్నాయి. ఆ విధంగా ఎన్నోసార్లు చేశాను. ఇది చిత్ర పరిశ్రమలో ఒకొక్కసారి పెద్ద చర్చనీయాంశంగా ఉంటూ, ఆశ్చర్యంగా చెప్పుకునేవారు. ఇలాంటి సంఘటన నేను నిజంగా ఊహించనిది.

## కన్నడ కంఠీరవతో

కన్నడ కంఠీరవ రాజ్‌కుమార్‌గారు. ఆయనతో నేను నటించిన చిత్రం 'హాలియహలిన మీవు'. అంటే 'పులిపాలు తాగిన మనిషి' అని. భారతీసుత రచించిన చారిత్రాత్మక కన్నడ నవల ఆధారంగా ఈ చిత్రం నిర్మించారు. రాజ్‌కుమార్‌గారితో నేను నటించడమే ఓ గొప్ప విషయం. అప్పట్లో ఆయన అంటే గొప్ప క్రేజ్. ఎందరో నటీమణులకు ఆయనతో నటించాలని ఉండేది. చాలామందికి తీరని కోరిక. కానీ నాకు గొప్ప అవకాశం లభించింది. జయప్రద, శ్రీనివాసమూర్తి, ఎం.పి.శంకర్ తదితరులు ఈ చిత్రంలో నటించారు. 1979లో ఈ చిత్రం విడుదలైంది. దీన్నే తమిళంలో 'పొణ్ణుక్కు తంగమనసు'గా 1973లో శివకుమార్ హీరోగా తీశారు. నేను శివాజీగణేశన్ కూతురుగా నటించాను. మాధవన్ దర్శకత్వం. దీన్ని తెలుగులో శోభన్‌బాబుతో తీశారు.

## ఒకే చిత్రానికి 4 భాషల్లో హీరోయిన్

1976లో విశ్వంబరన్ దర్శకత్వంలో తీసిన మలయాళచిత్రం 'నియింటి లెహరి'లో హీరోయిన్‌గా చేశాను. 1976లో విడుదలైన ఈ చిత్రంలో కమల్‌హాసన్ హీరో. దీన్ని కన్నడలోకి రీమేక్ చేశారు. ఈ సినిమా అన్ని భాషల్లోనూ నేనే హీరోయిన్‌గా నటించడం ఒక ప్రత్యేకత. అన్ని భాషల్లోనూ ఇది సూపర్‌హిట్.

నవ్యవీక్లీ చదువుతూ...

## మరువలేని సినీ జీవితం

జీవితంలో నేను ఎప్పటికీ మరువనిది నా సినీ జీవితమే. అది ఒక మధురమైన జ్ఞాపకంగా ఉంటుంది. నటి, దర్శకురాలు, నిర్మాత, పంపిణీదారుగా వ్యవహరించాను. ఎన్నో తమిళ, తెలుగు, మలయాళ, కన్నడ చిత్రాల్లో ప్రముఖ హీరోలతో నటించడం కంటే మరువలేని సంఘటన నా జీవితంలో మరోటి లేదు.

## నిర్మాణ దర్శకత్వం

'పుదియరాగం' అనే చిత్రానికి నేనే దర్శకత్వం వహించాను. ఇళయరాజా ఈ చిత్రానికి సంగీతం సమకూర్చారు. నేను నటించిన ఈ చిత్రాన్ని నేనే స్వయంగా నిర్మించాను. నాతోపాటు రెహమాన్, రఘువరన్ తదితరులు నటించారు. ఈ చిత్రం బాగా ఆడింది. నా మరో చిత్రం 'నానేయన్నుళ్ ఇల్లై' తమిళచిత్రం. అర్ధశతదినోత్సవం జరుపుకుంది. నిర్మాతగా ఈ చిత్రంలో నా కొడుకు అమ్రేష్‌ను సంగీత దర్శకునిగా తొలి పరిచయం చేశాను. ఈ చిత్రం బాక్సాఫీస్ హిట్ అయింది. మా అబ్బాయి కెరీర్‌లో ఈ చిత్రం ఒక నిఘంటువు లాంటిది. సంగీతం ఎక్కడ ఎలా ఉండాలి, బాణీ అన్నీ చాలా జాగ్రత్తగా సమకూర్చాడు. ఇలా దాదాపు నేను ఐదారు చిత్రాలు నిర్మించాను.

## స్టేజీ ప్రదర్శనలు

